
'స్వచ్ఛమైన రక్షిత జలాలను అందిస్తేనే గోండు, చెంచు, ఆదివాసి గిరిజనులు ఆరోగ్యంగా ఉంటారు.'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14 వెల: ₹ 6.50

సంపుటి: 16
సంచిక: 69

శుక్రవారం 24-11-2023


SIMULTANEOUSLY PRINTED AT BANGALORE | CHENNAI | DELHI | VIJAYAWADA | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



జస్టిస్ ఫాతిమా బీవీ కన్నుమూత

వయో సంబంధిత రుగ్మతలతో బాధపడుతున్న సుప్రీంకోర్టు తొలి మహిళా జడ్జి జస్టిస్ ఎం.ఫాతిమా బీవీ కన్నుమూశారు.

వివరాలు 6లో ▸



కశ్మీర్‌లో ముగిసిన ఎన్‌కౌంటర్

జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబా టాప్ కమాండర్ సహా ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు.

వివరాలు 6లో ▸



ఆచితూచి రుణాలివ్వండి

స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు రుణ వితరణలో అప్రమత్తంగా వ్యవహరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సూచించారు.

వివరాలు 13లో ▸



ఆఖరి బంతికి గట్టెక్కాం

ఉత్కంఠ పోరులో భారత్ విజయం

విశాఖలో జరిగిన తొలి టి20లో ఆసీస్‌పై 2 వికెట్ల తేడాతో గెలుపు

రాణించిన సూర్యకుమార్, ఇషాన్, రింకూ

13 లో

ఓట్లు కోసం కాదు..

సంకల్పంతో అడుగులు

ఈరోజు మనం వేస్తున్న ప్రతి అడుగూ కొత్త శకానికి నాంది: సీఎం జగన్

- వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫాకు టెన్త్ ఉత్తీర్ణత, కనీస వయసు నిబంధనలు ఎందుకని చాలా మంది నాతో అన్నారు
- ఆ షరతులతో బాల్య వివాహాలకు అడ్డుకట్టతోపాటు ఉన్నత చదువులకు ఊతం లభిస్తుంది
- లీడర్లుగా ఉన్నప్పుడు మన సంకల్పం మంచిదై ఉండాలి
- విద్యా వ్యవస్థలో సమూల మార్పులతో పిల్లల చదువులకు అండ
- 10,511 జంటలకు కళ్యాణమస్తు, షాదీ తోఫాతో రూ.81.64 కోట్ల సాయం.. బటన్ నొక్కి నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేసిన సీఎం

3 లో



వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న సీఎం జగన్

“వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాలను ప్రకటించినప్పుడు వధూవరులకు పదో తరగతి సర్టిఫికెట్, వధువుకు 18 ఏళ్లు, వరుడికి 21 ఏళ్లు నిండటం తప్పనిసరి అనే నిబంధన ఎందుకు విధించారు? అని నాతో చాలా మంది అన్నారు. అలాంటి షరతులు లేకుండా ఆ పథకాలను అందరికీ ఇస్తే ఎక్కువ ఓట్లు వస్తాయని చెప్పారు. అప్పుడు నేను ఒకటే చెప్పా.. ఓట్లు, ఎన్నికలు అనేవి సెకండరీ అని స్పష్టం చేశా. మేం ఓట్ల కోసం కాకుండా విజన్‌తో అడుగులు వేస్తున్నాం. - సీఎం వైఎస్ జగన్

ఫ్యాక్ట్‌చెక్

అసత్యాల తవ్వకం

- పల్నాడులో క్వార్ట్జ్ మైనింగ్ అంటూ 'ఈనాడు' అభూత కల్పనలు
- అసలు అనుమతుల్లేకుండా 50 వేల టన్నుల తవ్వకం ఎలా సాధ్యం?
- తవ్వకాల్లేకుండా ప్రభుత్వానికి రాయల్టీ వస్తుందా రామోజీ?
- గతంలో జరిగిన మైనింగ్ ఫొటోలతో ఈనాడు వక్రీకరణ
- రాజకీయంగా బురదజల్లేందుకే ప్రజాప్రతినిధి దోపిడీ అంటూ కట్టుకథ

3 లో

రామోజీకే తక్షణం చికిత్స కావాలి!

- కొత్త వైద్య కళాశాలల ఏర్పాటును జీర్ణించుకోలేని రామోజీరావు
- ప్రజలకు మెరుగైన వైద్యం చేరువవ్వడం చూసి ఈనాడులో ఓర్వలేని రాతలు
- ఐదు బోధనాస్పత్రుల్లో సేవలపై దుష్ప్రచారం.. వాస్తవంగా గతంలో కంటే మెరుగ్గా వైద్య సేవలు
- వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు

14 లో

విశాఖ నుంచి పాలనకు కీలక అడుగు

- మిలీనియం టవర్లలో మంత్రులు, సీనియర్ అధికారుల క్యాంపు కార్యాలయాలు.. ఎ, బి టవర్లలో 1.75 లక్షల చదరపు అడుగుల వసతి
- సీఎం, మంత్రులు, సమీక్షలకు ఈ టవర్లను వినియోగించుకోవాలి.. ప్రభుత్వం ఉత్తర్వులు
- 16 శాఖలకు వివిధ ప్రాంతాల్లో భవనాలు కేటాయింపు.. సచివాలయం, వివిధ శాఖల కార్యాలయాలకు వీటిలో 2.27 లక్షల చ.అ.
- మిగతా 19 శాఖలకు భవనాలను గుర్తించాల్సి ఉంది

10 లో

విశాఖ బోట్ల దగ్ధం బాధితులకు చెక్కును అందజేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు తదితరులు



మనసున్న ప్రభుత్వం మనది

- సీఎం వైఎస్ జగన్‌ది తక్షణమే ఆదుకునే స్వభావం
- త్వరలో గత ప్రభుత్వ డీజిల్ బకాయిల విడుదల
- మత్స్యకారుల లాంగ్‌లైనర్ బోట్లకు 75% రాయితీ
- మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు
- బోట్ల దగ్ధం బాధితులకు రూ.7.11 కోట్ల పరిహారం చెల్లింపు
- ప్రమాదం జరిగిన మూడు రోజుల్లోనే చెక్కులు అందజేత

5 లో



సాధికార గీతిక

కడప, బొబ్బిలి, ప్రత్తిపాడులో సామాజిక సాధికార యాత్రకు జేజేలు పలికిన ప్రజలు

2 లో

విజయనగరం జిల్లా బొబ్బిలిలో సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం



విజయనగరం జిల్లా బొబ్బిలిలో నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

బొబ్బిలిలో బడుగుల గర్జన

- ఘనంగా సామాజిక సాధికార బస్సు యాత్ర
- నియోజకవర్గం నలు దిక్కుల నుంచి వేలాదిగా ప్రజలు రాక
- జై జగన్.. జై వైఎస్సార్‌సీపీ నినాదాలతో హోరెత్తించిన జనం

సాక్షి ప్రతినిధి, విజయనగరం: విజయనగరం జిల్లా బొబ్బిలిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సామాజిక సాధికార విజయ నినాదంతో గర్జించారు. బుధవారం బొబ్బిలిలో జరిగిన వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రలకు నియోజకవర్గం నలు దిక్కుల నుంచి ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. వందలాది బైక్‌లతో యువకులు ర్యాలీగా వచ్చారు. ముందుగా మెట్టవలసలో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం (ఆర్‌బీకే), భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం–వెల్‌నెస్ సెంటర్ భవనాలను డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన్న అప్పలనాయుడు ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గంలో అట్టహాసంగా యాత్ర నిర్వహించారు. బొబ్బిలి శ్రీకళా భారతి ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వేలాది మంది పోటెత్తారు. జై జగన్... జై వైఎస్సార్‌సీపీ నినాదాలతో ప్రజలు హోరెత్తించారు.

నాలుగేళ్లలో ఎంతో మేలు: శంబంగి

రైతులు ఎక్కువగా ఉన్న బొబ్బిలి నియోజకవర్గంలో ఈ నాలుగేళ్లలో కొత్తగా 11,500 ఎకరాలకు సాగునీరు అందించామని, మరో 4,500 ఎకరాలకు నీరందించడానికి పనులు చేయాల్సి ఉందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నఅప్పలనాయుడు చెప్పారు. ఈ సభలో ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, బొత్స అప్పలనర్సయ్య, బడ్డుకొండ అప్పలనాయుడు, అలజంగి జోగారావు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



బొబ్బిలిలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

బలహీనవర్గాలకు పెద్ద పదవులిచ్చిన సీఎం జగన్: ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

పెత్తందారులకు మాత్రమే పెద్దపీట వేసిన టీడీపీ పాలనకు భిన్నంగా బలహీనవర్గాలకు పెద్ద పదవులు కట్టబెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వారికీ సీఎం జగన్ సముచిత స్థానం ఇచ్చారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిచ్చారని తెలిపారు. ధనవంతుల పిల్లల్లాగే పేదల బిడ్డలకు ఇంగ్లిష్ మీడియం విద్యను అందుబాటులోకి తెచ్చారన్నారు. బడుగు, బలహీన వర్గాలు సాధించిన సాధికారత కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు.

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం: పుష్పశ్రీవాణి

సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని కురుపాం ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి అన్నారు. వివిధ సంక్షేమ పథకాల కింద దళితులకు రూ.75 వేల కోట్లు, గిరిజనులకు రూ.25 వేల కోట్ల ఆర్థిక ప్రయోజనం అందించారని చెప్పారు.

బొబ్బిలి గడ్డపై జనసునామీ: మజ్జి శ్రీనివాసరావు

సీఎం వైఎస్ జగన్ పిలుపుతో జరుగుతున్న సామాజిక సాధికార యాత్రకు బొబ్బిలి గడ్డపై జనసునామీ పోటెత్తిందని విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. బొబ్బిలి ప్రజల చిరకాల వాంఛ రెవెన్యూ డివిజన్‌ను సీఎం జగన్ సాకారం చేశారని చెప్పారు. చెరకు రైతుల బకాయిలు సుమారు రూ.35 కోట్లు చెల్లించారన్నారు. గతంలో ఇక్కడ గెలిచిన బొబ్బిలి రాజులు పదవుల కోసం పార్టీ మారారని, ఆస్తులు పెంచుకోవడమే తప్ప ప్రజల కష్టాలను పట్టించుకోలేదని విమర్శించారు.

మెట్టలో మార్మోగిన సాధికార నినాదం

కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో ఘనంగా సామాజిక సాధికార యాత్ర

- సీఎం జగన్ అందించిన సంక్షేమాన్ని వివరించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలు
- జన సందోహంతో కిక్కిరిసిన అల్లూరి సీతారామరాజు సెంటర్



ప్రత్తిపాడు సామాజిక సాధికార యాత్ర సభకు తరలివచ్చిన అశేష జనసందోహంలో ఓ భాగం

సాక్షిప్రతినిధి, కాకినాడ: మెట్ట ప్రాంత ముఖద్వారం ప్రత్తిపాడులో సామాజిక సాధికార నినాదం మార్మోగింది. సీఎం జగన్ నాలుగున్నరేళ్లలో అందించిన సంక్షేమాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఎలుగెత్తి చాటారు. సామాజిక న్యాయం అనేది నినాదంలా కాకుండా ఆచరణలో చేసి చూపించిన సీఎం జగన్‌కు ఆయా వర్గాలు పెద్ద ఎత్తున తరలివచ్చి జేజేలు పలికారు. స్థానిక ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం సామాజిక సాధికార బస్సు యాత్ర, బహిరంగ సభ ఘనంగా జరిగాయి. సభా ప్రాంగణమైన ప్రత్తిపాడు అల్లూరి సీతారామరాజు సెంటర్ మెట్ట ప్రాంతం అంతా కదలివచ్చిన్నట్టుగా జనంతో కిక్కిరిసిపోయింది.

సీఎం జగన్‌కు ప్రజా సంక్షేమమే పరమావధి: మంత్రి విశ్వరూప్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రజా సంక్షేమమే పరమావధి అని మంత్రి పినిపే విశ్వరూప్ చెప్పారు. మరీ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఆయన అక్కున చేర్చుకున్నారని తెలిపారు. జగన్ పాలనలో 64 లక్షల మంది పెన్షన్లు పొందుతున్నారంటే సంక్షేమం పట్ల ఆయన చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చన్నారు. నాలుగున్నరేళ్లలో నలుగురు బీసీలను పార్లమెంటుకు పంపిన ఘనత సీఎం జగన్‌దేనని అన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు భరోసా: మంత్రి నాగార్జున

సాంఘిక సంక్షేమ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ వైఎస్ జగన్ సీఎం అయ్యాకే రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు భరోసా లభించిందన్నారు. సమాజంలో అసమానతలను తొలగించి ఈ వర్గాలకు రాజ్యాధికారం కల్పించారన్నారు. ఈ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జగన్ అవసరం ఎంతో ఉందని, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఇది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రాజ్యం: ఎంపీ నందిగం సురేష్

సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రాజ్యం నడుస్తోందని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ చెప్పారు. వ్యవసాయ కూలీ కొడుకునైన తనను ఎంపీగా పంపడమే సామాజిక సాధికారితకు నిదర్శనమన్నారు. మన జీవితాల్లో వెలుగులు నింపే వైఎస్ జగన్ వంటి వ్యక్తి కోట్ల మందిలో ఒకరే ఉంటారని చెప్పారు.

బడ్జెట్‌లో అధిక శాతం బడుగు, బలహీన వర్గాలకే : మాజీ మంత్రి పార్థసారథి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి మాట్లాడుతూ జగన్ సీఎంగా వచ్చాక రాయలసీమ, కృష్ణా, గుంటూరు లాంటి జిల్లాల్లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెద్ద పీట వేశారన్నారు. కేబినెట్‌లో 70 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారన్నారు. ప్రత్యేక జీవోలు తీసుకువచ్చి మరీ నామినేటెడ్ పదవుల్లో 50 శాతం ఈ వర్గాలకు ఇచ్చారన్నారు. బడ్జెట్‌లో రూ.7 లక్షల కోట్లతో రూ.4 లక్షల కోట్లకు పైన బడుగు, బలహీన వర్గాలకే కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యేలు పెండెం దొరబాబు, ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, వరుదు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడు సామాజిక సాధికార సభలో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్

కడప నగరంలో సాధికార గీతిక

- అంగరంగ వైభవంగా సామాజిక సాధికార బస్సు యాత్ర
- నృత్యాలు, పాటలు, జై జగన్ నినాదాలతో మార్మోగిన నగరం
- పూలు, హారతులు, గజమాలలతో ఘన స్వాగతం

సాక్షి ప్రతినిధి, కడప / కడప కార్పొరేషన్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సాధించిన సామాజిక సాధికారత కడప నగరంలో పాటలై పొంగింది. గురువారం నగరంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర వేలాది ప్రజలతో జైత్రయాత్రలా సాగింది. గురువారం ఉదయం నుంచే కడప నగరంలో ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. నృత్యాలు, పాటలు, జై జగన్ నినాదాలతో యాత్ర అంగరంగ వైభవంగా సాగింది. మధ్యాహ్నం 3.25 గంటలకు యూఎస్ మహల్ నుంచి బస్సు యాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. స్థానిక ప్రజలు, మహిళలు పూలు, గజమాలలు, మంగళ హారతులు, బాణసంచాతో అడుగడుగునా యాత్రకు బ్రహ్మరథం పట్టారు. పాత బస్టాండులో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అశేష జనవాహిని మధ్య జరిగిన సభలో మంత్రులు, పలువురు మంత్రులు సీఎం జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సాధించిన సాధికారతను వివరించారు. ప్రసంగాల్లో జగన్ పేరు వచ్చిన ప్రతిసారీ ప్రజల హర్షాతిరేకాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది.



వైఎస్సార్ జిల్లా కడపలో నిర్వహించిన సభలో పాల్గొన్న జనవాహినిలో ఓ భాగం

సంఘ సంస్కర్త సీఎం జగన్: మంత్రి సురేష్

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే ఆలోచనలు కలగలిపిన పాలనతో సీఎం వైఎస్ జగన్ సామాజిక సంఘ సంస్కర్తగా నిలిచారని మంత్రి ఆదిమూలపు సురేష్ అభివర్ణించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలలోని ఉప కులాలను కూడా సీఎం వైఎస్ జగన్ ఉన్నత స్థితికి తెస్తున్నారని తెలిపారు. అగ్రకులాల సరసన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ విద్యార్థులు చదువుకునేలా ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం తెచ్చారన్నారు. మన ఆత్మగౌరవం నిలిపిన జగనన్నకు అండగా నిలవాలని కోరారు.



మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేశ్

జగనన్న ఆలోచనకు అండగా నిలుద్దాం: ఎమ్మెల్సీ రవిబాబు

అణచివేతకు గురైన బిడ్డలను సామాజికంగా, రాజకీయంగా ఎదిగేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అండగా నిలవాలని ఎమ్మెల్సీ కుంభా రవిబాబు కోరారు. 40 ఏళ్లుగా పేదల శ్రమశక్తి, ఆలోచన విధానాన్ని దోపిడీ చేసిన చంద్రబాబు రూ.6 లక్షల కోట్లకు ఎదిగారన్నారు.

చంద్రబాబు వల్లంతా అవినీతి మచ్చే : డిప్యూటీ సీఎం నారాయణస్వామి

సీఎంగా సుదీర్ఘకాలం పని చేసిన చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం వీసమెత్తు కూడా పనిచేయలేదని తెలిపారు. బాబు వల్లంతా అవినీతి మచ్చే ఉందని ఎద్దేవా చేశారు. మూడు తరాల క్రితమే వైఎస్ కుటుంబం సామాజిక న్యాయం పాటించిందని తెలిపారు. జగనన్న సర్కార్‌లో స్కావెంజర్ బిడ్డకు కూడా కార్పొరేట్ విద్య అందుతోందన్నారు. పేదల ఉన్నతికి అనుక్షణం తపించే సీఎం వైఎస్ జగన్‌ను మన జాతి కోసం మరోమారు గెలిపించుకోవాలని కోరారు.

సామాజిక న్యాయం నినాదం కాదు.. విధానం: డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సామాజిక న్యాయం నినాదంగానే ఉండేదని, ఇప్పుడు సీఎం జగన్ పాలనలో అది ఓ విధానమైందని డిప్యూటీ సీఎం ఎస్‌బీ అంజాద్‌బాషా చెప్పారు. సీఎం వైఎస్ జగన్ సామాజిక సాధికారితను ఆచరణలో చూపెట్టి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. కడప ప్రజలు తనను రెండు సార్లు అత్యధిక మెజార్టీతో అసెంబ్లీకి పంపితే, సీఎం వైఎస్ జగన్ డిప్యూటీ సీఎం పదవి ఇచ్చి ఆయన సరసన కూర్చోబెట్టుకున్నారని చెప్పారు.

సంక్షేమం, సామాజిక న్యాయం సమపాళ్లలో..: ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధికి ఎంత ప్రాధాన్యత ఇచ్చారో సామాజిక న్యాయానికీ అంతే ప్రాధాన్యత ఇచ్చారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. కేబినెట్‌లో 70 శాతం మంత్రులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలేనని చెప్పారు. రాజ్యసభ సభ్యులు, నామినేటెడ్ పోస్టుల్లోనూ ఈ వర్గాలకే సీఎం జగన్ అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానమ్, ఎమ్మెల్సీలు రమేష్‌యాదవ్, ఎంవీ రామచంద్రారెడ్డి, పోతుల సునీత, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మాజీ ఎంపీ బుట్టా రేణుక, కడప మేయర్ సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే విద్యార్థుల సాధికారత



విశాఖలో విద్యార్థుల భారీ ర్యాలీ

సీతమ్మధార (విశాఖ ఉత్తర): 'విద్యార్థుల సాధికారత జగనన్నతోనే సాధ్యం' అంటూ విశాఖ వేదికగా విద్యార్థిలోకం నినదించింది. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం విశాఖ రీజినల్ కో–ఆర్డినేటర్ జానకీరామ్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం పాత జైళ్ల రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పానుగంటి చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మేలు కోసం వైఎస్సార్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంతో ఒకడుగు ముందుకేస్తే.. సీఎం వైఎస్ జగన్ మాత్రం నాలుగడుగులు ముందుకేసి అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో కార్పొరేట్ విద్యను ఉచితంగా అందిస్తున్నారని కొనియాడారు. విద్యార్థిలోకమంతా జగనన్నకు రుణపడి ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు నవీన్ దాస్, బాలాజీ, కిరణ్, భరత్, ఆదిత్య, సురేష్, శ్రీనివాస్, అరవింద్, వాసు, అజయ్, భారీగా వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైతన్య

'ఈనాడు' వక్ర బుద్ధి..

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో సామాజిక సాధికార యాత్ర విజయవంతం

సభ ముగిసిన తరువాత ఫొటోలతో ఈనాడు వక్రీకరణ.. అదీ ఓ బీసీ నేతను ప్రస్తావిస్తూ..

సాక్షి, అమరావతి : పెత్తందార్ల పెద్ద రామోజీరావు మరోసారి చిన్న బుద్ధిని చూపించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చంద్రబాబు, ఈనాడు రామోజీరావుకు కలవరం కలిగిస్తోంది. అందుకే పెల్లుబుకుతున్న జనాదరణను తక్కువగా చూపించేందుకు రామోజీరావు తనకు అలవాటైన రీతిలో దిగజారుడు పాత్రికేయానికి పాల్పడుతున్నారు. అదీ.. బడుగు, బలహీన వర్గాలు నిర్వహించుకుంటున్న కార్యక్రమాలపైన బురద జల్లుతున్నారు. వైఎస్సార్‌సీపీ దిగ్విజయంగా నిర్వహిస్తున్న 'సామాజిక సాధికార బస్సు యాత్ర'కు వెల్లువెత్తుతున్న ప్రజాస్పందన వాస్తవ చిత్రాన్ని చూపించేందుకు జంకుతున్నారు. బహిరంగ సభలు ప్రారంభానికి ముందు (జనం రాక ముందు), సభ ముగిసిన తర్వాత (వక్తల ప్రసంగాలు పూర్తయి జనం వెళ్లిపోయిన తరువాత) ఖాళీ అయిన కుర్చీల ఫొటోలు తీసి ఈనాడు పత్రికలో ప్రముఖంగా ప్రచురిస్తున్నారు. బహిరంగ సభలకు జనం రావడం లేదని ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జరిగిన సామాజిక సాధికార సభకు సంబంధించి కూడా ఇలాంటి వక్ర బుద్ధే ప్రదర్శించారు. అదీ.. అసెంబ్లీ స్పీకర్‌గా ఎదిగిన ఓ బీసీ నేత ప్రసంగిస్తుండగా ప్రజలు లేరంటూ కొన్ని ఖాళీ కుర్చీల ఫొటో వేశారు. ఈ సభలో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రసంగిస్తుండగానే జనం వెళ్లిపోయారని పాఠకులను నమ్మించేందుకు పాట్లు పడ్డారు. కానీ వాస్తవం ఏమిటంటే.. ఆ సభ ముగిసి, జనం వెళ్లిపోయిన తరువాత తీసిన చిత్రాన్ని ఈనాడు ప్రచురించింది. అది కూడా సభా వేదికకు దూరంగా ఉన్న ఖాళీ కుర్చీల ఫొటోలను ప్రచురించింది. వాస్తవంగా విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో సామాజిక సాధికార యాత్ర విజయవంతమైంది. వేలాదిగా జనం తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఎల్లో మీడియా తప్ప ఇతర ప్రధాన పత్రికలు ఆ ఫొటోలను ప్రముఖంగా ప్రచురించాయి. ఇతర టీవీ చానళ్లు కూడా ఆ బహిరంగ సభ విజయవంతమైన వీడియోలను ప్రసారం చేశాయి. దాంతో ఈనాడు రామోజీ పన్నాగం బెడిసికొట్టింది.



స్పీకర్ తమ్మినేని ప్రసంగిస్తున్నప్పుడు సభలో అశేష జనవాహిని



నేడు జగ్గయ్యపేట, పాలకొండ, శ్రీశైలంలో సాధికార యాత్ర

సాక్షి, అమరావతి: నాలుగున్నరేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీఎం వైఎస్ జగన్ చేసిన మంచిని వివరించడానికి వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర శుక్రవారం నంద్యాల జిల్లాలో శ్రీశైలం, కృష్ణా జిల్లాలో జగ్గయ్యపేట, పార్వతీపురం మన్యం జిల్లాలో పాలకొండ నియోజకవర్గాల్లో జరుగుతుంది. గురువారం విజయనగరం జిల్లా బొబ్బిలి, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు, వైఎస్సార్ జిల్లా కడపలో జరిగిన సామాజిక సాధికార యాత్రకు జనం నీరాజనాలు పలికారు.

దుర్గగుడి అభివృద్ధి పనులకు 7న సీఎం శంకుస్థాపన

పెంటపాడు: విజయవాడలోని శ్రీ కనకదుర్గ, మల్లేశ్వరస్వామివార్ల ఆలయ అభివృద్ధి పనులకు డిసెంబర్ 7న సీఎం జగన్ చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నట్టు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. గురువారం రాత్రి పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడులో మీడియాతో మాట్లాడుతూ.. విజయవాడ దుర్గమ్మ గుడిని రూ.225 కోట్లతో సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. డిసెంబర్ 8న రూ.125 కోట్లతో శ్రీశైలం క్షేత్రంలో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడించారు. రూ.60 కోట్లతో సింహాచల క్షేత్రం, రూ.80 కోట్లతో అన్నవరం క్షేత్రం, రూ.70 కోట్లతో ద్వారకాతిరుమల క్షేత్రంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

ఓట్లు కోసం కాదు..
సంకల్పంతో అడుగులు

ఈరోజు మనం వేస్తున్న ప్రతి అడుగూ కొత్త శకానికి నాంది: సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: నాయకత్వం వహించే స్థానంలో ఉన్నప్పుడు మంచి సంకల్పంతో అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మన ఉద్దేశం, సంకల్పం మంచిదైతే ఆ దేవుడు తప్పకుండా ఆశీర్వదిస్తాడని, సత్సంకల్పానికి పరిస్థితులు అన్ని రకాలుగా కలిసి వస్తాయని చెప్పారు. ఉన్నత చదువులకు మరింత ఊతమిస్తూ ప్రవేశపెట్టిన వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాలకు సంబంధించి 2023 జూలై – సెప్టెంబర్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,511 జంటలకు రూ.81.64 కోట్ల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి జగన్ గురువారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో జమ చేశారు. లబ్ధిదారులనుద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే..



వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాలకు బటన్ నొక్కి నిధులు విడుదల చేస్తున్న సీఎం వైఎస్ జగన్

బాల్య వివాహాలకు తెర..
ఉన్నత చదువులకు ఊతం

పేద తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పగా చదివించి గౌరవప్రదంగా వారి పెళ్లిళ్లు చేసి వైవాహిక జీవితాలను ప్రారంభించడంలో సహాయంగా నిలిచే మంచి కార్యక్రమం ఇవాళ జరుగుతోంది. మనం లీడర్లుగా ఉన్నప్పుడు సంకల్పం మంచిదై ఉండాలి. విజన్ మోస్ట్ ఇంపార్టెంట్. ఈరోజు మనం వేసే ప్రతి అడుగులోనూ విత్తనం వేస్తున్నాం. ఇదొక ప్రేరణ అంశం కావాలి. ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు 10వ తరగతి సర్టిఫికెట్‌తోపాటు వధువుకు 18 ఏళ్లు, వరుడికి 21 ఏళ్లు కనీస వయసు ఉండాలని నిర్ణయించడం వల్ల బాల్య వివాహాలను అరికట్టవచ్చు. ఇదొక పరిష్కారం. రెండోది 10వ తరగతి సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేయడం ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించేలా మరింత ఊతం ఇస్తుంది. అమ్మఒడి పథకం ఇప్పుడు ప్రతి తల్లిని మోటివేట్ చేస్తూ తమ పిల్లలను చక్కగా చదివించేలా అడుగులు వేయిస్తోంది. పేద వర్గాలైన ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికులు అందరినీ ప్రతి సందర్భంలో అక్కున చేర్చుకుని నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీ అంటూ వారి సంక్షేమ బాధ్యతలను స్వీకరించాం. వారంతా ప్రభుత్వంలో అత్యంత ముఖ్యమైన వారని భరోసా ఇస్తూ చేయి పట్టుకుని నడిపిస్తున్నాం.

మంచి సంకల్పంతో ముందడుగు..

గత ప్రభుత్వంలో పరిస్థితి ఎలా ఉండేదని ఒక్కసారి బేరీజు వేసుకుంటే కొన్ని విషయాలు ఆశ్చర్యకరంగా అనిపిస్తాయి. గత ప్రభుత్వం ఒక మంచి పథకాన్ని తీసుకురావాలని, దానివల్ల పేదలకు మంచి జరగాలని ఏనాడూ నిజాయితీతో, చిత్తశుద్ధితో అడుగులు వేయలేదు. ఏదైనా ఒక పథకం తీసుకొస్తే సదుద్దేశం ఉండాలి. ఆ ఉద్దేశం, సంకల్పం మంచిదైతే దేవుడు కచ్చితంగా ఆశీర్వదిస్తాడు. మంచి చేసే మనసుని ఆశీర్వదిస్తాడు. పరిస్థితులు దాన్ని చేసేందుకు అన్ని రకాలుగా కలిసి వస్తాయి. అలాంటి మంచి సంకల్పంతో అడుగులు ముందుకు వేసిన పథకం ఈ కళ్యాణమస్తు, షాదీ తోఫా.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు..

ఇవాళ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయి. వాటిలో ఇంగ్లిష్ మీడియం చదువులు వచ్చాయి. నాడు – నేడుతో కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా సిద్ధమయ్యాయి. 6వ తరగతి నుంచి క్లాస్‌రూమ్‌లో డిజిటల్ బోధనతోపాటు ఐఎఫ్‌పీల ద్వారా బోధన కూడా అందుబాటులోకి వచ్చింది. 3వ తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ తీసుకొచ్చాం. 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు సమకూర్చడంతోపాటు బైలింగ్యువల్ టెక్ట్స్‌బుక్స్‌తో పిల్లలు గొప్పగా ఎదగాలని తాపత్రయపడుతూ అడుగులు వేస్తున్నాం.

తల్లులను ప్రోత్సహిస్తూ..
తలరాతలు మారుస్తూ

వీటన్నింటికీ తోడు తమ పిల్లలను బడులకు పంపే విధంగా తల్లులను మోటివేట్ చేస్తూ 'అమ్మ ఒడి' తెచ్చాం. అమ్మ ఒడి వర్తిస్తుంది కాబట్టి పిల్లలను తప్పకుండా ఇంటర్ కూడా చదివిస్తారు. ఒక్కసారి ఇంటర్ వరకు పిల్లలను చదివించాక ఆ తర్వాత జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన తోడుగా అందుబాటులో ఉన్నాయనే విషయం మెదడుకు తడుతుంది. విద్యాదీవెన ద్వారా పూర్తి ఫీజు అందుతుందని, తమకు రూపాయి కూడా ఖర్చు లేకుండా పిల్లలను చదివించగలమని గ్రహిస్తారు. కాలేజీలలో పిల్లలను చేరిస్తే వసతి దీవెన కింద ఏడాదికి రూ.20 వేల వరకు అందుతుందని మనసుకు తడుతుంది. అప్పుడు పిల్లల్ని కనీసం గ్రాడ్యుయేషన్ వరకు చదివించేలా తల్లిదండ్రులు మోటివేట్ అవుతారు. ఒక్కసారి పిల్లలను గ్రాడ్యుయేట్ స్థాయి వరకు చదివించడం వల్ల జనరేషన్ చేంజ్ వస్తుంది.

గొప్ప మార్పులకు చిహ్నం..

సంతోషకరమైన విషయం ఏమిటంటే కల్యాణమస్తు, షాదీ తోఫా కింద ఇవాళ లబ్ధి పొందుతున్న 10,511 జంటలలో 8,042 మందికి అమ్మ ఒడి / జగనన్న విద్యా దీవెన / జగనన్న వసతి దీవెన ద్వారా కూడా ప్రయోజనం చేకూరిందనే విషయం నాకు చాలా ఆనందాన్నిస్తోంది. ఇది గొప్ప మార్పులకు చిహ్నం. రాబోయే రోజుల్లో వంద శాతం నమోదు కావాలని కోరుకుంటున్నా.

పాల్గొన్న మంత్రులు, ఉన్నతాధికారులు

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ, సమాచార శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖల మంత్రి గుమ్మనూరు జయరామ్, బీసీ సంక్షేమశాఖ స్పెషల్ సీఎస్ జి.అనంతరాము, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఎండీ ఇంతియాజ్, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు.

46,062 జంటలకు
రూ. 349 కోట్ల లబ్ధి

ఈ ఏడాది జూలై నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన వివాహాలకు సంబంధించి 10,511 జంటలను ఆశీర్వదిస్తూ రూ.81.64 కోట్ల ఆర్థిక సాయాన్ని ఇవాళ బటన్ నొక్కి పథకం ద్వారా నేరుగా వారి తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం. ఈ పథకం ద్వారా ఇప్పటికే మూడు త్రైమాసికాల్లో మూడు విడతల్లో ఆర్థిక సాయాన్ని అందించాం. 2022 అక్టోబర్ నుంచి మొదలు పెడితే ఈరోజు ఇస్తున్న నాలుగో విడతతో కలిపి మొత్తం 46,062 జంటలకు రూ.349 కోట్ల మేర తల్లుల ఖాతాల్లోకి జమ చేసినట్టైంది.

నాడు మూలబడ్డ పథకం

చదువు అనే అస్త్రంతో పిల్లల తలరాతలు మారే పరిస్థితి ఏర్పడుతుంది. పిల్లలు పేదరికం నుంచి బయటపడే గొప్ప పరిస్థితి కూడా వస్తుంది. వీటన్నింటినీ మనసులో పెట్టుకునే ఈ పథకాన్ని తెచ్చాం. మనం అధికారంలోకి రాకముందు గతంలో ఇలాంటి పథకానికి పదో తరగతి వరకు చదివి ఉండాలనే నిబంధన లేదు. అది కూడా నాడు అరకొరగా ఇచ్చారు. ఇక 2018 నాటికి పథకాన్నే పక్కన పడేశారు. ఇంత మందికి ఇచ్చిన పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదు. నాడు అసలు ఎప్పుడిస్తారో తెలియదు. ఇచ్చే దాంట్లో పారదర్శకత, మోటివేషన్, చిత్తశుద్ధి ఏమాత్రం లేదు. కానీ ఈరోజు మనం చిత్తశుద్ధితో, అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేయాలనే తపనతో ప్రతి త్రైమాసికం ముగిసిన వెంటనే వెరిఫికేషన్ చేసి కల్యాణమస్తు, షాదీ తోఫా డబ్బులను తల్లుల ఖాతాల్లో జమ చేసే పద్ధతి తెచ్చాం. 10వ తరగతి సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేయడం వల్ల కచ్చితంగా టెన్త్ వరకు చదువుతారు. 18 సంవత్సరాల వరకు ఆగాలి కాబట్టి ఉన్నత చదువులపై దృష్టి సారిస్తారు. దీనివల్ల గొప్ప మార్పు సాకారమవుతుంది.

నేడు నిండు మనసుతో

గతంలో మైనార్టీలకు రూ.50 వేలు మాత్రమే అదీ కొంత మందికే ఇచ్చారు. అది కూడా ఎప్పుడిస్తారో తెలియదు. ఇవాళ మనం మైనార్టీలకు నిండు మనసుతో ఏకంగా లక్ష రూపాయలు ఇస్తున్నాం. అది కూడా పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని చెబుతున్నాం. తద్వారా పిల్లలను చదివించేందుకు రూ.లక్ష మైనార్టీలకు ఊతమిచ్చినట్లు అవుతుంది. దివ్యాంగులకు ఈ పథకం ద్వారా రూ.1.50 లక్షలు ఇస్తున్నాం. ఎస్సీలకు గత ప్రభుత్వం రూ.40 వేలు మాత్రమే ఇస్తే ఇవాళ మనం రూ.లక్ష ఇస్తున్నాం. ఎస్టీలకు గత సర్కారు రూ.50 వేలు ఇస్తే ఇప్పుడు మనం రూ.లక్ష అందచేస్తున్నాం. ఇక బీసీలకు గతంలో రూ.35 వేలు మాత్రమే ఇచ్చిన పరిస్థితి నెలకొనగా ఇప్పుడు రూ.50 వేలు ఇస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకైతే కులాంతర వివాహాలకు ఏకంగా రూ.1.20 లక్షలు ఇస్తున్నాం. ఇలా చదువులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ తల్లిదండ్రులంతా తమ పిల్లల్ని గొప్పగా చదివించే దిశగా అడుగులు వేసేలా తోడుగా నిలుస్తున్నాం. ఈ కార్యక్రమం ప్రజల్లోకి వెళ్లే కొద్దీ చాలా మందికి ప్రోత్సాహంగా నిలవాలని తాపత్రయ పడుతున్నాం.

పెళ్లి సమయంలో ఆదుకుంది



నేను ఆంధ్రా యూనివర్సిటీలో ఎంఎస్సీ సైకాలజీ పూర్తి చేశా. మూడు నెలల క్రితం వివాహమైంది. వితంతువైన మా అమ్మ నా పెళ్లి సమయంలో ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడింది. వలంటీర్ వచ్చి వైఎస్సార్ కళ్యాణమస్తు పథకం గురించి చెప్పడంతో దరఖాస్తు చేసుకున్నా. నాలాంటి ఎంతోమందికి ఇది ప్రయోజనం చేకూరుస్తోంది. అమ్మకు వితంతు ఫించన్ వస్తోంది. పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉన్న మా అమ్మ రుణం తీసుకుని చిన్న కిరాణా వ్యాపారం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. నాన్న బతికున్న సమయంలో అనారోగ్యంతో మంచానికే పరిమితమైతే ఫించన్ అందించారు. మీ ప్రభుత్వం ద్వారా రూ.3 లక్షలకుపైగా లబ్ధి పొందాం. మీ పథకాలతో ప్రభుత్వం పేదలకు పెద్ద సంఖ్యలో ప్రయోజనం చేకూరుస్తోంది.

– విశాఖ కలెక్టరేట్ నుంచి
పితాని ప్రశాంతి, లబ్ధిదారురాలు

పేదింటి బిడ్డల చిరునవ్వుకు మీరే కారణం



సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా చిన్న ఉద్యోగం చేస్తున్నా. మేం ముగ్గురం ఆడపిల్లలం. నా పెళ్లి సమయంలో తల్లిదండ్రులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడ్డారు. కళ్యాణమస్తు ద్వారా రూ.75 వేలు సాయం అందింది. నాకు చదువుకోవడం అంటే ఇష్టం. స్థోమత లేకపోవడంతో దూరవిద్యలో డిగ్రీ పూర్తి చేశా. చదుకునేందుకు ఇప్పటి మాదిరిగా ఆర్థిక తోడ్పాటు ఉంటే ఇంకా బాగా చదువుకునేదానిని. మాకు అన్ని పథకాలు అందుతున్నాయి. నాలాంటి పేదింటి బిడ్డల చిరునవ్వుకు మీరే కారణం. మా నమ్మకం, భవిష్యత్ మీరే జగనన్నా! నా తల్లిదండ్రులకు కుమారుడు లేని లోటును మీరు తీర్చారు.

– కాకినాడ కలెక్టరేట్ నుంచి దేవి, లబ్ధిదారు

పెద్దన్నలా పెళ్లి బాధ్యత తీసుకున్నారు..



నేను డిగ్రీ బయో టెక్నాలజీ చదివా. మేం ఇద్దరం ఆడపిల్లలం. మా ఇంటి పెద్ద కుమారుడిలా మీరు నా పెళ్లి బాధ్యత తీసుకున్నారు. ఎంతోమంది పేద కుటుంబాలను ఆదుకుంటున్నారు. మాకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. మా కుటుంబానికి రూ.5 లక్షల వరకు లబ్ధి చేకూరింది. ఎన్నెన్నో పథకాల ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ మేలు చేస్తున్నారు. పదో తరగతి పాస్ కావాలనే నిబంధన ఎంతో మంచిది. ఆడపిల్లలకు 18 ఏళ్లు నిండాలన్న షరతు కూడా మంచిదే. దీనివల్ల బాల్య వివాహాలు ఆగిపోతాయి. మా కడప నగరంలో అభివృద్ధి చక్కగా కనిపిస్తోంది. మీకోసం నేను అల్లాకి దువా చేస్తా.

– సయ్యద్ సదఖాన్,
లబ్ధిదారు, కడప కలెక్టరేట్ నుంచి

చదువులకు ప్రోత్సాహం



గత ప్రభుత్వం 17,709 మంది లబ్ధిదారులకు రూ.68.68 కోట్లు ఎగ్గొట్టింది. వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా ద్వారా ఇప్పుడు సీఎం జగన్ ఉదారంగా మరింత సాయం చేస్తున్నారు. ఇది గొప్ప ఆలోచన. అక్షరాస్యత పెరిగేలా, చదువులను ప్రోత్సహిస్తూ పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలనే నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు 11.6 శాతం ఉన్న పేదరికం ఈరోజు 6 శాతానికి దిగి రావటానికి సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాలే కారణం. పేదలను మోసం చేయడానికి చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు చేస్తుంటే మేం సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా వాస్తవాలు వివరిస్తున్నాం. యాత్రకు మంచి ప్రజాదరణ లభిస్తోంది.

– మేరుగు నాగార్జున,
సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

సీఎం జగన్‌కు టీటీడీ ఉద్యోగుల కృతజ్ఞతలు

సాక్షి, అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగుల ప్రతినిధులు పలువురు గురువారం సీఎం వైఎస్ జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు ప్రభుత్వ గుర్తింపు ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు వెంకటరామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా ఉద్యోగులకు ఇస్తున్న పిల్లల సంరక్షణ సెలవులను ఎప్పుడైనా ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించాలని కోరగా.. సీఎం సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా చంద్రయ్య, టీటీడీ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్, ఏపీ సచివాలయ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు సత్య సులోచన, సచివాలయ మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు దేవి తదితరులు పాల్గొన్నారు.

150 స్పెషలిస్ట్ వైద్య పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

వచ్చే నెల 11, 13, 15 తేదీల్లో వాక్–ఇన్ ఇంటర్వ్యూలు

సాక్షి, అమరావతి: రాష్ట్ర వైద్య శాఖ పరిధిలోని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్(గతంలో ఏపీవీవీపీ) ఆస్పత్రుల్లో 13 స్పెషాలిటీల్లో 150 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్(సీఏఎస్ఎస్) పోస్టుల భర్తీకి ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. వాక్–ఇన్ రిక్రూట్‌మెంట్ ద్వారా శాశ్వత, కాంట్రాక్ట్ పద్ధతుల్లో పోస్టుల భర్తీ చేపట్టనున్నామని బోర్డ్ మెంబర్ సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. వచ్చే నెల 11వ తేదీ జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, డెర్మటాలజీ, ఫోరెన్సిక్ సైన్స్, 13వ తేదీ గైనకాలజీ, అనస్థీషియా, ఈఎన్‌టీ, పాథాలజీ, 15వ తేదీ పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, ఆప్తమాలజీ, రేడియాలజీ, సైకియాట్రీ విభాగాల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అర్హులైన అభ్యర్థులు గుంటూరు జిల్లా తాడేపల్లి పాతూరు రోడ్డులోని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కార్యాలయంలో షెడ్యూల్ ప్రకారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట మధ్యలో ఇంటర్వ్యూలకు హాజరవ్వాల్సి ఉంటుంది. నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం https://cfw.ap.nic.in/, http://hmfw.ap.gov.in/ వెబ్‌సైట్‌లను సందర్శించవచ్చు.



సీఎం జగన్‌తో కొరియా కాన్సుల్ జనరల్ భేటీ

సాక్షి, అమరావతి: రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్(చెన్నై) చాంగ్–న్యూన్ కిమ్ గురువారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



నాగార్జున యాదవ్ వివాహ వేడుకకు హాజరైన సీఎం జగన్

సాక్షి, అమరావతి: ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ నాగార్జున యాదవ్ వివాహ వేడుకకు గురువారం సీఎం వైఎస్ జగన్ హాజరయ్యారు. తాడేపల్లిలోని సీఎస్ఆర్ కళ్యాణమండపంలో జరిగిన వివాహ వేడుకలో వరుడు నాగార్జున యాదవ్, వధువు హారికలకు ముఖ్యమంత్రి జగన్ ఆశీస్సులు అందజేశారు.

అసత్యాల తవ్వకం..

పల్నాడులో క్వార్ట్జ్ మైనింగ్ అంటూ 'ఈనాడు' అభూత కల్పనలు

అసలు అనుమతుల్లేకుండా 50 వేల టన్నుల తవ్వకం ఎలా సాధ్యం?

తవ్వకాల్లేకుండా ప్రభుత్వానికి రాయల్టీ వస్తుందా రామోజీ?

గతంలో జరిగిన మైనింగ్ ఫొటోలతో ఈనాడు వక్రీకరణ

రాజకీయంగా బురదజల్లేందుకే ప్రజాప్రతినిధి దోపిడీ అంటూ కట్టుకథ



క్వార్ట్జ్ కొల్లగొట్టారు!
పల్నాడులో కీలక ప్రజాప్రతినిధి దోపిడీ

సాక్షి, అమరావతి: ప్రజల్లో పట్టుకోల్పోయిన టీడీపీని.. జనాలు మర్చిపోయిన చంద్రబాబును జాకీలు పెట్టి లేపేందుకు ఈనాడు రామోజీరావు ఇంత వయస్సులోనూ ఇంకా ప్రయాస పడుతూనే ఉన్నారు. గతంలో తన పార్ట్‌నర్ ప్రజలకు చేసిందేమీలేదని ఆయనకు బాగా తెలుసు. అలాగే, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నవరత్నాలతో పేదల జీవితాల్లో తీసుకొస్తున్న పెనుమార్పులు కూడా ఆయనకు తెలియందేమీకాదు. అయినా, రామోజీ ఆశ చాలా లావు కదా. సీఎం జగన్‌పైన.. రాష్ట్ర ప్రభుత్వంపైనా ప్రజల్లో ఎలాగోలా విద్వేషాన్ని రగిల్చి తన కార్యం తన బంటు కార్యం తీర్చుకునేందుకు చేయని కుట్రలేదు.. తొక్కని అశుద్ధంలేదు. ఇందులో భాగంగానే తన అసత్యాల గని నుంచి నిత్యం తప్పుడు కథనాలను తవ్వి ఈనాడులో ఎత్తిపోస్తున్నారు. తాజాగా.. గురువారం 'క్వార్ట్జ్ కొల్లగొట్టారు' అంటూ ప్రభుత్వ ప్రతిష్ఠపై ఎప్పటిలాగే బురదజల్లే ప్రయత్నం చేసి బొక్కబోర్లా పడ్డారు. వాస్తవాలు ఏమిటంటే..

క్వార్ట్జ్ తవ్వకాలకు అనుమతుల్లేవు..

నిజానికి.. రాష్ట్రంలో ఎక్కడా దేవుడి మాన్యంలో ఎలాంటి మైనింగ్ కార్యకలాపాలు జరగడం లేదు. అసలు మైనింగ్ జరగకుండా ఏకంగా 50 వేల టన్నుల ఖనిజం ఎలా తవ్వారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈనాడు చెబుతున్నట్లు పల్నాడు జిల్లా కారంపూడి మండలం సింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూముల్లో క్వార్ట్జ్ తవ్వకాలకు మైనింగ్ శాఖ ఎటువంటి అనుమతులు మంజూరుచేయలేదు. 2012లో దేవదాయ శాఖ సింగరుట్ల ఆలయ పరిధిలోని బ్లాక్ 28 ప్రాంతంలో పదెకరాల భూమిని రమాదేవి అనే వ్యక్తికి మైనింగ్ కార్యకలాపాల కోసం లీజుకిచ్చింది. అయితే, 2022లో ఈ మైనింగ్ అనుమతులను గనుల శాఖ రద్దుచేసింది. అలాగే, 2021లో ఇదే దేవాలయానికి చెందిన మరో 25 ఎకరాల భూమిని మైనింగ్ కార్యకలాపాల కోసం దేవదాయ శాఖ అధికారులు వేలం నిర్వహించారు. ఇందులో ఇద్దరు వ్యక్తులు పాల్గొని 12.5 ఎకరాల చొప్పున దక్కించుకున్నారు.

పాత ఫొటోలతో కట్టుకథ..

రాష్ట్రంలో ఎక్కడా అక్రమ మైనింగ్‌లకు అవకాశమేలేదు. అసలు పల్నాడులో క్వార్ట్జ్ మైనింగ్ చేసిన ఉదంతాలే లేవు. గతంలో ఆ ప్రాంతంలో జరిగిన మైనింగ్ ఫొటోలతో ఈనాడు తప్పుడు కథనాలు ప్రచురించడం దారుణం. కనీసం వాస్తవాలను తెలుసుకునేందుకు సంబంధిత అధికారులను కూడా సంప్రదించకపోవడం సరికాదు. ఇటువంటి తప్పుడు రాతలపై ఈనాడుపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

– వీజీ వెంకటరెడ్డి, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్

అయితే.. సదరు వ్యక్తులు క్వార్ట్జ్ తవ్వకాల కోసం మైనింగ్ అధికారులకు ఎలాంటి దరఖాస్తు చేయలేదు. దీంతో గనుల శాఖ ఎటువంటి క్వార్ట్జ్ మైనింగ్ లీజులు ఇవ్వలేదు.

మైనింగ్ లేనప్పుడు రాయల్టీ ఎలా వస్తుంది!?

పల్నాడుకు చెందిన ఓ ప్రజాప్రతినిధి క్వార్ట్జ్ మైనింగ్ పేరుతో దోపిడీ చేశారని 'ఈనాడు' ఆరోపించడం విడ్డూరం. అసలు జరగని మైనింగ్ నుంచి ఏకంగా 50 వేల టన్నులకు పైగా తవ్వకం జరిగినట్లు, ఎగుమతి కూడా అయిపోయినట్లు కట్టుకథ అల్లేసింది. ఇలా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వానికి రాయల్టీ దక్కలేదంటూ ఈనాడు పెట్టిన శోకాలు మామూలుగా లేవు. అయినా.. అసలు మైనింగ్ అనుమతులే లేకుండా.. తవ్వకాలు జరపకుండా ప్రభుత్వానికి రాయల్టీ ఎలా వస్తుందో ఆ కిటుకు రామోజీనే చెప్పాలి.

మైనింగ్‌పై పటిష్ట నిఘా..

వాస్తవానికి.. రాష్ట్రంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్ట నిఘా ఏర్పాటుచేసింది. ప్రతి జిల్లాకు విజిలెన్స్ స్క్వాడ్‌లను నియమించింది. మైనింగ్‌పై ఎక్కడ ఆరోపణలు వచ్చినా ఈ బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నాయి. అలాగే, అన్నిచోట్లా చెక్‌పోస్ట్‌లను కూడా ఏర్పాటుచేసి మైనింగ్‌ను, అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో అంత పెద్దఎత్తున క్వార్ట్జ్ మైనింగ్, అక్రమ రవాణా ఎలా సాధ్యమవుతుంది రామోజీ.. మీ పిచ్చి కాని..!

తాళంకప్ప మింగిన బాలుడు

ఎండోస్కోపీ ద్వారా దానిని బయటకు తీసిన వైద్యుడు

ఖమ్మం వైద్యవిభాగం: తాళం కప్ప మింగిన బాలుడు ప్రాణాలపైకి తెచ్చుకోగా, ఆపరేషన్ లేకుండా ఎండోస్కోపీ ద్వారా దానిని ఓ వైద్యుడు బయటకు తీశారు. ఖమ్మం జిల్లాకేంద్రంలోని ఖిల్లాబజార్‌కు చెందిన మహమ్మద్ మసూద్ – రేష్మా దంపతుల ఐదేళ్ల కుమారుడు ముహాయిబ్ నర్సరీ చదువుతున్నాడు. రోజులాగే బుధవారం పాఠశాల నుంచి వచ్చిన ఆ బాలుడు తాళం కప్ప నోట్లో పెట్టుకుని ఆడుకుంటుండగా అకస్మాత్తుగా కిందకు జారి జీర్ణాశయంలోకి చేరింది. దీంతో బాలుడికి తీవ్రమైన కడుపునొప్పి ప్రారంభమై వాంతులు చేసుకోవడంతో తల్లిదండ్రులు ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆపరేషన్ చేయాలని సూచించారు. అయితే, ఆందోళన చెందిన తల్లిదండ్రులు గురువారం ఉదయం సాయిరాం గ్యాస్ట్రో లివర్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ జంగాల సునీల్‌కుమార్ పరీక్షించి ఆపరేషన్ లేకుండానే తాళం కప్పను బయటకు తీయాలని నిర్ణయించారు. అడ్వాన్స్‌డ్ పీడియాట్రిక్ ఎండోస్కోప్ విధానం ద్వారా గొంతును బెలూన్ ద్వారా పెద్దదిగా చేసి తాళం కప్పను బయటకు తీశారు. బాలుడు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. దీంతో ఆయన తల్లిదండ్రులు వైద్యుడికి కృతజ్ఞతలు తెలిపారు.

మత పరమైన రిజర్వేషన్లను రద్దు చేస్తాం: జేపీ నడ్డా

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి/సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: దేశంలో పలు రాష్ట్రాలను కుటుంబపాలన నుంచి విముక్తి కల్పించామని, తెలంగాణలోనూ కేసీఆర్ కుటుంబ పాలన నుంచి విముక్తి కల్పిస్తామని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేసి, ఆ రిజర్వేషన్లను ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు పెంచుతామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సంగారెడ్డి, నిజామాబాద్‌లలో జరిగిన బహిరంగ సభల్లో నడ్డా ప్రసంగిస్తూ.. బీఆర్ఎస్‌ను భ్రష్టాచార్ రాక్షస సమితిగా అభివర్ణించారు. ధరణి పోర్టల్ ఏర్పాటు చేసి సర్కారు భూములను చెరబట్టారని, హైదరాబాద్ మియాపూర్‌లో 692 ఎకరాల భూకుంభకోణం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎంలా మారిందని, రూ.38 వేల కోట్ల ఈ ప్రాజెక్టును రూ.1.20 లక్షల కోట్లకు పెంచి అందిన కాడికి దోచుకున్నారని ధ్వజమెత్తారు. ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లలోనూ రూ.వెయ్యి కోట్లు చేతులు మారాయని, దళితబంధు పథకంలో బీఆర్ఎస్ నాయకులు 30 శాతం కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్ సర్కారు అవినీతిపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపిస్తామని చెప్పారు. అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను జైలుకు పంపాలంటే ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ హయాంలో భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 5వ స్థానానికి చేరిందన్నారు. గరీబ్ కల్యాణ్ యోజన ద్వారా 80 కోట్ల మందికి ఉచిత రేషన్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, పసుపు శుద్ధి యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

రేపు తెలంగాణకు రాహుల్ గాంధీ

సాక్షి, హైదరాబాద్: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోమారు తెలంగాణకు రానున్నారు. ఈనెల 25న ఆయన మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. నాందేడ్ నుంచి హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 12 గంటలకు బోధన్ చేరుకోనున్న రాహుల్ అక్కడ ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు ఆదిలాబాద్‌కు వెళ్లి ప్రచార సభకు హాజరవుతారు. సాయంత్రం 4 గంటలకు వేములవాడలో జరిగే సభకు హాజరవుతారని, అక్కడి నుంచి బేగంపేటకు చేరుకుని ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్తారని గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. కాగా, ప్రియాంకాగాంధీ ఎన్నికల ప్రచార షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు జరిగాయి. 24, 25 తేదీల్లో ఆమె వరంగల్, సిద్దిపేట, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో జరిగే ఎన్నికల ప్రచార సభలకు హాజరవుతారు. మరోవైపు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. తర్వాత వర్ధన్నపేట, వరంగల్ వెస్ట్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచార సభలకు హాజరవుతారు. 25న హైదరాబాద్‌లోని పలు నియోజకవర్గాల్లో జరిగే రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లకు హాజరవుతారు.

నిశ్చయంగా – ప్రజలలో మంచి పనులు చేసేవారు ఎవరో పరీక్షించటానికి – మేము భూమిపై ఉన్న వస్తువులను దానికి అలంకారంగా (ఆకర్షణీయమైనవిగా) చేశాము.
– ఇస్లాం ధర్మం

సాక్షి
శుక్రవారం, 24 నవంబర్ 2023

కార్పొరేట్ సునామీ!

బోర్డు రూం కుట్రలు, కార్పొరేట్ దిగ్గజ సంస్థలు చేతులు మారడం వగైరాలు ప్రపంచానికి కొత్త కాదు. కానీ చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్ ఏఐలో పుట్టుకొచ్చిన సునామీ అందరినీ దిగ్భ్రాంతి పరిచింది. చిత్రమేమంటే... ఏం జరిగిందో అందరూ అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగానే అనేక మలుపులు తిరిగి అది కాస్తా చప్పున చల్లారింది. ఈ మొత్తం వ్యవహారమంతా కేవలం అయిదంటే అయిదే రోజుల్లో పూర్తయింది. డైరెక్టర్ల బోర్డు బయటకు నెట్టేసిన వ్యక్తే దర్జాగా వెనక్కి రావటం, బోర్డు సభ్యులతో సహా కంపెనీలో ఎవరినైనా తొలగించే అధికారం చేజిక్కించుకోవటం, ఆయన్ను బయటికి పంపినవారే చివరకు పదవులు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడటం ఈ వివాదానికి కొసమెరుపు. కేవలం నలుగురు డైరెక్టర్లకు వ్యతిరేకంగా 95 శాతంమంది సిబ్బంది తిరగబడటం, తామంతా రాజీనామా చేస్తామని హెచ్చరించటం, వారితో ఇన్వెస్టర్లు సైతం చేతులు కలపటం కనీవినీ ఎరుగనిది. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో అద్భుతాలు సృష్టించగల ఉపకరణాలను సృష్టించటమే ధ్యేయంగా శామ్యూల్ ఆల్ట్‌మాన్ 2015లో స్టార్టప్ కంపెనీ ఓపెన్ ఏఐ స్థాపించాడు. మరో నాలుగేళ్లకు మైక్రోసాఫ్ట్, ట్విటర్ సహా కొన్ని సంస్థలు, కొందరు వ్యక్తులూ అందులో పాలుపంచుకున్నారు. దాని పరిశోధనలు స్వల్ప కాలంలోనే అద్భుత ఆవిష్కరణలకు దారితీసి ఓపెన్ ఏఐ సిలికాన్ వ్యాలీలో 8,000 కోట్ల డాలర్ల దిగ్గజ సంస్థగా ఆవిర్భవించింది. అది ఏడాదిక్రితం తీసుకొచ్చిన చాట్‌జీపీటీ స్మార్ట్ ఫోన్ తర్వాత అంతటి గొప్ప ఆవిష్కరణగా గుర్తింపుపొందింది. అంతేకాదు, అది ముున్ముందు మానవాళి మనుగడకు సైతం ముప్పుగా పరిణమించవచ్చన్న భయాందోళనలూ బయల్దేరాయి. దాన్ని అదుపు చేసేందుకు ఎలాంటి చట్టాలు అవసరమో ప్రపంచ దేశాధినేతలంతా చర్చించుకుంటున్నారు. అమెరికా, బ్రిటన్, యూరొపియన్ యూనియన్‌లు ఇప్పటికే చట్టాలు చేశాయి. మన దేశం కూడా ఆ పనిలోనే వుంది. కృత్రిమ మేధతో దేశదేశాల పౌరుల గోప్యతకూ, ముఖ్యంగా మహిళల, పిల్లల భద్రతకూ రాగల ముప్పు గురించిన భయసందేహాలు అంతటా ఆవరించాయి. రక్షణ రంగ వ్యవస్థల్లోకి, మరీ ముఖ్యంగా సైనిక స్థావరాల్లోకి ఇది ప్రవేశిస్తే రెప్పపాటులో భూగోళం బూడిదగా మారుతుందన్న హెచ్చరికలు వస్తూనే వున్నాయి. సురక్షితమైన కృత్రిమ మేధ మాత్రమే ప్రపంచానికి అవసరమంటూ అల్ట్రూయిజం వంటి టెక్ ఉద్యమాలూ బయల్దేరాయి.

ఈ నేపథ్యంలో అసలు ఓపెన్ ఏఐలో ఏం జరిగిందన్న ఆసక్తి, ఆత్రుత వుండటం సర్వసాధారణం. విషాదమేమంటే సంస్థ ఎగ్జిక్యూటివ్‌గా వున్న శామ్ ఆల్ట్‌మాన్‌కూ, డైరెక్టర్ల బోర్డుకూ మధ్య ఏర్పడ్డ లడాయి ఏమిటన్నది వెల్లడికాలేదు. ఆల్ట్‌మాన్ దేన్నీ సూటిగా, స్పష్టంగా చెప్పటం లేదని ఇప్పుడు నిష్క్రమించిన డైరెక్టర్లు ఆరోపించారు. ఆయన దేన్ని దాచటానికి ప్రయత్నించాడో, ఏ విషయంలో వారికి స్పష్టత రావటంలేదో వివరించలేదు. సరిగ్గా ఇదే కీలకమైనది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వ్యక్తమవుతున్న భయాందోళనలకూ, ఈ వివాదానికీ సంబంధం వుండే అవకాశం లేకపోలేదని కొందరి విశ్లేషణ. కృత్రిమ మేధతో పరిశోధనలు సాగిస్తున్నది ఓపెన్ ఏఐ మాత్రమే కాదు... దాంతోపాటు అమెరికాలోనే ఆంత్రోపిక్, స్కేల్ ఏఐ, విజ్.ఏఐ, డీప్ 6 వంటి 50 సంస్థలున్నాయి. ఇవిగాక మన దేశంతోపాటు అనేక దేశాల్లో పలు సంస్థలు కృత్రిమ మేధపై పని చేస్తున్నాయి. ఎలాంటి నిబంధనలూ, నియంత్రణలూ లేని వర్తమాన పరిస్థితుల్లో ఆర్నెల్లపాటు కృత్రిమ మేధ పరిశోధనలపై మారటోరియం విధించాలని టెక్ నిపుణులు కొందరు ఆమధ్య సూచించారు. కృత్రిమ మేధలో పరిశోధనలు చేస్తున్న ఎలిజార్ యుడ్కోవ్‌స్కీ ఈ టెక్నాలజీ తెలివితేటల్లో మనుషుల్ని మించిపోతుందని, చివరకు వారినే మింగేస్తుందని, చివరకు మనమంతా నియాండర్‌తల్ యుగానికి తిరోగమించటం ఖాయమని జోస్యం చెప్పాడు.

అయితే కృత్రిమ మేధతో రాగల ప్రమాదాల గురించి కొందరు అతిగా మాట్లాడుతున్నారన్న విమర్శలూ వున్నాయి. మానవాళికి ముప్పు తెచ్చే అగ్ని పర్వతాలు, గ్రహశకలాలు, అణ్వాయుధాలకన్నా అదేమీ పెద్ద ప్రమాదకారి కాదని వారి వాదన. భయాందోళనల మాటెలావున్నా దాని శక్తి సామర్థ్యాలు, ఉపయోగాలు కాదనలేనివి. రెండువేల ఏళ్లనాడు వర్ధిల్లిన పురాతన లిపుల్లో ఏం నిక్షిప్తమైవున్నదో వెలికితీసింది కృత్రిమ మేధ ఆధారంగా అందుబాటులోకి వచ్చిన ఉపకరణాలే. చరిత్రలో తొలికాలపు గ్రీకులు రాసినదేమిటో అర్థం చేసుకోవటానికి మూడువేల యేళ్లు పట్టింది. మయన్లు లిఖించిన పదాల కూర్పులోని రహస్యమేమిటో తెలుసుకోవటానికి రెండు శతాబ్దాలు పట్టింది. కానీ ఏఐ అలాంటి సంక్లిష్టమైన లిపులను క్షణాల్లో తేటతెల్లం చేస్తోంది. అందువల్ల ప్రాచీన మానవుల జీవన విధానంపై మన అవగాహన పెరిగింది. ఇక వైద్యపరంగా కృత్రిమ మేధ సాధిస్తున్నది అపారం.

శామ్ ఆల్ట్‌మాన్‌కు గురు సమానుడు స్టీవ్ జాబ్స్. మరొకరితో కలిసి ఆయన నెలకొల్పిన యాపిల్ సంస్థకు ఏరికోరి సీఈఓగా తెచ్చుకున్న వ్యక్తే 1985లో ఆ సంస్థనుంచి స్టీవ్ జాబ్స్‌ను వెళ్లగొట్టడం, తదనంతర పరిణామాల్లో జాబ్స్ తిరిగి అదే సంస్థకు రావటం చరిత్ర. ఇప్పుడు ఆల్ట్‌మాన్‌కు కూడా అదే జరిగింది. ఏదేమైనా ఓపెన్‌ఏఐలో జరిగిందేమిటో, పరిశోధనల దశ, దిశ ఎలా వున్నాయో తెలుసుకోవటం ప్రపంచ ప్రజానీకం హక్కు. అది తేటతెల్లం చేయాల్సిన బాధ్యత సంస్థలపై వుంది. కేవలం మానవాళి మంచికి మాత్రమే ఉపయోగపడేలా, ప్రభుత్వాలతో సహా ఎవరూ ఏఐని దుర్వినియోగం చేయకుండా కట్టుదిట్టమైన నియంత్రణలు విధించటం తక్షణావసరం.

పర్యావరణ హిత జీవనశైలి అవశ్యం

విశ్లేషణ



డా౹౹ పి. పృథ్వీకర్ రెడ్డి

క్రమపద్ధతి లేని ఉష్ణోగ్రత, వర్షపాతాల రూపంలో వాతావరణ మార్పు పరిణామాలు అనుభవిస్తున్నాం. ఒక శతాబ్దానికి పైగా, మండుతున్న శిలాజ ఇంధనాలు, అసమానమైన, నిలకడలేని శక్తి, భూవినియోగాల వలన, యావత్ ప్రపంచం మితిమీరి వేడెక్కడానికి దారితీసిందని, వాతావరణ మార్పును పరిశీలించడానికి నియమింపబడిన ఇంటర్‌గవర్నమెంటల్ ప్యానెల్ తన నివేదికలో నిర్ధారించింది. పర్యావరణాన్ని రక్షించడానికి సమగ్రమైన ప్రతిస్పందన, ప్రతి ఒక్కరికీ దానిని రక్షించాలనే భావన అనివార్యం. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈ విపరీత పర్యావరణ సవాలును ఎలా ఎదుర్కోవాలనే విషయమై సతమతమవుతున్నాయి. పర్యావరణ రక్షణకు ఉపయోగపడే స్థిరమైన జీవనశైలి, ప్రతి వ్యక్తి తీసుకునే చర్యలు పెద్ద మార్పును తేగలవు.

గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి తక్షణ, నిశ్చయాత్మకమైన ప్రయత్నాల అవసరం ఎంతైనా ఉంది. దీనికి గాను వాతావరణ నిపుణులు, సరఫరా, వినియోగ ప్రవర్తన వైపు పరిష్కారాలు ప్రతిపాదించారు. ఇందులో ఉద్గారాలు, వాటి నిర్వహణ, సాంకేతిక ఎంపికలు, జీవనశైలి మొదలైన వాటిని లక్ష్యంగా చేసుకుని, పరిష్కారాలు సూచించారు. వినియోగ నిర్వహణ అనునది, ఉత్పత్తి వ్యవస్థల నుండి వచ్చే ప్రతికూల పర్యావరణ ప్రభావాలను తగ్గించడం కొరకే గానీ, నాణ్యమైన జీవితం కోల్పోవడానికి కాదనీ వక్కాణించారు. ఈ ప్రయత్నంలో, వ్యక్తిగత ప్రవర్తన ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మన దేశంలోని నీతి ఆయోగ్, ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం(యూఎన్‌డీపీ) వారిచే సంయుక్తంగా ఒక కార్యాచరణ నివేదిక 2023లో విడుదల అయింది. భారతదేశంతో సహా అనేక దేశాలలో నిర్వహించిన అధ్యయనాల ఫలితాలను క్రోడీకరించి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఉపయోగపడే ఏడు ముఖ్యమైన అంశాలు ఈ నివేదికలో పొందుపరచారు. వీటిలో నీటి పొదుపు, వ్యర్థాల నిర్వహణ, సుస్థిరమైన ఆహార వ్యవస్థ, ఇంధన సంరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, స్థిరమైన జీవనశైలి, ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ ఉన్నాయి. అన్ని అధ్యయనాలు భారతదేశంలో జరగనప్పటికీ, ఫలితాలు మాత్రం పర్యావరణాన్ని పరిరక్షించడానికి మనకు కూడా వర్తిస్తాయి.

ఆహార రంగం

ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆహారాన్ని సక్రమంగా వినిగించుకొని, పంట నుండి వినియోగం వరకు వృథాను తగ్గించాలి. మొక్కల ఆధారిత ఆహారాలను ఎక్కువగా తిని, జంతు ఆధారిత ఉత్పత్తులను తక్కువగా తినడం అలవాటు చేసుకోవాలి. 'ఆహారాన్ని ప్రేమించు – వ్యర్థాలను ద్వేషించు' అను నినాదం, ఆహార వృథాను తగ్గించడానికి ఉపయోగపడటంతోపాటు, ఆహారం తయారీ యజమానులలోను, చిల్లర వ్యాపారులలోను, వినియోగదారులలోను గణనీయమైన సానుకూల ఫలితాలను అందించింది. గృహ స్థాయిలో వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడం వల్ల కంపోస్ట్ తయారీకి దారితీసి, నేల సారాన్ని పెంపొందించడంలో సహాయపడింది. స్థానికంగా పండించిన, కాలానుగుణమైన, ప్రకృతి మరియు సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని వినియోగిస్తున్నవారు, శాకాహారులు, యితర వ్యక్తులతో పోలిస్తే, తక్కువ తలసరి ప్రతికూల పర్యావరణ ప్రభావాన్ని కలిగిస్తున్నారని ఫలితాలు చూపించాయి.

వ్యవసాయం, భూమి నిర్వహణ పద్ధతులు

ఉత్పాదకతను పెంచడానికి పచ్చిక బయళ్లలో చెట్లను పెంచడం, వార్షిక పంటలతోపాటు చెట్లను పెంచడం, ప్రకృతి వ్యవసాయం పాటించడం, అనగా కంపోస్ట్ ఎరువు వాడకం, కలుపు అణచివేసే కవరు పంటలు వేయడం, రసాయన ఎరువుల వాడకం నిషేధించడం, యితర సహజ/సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించడం, సారం క్షీణించిన వ్యవసాయ భూమిని పునరుద్ధరించడం, పంట మార్పిడి చేయడం, పంట వేయడానికి నేలను తక్కువసార్లు దున్నడం, డ్రిప్ లేదా స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా పంటలకిచ్చే నీటి వినియోగాన్ని, వృథాను బాగా తగ్గించడం లాంటివన్నీ పర్యావరణ పరిరక్షణకు దారి తీస్తాయి. నీటికి సంబంధించిన లెక్కలు, తనిఖీ ప్రయోగం విజయవంతమైన వ్యూహంగా నిరూపితమైంది. నీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు జేసుకోవడం, నీటి సంరక్షణ, వాతావరణ అంచనా కోసం అందుబాటులో ఉన్న సాంకేతికతను స్వీకరించడం వలన నీటి నిల్వను, వినియోగాన్ని మెరుగుపరచుకోవచ్చని ధ్రువీకరించడమైనది. ఆంధ్రప్రదేశ్‌లో, సహజ వ్యవసాయంతో బాటు, రుతుపవనాలకు ముందు అనగా వేసవి కాలంలో పంట వేయడం, స్థిరమైన వ్యవసాయం వైపు ప్రోత్సహించడం దీనికి ఒక ఉత్తమ ఉదాహరణ. ఈ పద్ధతులు నీటి సంరక్షణకు తోడ్పడుతూ, నేల నాణ్యతను సైతం మెరుగుపరుస్తున్నాయి. దీనికితోడు, రసాయన రహిత ఆహార ధాన్యాలను అందిస్తూ, భూమిలో 365 రోజుల పచ్చదనాన్ని, చల్లటి వాతావరణాన్ని యిస్తున్నాయి.



రవాణా

కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో రవాణా కీలక పాత్ర వహిస్తున్నది. పట్టణాలు, నగరాల్లో ప్రయాణించడానికి, ప్రజలు వ్యక్తిగత వాహనాలను ఉపయోగించకుండా ప్రజా రవాణాను ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి. బ్యాటరీతో నడిచే వాహనాలను ఉపయోగించడం, గమ్యస్థానాలు చేరుకోడానికి సైకిలు ఉపయోగించడం, సాధ్యమైన చోటల్లా నడవడం, ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది కలిసి వాహనాల్లో వెళ్ళడం, కార్‌పూలింగ్ పద్ధతులను పాటించడం, భౌతిక ఉనికికి బదులుగా వీడియో సాంకేతికతలను ఉపయోగించి టెలిప్రెసెన్స్‌ను పెంపొందించి రవాణా ఖర్చు తగ్గించడం వంటి చర్యలన్నీ కాలుష్యాన్ని తగ్గించడానికి ఉపయోగపడతాయి. రవాణాలో రద్దీని, ఖర్చును తగ్గించడానికి, సమర్థవంతమైన ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యం సహాయపడుతున్నది.

శక్తి సంబంధిత పదార్థాలు

శక్తి వినియోగంలో, పొదుపు ప్రవర్తన పెద్ద సవాలుగా మారింది. భవనం పైకప్పులో సోలార్‌ను అమర్చడం, వేడి నీటి కోసం సోలార్ హీటర్లను అమర్చుకోవడం, ఇంట్లో వెలుతురు, వంట కోసం బయోగ్యాస్ ఏర్పాటు చేసుకోవడం, ఎల్ఈడీ బల్బులు ఉపయోగించడం, ఇంధన సమర్థవంతమైన వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం, పైకప్పులో తోటలను పెంచడం పర్యావరణ పరిరక్షణకు గణనీయంగా దోహదపడతాయి. వంటకు మెరుగైన స్టవ్‌లు (పొయ్యిలు) వాడితే, పొగ స్థాయిలను 55 శాతం వరకు తగ్గించాయని మన దేశంలో చేసిన ప్రయోగాలు నిరూపించాయి.

అవసరమైన వ్యూహాలు

మీడియా ప్రసారాలు, ప్రకటనలు, వార్తాపత్రికలలో కథనాలు అవగాహన స్థాయిని పెంచడంలో సహాయపడతాయి. పర్యావరణ అనుకూల పద్ధతులను పాటిస్తున్న వినియోగదారులను, ప్రభుత్వాలు తగు రీతిలో ప్రోత్సహించి, ప్రశంసిస్తే ఇతరులు కూడా అనుసరిస్తారని పరిశోధనలలో తేలింది. వినియోగదారుల నిర్ణయం ప్రభావితం చేయడానికి, వస్తువులపై 'పర్యావరణ అనుకూలమైనది' అని ముద్రించాలి. వ్యర్థాలు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ఆరోగ్యకరమైన జీవనమునకు, స్థిరమైన ఆహార పద్ధతులను స్వీకరించడానికి దోహదపడుతుంది. పల్చటి ప్లాస్టిక్ కలిగించే ప్రతికూల ప్రభావాలను పాఠశాల పిల్లలకు తెలియజేసాక, వారిలో గణనీయమైన మార్పు వచ్చింది. ధూమపానం చేసేవారు, తమ సిగరెట్ పీకలను నిర్ణీత ప్రదేశంలో పడవేసేలా అవగాహన కల్పించాలి. సిగరెట్ పీకలు పర్యావరణంలోకి హానికరమైన రసాయనాలను వెదజల్లి, మైక్రోప్లాస్టిక్‌లుగా విడదీయడం వల్ల పర్యావరణం కలుషితమవుతున్నది. కుళాయిలలో నీటి ప్రవాహాన్ని తగ్గించడం, నీటి లీకేజీలను ఆపడం, పళ్ళు తోముకునేటప్పుడు కుళాయిని ఆపివేయడం వంటి చర్యల ద్వారా గృహాలలో నీటి ఆదా చేయవచ్చని అధ్యయనాలు వెల్లడించాయి. వ్యర్థాలను తగ్గించడానికి, చిన్న చిన్న మోతాదులలో వస్తువులను ప్యాకేజి చేయడం, ఒకసారి ఉపయోగించి పారవేయకుండా తిరిగి వాడటం అత్యంత ప్రభావవంతమైన మార్గాలు. సూట్‌కేసులు, ప్రింటర్లు, బూట్లు, వాషింగ్ మెషీన్లు సుదీర్ఘ కాలం ఉండేవి కొనుగోలు చేయడానికి వినియోగదారులు ఇష్టపడతారు, కాబట్టి వీటి జీవితకాలాన్ని ప్రముఖంగా కనబడేటట్లు ముద్రించాలి. తద్వారా వీటి వ్యర్థాలను తగ్గించవచ్చు. మొబైల్, టెలివిజన్, కంప్యూటర్ తయారీదారులు, వాటి వ్యర్థాలను రీసైకిల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

పైన చెప్పినట్లుగా, వ్యక్తిగత స్థాయిలో ప్రవర్తన మార్పులు వచ్చినచో, కచ్చితంగా పర్యావరణాన్ని రక్షించవచ్చు.

వ్యాసకర్త హైదరాబాద్‌లోని 'సెస్'(సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్) సీనియర్ పరిశోధకుడు । prudhvikar@cess.ac.in

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

నచ్చలేదు



డ్రెస్సింగ్ రూమ్ ఏ జట్టుకైనా పవిత్ర స్థలం. ఆటగాళ్లకు తప్ప ఎవరికీ అనుమతి ఉండని ఆ గది బయటే భారత ప్రధాని మన క్రీడాకారులను ఓదార్చి ఉండాల్సింది. మోదీ తన బెడ్‌రూమ్‌లోకి, డ్రెస్సింగ్ రూమ్‌లోకి తనను ఓదార్చడానికి వచ్చిన సందర్శకులను అనుమతిస్తారా?
– కీర్తి ఆజాద్, మాజీ క్రికెటర్

రానున్న ముప్పు



అభివృద్ధి చెందిన దేశాలలో సామాజిక ప్రయోజనాల కోసం 'డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్'ను ప్రోత్సహించడానికి సోషల్ ఇంపాక్ట్ ఫండ్‌ను ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ ప్రతిపాదించారు. దీని ద్వారా ఆయన డీప్‌ఫేక్ ప్రమాదాన్ని పునరుద్ఘాటించారు. మార్ఫింగ్ అనే మాట చిన్నదే కావచ్చు, ప్రపంచ దేశాలన్నీ కలిసి వస్తే తప్ప దీనిని ఎదుర్కోలేం.
– వసుధా వేణుగోపాల్, జర్నలిస్ట్

దేశానికి గుర్తింపు



శ్రీలంకలో గత రెండు రోజులుగా వైరల్ అవుతున్న ఉత్తమమైన వార్త ఏమిటో తెలుసా? ముల్లైతీవు నివాసి అయిన 71 ఏళ్ల అకిల తిరునాయకి ఫిలిప్పీన్స్‌లో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకం సాధించడం.
– మీరా శ్రీనివాసన్, జర్నలిస్ట్

అదే గౌరవం



ఉగ్రవాదులతో పోరాడుతూ సైనికులు 'చంపబడ్డారు', 'చనిపోయారు', 'ప్రాణాలు కోల్పోయారు' అనే పదాలకు మీడియా దూరంగా ఉండాలి. వారికి ఉన్న ఒకే ఒక పదం అమరవీరులు.
– అమోల్ అవతే, లెఫ్టినెంట్ కల్నల్

గుర్రం ఎగరావచ్చు



'స్త్రీని అర్థం చేసుకున్నానని అనుకుంటే పొరపడినట్లే. స్త్రీలు అర్థం అవడానికి కాదు, ప్రతి ఫలంగా ఏమీ ఆశించకుండా ప్రేమను పొందడానికి మాత్రమే సృష్టింపబడ్డారు' అని చాణక్య వాక్కు. దీన్ని విశ్వసించినా, లేకున్నా... అర్థం చేసుకునే ప్రయత్నాలనైతే మానకండి.
– ధ్రువ్ చౌహాన్, యూట్యూబర్

అగ్రస్థానంలో భారత్

భారతదేశంలో సుమారు 2 లక్షల గ్రామాలు పాడి పరిశ్రమకు ఆలవాలంగా ఉన్నాయి. తొమ్మిది కోట్ల కుటుంబాలకు చెందిన 45 కోట్లమంది సన్న, చిన్నకారు రైతులు, మహిళలు ప్రత్యక్ష ఉపాధి పొందుతున్నారు. గత ఆర్థిక సంవత్సరం ప్రపంచంలో పాల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానం పొందింది. అమెరికా, యూఏఈ, సౌదీ అరేబియా, బంగ్లాదేశ్, భూటాన్ తదితర దేశాలకు ఎగుమతులు చేసి కోట్లాది రూపాయల విదేశీ మారకద్రవ్యం ఆర్జించటం జరిగింది. పాడి పరిశ్రమకు గ్రామీణ భారతం ఎంతో అనుకూలంగా ఉండటం, చిన్నకారు రైతులకు, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించటంలో ఈ పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తున్నందున దీనికి మరింత వెన్నుదన్ను నివ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను దేశంలో ప్రస్తుతం ఉన్న పాడి పశువుల సంఖ్యను పెంచే దిశలో చర్యలు తీసుకుంటోంది.

భారతదేశం పాలను అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశంగా ఉన్నప్పటికీ ఉత్పత్తి, వినియోగం మధ్య భారీ తేడా ఉంది. ఈ అంతరాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు ఈ పోషక ఆహారాన్ని కల్తీ చేస్తున్నారు. ప్రమాద కరమైన డిటర్జెంట్లు, సింథటిక్స్, యూరియా, కాస్టిక్ సోడా, ఫార్మాలిన్ వంటి రసాయనాలు కలుపుతారు. ఫలితంగా జీర్ణకోశ సమస్యలు, బలహీనతలు, గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి భయంకర వ్యాధులు సంక్రమించవచ్చు.

ప్రధానంగా, పాల నిల్వ వ్యవధిని పెంచడానికి ప్రిజర్వేటివ్‌లను కలుపుతారు. నీటి పరిమాణాన్ని పెంచి చిక్కని పాలులా కన్పించేందుకు అమ్మోనియం సల్ఫేట్, బోరిక్ యాసిడ్, బెంజోయిక్ యాసిడ్, సాలిసిలిక్ యాసిడ్, హైడ్రోజన్ పెరాక్సైడ్, చక్కెర, మెలమైన్ వంటి తీవ్రమైన ప్రతికూల ఆరోగ్య ప్రభావాలను కలిగించేవాటిని కలుపుతున్నారు. కల్తీదారులపై ఉక్కుపాదం మోపి కఠిన శిక్షలు విధించాలి. ఈ మార్పు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సత్వర చర్యలు మొదలెట్టడం అభినందనీయం.

– చలాది పూర్ణచంద్ర రావు, సీనియర్ జర్నలిస్ట్
(నవంబర్ 26న శ్వేత విప్లవ సృష్టికర్త వర్గీస్ కురియన్ జయంతి)

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి.
ఈ–మెయిల్: editpage@sakshi.com

రాజ్యాంగ పఠనం మన తక్షణావసరం

తూర్పు తీరం



కె.ఎన్. మల్లీశ్వరి

1949 నవంబర్ 26వ తేదీన, రాజ్యాంగ సభలో భారత ప్రజలు తమకి తాము రాజ్యాంగాన్ని సమర్పించుకున్నారని చరిత్ర చెపుతుంది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ సభ్యులు 284 మంది రాజ్యాంగ ప్రతి మీద సంతకాలు చేశారు. ఆ సమయంలో వానజల్లులు పడుతూ ఉండడం శుభ శకునంగా భావించారట. శాస్త్రీయ దృష్టి కోణం, స్వేచ్ఛ, సమానత్వాల ఆకాంక్షలతో రాసుకున్నది రాజ్యాంగం. ఆ ప్రయత్నపు ఆమోద సమయంలో ఇటువంటి వ్యక్తీకరణ కాస్త వింతగానే ఉంటుంది. కానీ భారత రాజ్యాంగ రచనా ప్రస్థానం మొత్తం చూస్తే పై విలువలు రాజ్యాంగంలో పాదుకొల్పడానికి ఒంటి చేత్తో పోరాటం చేస్తూ, నిప్పులవాగులో నిరంతరం ఎదురీదిన అంబేడ్కర్ గుర్తుకు వస్తే ఆ చిరుజల్లులు కురవాల్సినవే అనిపిస్తుంది.

ఇంతకుముందు ఎప్పుడూ లేనంతగా రాజ్యాంగం ఇపుడు తరుచూ మాట్లాడుకునే అవసరం అయింది. ముఖ్యంగా పీడిత వర్గాలు తమ హృదయాలలో వెలిగించుకున్న ఆశాదీపం అయింది. తమ తమ మతగ్రంథాల కన్నా మిన్నగా రాజ్యాంగాన్ని ప్రాచుర్యంలోకి తీసుకు వచ్చే ప్రయత్నాలు చురుకుగా సాగుతున్నాయి. భారత రాజ్యాంగం చుట్టూ దాని ఆచరణలో విరోధాభాస కొంత ఉంది. నిజంగా రాజ్యాంగపు రక్షణ తప్పనిసరిగా కావాల్సిన వర్గాల వారు ఆ స్ఫూర్తిని ప్రకటించడం మొదలు పెట్టగానే ఆధిపత్య వర్గాలు, ప్రభుత్వాలు ఆ స్ఫూర్తిని హైజాక్ చేసే ప్రయత్నాలు మొదలు పెడతాయి.

రాజ్యాంగం శ్రమజీవులను విముక్తి చేయగలదా అన్న ప్రశ్నకి జవాబు అంత సులువు కాదు. రాజ్యాంగం ద్వారా సాధించుకోవలసిన విలువలను గుర్తిస్తూనే ఆచరణలో ఆ విలువలను నిలబెట్టలేని పరిమితులు కూడా రాజ్యాంగంలో ఉన్నాయన్నది గ్రహించాలి. ప్రజలకి రాజ్యాంగం ఇచ్చిన శక్తిమంతమైన ఆయుధం 'ఓటు' అనుకుంటాము కదా! తమని తాము పరిపాలించుకోవడానికి తమని తామే ఎన్నుకునే వ్యవస్థ మనది. దాని ప్రకారం మెజారిటీ ప్రజలు తమ సంక్షేమానికి పాటుపడే పార్టీలని ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఎన్నుకుంటారు. మరి ఆచరణలో ఇంత సింపుల్‌గా జరుతున్నదా?

కొన్నేళ్ళ కిందట 'న్యూటన్' అని ఒక సినిమా వచ్చింది. ఎన్నికలు ఎంత ఫార్స్‌గా మారిపోయాయో మనసుకు హత్తుకునేట్లు చెప్పడం కోసం త్రిముఖ నేపథ్యాన్ని తీసుకున్నారు. ప్రజల కోసం ప్రత్యామ్నాయ రాజకీయ సాధనాలతో పోరాడే మావోయిస్టులు, ఎన్నికలని నిజాయితీగా జరిపించాలనుకునే పోలింగ్ బూత్ అధికారి, ఓటు అంటే తెలియని అమాయకపు ఆదివాసీలు – ఈ ముప్పేట కథనంతో భారత ప్రజాస్వామ్యపు లొసుగులను కళ్ళకి కట్టినట్లు చూపించారు. రాజ్యాంగంలో తాము ఏమి హక్కులు పొందు పరుచుకున్నారో తెలియని ప్రజలు కోట్లాది మంది. ఓటుని హక్కుగా ప్రజలకి ఇవ్వగలిగిన రాజ్యాంగం, ఇన్నేళ్లలో ఆ ఓటు చుట్టూ ఉన్న దట్టమైన డబ్బు అల్లికని తెంపలేకపోయింది. అనేక మౌలిక హక్కులను ప్రకటించిన రాజ్యాంగం దొంతర్లుగా పేరుకుపోయిన అంతరాలను తగ్గించలేకపోయింది.



అలాగని ఇప్పటికిపుడు దేశవ్యాప్తంగా అందరినీ సమానత్వపు తాటిమీదకి తెచ్చే పూర్తి భరోసాని ఏ రాజకీయాలూ ఇవ్వలేకపోతున్నాయి. కులం, మతం, వర్గం, జెండర్ తదితర అంశాలలోని ఆధిపత్య శక్తులని అదుపు చేయగలిగే తక్షణ రక్షణ కవచంగా రాజ్యాంగం మాత్రమే కనిపిస్తోంది. సూక్ష్మస్థాయి సంగతి సరే, స్థూలంగానైనా మేళ్ళు జరగాలంటే రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుకోవడానికి పోరాటం చేయక తప్పదు. రాజ్యాంగాన్ని అక్కున చేర్చుకోక తప్పదు.

గత పదేళ్లుగా రాజ్యాంగ ఉల్లంఘనలు అపరిమితంగా పెరిగిపోయాయి. తినడానికి ఒక ముద్ద తక్కువైనా ఓర్చుకోగలిగే మనుషులు, తమ విశ్వాసాల పట్ల నిక్కచ్చిగా స్వాభిమానంతో ఉంటారు. భిన్నమతాలకి నిలయమైన ఇండియాలో మైనార్టీలకి హక్కులకి రక్షణ ఉండాలని, మతాల మధ్య చిచ్చు రేగకూడదనే భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా ప్రకటించింది రాజ్యాంగం. దాని ప్రకారం భారత ప్రజలు మతస్వేచ్ఛని కలిగి ఉంటారు. ప్రజలని పరిపాలించే ప్రభుత్వాలు మాత్రం మతాతీతంగా పరిపాలన చేయాలి. కానీ మనుషులు పౌరులుగా కాక ఓటుబాంకులుగా కనపడడం మొదలయ్యాక మత సామరస్యం కాలం చెల్లిన విలువ అయిపోయింది. ఇక మెజారిటీ మత రాజ్యస్థాపన లక్ష్యంగా కలిగిన పార్టీలు పరిపాలనలోకి రావడం వల్ల రాజ్యాంగస్ఫూర్తి మరింత క్షీణించింది.

మన వ్యక్తిగత విశ్వాసాలు, భావోద్వేగాలకి రాజ్యాంగం విలువ ఇచ్చినట్లే, మనమే రాసుకున్న రాజ్యాంగం పట్ల మనందరికీ అవగాహన ఏర్పడడం చాలా అవసరం. పౌరులుగా ఎలా మెలగాలన్న రాజకీయ స్పృహని మౌలికంగా రాజ్యాంగం ఇస్తుంది. రాజకీయాలంటే అయిదేళ్ళకోసారి వచ్చే ఎన్నికలు, కుల, మత, వర్గ గోదాల్లో నిలబడే అభ్యర్థుల గెలుపోటముల బెట్టింగ్ కాదనీ, అది తరతరాలుగా సమాజాన్ని ప్రభావితం చేయగల చైతన్యమనీ తెలుపుతుంది. ఈ రాజకీయ స్పృహ కలిగిననాడు రాజ్యాంగం ఇచ్చిన బాధ్యతల ఆలోచన కూడా మొదలవుతుంది. రాజ్యాంగం ఇపుడు మన తక్షణావసరం అన్నామంటే అది బేషరతు కానక్కర్లేదు. రాజ్యాంగ విలువలని కాపాడుకోవడానికి కృషి చేస్తూనే, ఆధిపత్య వర్గాలకి అనువుగా మారే పరిమితులను కూడా గుర్తించాలి. దృఢ అదృఢ లక్షణాలు కలిగిన భారత రాజ్యాంగానికి ఎపుడైనా సవరణ జరిగితే పీడిత ప్రజల ఆకాంక్షలు అందులో ప్రతిఫలించేట్లు జాగరూకులమై ఉండాలి.

వ్యాసకర్త జాతీయ కార్యదర్శి, ప్రరవే
malleswari.kn2008@gmail.com
(నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం)

ముందే మొదలయ్యే వేడుక

ప్రపంచ క్రైస్తవులు నవంబర్ 25న ప్రి–క్రిస్మస్ అంటే ముందస్తు క్రిస్మస్ జరుపుకోవడం ఒక వాడుక. క్రైస్తవుల ఆధ్యాత్మిక సిద్ధపాటుకు ఒక సూచిక. అంతేగాక వారికొక సంతస వేడుక. క్రిస్మస్‌ను క్రైస్తవులు డిసెంబర్ 25న జరుపుకొంటారు. కానీ ఆ పండుగను నవంబర్ 25 నుంచే జరుపుకోవడం మొదలవుతుంది. అందుకే దీనిని ప్రి–క్రిస్మస్, సపోజ్ క్రిస్మస్, సెమీ క్రిస్మస్ అని పిలుస్తారు.

క్రీ.శ. 137లో రోమా బిషప్పులలో ఒకరైన టెలిఫోరస్ క్రిస్మస్‌ను డిసెంబర్ 25న జరుపుకోవాలని నిర్ణయించాడు. క్రీ.శ.336లో డిసెంబర్ 25న రోమా క్రైస్తవ చక్రవర్తి కాన్‌స్టంటైన్ ప్రప్రథమంగా, అధికారికంగా క్రిస్మస్ జరిపినట్లు ఆధారాలు లభించాయి. కొన్ని సంవత్సరాల తర్వాత క్రీ.శ.350లో పోప్ జూలియస్ కూడా క్రిస్మస్‌ను డిసెంబర్ 25న ఆచరించాలని ఆదేశించాడు. తూర్పు దేశాలలో 4వ శతాబ్దం నుండి మాత్రమే క్రిస్మస్‌ను జరుపుకోవడం మొదలైంది. 16వ శతాబ్దంలో పోప్ గ్రెగొరి ఒక క్యాలండర్‌ను ప్రవేశపెట్టాడు. దీని ప్రకారం కూడా క్రిస్మస్ డిసెంబర్ 25న జరుపుతారు. కొందరు సాంప్రదాయవాదులు జూలియన్ క్యాలండర్‌ను అనుసరించేవారు. దాని ప్రకారం వారు క్రిస్మస్‌ను జనవరి 6వ తేదీన జరుపుకొనేవారు. కానీ ప్రపంచంలో అత్యధిక శాతం డిసెంబర్ 25నే క్రిస్మస్‌ను ఆచరిస్తున్నారు.

క్రిస్మస్ సమయంలో బహుమతులను ఇచ్చిపుచ్చుకోవడం అనే భావనకు ఆద్యుడు బిషప్ నికోలస్. క్రిస్మస్ సీజన్‌లో పేదల గృహాల్లో బంగారు నాణాలున్న సంచులను వారికి తెలియకుండా పొగ గొట్టం ద్వారా వదిలేవాడు. అవి ఫైర్ ప్లేస్ దగ్గర స్టాకింగ్స్ దగ్గర పడేవి. వాటిని తీసికొని పేదలెంతో ముచ్చటపడేవారు. ఈ అదృశ్య దాత ఎవరో అని ఆశ్చర్యపడేవారు. కాలక్రమంలో ఆ అదృశ్య దాతనే క్రిస్మస్ తాత అని పిలుచుకొనేవారు.

యేసుక్రీస్తు ఈ లోకంలో జన్మించక ముందే ఏడు వందల సంవత్సరాల క్రితం యెషయా ప్రవక్త 'కన్యక గర్భవతియై కుమారుని కనును' అని ప్రవచించాడు. తర్వాత మీకా అను ప్రవక్త 'క్రీస్తు బెత్లెహేములో జన్మిస్తాడు' అని ప్రవచించాడు. క్రీస్తు జననాన్ని 'నేటివిటీ ఆఫ్ జీసస్' అని రోమనులు, గ్రీకులు అభివర్ణించారు. రాబోయే క్రిస్మస్ గురించి ముందస్తుగా గమనించవలసిన కొన్ని విషయాలు ఇవి.

– పులుకూరి లాబాను ప్రభుదాసు, కావలి
(నవంబర్ 25న ప్రి–క్రిస్మస్ సందర్భంగా)

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం, దక్షిణాయణం, శరదృతువు, కార్తీక మాసం, **తిథి:** శు.ద్వాదశి సా.6.17 వరకు, తదుపరి త్రయోదశి, **నక్షత్రం:** రేవతి సా.4.01 వరకు, తదుపరి అశ్విని, **వర్జ్యం:** లేదు, **దుర్ముహూర్తం:** ఉ.8.25 నుండి 9.13 వరకు, తదుపరి ప.12.10 నుండి 12.58 వరకు, **అమృతఘడియలు:** ప.1.46 నుండి 3.14 వరకు, క్షీరాబ్ధి ద్వాదశి; **రాహుకాలం:** ఉ.10.30 నుండి 12.00 వరకు, **యమగండం:** ప.3.00 నుండి 4.30 వరకు, **సూర్యోదయం:** 6.13, **సూర్యాస్తమయం:** 5.20.

మూడు రాజధానులే ఉద్యమ లక్ష్యం

1,152వ రోజు రిలే దీక్షల్లో బహుజన నాయకులు



తాడికొండ: ఐదు కోట్లమంది ప్రజల ఆశలకు అనుగుణంగా మూడు రాజధానుల కలను సాకారం చేసే దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేయడం శుభపరిణామమని బహుజన పరిరక్షణ సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,152వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో గురువారం పలువురు మాట్లాడారు. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా విశాఖను వేదికగా చేసుకుని సీఎం పరిపాలన సాగించాలనేది బహుజనుల సంకల్పమని చెప్పారు. 29 గ్రామాల్లో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మిస్తానని చెప్పి రూ.3.50 లక్షల కోట్లు దోపిడీ చేసిన చంద్రబాబు అమరావతి ప్రాంతంలోని భూములిచ్చిన రైతులతో పాటు 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశాడన్నారు. నిజమైన అభివృద్ధి అంటే ఏంటో చేతల్లో చేసి చూపించిన జగనన్నకు బహుజనులు జేజేలు పలుకుతున్నారని చెప్పారు. ఇకనైనా బాబు అండ్‌కో ప్రజా సంక్షేమం కోసం ఆలోచిస్తే మంచిదని సూచించారు. నాయకులు మాదిగాని గురునాథం, బేతపూడి సాంబయ్య, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

మనసున్న ప్రభుత్వం మనది

బోట్ల దగ్ధం బాధితులకు రూ.7.11 కోట్ల పరిహారం చెల్లింపు



చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మత్స్యకారులు

సాక్షి, విశాఖపట్నం: మనసున్న ప్రభుత్వం మనదని, బాధితులను తక్షణమే ఆదుకునే స్వభావం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. ఈ నెల 19 అర్ధరాత్రి విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైన 49 బోట్ల యజమానులకు ప్రభుత్వం విడుదల చేసిన రూ.7 కోట్ల 11 లక్షల 76 వేల నష్ట పరిహారాన్ని గురువారం జిల్లా పరిషత్ హాల్లో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డితో కలిసి మంత్రి పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగిన మూడు రోజుల్లోనే నష్టంలో 80 శాతం సొమ్మును పరిహారంగా అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ప్రమాదంలో కాలిపోయిన బోట్లలో పనిచేస్తున్న సుమారు 400 కలాసీ కుటుంబాలకు రూ.10 వేల చొప్పున చెల్లిస్తున్నట్టు తెలిపారు. బాధిత మత్స్యకారుల్లో సీఎం జగన్ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారని, ఇలాంటి నేత దేశంలోనే లేరని ప్రశంసించారు. రూ.80 లక్షల నుంచి కోటి వరకు వ్యయం అయ్యే లాంగ్‌లైనర్(పెద్ద) బోటు కొనుగోలుకు ఇప్పుడున్న 60 శాతం సబ్సిడీని 75కి పెంచుతూ త్వరలో జీవో జారీ చేస్తున్నట్టు తెలిపారు. మత్స్యకారులు ఈ పరిహారం సొమ్మును లాంగ్‌లైనర్ బోట్ల పెట్టుబడి సొమ్ముగా వినియోగించాలని సూచించారు. ఇచ్చిన మాట తప్పడం చంద్రబాబు నైజమన్నారు. గతంలో హుద్‌హుద్, తిత్లీ తుపానులకు దెబ్బతిన్న బోట్లకు ఏళ్ల తరబడి పరిహారం ఇవ్వకుండా కాలయాపన చేశారని, దీంతో ఆయన హామీలన్నీ నీటిమీద రాతలేనన్న భావనలో మత్స్యకారులున్నారని చెప్పారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు పాత డీజిల్ సబ్సిడీ బకాయి సుమారు రూ.5.50 కోట్లను రెండు వారాల్లో చెల్లిస్తామని ప్రకటించారు. మత్స్యకారుల కోరిక మేరకు బయో డీగ్రేడబుల్ ఆయిల్‌కు కూడా సబ్సిడీ ఇస్తామని, సంబంధిత బంకుల్లో ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.

సీఎం జగన్ చలించిపోయారు: వైవీ సుబ్బారెడ్డి

వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్ని ప్రమాదంపై సీఎం జగన్ చలించిపోయారని, దగ్ధమైన బోట్లకు బీమా ఉందా లేదా అన్నది చూడకుండా మత్స్యకారులు నిలదొక్కుకునేలా ఆదుకోవడం మన బాధ్యత అని, అందుకు 80 శాతం పరిహారం ఇవ్వాలని చెప్పారని తెలిపారు. ఈ సాయంతో వారు కొత్త బోట్లు కొనుగోలుకు వీలవుతుందన్నారు. చిన్న బోట్లతో పాటు పెద్ద బోట్ల యజమానులు బోట్ల కొనుగోలుకు ప్రభుత్వం నుంచి సాయం అందించాలని మరపడవల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి జానకీరామ్ తన దృష్టికి తెచ్చారని, ఆ మేరకు తాను కృషి చేస్తానని, బ్యాంకుల నుంచి రుణం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. గత తుపాన్లకు దెబ్బతిన్న బోట్ల మరమ్మతులకు రూ.6 లక్షలు ఇస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయలేదని, వారికీ న్యాయం జరిగేలా ఈ విషయాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. 2019 మే నుంచి సెప్టెంబర్ వరకు డీజిల్ సబ్సిడీ చెల్లించేలా చూస్తామని చెప్పారు.

ఇంతలా స్పందించిన ముఖ్యమంత్రి మరెవరూ లేరు..: మోపిదేవి

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ బాధిత మత్స్యకారులు ఊహించిన దానికంటే ఎక్కువ పరిహారాన్ని అందించిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. ఇంతలా పెద్ద మనసుతో స్పందించిన ముఖ్యమంత్రి మరెవరూ లేరన్నారు. విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ హుద్‌హుద్ తుపానుకు దెబ్బతిన్న 34 బోట్లకు పరిహారం కోసం అప్పటి సీఎం చంద్రబాబు చుట్టూ తాను ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోలేదన్నారు. అనంతరం మంత్రి అప్పలరాజు, రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డిలు బోట్ల యజమానులకు చెక్కులను అందజేశారు. సభలో మత్స్యకారులు జై జగన్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, నెల్లిమర్ల ఎమ్మెల్యే బి.అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్, మరపడవల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి జానకీరామ్, జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల



తిరుమల: భక్తుల సౌకర్యార్థం 2024 ఫిబ్రవరి నెలకు సంబంధించిన రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను శుక్రవారం ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అదేవిధంగా తిరుమల, తిరుపతిలోని గదుల కోటాను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని www.tirumala.org వెబ్‌సైట్‌లో ముందస్తుగా దర్శన టికెట్లు, గదులను బుక్ చేసుకోవాలని టీటీడీ కోరింది.

27న శ్రీవారి సేవ కోటా విడుదల: 2024 ఫిబ్రవరి 16న రథసప్తమి పర్వదినానికి సంబంధించిన శ్రీవారి సేవ స్లాట్లను ఈ నెల 27న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 18 నుంచి 50 ఏళ్ల వరకు వయోపరిమితి ఉన్నవారు మాత్రమే ఈ స్లాట్లను బుక్ చేసుకునేందుకు అర్హులు. తిరుమల, తిరుపతిలో భక్తులకు స్వచ్ఛంద సేవ చేసేందుకు గాను 2024 జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించిన శ్రీవారి సేవ, నవనీత సేవ కోటాను అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేస్తారు. అలాగే అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు పరకామణి సేవ కోటాను టీటీడీ విడుదల చేయనుంది. ఈ సేవలను www.tirumala.org వెబ్‌సైట్‌లో భక్తులు బుక్ చేసుకోవచ్చు. కాగా, తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 27న పరిపాలన కారణాల వల్ల బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది.

నిత్య శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం ప్రారంభం



తిరుపతి కల్చరల్/తిరుమల: లోక కల్యాణాన్ని ఆకాంక్షిస్తూ టీటీడీ ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్దనున్న సప్తగోప్రదక్షిణ మందిరంలో నిత్య శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మంత్రి ఆర్‌కే రోజా, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం ప్రారంభించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా హోమం నిర్వహించారు. టికెట్లు పొందిన దంపతులు హోమ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు తిప్పేస్వామి, సుబ్బరాజు, దేశ్ పాండే, యానాదయ్య, సతీష్‌కుమార్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వసంత మండపంలో విష్ణుసాలగ్రామ పూజ

లోకక్షేమాన్ని కాంక్షిస్తూ పవిత్రమైన కార్తీక మాసంలో టీటీడీ తలపెట్టిన కార్యక్రమాల్లో మొదటగా విష్ణుసాలగ్రామ పూజ గురువారం తిరుమల వసంత మండపంలో ఆగమోక్తంగా జరిగింది. ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారిని వసంత మండపానికి వేంచేపు చేశారు. విష్ణుసాలగ్రామ పూజ నిర్వహించారు. విశేష అభిషేకాలు జరిపారు. టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి దంపతులు పాల్గొన్నారు.

వివిధ ప్రాంతాల్లో 34 కేజీల గంజాయి స్వాధీనం

- సూళ్లూరుపేటలో 24, గంగవరంలో 10 కేజీలు స్వాధీనం
- ఐదుగురిని అరెస్టు చేసిన పోలీసులు



సూళ్లూరుపేట బస్టాండ్‌లో నిందితులను పట్టుకున్న సెబ్ అధికారులు, పట్టుబడ్డ గంజాయి ప్యాకెట్లు

సూళ్లూరుపేట రూరల్ (తిరుపతి జిల్లా)/గంగవరం(చిత్తూరుజిల్లా): అక్రమంగా తరలిస్తున్న 34 కేజీల గంజాయిని సెబ్ అధికారులు, గంగవరం పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. వివరాల మేరకు... కర్ణాటకలోని బెంగళూరుకు చెందిన ప్యాట్రిక్ బెన్ను, ఆంధ్రాలోని కాకినాడ జిల్లా తుని ప్రాంతానికి చెందిన వినీత్ అనే వ్యక్తి నుంచి గంజాయి సరఫరా చేసేందుకు బెంగళూరులోని బస్సెన్ టౌన్ ప్రాంతానికి చెందిన ఎన్ సుధాకర్ (25), పెంచలయ్య వేణు (20)లతో రూ.10వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనుకున్న ప్రకారం వీరిద్దరూ గంజాయి ఉన్న బ్యాగ్‌తో సూళ్లూరుపేట బస్టాండ్‌కు చేరుకున్నారు. అక్కడ సెబ్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుబడ్డారు. వారి నుంచి 24 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, దాని విలువ సుమారు రూ.4.86లక్షలు ఉంటుందని ఎక్సైజ్ సీఐ సూర్యనారాయణ తెలిపారు. త్వరలోనే ప్యాట్రిక్ బెన్ను, వినీత్‌లను కూడా అరెస్టు చేస్తామని ఆయన చెప్పారు. చిత్తూరు జిల్లా, గంగవరం మండలంలోని మేలుమాయి కొత్తూరు గ్రామానికి చెందిన రాజేంద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లికి చెందిన వసంతరాజు వద్ద గంజాయి కొనుగోలు చేశాడని డీఎస్పీ సుధాకర్ రెడ్డి తెలిపారు. దీన్ని అతని స్నేహితులు శివ, యశ్వంత్, అహమదుల్లా, తులసిలతో కలిసి బెంగళూరులో విక్రయించడానికి యత్నించగా, గంగవరంలోని మామడుగు బస్టాప్ వద్ద అదుపులోకి తీసుకున్నట్టు వివరించారు. వారి నుంచి 10 కేజీల గంజాయి, రూ. 60వేల నగదు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు వివరించారు. ఈ కేసులో గంజాయి అమ్మిన చింతపల్లికి చెందిన వసంతరాజును త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు.

ఒకే కుటుంబంలో ముగ్గురు దారుణ హత్య

- భార్యాభర్తల మధ్య గొడవ విషయమై పంచాయితీ
- చెల్లిని కొట్టాడని మాధురి అన్న శ్రీనివాసరావు కత్తితో వీరంగం
- కత్తిపోట్లతో బావ నరేష్, అతని తల్లిదండ్రులు హతం
- పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం కోనంకిలో ఘటన



అనంత నరేష్ (ఫైల్)



సాంబయ్య(ఫైల్)



ఆదిలక్ష్మి(ఫైల్)

పిడుగురాళ్ల: భార్యాభర్తల మధ్య ఏర్పడిన మనస్పర్థలను తొలగించి చెల్లెలు కాపురం చక్కదిద్దాల్సిన అన్న ఆవేశంలో విచక్షణ కోల్పోయాడు. తన కళ్లెదుటే తోబుట్టువుపై చేయి చేసుకున్నాడని బావపై కత్తితో దాడి చేశాడు. అడ్డు వచ్చిన అతని తల్లిదండ్రులను పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ముగ్గురు ఘటనాస్థలంలోనే కుప్పకూలి ప్రాణాలు విడిచారు. ఈ దారుణమైన ఘటన పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలంలోని కోనంకి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోనంకి గ్రామానికి చెందిన అనంత నరేష్(30)కు ఆరేళ్ల కిందట ముప్పాళ్ల మండలం దొమ్మలగూడేనికి చెందిన దోమా సుబ్బారావు కుమార్తె మాధురితో వివాహం అయింది. వీరికి వేణుగోపాల్ అనే ఐదేళ్ల కుమారుడు ఉన్నాడు. అయితే కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. బుధవారం మాధురికి విపరీతమైన కడుపు నొప్పిరావడంతో హాస్పిటల్‌కు తీసుకెళ్లమని భర్త నరేష్, మామ సాంబయ్యలను కోరింది. కాని ఇద్దరు స్పందించకపోవడంతో ఆమె తన సోదరుడు దోమా శ్రీనివాసరావుకు ఫోన్‌లో విషయం చెప్పింది. దీంతో అన్న శ్రీనివాసరావు, తండ్రి సుబ్బారావు కోనంకి చేరుకున్నారు. మాధురి జరిగిన విషయం వారికి చెబుతుండగా భర్త నరేష్ కల్పించుకుని అబద్ధాలు చెబుతుందని చేయిచేసుకున్నాడు. దీంతో ఇరువర్గాల వారు గొడవ పడ్డారు. ఆగ్రహంతో ఊగిపోయిన మాధురి సోదరుడు దోమా శ్రీనివాసరావు తన బావ అనంత నరేష్(30), అతని తండ్రి సాంబయ్య(56), తల్లి ఆదిలక్ష్మిపై కత్తితో దాడి చేసి విచక్షణారహితంగా పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆ వెంటనే అక్కడి నుంచి దోమా శ్రీనివాసరావు, సుబ్బారావు, మాధురి పారిపోయారు. గమనించిన స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని గురజాల డీఎస్పీ పల్లపు రాజు, పట్టణ సీఐ పీవీ ఆంజనేయులు పరిశీలించి కేసు నమోదు చేశారు.

ఏసీబీ అధికారులకే మస్కా!

- లంచం కేసులో పట్టుబడ్డ సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాస్ నాయక్ పరారీ
- స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ అధికారుల ఫిర్యాదు

పుట్టపర్తి: పొలం రిజిస్ట్రేషన్ కోసం రైతు సురేందర్‌రెడ్డి నుంచి రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నం సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ నాయక్ బుధవారం రాత్రి అధికారుల కళ్లుగప్పి పరారయ్యాడు. వివరాల్లోకి వెళితే... ధర్మవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో శ్రీనివాస్ నాయక్ క్లర్క్‌గా పనిచేసేవాడు. బుక్కపట్నంలో సబ్ రిజిస్ట్రార్ పోస్టు ఖాళీ ఉండటంతో సీనియార్టీ ప్రకారం ఉన్నతాధికారులు ఆయనకు సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగించారు. అనంతరం శ్రీనివాస్ నాయక్‌పై ఏసీబీ అధికారులకు అనేక ఫిర్యాదులు అందాయి. బుధవారం రాత్రి రైతు సురేందర్‌రెడ్డి నుంచి శ్రీనివాస్ నాయక్ రూ.10వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈక్రమంలో రాత్రి 11.30 గంటల సమయంలో శ్రీనివాస్ నాయక్ పరారయ్యాడు. పలు ప్రాంతాల్లో అతనికోసం అధికారులు ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో బుక్కపట్నం పోలీసుస్టేషన్‌లో ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు.

'పేదల అభ్యున్నతికి అండగా నిలిచిన ఆంధ్రాబ్యాంక్'

భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరిట సిల్వర్ కాయిన్ ఆవిష్కరణ



భోగరాజు పట్టాభి సీతారామయ్య సిల్వర్ కాయిన్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ బ్యాంక్ ప్రముఖులు

వన్‌టౌన్ (విజయవాడపశ్చిమ): దేశంలో పేదల అభ్యున్నతికి ఆంధ్రాబ్యాంక్ సుదీర్ఘ కాలం అండగా నిలిచిందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ జనరల్ మేనేజర్ ఎం.రవీంద్రబాబు అన్నారు. ఆంధ్రాబ్యాంక్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ వన్‌టౌన్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ కార్యాలయంలో గురువారం ఆంధ్ర కార్పొరేషన్ యూనియన్ బ్యాంక్ రిటైర్డ్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరిట సిల్వర్ కాయిన్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరయిన రవీంద్రబాబు సిల్వర్ కాయిన్‌ను, మా పట్టాభి గారి ఆంధ్రాబ్యాంకు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. రవీంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంక్ పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు రుణాలు అందజేసి వారి ఆర్థిక స్వావలంబనకు ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. ఆంధ్రబ్యాంకును యూనియన్ బ్యాంకులోకి విలీనం చేయడం వలన దేశంలోనే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐదో స్థానంలో నిలిచిందని చెప్పారు. ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ రామబ్రహ్మం మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారి ఫారిన్ ఎక్స్ఛేంజ్ విధానాన్ని ప్రవేశపెట్టింది కేవలం ఆంధ్ర బ్యాంక్ మాత్రమేనన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ రీజనల్ హెడ్ మువ్వల శ్రీధర్, రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సత్యనారాయణ, అసోసియేషన్ చైర్మన్ వీ గోపాల్, కన్వీనర్ వెంకటరత్నం పాల్గొన్నారు.

విజయవాడ రైల్వేస్టేషన్‌కు ఐజీబీసీ సర్టిఫికెట్

జోన్‌లోనే రెండో స్టేషన్‌గా రికార్డు



అవార్డును అందుకుంటున్న శ్రీకాంత్, రామచంద్ర సాహూ

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): ఏటా దేశవ్యాప్తంగా ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) నిర్వహిస్తున్న రేటింగ్‌లో విజయవాడ రైల్వేస్టేషన్‌కు ప్లాటినం సర్టిఫికెట్ దక్కింది. గురువారం చెన్నై ట్రేడ్ సెంటర్‌లో జరిగిన గ్రీన్ బిల్డింగ్ సమావేశంలో ఏడీఆర్ఎమ్ ఎమ్ శ్రీకాంత్, సీనియర్ డీఈహెచ్ఎమ్ రామచంద్ర సాహూ ఈ సర్టిఫికెట్ అందుకున్నారు. విజయవాడ డివిజన్ చేపట్టిన పర్యావరణరహిత నిర్వాహణ, ప్రయాణికుల సేవలకు గాను 2019లో ఐజీబీసీ నుంచి గోల్డ్ రేటింగ్ సర్టిఫికెట్ సాధించింది. అప్పటి నుంచి అన్ని అంశాల్లో మెరుగైన పనితీరు కనబరచినందుకుగాను ఈ ఏడాది ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ప్లాటినం రేటింగ్ సర్టిఫికెట్‌ను విజయవాడ స్టేషన్ కైవసం చేసుకుంది. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో సికింద్రాబాద్ స్టేషన్ తరువాత ఈ సర్టిఫికెట్ సాధించిన రెండో స్టేషన్‌గా విజయవాడ నిలిచింది. ఈ సందర్భంగా డీఆర్ఎమ్ నరేంద్ర ఏ పాటిల్ మాట్లాడుతూ విజయవాడ రైల్వేస్టేషన్ ప్లాటినం రేటింగ్ సాధించడం డివిజన్ చరిత్రలోనే చారిత్రక ఘట్టమన్నారు. ఇందుకోసం కృషి చేసిన డివిజన్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు.

సత్యదేవుని సన్నిధికి పోటెత్తిన భక్తులు



సత్యదేవుని దర్శనానికి ఆలయం వద్ద క్యూలో నిల్చున్న భక్తులు

అన్నవరం: కాకినాడ జిల్లా అన్నవరంలోని రత్నగిరిపై సత్యదేవుని ఆలయానికి కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా గురువారం భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచి భక్తులను సత్యదేవుని దర్శనానికి అనుమతించారు. తెల్లవారుజామున రెండు గంటల నుంచి వ్రతాల నిర్వహణ ప్రారంభించారు. సాయంత్రం వరకు భక్తుల రాక కొనసాగింది. సుమారు 80 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పది వేల మంది స్వామివారి వ్రతాలలో పాల్గొన్నారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.80 లక్షలు ఆదాయం సమకూరింది. దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈవో రామచంద్రమోహన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఏయూ రంగస్థలానికి పూర్వవైభవం

- నేడు ప్రారంభోత్సవం చేయనున్న అక్కినేని నాగార్జున
- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో పునరుజ్జీవం



నాడు శిథిలావస్థలో



నేడు ఆధునికీకరించిన తర్వాత

విశాఖ (ఏయూ క్యాంపస్): ఆంధ్ర విశ్వకళా పరిషత్ తన పేరును సార్థకం చేసుకుంటూ చిత్రకళలు, నాటక రంగం, సంగీతం, నృత్యం నుంచి నేటి సినీ సంగీతం వరకు ఎందరో ఉద్దండులను సమాజానికి అందించే బృహత్తర బాధ్యతను నిర్విరామంగా నిర్వహిస్తోంది. దశాబ్దాల క్రితం కళలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్మించిన ఆరుబయలు రంగస్థలం దాదాపు రెండున్నర దశాబ్దాలుగా నిరాదరణకు గురైంది. ప్రస్తుత వీసీ పీవీజీడీ ప్రసాదరెడ్డి చొరవ తీసుకుని దీనిని పూర్తిస్థాయిలో ఆధునీకరించి వినియోగంలోకి తెచ్చారు.

1940లో పునాదిరాయి

ఎస్కిన్ స్క్వేర్ పేరిట 1940లో అప్పటి మద్రాసు గవర్నర్ రూథర్‌ఫర్డ్ ప్రారంభించబడిన ఏయూ కళాప్రాంగణం ఘనమైన చరిత్రకు సాక్ష్యంగా నిలిచింది. ఇక్కడ ప్రదర్శించిన నాటకాలను వీక్షించేందుకు అక్కినేని నాగేశ్వరరావు, ఎన్టీ రామారావు వంటి తెలుగు సినిమా అగ్ర కథానాయకులు వచ్చేవారు. చాట్ల శ్రీరాములు, అబ్బూరి గోపాలకృష్ణ, దేవదాస్ కనకాల, సాక్షి రంగారావు, వంకాయల సత్యనారాయణ, మిశ్రో వంటి నాటక ప్రయోక్తలు, సినీ రంగ ప్రముఖులు ఈ వేదిక నుంచే గొప్ప కళాకారులుగా ఎదిగారు. అక్కినేని కథానాయకుడిగా 1961లో విడుదలైన కులగోత్రాలు చిత్రంలో సన్నివేశాలను ఇదే వేదికపై చిత్రీకరించారు.

ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో..

ఇంతటి చారిత్రక ప్రాశస్త్యం కలిగి నాటక కళకు అంతులేని కీర్తిని సంపాదించిన కళావేదిక తరువాతి కాలంలో తగిన ప్రోత్సాహం లేక మరుగునపడి శిథిలావస్థకు చేరింది. హుద్‌హుద్ తుపాను కారణంగా మరింత దెబ్బతింది. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా ఇది నిరుపయోగంగా మారింది. సీఎం వైఎస్ జగన్ ఆర్ట్స్ కోర్సుల్లో అన్ని విభాగాలకు పూర్వవైభవం తీసుకురావాలని.. సంగీతం, నాటక రంగం, నృత్యం, చిత్రకళా విభాగాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రోత్సహించాలని సూచించారు. దీంతో ఈ రంగస్థలాన్ని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ విషయంలో ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాదరెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు పథకంలో అందించిన నిధులతో యాంపి థియేటర్‌కు ఊపిరినిచ్చారు. నెక్కంటి సీ ఫుడ్స్ సంస్థ అందించిన నిధులతో బెంచీలు, ఫ్లోరింగ్ పనులు పూర్తిచేశారు. కోరమాండల్ పెయింట్స్ సామాజిక బాధ్యతగా అందించిన నిధులతో ప్రాంగణానికి వర్ణాలద్ది కళావేదికను కళాత్మకంగా తీర్చిదిద్దారు. రెండంతస్తుల బ్యాక్ స్టేజీతో రెండు గ్రీన్ రూమ్‌లు, రంగస్థలంపై వర్షం, గాలివాన, నీలి ఆకాశం, సముద్రతీరం వంటి సన్నివేశాలను ప్రదర్శించడానికి వీలుగా సైక్లోరమా వ్యవస్థను తీర్చిదిద్దారు. రంగస్థల చారిత్రక, కళాప్రాశస్త్యాలు దెబ్బతినకుండా నేటి తరానికి ఉపయుక్తంగా సర్వహంగులతో సిద్ధం చేశారు. సినీ నటుడు అక్కినేని నాగార్జున, అమల, అఖిల్, అక్కినేని సుశీల శుక్రవారం జరిగే కార్యక్రమంలో దీనిని ప్రారంభిస్తారు.

అరుదైన ఘట్టం

దేశంలో మరే విశ్వవిద్యాలయానికి లేని అరుదైన సందర్భం ఈ వేదికపై ఆవిష్కృతమైంది. ముగ్గురు భారతరత్నలు ఇదే వేదికను పంచుకున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న సీవీ రామన్ ముఖ్య అతిథిగా ప్రసంగించగా.. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఏయూ ఉపకులపతి హోదాలో సభకు అధ్యక్షత వహించారు. దేశం గర్వించే ఇంజినీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రేక్షకుడిగా ఆ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఇంతటి అరుదైన, అపూర్వ ఘటన దేశంలోని ఏ విశ్వవిద్యాలయ చరిత్రలోనూ జరగలేదు.

వైభవంగా శ్రీరామగిరిలో దీపోత్సవం

సీతంపేట: కార్తీక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం పులిపుట్టి సమీపంలోని శ్రీరామగిరి క్షేత్రంలో రెండు లక్షల దీపారాధన కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. గిరి ప్రదక్షిణ అనంతరం అఖండ దీపాన్ని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి వెలిగించి దీపారాధనను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందలాదిమంది భక్తులతో శ్రీరామగిరి క్షేత్రం కళకళలాడింది.

25న బెంగళూరులో కంబళ పోటీలు

హాజరుకానున్న సినీ ప్రముఖులు

సాక్షి బెంగళూరు: ప్రతిష్ఠాత్మక కంబళ పోటీలు బెంగళూరులో ఈ నెల 25, 26 తేదీల్లో జరగనున్నాయి. ప్యాలెస్ మైదానం కరావళి కర్ణాటక సంప్రదాయ ఎద్దుల పోటీ కంబళకు వేదిక కానుంది. పోటీలకు 155 మీటర్ల రేస్ ట్రాక్‌లను సిద్ధం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 238 ఎద్దులు ఈ పోటీల్లో పాల్గొననున్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పించారు. ఈ పోటీలను సుమారు మూడు లక్షల మంది వీక్షిస్తారని అంచనా. ఏడు వేల మంది గ్యాలరీలో కూర్చొని పోటీలను తిలకించేలా ఏర్పాట్లు చేశారు. పోటీల విజేతలకు ప్రథమ బహుమతి రూ.లక్ష నగదు, 16 గ్రాముల బంగారం, ద్వితీయ బహుమతి రూ.50 వేలు, ఎనిమిది గ్రాముల బంగారం, తృతీయ బహుమతి రూ.25 వేల నగదు, నాలుగు గ్రాముల బంగారాన్ని అందివ్వనున్నారు. కంబళ పోటీల కోసం రూ.8 కోట్లు ఖర్చు చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్ప ఈ వేడుకలను ప్రారంభించనున్నారు. ఈ పోటీలకు ప్రముఖ సినీ తారలు అనుష్కశెట్టి, ఐశ్వర్య రాయ్, కిచ్చా సుదీప్, ఉపేంద్ర, శివరాజ్‌కుమార్, అశ్విని పునీత్‌రాజ్‌కుమార్ తదితరులు హాజరుకానున్నారు.

మార్మోగిన సత్యసాయి నామస్మరణ

పుట్టపర్తి (ప్రశాంతి నిలయం): ప్రపంచ ఆధ్యాత్మిక గురువు సత్యసాయి 98వ జయంత్యుత్సవాలను గురువారం ప్రశాంతి నిలయంలో ఘనంగా నిర్వహించారు. దేశవిదేశాలకు చెందిన భక్తులు భారీగా తరలిరావడంతో పుట్టపర్తి భక్త సాగరాన్ని తలపించింది. ప్రశాంతి నిలయం సత్యసాయి నామస్మరణతో మార్మోగింది. ఉదయం సత్యసాయి మహాసమాధి చెంత విద్యార్థుల వేదపఠనంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యుడు నాగానంద, సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ నిమిష్ పాండ్య సత్యసాయి సేవలను వివరించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ట్రస్ట్ వార్షిక నివేదిక ను ప్రతిని విడుదల చేశారు.

ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

ఏపీఎస్ఎస్‌డీసీ చైర్మన్ అజేయ్‌రెడ్డి

తిరుపతి సిటీ: యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పనే సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వ లక్ష్యమని ఏపీఎస్ఎస్‌డీసీ చైర్మన్ కొండూరు అజేయ్‌రెడ్డి చెప్పారు. తిరుపతి పర్యటనలో భాగంగా ఆయన గురువారం స్థానికంగా ఉన్న పలు స్కిల్ హబ్ సెంటర్లను సందర్శించి పలు కోర్సుల్లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో సమావేశమయ్యారు. తొలుత జూపార్క్ సమీపంలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ న్యూట్రీషన్ (ఎస్ఐహెచ్ఎం) కళాశాలలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను సందర్శించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్ఐహెచ్ఎంలో మౌలిక వసతులు అద్భుతంగా ఉన్నాయని, త్వరలో మరో రెండు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులకు అనుమతి ఇచ్చే ప్రక్రియను సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. హోటల్ మేనేజ్‌మెంట్‌లో నైపుణ్య శిక్షణ పొందిన యువతకు ఫైవ్ స్టార్ హోటల్స్‌లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పలు యాజమాన్యాలతో ఎంఓయూ కుదుర్చుకోవడం శుభపరిణామన్నారు. అనంతరం అలిపిరి సమీపంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(నాక్) సంస్థలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌ను పరిశీలించి శిక్షణ పొందుతున్న యువతతో మాట్లాడారు. నాక్‌లోని టైలరింగ్, ప్లంబింగ్, నిర్మాణ రంగం శిక్షణ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎస్ఐహెచ్ఎం కళాశాల ప్రిన్సిపల్, ఏపీ టూరిజం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రమణ ప్రసాద్ తదితరులున్నారు.

రాజస్థాన్ ఎవరిదో!


199 స్థానాల్లో రేపే పోలింగ్

- హామీలే గెలిపిస్తాయంటున్న కాంగ్రెస్ పార్టీ
- హిందూత్వ కార్డుపైనే బీజేపీ భరోసా
- ఎవరికీ చిక్కని ఓటరు నాడి

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పర్వం ముగింపునకు వస్తోంది. మిజోరం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పోలింగ్ ఇప్పటికే ముగియగా కీలకమైన రాజస్థాన్‌లో ప్రచార పర్వానికి గురువారం సాయంత్రంతో తెర పడింది. శనివారం పోలింగ్ జరగనుంది. అధికార కాంగ్రెస్, బీజేపీ రెండూ గెలుపుపై ధీమాగా ఉన్నా యి. ఏడు హామీలకు తోడు ప్రజాకర్షక పథకాలు కచ్చితంగా గట్టెక్కిస్తాయని ముఖ్య మంత్రి అశోక్ గెహ్లోత్ నమ్ముతున్నారు. దారుణంగా క్షీణించిన శాంతిభద్రతలు కచ్చితంగా సర్కారు పుట్టి ముంచుతాయని, మోదీ మేనియాకు హిందూత్వ కార్డు తోడై ఘనవిజయం సాధించి పెడుతుందని బీజేపీ అంటోంది. నవంబర్ 30న తెలంగాణలో పోలింగ్ ముగిశాక డిసెంబర్ 3న ఐదు రాష్ట్రాల ఓట్ల లెక్కింపు జరిగి ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో రాజస్తాన్‌లో గత మూడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఓసారి చూస్తే...

- సాక్షి, నేషనల్ డెస్క్

2008



పరిశీలకులతో పాటు అందరి అంచనాలనూ తలకిందులు చేస్తూ అధికార బీజేపీ అనూహ్యంగా ఓటమి చవిచూసింది! కాంగ్రెస్ మరోసారి విజయబావుటా ఎగరేసింది. గెహ్లోత్ మళ్లీ సీఎం అయ్యారు. ప్రజల ఆదరణ బీజేపీకే ఉన్నట్టు దాదాపుగా అన్ని సర్వేల్లోనూ తేలినా ఆ పార్టీ ఓడిపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యమంత్రిగా వసుంధరా రాజె సింధియా అనుసరించిన లోప భూయిష్టమైన ఎన్నికల వ్యూహమే ఇందుకు ప్రధాన కారణమని పరిశీలకులు అభిప్రాయపడ్డారు. ఆమె అహంకారపూరిత ప్రవర్తన, సీనియర్లకు ప్రా ధాన్యం ఇవ్వకపోవడం, అభ్యర్థుల ఎంపికలో ఒంటెత్తు పోకడలు పార్టీని ముంచాయంటూ విమర్శలు వెల్లు వెత్తాయి. మొత్తం 200 స్థానా లకుగాను కాంగ్రెస్ 96 చోట్ల నెగ్గగా బీజేపీ 78 స్థానాలకు పరిమితమైంది. కాంగ్రెస్‌కు 36.8 శాతం ఓట్లు పోలవగా బీజేపీకి 34.3 శాతం పడ్డాయి. ఇతరులకు 21 శాతం ఓట్లు పోలవడం బీజేపీ విజయావ కాశాలను గట్టిగా దెబ్బకొట్టింది. ఎందుకంటే 2003 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్‌కు ఓట్లు కేవలం ఒక్క శాతం మాత్రమే పెరిగాయి. బీజేపీ ఏకంగా 5 శాతానికిపైగా ఓట్లను నష్టపోయింది! ఇక బీఎస్పీ 7.6 శాతం ఓట్లతో 6 అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంది.

పార్టీ	సీట్లు	ఓట్లు	ఓట్లశాతం
కాంగ్రెస్	96	88,72,184	36.8
బీజేపీ	78	82,58,966	34.3
ఇతరులు	20	51,35,337	21.3
బీఎస్పీ	6	18,32,195	7.6

2013




పార్టీ	సీట్లు	ఓట్లు	ఓట్లశాతం
బీజేపీ	163	1,39,39,203	45.2
కాంగ్రెస్	21	1,02,04,694	33.1
ఇతరులు	13	56,75,488	18.4
బీఎస్పీ	3	10,41,241	3.4

ఆనవాయితీని కొనసాగిస్తూ బీజేపీ ఘనవిజయం సాధించింది. వసుంధరా రాజె మళ్లీ ముఖ్యమంత్రి పీఠమెక్కారు. రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో బీజేపీ 163 సీట్లలో నెగ్గింది. కాంగ్రెస్ కేవలం 21 స్థానాలకు పరిమితమై ఘోర పరాభవం మూటగట్టుకుంది. రాష్ట్ర చరిత్రలో ఒక ప్రధాన పార్టీకి లభించిన అత్యల్ప స్థానాలు ఇవే! 1998 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 33 సీట్లొచ్చాయి. బీజేపీ 45.2 శాతం ఓట్లు సాధించగా కాంగ్రెస్‌కు 33.1 శాతం దక్కాయి. గుజ్జర్ నేత కిరోరీసింగ్ బైన్స్‌లా దన్ను కాంగ్రెస్‌కు పెద్దగా కలిసిరాలేదు. ఎప్పుడూ ఆదరించే మేవార్ ప్రాంతం ఈసారి బీజేపీకే జై కొట్టడంతో ఆ పార్టీ తేరుకోలేకపోయింది. 34 ఎస్సీ స్థానాల్లో కాంగ్రెస్ ఒక్కటి కూడా నెగ్గలేకపోవడం విశేషం. 25 ఎస్టీ సీట్లలో నాలుగే గెలిచింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా ప్రధానంగా తెరపైకి వచ్చిన నరేంద్ర మోదీ మేనియానే బీజేపీ ఘన విజయానికి కారణమని సీఎం అశోక్ గెహ్లోత్ అంగీకరించడం విశేషం! బీఎస్పీ సగం అసెంబ్లీ సీట్లు కోల్పోయి మూడింటికే పరిమితమైంది.

2018

ప్రభుత్వాలను పడగొట్టే ధోరణి మరోసారి కాంగ్రెస్‌కు గెలుపు కట్టబెట్టింది. పీసీసీ చీఫ్‌గా యువ నేత సచిన్ పైలట్ అంతా తానై ఎన్నికల బాధ్యతలను చూసుకున్నారు. పార్టీ విజయంలో ఒకరకంగా కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ నెగ్గితే ఆయనే ముఖ్యమంత్రి అవుతారన్న ప్రచారం పార్టీకి బాగా లాభించింది. 100 సీట్లతో పార్టీ ఘనవిజయం సాధించింది. 2013లో 59 ఎస్సీ, ఎస్టీ స్థానాలు నెగ్గిన బీజేపీ ఈసారి కేవలం 21 స్థానాలకు పరిమితమైంది. ఆళ్వార్, దౌసా, సవాయ్ మధోపూర్, టోంక్, ధోల్‌పూర్, కరౌలీ జిల్లాల్లోనైతే ఒక్క ఎస్సీ, ఎస్టీ స్థానం కూడా నెగ్గలేకపోయింది. ఫలితాల అనంతరం పైలట్ సీఎం అవుతారని అంతా భావించారు. కాంగ్రెస్ అధిష్టానం అనూహ్యంగా పాత కాపు మరోసారి గెహ్లోత్‌కే చాన్స్ ఇచ్చింది. రెండేళ్ల అనంతరం అవకాశమిస్తామంటూ పైలట్‌ను అనునయించి డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టింది. మాట నిలుపుకోకపోవడంతో 2020లో ఆయన తిరుగుబాటు చేసినా రాహుల్‌గాంధీ జోక్యంతో రాజీ పడ్డారు.



పార్టీ	సీట్లు	ఓట్లు	ఓట్లశాతం
కాంగ్రెస్	100	1,40,18,945	39.3
బీజేపీ	73	1,38,29,046	38.8
ఇతరులు	21	63,89,063	17.9
బీఎస్పీ	6	14,35,858	4.0

చైనాలో మిస్టరీ నిమోనియా కలకలం

బీజింగ్: కోవిడ్–19 మహమ్మారి సృష్టించిన విలయాన్ని ప్రపంచం ఇంకా మర్చిపోలేదు. కోట్లాది మందిని బలితీసుకున్న ఈ ప్రాణాంతక వైరస్ డ్రాగన్ దేశం చైనాలోనే పుట్టిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇక్కడే మరో వ్యాధి పురుడు పోసుకుంటున్నట్లు తెలుస్తోంది. చైనా విద్యాసంస్థల్లో అంతుచిక్కని నిమోనియా వ్యాధి విజృంభిస్తోంది. ప్రధానంగా బీజింగ్, లియోనింగ్ ప్రావిన్స్‌ల్లో ఇది పరిణామం కనిపిస్తోంది. హాస్పిటళ్లు బాధితులతో నిండిపోతున్నాయి. భారీ సంఖ్యలో బాధితులు చేరుతుండడంతో ఉత్తర చైనాలో ఆసుపత్రులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఎక్కువగా చిన్నారులు ఈ వ్యాధి బారినపడుతున్నారు. వారిలో విపరీతమైన జ్వరం, ఊపిరితిత్తుల్లో ఇబ్బందులు, శ్వాసక్రియలో సమస్యలు కనిపిస్తున్నాయి. అయితే, నిమోనియాలో సాధారణంగా కనిపించే దగ్గు, ఇతర లక్షణాలు లేవు. మిస్టరీ నిమోనియా వేగంగా వ్యాప్తి చెందుతుండడంతో విద్యాసంస్థల మూసివేత తప్పకపోవచ్చని స్థానిక మీడియా పేర్కొంది. కొన్ని పాఠశాలల్లో పిల్లలతోపాటు ఉపాధ్యాయులు సైతం వ్యాధి బారినపడినట్లు సమాచారం. కొత్త వ్యాధి వల్ల ఇప్పటిదాకా ఎవరూ మృతిచెందలేదు. ఇది ఇన్‌ఫ్లూ యెంజా తరహా ఇన్ఫెక్షన్ అని, ప్రాణాంతకం కాదని వైద్యులు చెబుతున్నారు. మహమ్మారిగా మారకపోవచ్చని అంచనా వేస్తున్నారు.

కాల్పుల్లో గాయపడిన భారతీయ విద్యార్థి మృతి

సిన్సినాటి: అమెరికాలోని ఓహియోలో గుర్తు తెలియని దుండగుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఆదిత్య అద్లఖా(26) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 18న తుదిశ్వాస విడిచారు. ఓహియో రాష్ట్రం యూనివర్సిటీ ఆఫ్ సిన్సినాటిలో డాక్టరేట్ చేస్తున్న ఆదిత్య ఈనెల 9న కారులో వెళ్తుండగా దుండగులు పలుమార్లు అతడిపైకి కాల్పులు జరిపారు. దీంతో అతడు తీవ్రంగా గాయపడగా, కారు అదుపుతప్పి గోడను ఢీకొని ఆగిపోయింది. ఆదిత్యను పోలీసులు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ 18న అతడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఢిల్లీలోని రాంజస్ కాలేజీలో బీఎస్సీ, 2020లో ఎయిమ్స్‌లో ఫిజియాలజీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన అతడు సిన్సినాటి యూనివర్సిటీలో జాయినయ్యారు. కాగా, కాల్పులకు కారణాలు తెలియాల్సి ఉంది.

రూ.350 కోసం దారుణ హత్య

ఢిల్లీలో 18 ఏళ్ల యువకుడిని చంపేసిన బాలుడు

న్యూఢిల్లీ: ఢిల్లీలో ఓ బాలుడు కేవలం రూ.350 కోసం 18 ఏళ్ల యువకుడిని అత్యంత పాశవికంగా హత్యచేశాడు. హత్య చేసి దోచుకున్న సొమ్ముతో బిర్యానీ తిందామని నిందితుడు భావించాడు. గొంతు నులిమి ఊపిరిపోయేలా చేసి కుప్పకూల్చాడు. వెంటనే కత్తితో విచక్షణారహితంగా 60 సార్లకుపైగా పొడిచాడు. తల, మెడ, కళ్లు, వీపు.. ప్రతి చోటా పొడిచాడు. ఒళ్లంతా రక్తసిక్తమైన మృతదేహంపై నిల్చుని డ్యాన్స్‌చేశాడు. ఈ దారుణ హత్య అక్కడి సీసీటీవీలో రికార్డయింది. మంగళవారం 11 గంటల ప్రాంతంలో ఢిల్లీలోని వెల్‌కమ్ ఏరియాలోని జనతా మజ్దూర్ కాలనీలో చోటుచేసుకుంది. హత్య తర్వాత నిందితుడు అక్కడ గుమికూడిన జనాన్ని దగ్గరకు రాకుండా బెదిరించాడు. విషయం తెల్సుకున్న పోలీసులు రంగంలోకి దిగి నిందితుడిని బుధవారం ఉదయం అరెస్ట్‌చేశారు. చనిపోయిన 18 ఏళ్ల మృతుడికి, 16 ఏళ్ల నిందితుడికి అస్సలు ముఖ పరిచయం కూడా లేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితుడు గత సంవత్సరంలోనూ ఇలా ఒకరిని డబ్బు దొంగలించేందుకు బెదిరించాడని తెలుస్తోంది. నిందితుడుసహా నలుగురు మైనర్లు ఒక గ్యాంగ్‌లా ఏర్పడి చిన్నపాటి చోరీలు చేస్తుంటారని పోలీసులు వెల్లడించారు. మృతుని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మద్యం మత్తులో ఇలా విచక్షణారహితంగా ప్రవర్తించానని పోలీసుల ముందు నిందితుడు నేరం అంగీకరించాడు.

ఎంపీలకే డిజిటల్ యాక్సెస్

- పాస్‌వర్డ్‌లు, ఓటీపీలను షేర్ చేయడంపై నిషేధం
- లోక్‌సభ సెక్రెటేరియట్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: తృణమూల్ కాంగ్రెస్ పార్టీ(టీఎంసీ) ఎంపీ మహువా మొయిత్రా వ్యవహారం నేపథ్యంలో లోక్‌సభ సెక్రెటేరియట్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. పార్లమెంట్ హౌజ్ పోర్టల్ లేదా పార్లమెంట్ యాప్‌ల పాస్‌వర్డ్‌లు, ఓటీపీలను ఎంపీలు ఇతరులతో షేర్ చేసుకోవడాన్ని నిషేధించింది. పార్లమెంట్ సభ్యులు మాత్రమే డిజిటల్ సంసద్ పోర్టల్ లేదా యాప్‌లను యాక్సెస్ చేసుకోవాల్సి ఉంటుందని తేల్చిచెప్పింది. ఎంపీలు ఇకపై తమ అధికారిక ఈ–మెయిల్ పాస్‌వర్డ్‌ను వ్యక్తిగత సహాయకులు, వ్యక్తిగత కార్యదర్శులకు కూడా షేర్ చేయడం నిషిద్ధమని స్పష్టం చేసింది. సభలో ప్రశ్నలు అడగడం కోసం ముందుగానే నోటీసులు ఇవ్వడానికి, ట్రావెల్ బిల్లులు సమర్పించడానికి పార్లమెంట్ పోర్టల్, యాప్‌లను ఎంపీలు ఉపయోగిస్తుంటారు. అంతేకాదు ఈ పోర్టల్ ద్వారా ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించవచ్చు. ఈమెయిల్, ఫోన్ నంబర్‌తో పోర్టల్‌లోకి లాగిన్ కావాల్సి ఉంటుంది. టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా తన అధికారిక ఈమెయిల్ పాస్‌వర్డ్‌ను దుబాయి వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీకి ఇచ్చినట్లు లోక్‌సభ ఎథిక్స్ కమిటీ గుర్తించింది. ఆమె నిబంధనలు ఉల్లంఘించారని నిర్ధారించింది. డిజిటల్ సంసద్ పోర్టల్ కొన్ని నెలల క్రితం అందుబాటులోకి వచ్చింది. ఈ పోర్టల్‌కు ఎలా ఉపయోగించాలో చాలామంది ఎంపీలకు తెలియదు. అందుకే వారు తమ వ్యక్తిగత సహాయకులు, కార్యదర్శులపై ఆధారపడుతున్నారు. ఈమెయిల్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు వారికి అందజేస్తున్నారు. దీనివల్ల పోర్టల్ అనధికార వ్యక్తుల చేతుల్లో పడి దుర్వినియోగం అవుతున్నట్లు మహువా మొయిత్రా కేసు నిరూపించింది. ఈ నేపథ్యంలో పోర్టల్ పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు ఇతరులకు ఇవ్వడాన్ని నిషేధిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది.

ప్రకాశ్‌రాజ్‌కు ఈడీ సమన్లు

చెన్నై: తిరుచిరాపల్లి కేంద్రంగా పనిచేసిన ఆభరణాల సంస్థపై నమోదైన కేసులో విచారణకు హాజరుకావాలంటూ ప్రముఖ నటుడు ప్రకాశ్‌రాజ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆదేశించింది. ఈ మేరకు డిసెంబర్ మొదటివారంలో తమ ఆఫీస్‌కు వచ్చి వాంగ్మూలం ఇవ్వాలంటూ ఆయనకు సమన్లు జారీచేసింది. ప్రణవ్ జువెల్లర్స్ సంస్థ పలు పట్టణాల్లో స్థానిక వ్యాపారుల భాగస్వామ్యంలో ఆభరణాల విక్రయ షోరూమ్‌లను నెలకొల్పి వ్యాపారం చేసేది. ఈ ప్రణవ్ జువెల్లర్స్‌కు ప్రకాశ్ రాజ్ చాలా కాలం బ్రాండ్ అంబాసిడర్‌గా సేవలందించారు. జువెల్లర్స్ నుంచి ఆయనకు చెల్లింపులు, ఆర్థిక లావాదేవీల వివరాలు అడిగి తెల్సుకునేందుకు డిసెంబర్ మొదటివారంలో తమ ఆఫీస్‌కు వచ్చి వాంగ్మూలం ఇవ్వాలంటూ ఈడీ సమన్లు జారీచేసింది. ఈ సంస్థ చిన్న పెట్టుబడుల రూపంలో తమ వినియోగదారుల నుంచి దాదాపు రూ.100 కోట్ల మేర మొత్తాలను సమీకరించిందని ఈడీ ఆరోపిస్తోంది. ఇటీవల ఆ సంస్థ బోర్డు తిప్పేయడంతో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ ఎఫ్ఐఆర్ ఆధారంగానే ఈడీ కేసు దర్యాప్తుచేస్తోంది. పోంజీ స్కామ్, మోసం చేశారని పేర్కొంటూ ఈనెల 20వ తేదీన సోదాలు చేసి రూ.23.70 లక్షల నగదు, 11.6 కేజీల బంగారు ఆభరణాలను ఈడీ స్వాధీనం చేసుకుంది. దాదాపు రూ.100 కోట్లమేర పోంజీ స్కామ్ జరిగిందని ఈడీ చెబుతోంది.

నేటి నుంచే కాల్పుల విరమణ!

- గాజాలో బందీల విడుదలకు రంగం సిద్ధం
- 150 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేయనున్న ఇజ్రాయెల్
- ఒక్కరోజు ఆలస్యంగా అమల్లోకి రానున్న ఒప్పందం

ఖాన్ యూనిస్: గాజాలో నాలుగు రోజులపాటు కాల్పుల విరమణ, దాదాపు 50 మంది బందీలకు విముక్తి, ఇజ్రాయెల్ జైళ్లలోని పాలస్తీనా ఫైటర్ల విడుదలపై ఇజ్రాయెల్–హమాస్ మధ్య కుదిరిన ఒప్పందం ఒక్కరోజు ఆలస్యంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి అమల్లోకి రానుంది. ఖతార్ ఈ విషయాన్ని గురువారం ప్రకటించింది. తొలుత 13 మంది బందీలు విడుదలవుతారని తెలియజేసింది. వాస్తవానికి గురువారం ఉదయం నుంచే ఈ ఒప్పందం అమలు కావాలి. చివరి క్షణంలో కొన్ని అడ్డంకులు ఎదురయ్యాయని ఇజ్రాయెల్ అధికారులు చెప్పారు. కాల్పుల విరమణకు, బందీల విడుదలకు తగిన సానుకూల పరిస్థితులను సృష్టించే పనిలో మధ్యవర్తులు నిమగ్నమయ్యారని ఖతార్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాజిద్ అల్–అన్సారీ వివరించారు. ఈ కార్యాచరణ దాదాపు పూర్తయినట్లు తెలిపారు. ఇజ్రాయెల్–హమాస్ మధ్య ఒప్పందం కుదిర్చే విషయంలో ఖతార్ అత్యంత కీలకంగా వ్యవహరించింది. గాజాలో హమాస్ చెరలో ఉన్న తమ ఆప్తుల విడుదల కోసం బందీల కుటుంబ సభ్యులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. తమ దేశంలోని జైళ్ల నుంచి విడుదల కావడానికి అర్హతలు కలిగిన 300 మంది పాలస్తీనా ఖైదీల జాబితాను ఇజ్రాయెల్ న్యాయ శాఖ బహిర్గతం చేసింది. వీరిలో చాలామంది యువకులే ఉన్నారు. గత ఏడాది కాలంలో వీరంతా అరెస్టయ్యారు. రాళ్లు విసరడం, చిన్నచిన్న నేరాలకు పాల్పడడం వంటి కారణాలతో ఇజ్రాయెల్ పోలీసులు వీరిని అరెస్టు చేశారు. 50 మంది బందీలను హమాస్ విడుదల చేస్తే, ఒప్పందం ప్రకారం 150 మంది పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ విడుదల చేయాల్సి ఉంటుంది.

అల్–షిఫా డైరెక్టర్, డాక్టర్ల అరెస్టు

గాజాలోని అల్–షిఫా హాస్పిటల్ డైరెక్టర్ మొహమ్మద్ అబూ సాల్మియాతోపాటు ఇద్దరు సీనియర్ డాక్టర్లను ఇజ్రాయెల్ సైన్యం అరెస్టు చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ)కు చెందిన వాహనాల్లో రోగులతోపాటు ప్రయాణిస్తుండగా సైన్యం వారిని అడ్డుకొని, అదుపులోకి తీసుకున్నట్లు గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది. అల్–షిఫా హాస్పిటల్ డైరెక్టర్, వైద్యులను ఇజ్రాయెల్ సైన్యం అరెస్టు చేయడాన్ని హమాస్ తీవ్రంగా ఖండించింది. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది.



షిఫా ఆస్పత్రిలో సొరంగాన్ని మీడియాకు చూపిస్తున్న ఇజ్రాయెల్ సైనికుడు

అల్–షిఫా కింద హమాస్ సొరంగం, బంకర్లు

గాజా స్ట్రిప్‌లో అతిపెద్దదైన అల్–షిఫా హాస్పిటల్ కింది భాగంలో భారీ సొరంగంలో హమాస్ ప్రధాన కమాండ్ సెంటర్ ఉందని ఇజ్రాయెల్ సైన్యం పదేపదే చెబుతోంది. ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాన్ని సైన్యం తాజాగా బయటపెట్టింది. విదేశీ జర్నలిస్టుల బృందాన్ని హమాస్ సొరంగంలోకి తీసుకెళ్లి, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా చూపించింది. రాళ్లతో నిర్మించిన ఈ సొరంగం 150 మీటర్ల పొడవు ఉంది. అల్–షిఫా కింద అండర్‌గ్రౌండ్ బంకర్లను కలుపుతూ దీన్ని నిర్మించారు. సొరంగం చివర వసతి గృహం లాంటిది కనిపిస్తోంది. ఏసీ, వంటగది, బాత్‌రూమ్, రెండు ఇనుప మంచాలు ఉన్నాయి. గచ్చుపై తెల్లటి టైల్స్ పరిచారు. ఈ టన్నెల్ చాలా రోజులు ఉపయోగంలో లేనట్లు దుమ్ముధూళితో నిండిపోయి ఉంది. అల్–షిఫా కిందనున్న హమాస్ సొరంగం దృశ్యాలను ఇజ్రాయెల్ సైన్యం సోషల్ మీడియాలో షేర్ చేసింది. గాజాలోని ఆసుపత్రులను హమాస్ మిలిటెంట్లు ప్రధాన స్థావరాలుగా మార్చుకున్నారని, వాటి కింది భాగంలో సొరంగాలు, బంకర్లు నిర్మించుకున్నారని, ఆయుధాలు నిల్వ చేశారని, అక్కడి నుంచే కార్యకలాపాలు సాగిస్తున్నారని ఇజ్రాయెల్ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. అందుకే ఆసుపత్రులపై గురిపెట్టి వైమానిక దాడులు కొనసాగిస్తోంది. అయితే, ఇజ్రాయెల్ ఆరోపణలను హమాస్ ఖండిస్తోంది.



డ్రిల్లింగ్ పనులు జరుగుతున్న టన్నెల్ ప్రాంతం

డ్రిల్లింగ్ పనులకు మళ్లీ ఆటంకం

న్యూఢిల్లీ: ఉత్తరాఖండ్‌లోని సిల్‌క్యారా సొరంగంలో ఇంకొన్ని మీటర్లు డ్రిల్లింగ్ చేస్తే కార్మికులు చిక్కుకున్న చోటుకు చేరుకోవచ్చన్న ఆశల నడుమ అనుకోని అవాంతరం ఎదురైంది. 25 టన్నుల బరువైన భారీ డ్రిల్లింగ్ మెషీన్ అమర్చిన 'వేదిక'కు పగుళ్లు రావడంతో డ్రిల్లింగ్‌ను ఆపేశారు. బిగించిన వేదిక సరిగా లేకుంటే డ్రిల్లింగ్ మెషీన్ అటుఇటూ కదులుతూ కచ్చితమైన దిశలో డ్రిల్లింగ్ సాధ్యపడదు. అప్పుడు అసలుకే మోసమొస్తుంది. అందుకే ముందుజాగ్రత్తగా డ్రిల్లింగ్‌ను ఆపేశారు. 'మరికొన్ని గంటల్లో లేదా రేపటి కల్లా ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తవుతుంది' అని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ(ఎన్‌డీఎంఏ) సభ్యుడు లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అతా హస్నయిన్ గురువారం సాయంత్రం చెప్పారు. 'మనం చేస్తున్నది యుద్ధం లాంటిదే. ఖచ్చితంగా ఫలానా సమయంలోగా ఈ ఆపరేషన్ పూర్తిచేసి అందర్నీ బయటకు తెస్తామని ముందుగానే జోస్యం చెప్పడం సరైన విధానం కాదు' అని ఆయన వ్యాఖ్యానించారు. జాతీయ విపత్తు స్పందన దళం(ఎన్‌డీఆర్ఎఫ్) సభ్యులు సొరంగం వద్దే ఉండి, లోపలున్న కార్మికులను బయటకు తీసుకువచ్చే విషయంలో రిహార్సల్ చేస్తున్నారని హస్నయిన్ తెలిపారు. కార్మికులను బయటకు తీసుకొచ్చే క్రమంలో అనుకోని విధంగా కాలహరణం జరుగుతున్నందున సమాంతర డ్రిల్లింగ్‌లో అనుకోని అవాంతరాలు ఎదురైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేపట్టామన్నారు. ఇందుకోసం అదనంగా యంత్రాలను తెప్పిస్తున్నామని వివరించారు. బార్కోట్ వైపు నుంచి డ్రిల్లింగ్ పనులను 9.10 మీటర్ల మేర పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయని వారు వెల్లడించారు.

సుప్రీం తొలి మహిళా జడ్జి ఫాతిమా కన్నుమూత

- దేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానానికి ఎదిగిన ముస్లిం మహిళగా ఘనత



సాక్షి, న్యూఢిల్లీ: దేశ సర్వోన్నత న్యాయం స్థానం తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఫాతిమా బీవీ (96) గురువారం కన్నుమూశారు. వయోసంబంధ రుగ్మతలతో బాధపడుతున్న ఆమె కొద్దిరోజులుగా ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారని అధికార వర్గాలు తెలిపాయి. 1989లో సుప్రీంకోర్టు తొలి మహిళా జడ్జిగా నియమితులైన జస్టిస్ ఫాతిమా, న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తిగా మహిళలకు స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలిచారు. ఆసియాలోనే తొలిసారి ఒక దేశ అత్యున్నత న్యాయస్థానంలో మహిళా న్యాయమూర్తిగా ఎంపికైన వ్యక్తిగా ఘనత సాధించారు. సుప్రీం జడ్జిగా 1992లో పదవీ విరమణ పొందాక జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలిగా పనిచేశారు. తమిళనాడు గవర్నర్‌గా చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న నలుగురు ఖైదీలు దాఖలు చేసిన క్షమాభిక్ష పిటిషన్లను తిరస్కరించిన తర్వాత.. గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. తమిళనాడు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా పనిచేశారు. 1927లో కేరళలో జన్మించిన జస్టిస్ ఫాతిమా పత్తనంతిట్టలోని క్యాథలిక్ హైస్కూల్‌లో చదువుకున్నారు. తండ్రి ప్రోత్సాహం మేరకు ఆమె తిరువనంతపురం లా కాలేజీలో న్యాయవాద విద్యను అభ్యసించారు. 1950లో బార్ కౌన్సిల్ పరీక్షలో అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిన తొలి మహిళగా రికార్డు సాధించారు. అదే ఏడాది న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 1983లో కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా, అదే ఏడాది శాశ్వత జడ్జిగా పదోన్నతి పొందారు. ఈమెకు నలుగురు చెల్లెళ్లు, ఇద్దరు సోదరులు ఉన్నారు. అవివాహిత అయిన జస్టిస్ ఫాతిమా బీవీ ఒక సోదరి వద్ద ఉంటున్నారు.

కశ్మీర్‌లో ముగిసిన ఎన్‌కౌంటర్..

- లష్కరే టాప్ కమాండర్ సహా ఇద్దరు ముష్కరులు హతం
- ఆస్పత్రిలో కన్నుమూసిన మరో జవాను

రాజౌరీ/జమ్మూ: జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో గురువారం రెండో రోజు కూడా ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. బుధవారం ఎన్‌కౌంటర్ గాయపడిన ఇద్దరు జవాన్లలో ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారని అధికారులు తెలిపారు. దీంతో, ఈ ఎన్‌కౌంటర్ అసువులు బాసిన జవాన్ల సంఖ్య అయిదుగురుకు చేరుకుంది. బుధవారం చనిపోయిన వారిని కెప్టెన్ ఎంవీ ప్రాంజల్(కర్ణాటక), కెప్టెన్ శుభమ్ గుప్తా(యూపీ), పారా ట్రూపర్ సచిన్ లౌర్(యూపీ), హవల్దార్ అబ్దుల్ మాజిద్(జమ్మూకశ్మీర్)గా గుర్తించారు. గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబా టాప్ కమాండర్ సహా ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ధర్మసాల్‌లోని బాజిమాల్ ప్రాంతంలో బుధవారం ఎన్‌కౌంటర్ సందర్భంగా ఇద్దరు కెప్టెన్లు సహా నలుగురు జవాన్లు నేలకొరిగారు. మరో ఇద్దరు గాయాలపాలైన విషయం తెలిసిందే. రాత్రి వేళ కాల్పులను నిలిపివేసిన బలగాలు ఉగ్రవాదులు తప్పించుకునే అవకాశం లేకుండా, అక్కడి దట్టమైన అటవీ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో దిగ్బంధించాయి. గురువారం ఉదయం తిరిగి రెండు వర్గాల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో, ఈ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ ముగిసినట్లయిందని తెలిపారు. మృతుల్లో ఒకరిని పాకిస్తాన్‌కు చెందిన పేరుమోసిన ఉగ్రవాది క్వారీగా గుర్తించారు. మందుపాతరలను అమర్చడం, స్నైపర్ కాల్పుల్లోనూ ఇతడు నిపుణుడు. గుహల్లో ఉంటూ ఉగ్ర చర్యలకు పాల్పడుతుంటాడు. పాక్, అఫ్గానిస్తాన్‌లలో ఉగ్ర శిక్షణ పొందిన క్వారీ లష్కరే తోయిబాలో టాప్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. హతమైన మరో ముష్కరుడి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రధానిపై వ్యాఖ్యలు.. రాహుల్‌కు ఈసీ నోటీస్

సాక్షి, న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ప్రధాని మోదీపై చేసిన విమర్శలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లేనని ఈసీ తెలిపింది. 25వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు సంజాయిషీ ఇవ్వాలంటూ రాహుల్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసింది. రాజస్తాన్‌లోని బార్మెర్ జిల్లాలో నిర్వహించిన ఎన్నికల సభలో రాహుల్.. ప్రధాని మోదీని 'పనౌతి'(అపశకునం) అని విమర్శించారు. ఇండియా–ఆస్ట్రేలియా మధ్య జరిగిన వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కు ప్రధాని వెళ్లడం వల్లనే భారత్ ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. దీనిపై బుధవారం బీజేపీ నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు అందుకున్న 24గంటల్లోపే రాహుల్ గాంధీకి ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసు జారీ చేయడం గమనార్హం. 'అప శకున వ్యక్తి' అంటూ ప్రధానిపై చేసిన వ్యాఖ్యలు ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 123 ఉల్లంఘన కిందికి వస్తుందని ఈసీ అందులో తెలిపింది.

సాక్షి 24|7 కర్ణాటక

KARNATAKA

శుక్రవారం । 24 । నవంబర్ । 2023



రోదసీ జ్ఞానం

గురువారం బాగల్‌కోటలోని ముధోళ్‌లో అంతరిక్ష విజ్ఞాన ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

న్యూస్‌రీల్

హైకోర్టు జడ్జిగా ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న జస్టిస్ సుమలత

సాక్షి, బెంగళూరు: హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సి.సుమలత ప్రమాణస్వీకారం చేశారు. గురువారం హైకోర్టు హాల్ -1లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రసన్న బి.వరాళే ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. పదేళ్లు న్యాయవాదిగా పని చేసిన సుమలత 2007లో జిల్లా న్యాయమూర్తిగా ఎంపికై వివిధ ప్రాంతాల్లో సేవలందించారు. కర్నూల్, గుంటూరు జిల్లాల్లో, ఆపై హైదరాబాద్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్‌గా ఉన్నారు. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. న్యాయ విద్యలో డాక్టరేట్ పొందారు. 2021, అక్టోబర్ 15న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు శాశ్వత జడ్జిగా పదోన్నతి పొందారు. తెలంగాణ హైకోర్టు నుంచి కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు, కలబురిగి, ధారవాడ విభాగాల న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

లోకాయుక్త వలలో మహిళా ఏఎస్ఐ

మైసూరు: అప్పును చెల్లించకుండా సతాయిస్తున్న వ్యక్తిపై కేసు పెట్టేందుకు లంచం అడిగిన మహిళా ఏఎస్ఐని లోకాయుక్త అరెస్టు చేసింది. జిల్లాలోని హెచ్‌డి కోటె పట్టణంలో ఈ ఘటన జరిగింది. వివరాలు.. కెండగణ్ణనాయక్ అనే వ్యక్తి నాగేంద్రకు రూ. 1.25 లక్షలను అప్పు ఇచ్చాడు, నాగేంద్ర రూ. 25 వేలు మాత్రమే ఇచ్చి మిగతా అప్పు కట్టలేదు. నాయక్ ఎన్నిసార్లు అడిగినా ఫలితం లేకపోవడంతో న్యాయం చేయాలని హెచ్‌డి కోటె పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏఎస్ఐ షకీలావతి నీ డబ్బులు ఇప్పిస్తానని, దానికి రూ. 3 వేలు లంచం ఇవ్వాలని అడిగింది. గురువారం లంచం డబ్బు ఇస్తుండగా లోకాయుక్త సిబ్బంది దాడి చేసి షకీలావతిని అరెస్టు చేశారు.

ఆగని పులి దాడులు

మైసూరు: పులి దాడి చేసి ఎద్దును చంపిన సంఘటన మైసూరు జిల్లా నంజనగూడు తాలూకాలోని జేనుకట్టి గ్రామంలో జరిగింది. 22 రోజుల క్రితం ఇదే స్థలంలో పులి దాడి చేసి ఆవును చంపడంతో పాటు వెంకటేష్ అనే వ్యక్తిని గాయపరిచింది. తరచూ పులి దాడులతో ప్రజలు హైరానా పడుతున్నారు. రైతులు, కూలీలు నిత్యం పొలాలకు వెళ్తూ ఉంటారు. ఎప్పుడు పులి వచ్చి ప్రాణాలు తీస్తుందోనని భయపడుతున్నారు. బండీపుర అరణ్యం దగ్గరే ఉండడంతో అక్కడి నుంచి పులులు వస్తూ ఉన్నట్లు అటవీ సిబ్బంది అనుమానిస్తున్నారు. మృగాల కోసం గాలింపు చేపట్టారు.

బోనులో చిక్కిన చిరుత

మైసూరు: మైసూరు జిల్లాలోని హెచ్‌డి కోటె తాలూకా దేవరాజునగర గ్రామ ప్రజలకు నిద్ర లేకుండా చేసిన చిరుత ఎట్టకేలకు పట్టుబడింది. కొన్నిరోజుల నుంచి చిరుత గ్రామం వద్ద తిరుగుతోంది. దీంతో ప్రజలు రాత్రి వేళ బయటకు రావాలంటే భయపడేవారు. వారంరోజుల పాటు చిరుత కోసం గాలింపు జరిపిన అటవీ సిబ్బంది కొన్నిచోట్ల బోనులు పెట్టారు. ప్రశాంత్ అనే రైతు పొలంలో ఉంచిన బోనులో బుధవారం రాత్రి చిక్కింది.

వివాహిత అనుమానాస్పద మృతి



రాధ పెళ్లి ఫొటో

దొడ్డబళ్లాపురం: ఉరివేసుకున్న స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన తలఘట్టపుర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రామనగరకు చెందిన రాధ (24) మృతురాలు. తలఘట్టపురానికి చెందిన రవి అనే వ్యక్తితో రాధకు రెండేళ్ల క్రితం పెళ్లయింది. ఇంకా సంతానం లేదు. కొత్తలో అన్యోన్యంగా ఉన్న దంపతుల మధ్య తరువాత విభేదాలు వచ్చాయి. బుధవారం రాత్రి ఇంట్లోని ఒక గదిలో రాధ ఫ్యాన్‌కి ఉరివేసుకున్న స్థితిలో శవమై తేలింది. తమ కుమార్తెను రవి కుటుంబ సభ్యులు అధిక కట్నం కోసం వేధించేవారని, వారే హత్య చేసి ఉంటారని రాధ తల్లిదండ్రులు ఆరోపించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.

డీకే దుబాయ్ టూర్‌కి అనుమతి

యశవంతపుర: ఈ నెల 29 నుంచి డిసెంబర్ 3 వరకు దుబాయ్ పర్యటనకు వెళ్లడానికి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు బెంగళూరు ప్రజాప్రతినిధుల కోర్టు అనుమతినిచ్చింది. డీకేపై గతంలో ఐటీ, ఈడీ కేసులు ఉన్నందున పాస్‌పోర్టును సీబీఐ సీజ్ చేసింది. దుబాయ్‌లో జరిగే పరిసర సమ్మేళనంలో పాల్గొనడానికి అనుమతించాలని డీకే తరఫు న్యాయవాది అర్జీ పెట్టుకోగా కోర్టు అనుమతి తెలిపింది.

ఐటీ సిటీ కూల్ కూల్

- రబీ వర్షాలతో వాతావరణం హాయి
- ఎండ, ఉక్కబోత మాయం
- మరో ఐదురోజులు వర్షసూచన



బుధవారం రాత్రి నగరంలో పలు ప్రాంతాల్లో కురిసిన జోరువాన



యశవంతపురలో వర్షంలో జీవన పోరాటం

శివాజీనగర: ఈ ఏడాది సుదీర్ఘకాలం ఎండలు, వేడితో సతమతమైన బెంగళూరు ఈశాన్య రుతుపవనాల ప్రభావం వల్ల సేదదీరింది. బుధవారం నుంచి కురుస్తున్న జల్లు వర్షాలతో పాటు చలి వాతావరణం అలముకోవడంతో నగరవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈశాన్య పవనాల వర్షాలు ఇప్పుడిప్పుడే ఆగిపోయే అవకాశాలు లేవు. శుక్రవారం వరకు విస్తారంగా కురిసే రబీ సీజన్ వర్షం.. ఈ నెల 28 వరకు కొనసాగవచ్చని వాతావరణ శాఖ ప్రకటించింది.

తిరిగివచ్చిన చల్లదనం

బెంగళూరులో గత 24 గంటల్లో అత్యధిక వర్షం కురిసింది, వానధాటికి కొన్నిచోట్ల ట్రాఫిక్ అస్తవ్యస్తమైంది. జోరు వర్షం కారణంతో సిలికాన్ సిటీ మళ్లీ పాత కాలపు చల్లదనం సమకూరిందని నగరవాసులు సోషల్ మీడియాలో సంతోషం వ్యక్తంచేశారు. మరి కొన్ని రోజులు ఇదేమాదిరి కూల్ వాతావరణం ఉండవచ్చు. శుక్రవారం కూడా మేఘావృతమై గాలీ వాన సమేతంగా వర్షం కురిసే అవకాశముంది. ఒకటి రెండు చోట్ల సాధారణ వర్షం కురిస్తే, మరి కొన్ని చోట్లలో చెదురుముదురు వర్షం కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. గరిష్ట వాతావరణం 28 లేదా 29 డిగ్రీల సెల్సియస్‌ల మధ్య, కనిష్ట ఉష్ణోగ్రత 18- 19 డిగ్రీల డిగ్రీల మధ్య ఉంటుంది.

ట్రాఫిక్ జామ్‌లు

యథా ప్రకారం వర్షంతో ప్రధాన రోడ్లు, కూడళ్లలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడి జనం అవస్థలు పడ్డారు. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లేవారు తడుస్తూనే సాగారు. కొన్నిచోట్ల తగ్గు ప్రదేశాల్లో ఇళ్లల్లోకి నీరు చొరబడింది. చెట్ల కొమ్మలు నేలరాలాయి. అయితే ఎవరికీ అపాయం కలిగినట్లు వార్తలు రాలేదు. అటకెక్కించిన రెయిన్‌కోట్లు, ఉన్ని దుస్తులను వర్షం చలి నేపథ్యంలో నగరవాసులు మళ్లీ దులిపి బయటకు తీయాల్సి వచ్చింది.

నగరంలో 2.5 సెంటీమీటర్ల వర్షం

బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఐటీ సిటీలో అనేక ప్రాంతాల్లో కలిపి 2.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సింగసంద్ర ఒక్కచోటనే 23.5 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. అరకెర 20 మి.మీ, బొమ్మనహళ్లి 17.5 మి.మీ, కెంగేరి 17మి.మీ, బెళికళ్లి 16 మి.మీ, హొరమావు 15.5 మి.మీ, రాజరాజేశ్వరినగర 13 మి.మీ, హొరమావు 13 మి.మీ, బీటీఎం లేఔట్ 12 మి.మీ, కోణనకుంట 12 మి.మీ, అంజనాపుర 11 మి.మీ చొప్పున వర్షం పడింది.



వానలతో చల్లబడిన వాతావరణం

కాలేజీకి వస్తుండగా యాక్సిడెంట్



ప్రమాదస్థలిలో గాయపడిన విద్యార్థులు



ఆటోను ఢీకొన్న కంటైనర్ ఇదే

- గౌరిబిదనూరు వద్ద ఆటోను ఢీకొన్న కంటైనర్ లారీ
- 10 మంది విద్యార్థులు సహా 13 మందికి గాయాలు
- ఒక అమ్మాయి మృతి

గౌరిబిదనూరు: గౌరిబిదనూరు దగ్గర రోడ్డు ప్రమాదంలో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గురువారం ఉదయం 9:30 సమయంలో ఇంటర్ విద్యార్థులతో వెళ్తున్న ఆటోను నాగప్ప బ్లాక్ సమీపంలో బైపాస్ నుంచి వచ్చిన కంటైనర్ లారీ ఢీకొట్టింది. ఆటోలోని 13 మంది గాయాల పాలయ్యారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా వారిని బెంగళూరు నిమ్హాన్స్ ఆస్పత్రికి తరలించారు. ఇందులో చికిత్స పొందుతూ వనజ (18) అనే విద్యార్థిని మరణించింది.

భీతావహంగా స్థలం

రోజూ మాదిరిగా నగరంలోని కాలేజీకి రావడానికని విదురాశ్వత్థం దగ్గర దొడ్డ కురుగోడు నుంచి 11 మంది విద్యార్థులు ఎక్కారు. 7 మంది ప్రయాణించాల్సిన ఆటోలో డ్రైవర్‌తో కలిపి 13 మంది ఉన్నారు. ఘటనాస్థలి వద్దకు రాగానే రెండు వాహనాలు అదుపు చేయలేక ఢీకొన్నాయి. విద్యార్థులందరూ విసిరేసినట్లు బయట పడిపోయారు. అందరికీ గాయాలు తగిలాయి. క్షతగాత్రుల్లో ఆటో డ్రైవర్ లోకేశ్, విద్యార్థులు వనజ, వెన్నెల, సహన, రోషిణి, త్రివేణి, మేఘన, దీపికా, నళిని, శ్రీనివాస్, పవిత్ర తదితరులు ఉన్నారు. బాధితుల్లో 8 మంది యువతులే ఉన్నారు. వీరందరూ తమ ద్వితీయ పీయూసీ విద్యార్థులని ప్రభుత్వ ఫస్ట్ గ్రేడ్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రమాదం గురించి తెలిసి విద్యార్థులు, అధ్యాపకులు అక్కడికి చేరుకున్నారు. సీఐ సత్యనారాయణ, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. బెంగళూరు ఆస్పత్రిలో వనజ మరణించింది. కుటుంబసభ్యులు, మిత్రుల హాహాకారాలతో ఆస్పత్రులు మారుమోగాయి.



పూర్తిగా నుజ్జయిన ఆటో

సమగ్రంగా కుల గణన నివేదిక

- చూడకుండా ఆరోపణలు వద్దు
- చైర్మన్ కాంతరాజ్



కుల గణనపై ఆరని రగడ

యశవంతపుర: తాను ఇచ్చిన నివేదిక సక్రమంగా ఉందని కుల గణన కమిషన్ అధ్యక్షుడు కాంతరాజు చెప్పారు. ఆయన గురువారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు. వాస్తవంగా, శాస్త్రీయంగా తను ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. నివేదికను చూడకుండానే సరిగా లేదని చెప్పడం ఎంతవరకు న్యాయమన్నారు. కులగణన నివేదిక అంతా డొల్ల అని జేడీఎస్ మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామి ఆరోపించిన నేపథ్యంలో ఆయనీ వ్యాఖ్యలు చేశారు.

55 అంశాలపై సమాచారం

రాష్ట్రంలో 40 రోజుల పాటు ఇంటింటికీ వెళ్లి సమీక్ష నిర్వహించాం. ప్రతి వ్యక్తి జాతి, లింగం, మతం, ఆస్తి, ఇతర వివరాలను సేకరించాం, జాతి లెక్కింపులో ప్రతి ఒక్కరి నుంచి 55 అంశాలు తీసుకున్నాం అని చెప్పారు. నివేదిక ప్రభుత్వ ఆస్తి, పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు. నా నివేదికను చూసిన తరువాతనే ఒక్కలిగ, లింగాయత సమయదాయం స్పందించాలి, నివేదికలో తప్పులు చేసి ఉంటే ఒప్పుకుంటాను అన్నారు. నివేదికలో కార్యదర్శి సంతకం లేదనే ఆరోపణలకు జవాబిస్తూ, చాలా పుస్తకాలు ఉన్నాయి, ఒకదానిపై సంతకం లేకపోతే ప్రశ్నిస్తే ఎలా అన్నారు.

సమైక్యంగా పనిచేస్తాం: యడ్డి



శివాజీనగర: ఎవరూ కూడా పార్టీని విడిచి వెళ్లరని, అందరూ కలసికట్టుగా పనిచేస్తామని బీజేపీ నేత, మాజీ సీఎం యడియూరప్ప అన్నారు. విధానసౌధలో ఆయన బీజేపీ ఎల్పీ నేత అశోక్ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. బొమ్మైతో కలిసి అందరూ కలసి పార్టీని ముందుకు తీసుకెళతాం. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కుల గణనపై ప్రభుత్వం ఏ తీర్మానం చేస్తుందో చూసి స్పందిస్తామన్నారు. మాజీ సీఎం బసవరాజ బొమ్మై మాట్లాడుతూ ఎన్నికలు వస్తుండడంతో రాజకీయ లాభం కోసం సీఎం సిద్దరామయ్య కుల గణనను ప్రస్తావిస్తున్నారని ఆరోపించారు. గతంలో కుల గణన కమిషన్‌లో సభ్యత ఉండేది కాదని, ఆ నివేదిక తప్పుల తడక అని అన్నారు.

బీజేపీలో అసమ్మతి ఉంది : సీఎం

సాక్షి బళ్లారి, రాయచూరు: రాష్ట్ర బీజేపీలో అసమ్మతి అగ్గి రాజుకుందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య పేర్కొన్నారు. ఆయన గురువారం బాగల్‌కోటెలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీ పక్ష నేత కే.అశోక్, బీజేపీ అధ్యక్షునిగా విజయేంద్రను ఎన్నుకొన్న తర్వాత ఆ పార్టీలో అసమ్మతి రేగిందని, కొందరు నాయకులు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. అరవింద్ లింబావళి, సోమణ్ణ కూడా అసంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరే వారు తమ సిద్ధాంతాలను అంగీకరించి చేరితే స్వాగతిస్తామన్నారు. అనంతరం ఆయన మంత్రి ఎంబీ పాటిల్ కొడుకు పెళ్లికి హాజరయ్యారు.

కులగణనపై వ్యతిరేకత వద్దు

కులగణనపై కొందరు ఎందుకు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని కుమారస్వామి తదితరులపై సీఎం సిద్దు మండిపడ్డారు. రాష్ట్రంలో కులగణన సర్వేపై వ్యతిరేకత ఎందుకు? సర్వే వద్దనడానికి అందులో లోపం ఏముంది? అని, అపోహలకు తావు ఇవ్వరాదని తెలిపారు. ఆ నివేదిక మూల ప్రతులు దొరకడం లేదని బీసీ కమిషన్ అధ్యక్షుడు జయప్రకాష్ చెప్పడంపై పిలిచి చర్చించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

బెంగళూరు ఆర్మీ కెప్టెన్ వీరమరణం





అమరవీరుడు.. ఎంవీ ప్రాంజల్ (ఫైల్)

- జమ్ముకశ్మీర్‌లో సంఘటన
- శోకసంద్రంలో కుటుంబం

యశవంతపుర: జమ్ము కశ్మీర్‌లో రాజౌరి జిల్లాలో జరిగిన ఉగ్రవాదుల కాల్పులో బెంగళూరు జిగణికి చెందిన ఆర్మీ కెప్టెన్ ఎంవీ ప్రాంజల్ (29) అమరులయ్యారు. గులాబ్‌గడ్ అనేచోట అడవిలో ఉగ్రవాదులు మకాం వేశారని తెలిసి వారిని ఏరివేయడానికి సైనికులు ఆపరేషన్ ప్రారంభించారు. ఈ సమయంలో బుధవారం ఎదురుకాల్పుల్లో 66వ ఆర్‌ఆర్ బెటాలియన్‌కు చెందిన ఎంవీ ప్రాంజల్ నేలకొరిగారు. జిగణి నందననవనంలో నివాసం ఉండే తల్లిదండ్రులు వెంకటేశ్, అనురాధలకు కశ్మీర్ నుంచి ఆర్మీ అధికారులు సమాచారం ఇవ్వడంతో శోకసంద్రంలోమునిగిపోయారు. వీరిని ఓదార్చడం బంధువులకు కూడా సాధ్యం కాలేదు. ఆరు నెలల క్రితం ప్రాంజల్ సెలవుపెట్టి వచ్చారు. వారం రోజుల పాటు కుటుంబంతో గడిపి తిరిగి డ్యూటీకి వెళ్లారు.

కుటుంబ నేపథ్యం

ప్రాంజల్ తండ్రి వెంకటేశ్ మంగళూరు రిఫైనరీస్‌లో ఉన్నతాధికారిగా పనిచేసి రిటైరయ్యారు. వీరి స్వస్థలం మైసూరు కాగా, ఉద్యోగరీత్యా మంగళూరు దగ్గర నివాసం ఉండేవారు. గతంలో మంగళూరు నుంచి వెంకటేశ్‌ను బెంగళూరుకు బదిలీ చేయటంతో జిగణి సమీపంలో ఉంటున్నారు. ఏకైక కుమారుడు ప్రాంజల్ ఎల్‌కేజీ నుంచి 10 వరకు మంగళూరులోనే చదివారు. తరువాత బెంగళూరులో ఉన్నత విద్యను అభ్యసించారు. ఎన్‌డీఏకు ఎంపికై కోర్సు పూర్తిచేసి సుమారు నాలుగేళ్ల నుంచి ఆర్మీలో కెప్టెన్‌గా పనిచేస్తున్నారు. ప్రాంజల్‌కి భార్య అదితి ఉన్నారు. ఆమె చెన్నై ఐఐటీలో పీహెచ్‌డీ చేస్తున్నట్లు తెలిసింది.

నాన్నా ఫోన్ చేస్తా అన్నారు

కొన్ని గంటల ముందే.. ఒక ఆపరేషన్‌లో ఉన్నాము, అయిపోగానే కాల్ చేస్తాను అని చెప్పాడు, అంతలోనే మరణవార్త వచ్చింది అని తండ్రి విలపించారు. మృతదేహం వచ్చాక ఆనేకల్ సమీపంలో అంత్యక్రియలు జరుపుతామని తండ్రి తెలిపారు. ఆయన మృతికి పలువురు రాజకీయ నేతలు సంతాపం తెలిపారు.

స్పెషల్ సెల్‌లో ఉడుపి కిల్లర్

- 8 నెలల నుంచి హతురాలితో పరిచయం : ఎస్పీ



నిందితుడు చౌగలే, అఫ్నాన్ (ఫైల్)

యశవంతపుర: ఉడుపిలోని నెజారులో ఈ నెల 12న తల్లీ, ఇద్దరు కూతుళ్లు, కొడుకును హత్య చేసిన కేసులో నిందితుడు ప్రవీణ్ చౌగలేను ఉడుపి జిల్లా జైల్లో ప్రత్యేక సెల్‌లో ఉంచారు. విచారణలో అతని నుంచి పోలీసులు అనేక విషయాలను సేకరించారు. జిల్లా ఎస్పీ అరుణ్ గురువారం మీడియాతో మాట్లాడారు. అఫ్నాన్‌తో చౌగలే ఒకే సంస్థలో పని చేయటం వల్ల 8 నెలల నుంచి పరిచయం ఉంది. ఆమెకు అనేకసార్లు ఆర్థిక సాయం చేశాడు. ఆమె నెల రోజుల నుంచి మాట్లాడటం మానేసింది. దీంతో పగబట్టి ఆమెను హత్య చేయాలని ప్లాన్ వేసుకున్నాడు.

ఇలా వచ్చి.. అలా వెళ్లాడు

హత్య జరిగిన రోజు తన కారును టోల్‌గేట్ వద్ద పెట్టి వేరే వాహనాలలో ఉడుపిలోని అఫ్నాన్ ఇంటికి వెళ్లాడు. నలుగురినీ హత్య చేసి వేర్వేరు వాహనాల ద్వారా మంగళూరులో ఇంటికి చేరుకున్నాడు. చాకును ఇంటిలోని వంటగదిలో పడేసి భార్యను తీసుకుని బెళగావిలోని కుడచిలో బంధువుల ఇంటికి వెళ్లాడు. అతని చేతికి గాయమైన విషయాన్ని భార్య అడగ్గా ఏదో అబద్ధం చెప్పి అనుమానం రాకుండా చూశాడు. కుడచిలో వారికి ఆశ్రయం ఇచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఉడుపిలో సీసీ కెమెరాల సంఖ్యను పెంచుతామని చెప్పారు. ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించాలని బాధిత కుటుంబం కోరిందన్నారు. జైల్లో నిందితున్ని ప్రత్యేక సెల్‌లో భద్రత మధ్య ఉంచినట్లు తెలిపారు.

భగ్గుమన్న కావేరి నిరసన



గురువారం మండ్యలో బెంగళూరు రహదారిపై నిరసనకారుల ఆగ్రహం

- నీటి విడుదల నెల పొడిగింపు

మండ్య: తమిళనాడుకు మరో నెల రోజుల పాటు కావేరి నీటిని వదలాలని కావేరి నీటి నియంత్రణ సమితి తాజా ఆదేశాలను జారీ చేయగా, దానిని వ్యతిరేకిస్తూ కావేరి పోరాట సమితి సభ్యులు నిరసన తెలిపారు. మండ్యలోని సర్ ఎం.వి విగ్రహం వద్ద దీక్షాస్థలి వద్ద ధర్నా జరిపి, ఆపై బెంగళూరు - మైసూరు జాతీయ రహదారిలో ధర్నా చేసి వాహనాలను అడ్డుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డిసెంబర్ 23వ తేదీ వరకు కావేరి నీటిని తమిళనాడుకు వదలాలని ఆదేశించడం సరికాదన్నారు. రోడ్డు పైన పొర్లదండాలను పెడుతూ ఆక్రోశం వ్యక్తం చేశారు.

రాంగ్ రూట్‌లో కారు.. బస్సుకు ప్రమాదం



రోడ్డుపక్కకు దూసుకెళ్లిన బస్సు

దొడ్డబళ్లాపురం: ఎదురుగా రాంగ్ రూట్‌లో వచ్చిన కారును తప్పించబోయి అదుపుతప్పిన బస్సు రోడ్డు పక్కకు దూసుకుపోయిన సంఘటన రామనగర తాలూకా మెళేహళ్లి వద్ద చోటుచేసుకుంది. మాగడి నుండి రామనగరకు బయలుదేరిన కేఎస్ఆర్టీసీ బస్సు(కేఎ-42, ఎఫ్-1778) మెళేహళ్లి వద్ద ఎదురుగా రాంగ్ రూట్‌లో వచ్చిన కారును తప్పించబోయి అదుపుతప్పి రోడ్డుపక్కన పొదల్లోకి దూసుకుపోయి ఒక రాయిని ఢీకొని ఆగిపోయింది. బస్సులో ఉన్న 50 మంది ప్రయాణికులు ఉన్నారు. కొందరు స్వల్పంగా గాయపడ్డారు. బస్సు తక్కువ వేగంతో ఉన్న కారణంగా పెద్ద ప్రమాదం జరగలేదు. ప్రమాదంలో బస్సు ముందు భాగం ధ్వంసమయింది. డిపో అధికారులు, పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

భక్తులపై తేనెటీగల దాడి, 30 మందికి గాయాలు

మండ్య: మండ్య జిల్లా పాండవపుర తాలూకా మేలుకోటెలో నిర్వహించిన అష్టతీర్థ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులపై తేనెటీగలు దాడి చేసిన ఘటనలో అస్వస్థుల సంఖ్య పెరిగింది. మేలుకోటెలోని దర్భేతీర్థ (నాగరబావి) వద్ద జరుగుతున్న అష్టతీర్థ పూజ జరుగుతున్న సమయంలో హఠాత్తుగా చెట్టు మీద నుంచి వచ్చిన తేనెటీగలు భక్తులపై దాడి చేశాయి. దీంతో 30 మందికి పైగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన భక్తులు కూడా ఉన్నారు. తేనెటీగలు దాడి చేయడంతో భక్తులు కేకలు వేస్తూ పరుగులు తీశారు. తీవ్ర అస్వస్థతకు గురైన వారిని మేలుకోటె ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మరికొందరిని పాండవపురలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

క్లుప్తంగా

అవతార పురుషుడు సత్యసాయి



బాగేపల్లి: దైవత్వానికి ప్రతిరూపం భగవాన్ సత్య సాయి అని శ్రీసత్యసాయి సేవా ట్రస్టు అధ్యక్షుడు వై.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సత్య సాయి బాబా 98వ జయంతి సందర్భంగా బాగే పల్లి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ...స త్యసాయిబాబా మానవ సేవే మాధవ అని చాటి చెప్పిన మహనీయుడని అన్నారు.

బీరలింగేశ్వర దేవస్థానం ప్రారంభం



ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ప్రముఖ భక్తుడు

కంప్లి: హరపనహళ్లి తాలూకా ఉచ్చంగిదుర్గ గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరలింగేశ్వర దేవస్థానంలో విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరిగాయి. పూజలు నిర్వహించిన రాజగురు కట్టిమనె రేవణ సిద్ధస్వామి మాట్లా డుతూ అందరి ఆచార విచారాలు వేరే కావచ్చు అయితే మనిషిలో అత్యాశ ఉండరాదన్నారు. అత్యాశ దుఃఖానికి మూలం అన్నారు. అధిక సం ఖ్యలో భక్తులు ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పచ్చదనంతో పర్యావరణ రక్షణ



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీఈఓ సుఖదేవ్

రాయచూరు రూరల్: జిల్లాలో పచ్చదనానికి ప్రాధాన్యతనిచ్చి పర్యావరణాన్ని కాపా డాలని దేవదుర్గ తాలూకా బీఈఓ సుఖదేవ్ అన్నారు. గురువారం విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జ్ఞాన విజ్ఞాన సమితి, సీఆ ర్‌పీసీ, విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పర్యావరణ దినోత్సవంలో మొక్కలు నాటి మాట్లాడారు. భవిష్యత్తులో ఉష్ణతాపం నుంచి రక్షణకు ప్రతి ఒక్కరూ ఇం టి ముందు చెట్లు పెంచి పర్యావరణాన్ని సం రక్షించాలన్నారు. అధికారులు శివరాజ్, బం దేవలి, హఫీజుల్లా, రమేష్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వంతెనను పునర్నిర్మించాలి



మాట్లాడుతున్న జ్ఞానేష్‌కుమార్ పాలమారి

కంప్లి: కంప్లి–అళవండి నడుమ కూలిపోయిన వంతెన తిరిగి నిర్మించాలని అళవండికి చెందిన జ్ఞానేష్‌కుమార్ పాలమారి ఒత్తిడి చేశారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ కంప్లి–అళవండి నడుమ దూరం కేవలం వంద మీటర్లు మాత్రమే ఉందన్నారు. వంతెన లేని కారణంగా ప్రజలు సుమారు 4 కిలోమీటర్లు చుట్టు తిరిగి వెళ్లక తప్పడం లేదన్నారు. వంతెన లేనందున కం ప్లికి రాకపోకలు సాగించే విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు స్పందించి నూతన వంతెన నిర్మించేందుకు కృషి చేయాలని గ్రామస్తుల తరపున కోరుతున్నానన్నారు.

భూ బాధితులకు పరిహారం ఇవ్వండి



వినతిపత్రం సమర్పిస్తున్న కార్యకర్తలు

రాయచూరు రూరల్: రాయచూరు విశ్వవిద్యా లయం కోసం యరగేర వద్ద భూములు కోల్పోయిన భూ బాధితులకు పరిహారం అందించాలని జేడీఎస్ డిమాండ్ చేసింది. గురువారం విశ్వవిద్యాలయం వద్ద చేపట్టిన ఆందోళనలో అధ్యక్షుడు నిజాముద్దీన్ మాట్లా డారు. విశ్వవిద్యాలయం నిర్మాణానికి 250 ఎకరాల భూములను కోల్పోయిన 20 మం ది రైతులకు ఇంతవరకు నష్ట పరిహారం అం దించలేదన్నారు. ఇంటికొక ఉద్యోగం హామీని కూడా పక్కన పెట్టారని ఆరోపిం చారు. సత్వరం భూములు కోల్పోయిన భూ బాధితులకు పరిహారం, కుటుంబానికో ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ విశ్వవిద్యా లయం వైస్ చాన్సలర్ హరీష్ రామస్వామికి వినతిపత్రం సమర్పించారు.

చెరువులను కమ్మేస్తున్న పిచ్చిమొక్కలు

- వాటితో నీటి నిల్వకు ముప్పు
- సవాలుగా మారిన తొలగింపు



కోలారమ్మ చెరువులో పెరిగిన పిచ్చి మొక్కలు

కోలారు: జిల్లాలో 120కి పైగా చెరువులకు కేసీ వ్యాలీ నీరు అందుతున్నా చాలా చెరువులు పిచ్చి మొక్కలతో నిండిపోయి వాటి ఉనికికి సవాలు విసురుతున్నాయి. నగర సమీపంలోని కోలా రమ్మ చెరువులో పిచ్చి మొక్కలు పెరిగి నీరు కని పించని పరిస్థితి నెలకొంది. కొంతమంది పర్యా వరణవేత్తలు తామే స్వచ్ఛందంగా పిచ్చి మొక్క లను తొలగించి చెరువులను శుభ్రం చేయాలని యోచిస్తున్నట్లు జిల్లా యంత్రాంగం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. ఎంపీ ఎస్.మునిస్వామి కొద్ది రోజులు జేసీబీ, టిప్పర్లతో పిచ్చి మొక్కలను తొలగించే ప్రయత్నం చేశారు. అయితే తొలగించి నంత వేగంగానే తిరిగి చెరువులో పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి. వాటిని సంపూర్ణంగా నిర్మూ లించడం సవాలుగా మారింది. కోలారమ్మ చెరు వులో ఇంకా యథేచ్ఛగా పిచ్చి మొక్కలు పెరుగు తూనే ఉన్నాయి. చెరువుల్లో పెరిగిన ఈ పిచ్చి మొక్కలు చెరువులోని నీటిని పీల్చుకుని నీరు త్వరగా ఖాళీ అయ్యేలా చేస్తున్నాయనేది పర్యా వరణవేత్తలు వాదిస్తున్నారు. చెరువుల్లో నీరు నిలవాలంటే ఈ పిచ్చి మొక్కలను వెంటనే తొల గించి అవి తిరిగి మొలవకుండా శాశ్వత పరి ష్కారం కనుగొనాలని జిల్లా వాసులు కోరుతు న్నారు. కేసీ వ్యాలీ నీరు ఒక చెరువు నుంచి మరో చెరువుకు ప్రవహిస్తుండడం వల్ల ఈ పిచ్చి మొక్కలు కూడా ఆ నీటితో కలిసి ఇతర చెరువు లకు వేగంగా వ్యాపిస్తున్నాయి.

దృష్టి సారించని అధికారులు

జెడ్పీ కార్యాలయానికి ఎదురుగానే ఉన్నా కోడిక ణ్ణూరు చెరువులో పిచ్చి మొక్కలు పెరిగినా అధికా రులు ఇదే చెరువు గట్టుపై నుంచి వాహనాల్లో నిత్యం సంచరిస్తున్నా వాటిపై దృష్టి సారించకపో వడం శోచనీయం. పిచ్చి మొక్కలతో చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం తగ్గితే చెరువులకు కేసీ వ్యాలీ, ఎత్తినహొళె, మేకెదాటు వంటి పథకాల ద్వారా నీటిని అందిస్తే ప్రయోజనం ఏముంటుందని పర్యావరణవేత్తలు ప్రశ్నిస్తున్నారు. చెరువుల్లో పెరి గిన పిచ్చి మొక్కల వల్ల మత్స్యకారులకు చేపలు పట్టడానికి కూడా కష్టమవుతోంది. దీని వల్ల మత్స్య కారుల ఆదాయానికి కూడా గండి పడుతోంది. జిల్లాలో 2,328 చెరువులు ఉండగా ఇందులో 120కి పైగా పెద్ద చెరువులు చిన్న నీటిపారుదల శాఖ పరిధిలో, మిగిలిన చెరువులు జెడ్పీ పరిధిలో ఉన్నాయి. ఈ శాఖలు తమ పరిధిలోని చెరువుల నిర్వహణ బాధ్యతలను తీసుకోవాల్సి ఉండగా ఆయా శాఖలు వీటిపై శీతకన్ను వేశాయి. ప్రభుత్వం నుంచి లభించే నిధులతో చెరువు కట్టలకు మరమ్మ తులు చేయడం, కాలువలను జేసీబీలతో శుభ్రం చేయడం చేస్తున్నారు కానీ పిచ్చి మొక్కలు తొలగిం చే ప్రక్రియకు నడుం బిగించడం లేదు. చెరువులను శుభ్రం చేయడానికి, పిచ్చిమొక్కలను తొలగించడా నికి అవసరమయ్యే కోట్లాది రూపాయల నిధుల కొరత ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

మరో నెల కావేరి నీటి విడుదల



శివాజీనగర: కావేరి నదీ జలాల పంపిణీలో కన్నడ నాడుకు మళ్లీ చుక్కెదురైంది. నవంబర్ 23 నుంచి డిసెంబర్ 23 వరకు ప్రతిరోజు 2700 క్యూసెక్కుల నీరు విడుదల చేయాలని గురువారం ఢిల్లీలో కావేరి నీరు నిర్వహణా ప్రాధికార (సీడబ్ల్యూఆర్‌సీ) సిఫార్సు చేసింది. అంటే ప్రస్తుతం కొనసాగుతున్న నీటి విడుదలను కొనసాగించడమే. కరువు వల్ల రాష్ట్రంలో జలాశయాల్లో తమకే నీరు లేదంటున్న కర్ణాటక వాదనను తిరస్కరించారు.

డిమాండ్లు పరిష్కరించకపోతే ధర్నాలు



ధర్నాలో పాల్గొన్న అతిథి అధ్యాపకులు

తుమకూరు: డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వ కళాశాల అతిథి ఉపన్యాసకులు గురువారం తుమ కూరు నగరంలో ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా డిగ్రీ కళాశాల అతిథి ఉపన్యాసకుల తుమ కూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ధర్మవీర మాట్లాడు తూ... రాష్ట్ర వ్యాప్తంగా విధులు బహిష్కరించి ధర్నాలు చేపట్టామని, తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ చేయాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే తమ హామీలపై స్పందించాలని, లేకుంటే శుక్రవారం నుంచి జిల్లాధికారి కార్యాలయం ముం దు ధర్నాలు చేపడుతామని హెచ్చరించారు.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ బ్యాంక్ ఖాతాకే కన్నం

- రూ.7.70 లక్షల సొమ్ము బదలాయించుకున్న వైనం

హుబ్లీ: నగరంలో సైబర్ కేటుగాళ్లు రెచ్చిపో యారు. ఓ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బ్యాంక్ ఖాతాలోని రూ.7.70 లక్షలకు పైగా నగదును ఆన్‌లైన్‌లో దుం డగులు తమ ఖాతాలోకి బదలాయించుకున్న ఘటన గురువారం వెలుగు చూసింది. ధార్వాడ ఉపనగర స్టేషన్ సీఐ దయానంద బ్యాంక్ ఖాతా నుంచి సొమ్మును గుర్తు తెలియని వ్యక్తులు బద లాయించుకున్నారు. ఈమేరకు ఆయన హుబ్లీ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఆయన ఎవరితోనూ బ్యాంక్ వ్యవహారాలు జర పలేదు. అయినా డబ్బులు మాయమయ్యాయి. సదరు బ్యాంక్ ఖాతాకు లింక్ ఉన్న మొబైల్ స్విచ్ ఆఫ్ ఉన్నా ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ ద్వారా రూ.50 వేల నగదును 12 సార్లు, రూ.40 వేల చొప్పున 3 సార్లు, రూ.25 వేలు చొప్పున రెండు సార్లు బద లాయించుకున్నట్లు కేసు నమోదైంది.

రూ.44 లక్షల మేర వంచన

అలాగే మరో ఘటనలో స్థానిక గోకుల్ రోడ్డు రవినగరలోని కర్ణాటక వైన్స్ అంగడి మేనేజర్ మంజునాథ పూజార్‌పై గోకుల్ రోడ్డు పోలీసులు రూ.44 లక్షల వంచన కేసు దాఖలు చేసుకున్నారు. ఈ మొత్తాన్ని మంజునాథ మద్యం అమ్మకాల్లో అవకతవకలకు పాల్పడ్డారని సదరు షాపు యజమాని నీలకంఠ ఫిర్యాదు చేశారు. 2017 సెప్టెంబర్ 5 నుంచి 2023 ఏప్రిల్ 25 వరకు అం గడి లెక్కలపై నివేదిక ఇవ్వకుండా మంజునాథ పరారయ్యారు. దీంతో లెక్కలు పరిశీలించగా ఈ అవకతవకలు వెలుగు చూశాయని సదరు యజమాని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

రైతులను ఆదుకోవాలి

- ఎమ్మెల్యే నేమిరాజ్ నాయక్

సాక్షి బళ్లారి: ఉమ్మడి బళ్లారి జిల్లాతో పాటు రాష్ట్రంలో రైతులు పంటలను పూర్తిగా నష్టపోయి తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, ఉచిత పథకాలకు బదులు తక్షణం రైతులను ఆదుకోవాలని హగరిబొమ్మ నహళ్లి ఎమ్మెల్యే నేమిరాజ్ నాయక్ పేర్కొన్నారు. ఆయన గురువారం తాలూకాలో కరువు పరిస్థితులను అధ్యయనం చేసేందుకు మఠాధీశులతో కలిసి శిడిగిన మొళ, మీనళ్లి, బైలూరు తదితర గ్రామాల్లో ఎండిన మిర్చి, మొక్కజొన్న, పత్తి, తదితర పంటలను పరిశీలిం చారు. ఆయా గ్రామాల్లో రైతులు కమ్మరచేడు కళ్యాణ స్వామి, ఎమ్మెల్యేతో తమ గోడును వినిపించారు. పం టలు పూర్తిగా ఎండిపోయాయని, తమను ప్రభుత్వాలు ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని కంటతడిపె ట్టారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లా డుతూ కష్టాల్లో ఉన్న రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకునే విషయంపై దృష్టి సారించాలన్నారు. కళ్యాణ స్వామి మాట్లాడుతూ రైతులు ఆత్మహత్యలు చేసు కోకమునుపే ప్రభుత్వాలు వారి కన్నీళ్లు తుడవాల న్నారు. ఈసందర్భంగా తుంగభద్రరైతు సంఘం అధ్య క్షుడు పురుషోత్తమగౌడ, జేడీఎస్ నాయకుడు మీనహళ్లి తాయణ్ణ, రైతు సంఘం నాయకులు చాగనూరు నాగరా జు, కిరణ్‌కుమార్, బసప్ప పాల్గొన్నారు.



మిర్చి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నేమిరాజ్ నాయక్, కళ్యాణస్వామి తదితరులు

కరువుతో రైతులు విలవిల

కంప్లి: కరువుతో రైతులు అల్లాడిపోతున్నా రాష్ట్రం లోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తోందని హగరిబొమ్మనహళ్లి జేడీ ఎస్ ఎమ్మెల్యే నేమిరాజ నాయక్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కూడ్లిగి పట్టణ సమీపంలోని కెరెకావలరహట్టిలో జేడీఎస్ పార్టీ పరంగా జరిపిన కరువు అధ్యయనంలో ఆయన మాట్లా డారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ చూడని తీవ్ర కరువు ఆవరించినా ప్రభుత్వ పెద్దలు కుర్చీలను కాపాడుకోడానికే పాకులాడుతున్నారన్నారు. గ్యారంటీలకు సొమ్ము జోడించి మంజూరు చేసేం దుకు చూపుతున్న ఆసక్తిని కరువు పరిహార పనులపై ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు.

దళితులకు కాంగ్రెస్ అన్యాయం

శివాజీనగర: స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బీ.ఆర్.అంబేడ్కర్ పేరుతో ఓట్లు అడిగి సంవ త్సరాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దళితులకు ఏమి న్యాయం చేశారని బీజేపీ రాష్ట్రా ధ్యక్షుడు బీ.వై.విజయేంద్ర గురువారం ప్రశ్నిం చారు. మల్లేశ్వరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం జగన్నాథ భవన్‌లో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రత్యేక సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాం గ్రెస్ పార్టీ దళిత సముదాయాన్ని కేవలం ఓటు బ్యాంకుగా మార్చుకుందని, వారికి న్యాయం చేయడంలో ఆసక్తి లేదని ధ్వజమెత్తారు. అట్టడుగు వర్గానికి చెందిన వ్యక్తులకు న్యాయం చేకూర్చే అంత్యోదయ సంకల్పాన్ని బీజేపీ కలిగి ఉందని విజయేంద్ర అన్నారు. దళిత ఎమ్మెల్యే అఖండ శ్రీనివాసమూర్తి ఇంటికి నిప్పు పెడితే ఆయనకు న్యాయం చేయలేదు. అలాకాకుండా మైనార్టీల ఓట్ల కోసం అఖండకు టికెట్‌ను నిరాక రించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి ఇలా ఉంటే వారిని ఎందుకు క్షమించాలి? దళితులు ఎలాగూ బీజేపీకి మద్దతివ్వరు, కాంగ్రెస్‌కే ఓటు వేస్తారనేది వారి దురహంకారమని అన్నారు. ఎస్సీ మోర్చా రాష్ట్రాధ్యక్షుడు ఛలవాది నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి సిద్ధరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించరూ..

రాయచూరు రూరల్: జిల్లాలో విద్యార్థులకు అద నపు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం ఎల్) రెడ్‌స్టార్ డిమాండ్ చేసింది. గురువారం నగ రంలోని ఆర్టీసీ డీసీ కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళనను ఉద్దేశించి అధ్యక్షుడు అమరేష్ మా ట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన శక్తి పథ కంతో మహిళలు అధికంగా బస్సుల్లో ప్రయా ణిస్తుండడంతో విద్యార్థులకు బస్సులు దొరకక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందువల్ల అదనంగా బస్సులను కేటాయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.



వినతిపత్రం సమర్పిస్తున్న కార్యకర్తలు

లోక్‌సభ ఎన్నికల్లో కలసికట్టుగా పనిచేస్తాం

శివాజీనగర: రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పార్టీలో అందరూ కలసికట్టుగా పని చేస్తామని మాజీ మంత్రి రమేశ్ జార్కిహోళి తెలిపారు. గురు వారం సదాశివనగరలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు బీ.వై.విజయేంద్ర భేటీ తరువాత ప్రతి ఒక్కరూ కలి సికట్టు పనిచేయాలని తీర్మానించామని, తాను ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్, ఎమ్మెల్యే సునీల్‌కుమార్ కలుసుకొని చర్చిస్తామన్నారు. విజ యేంద్ర పార్టీ రాష్ట్రాధ్యక్షుడైన తరువాత గురు వారం తనను కలిశారని, విజయేంద్రను రాష్ట్రాధ్య క్షుడిగా, ఆర్.అశోక్‌ను ప్రతిపక్ష నాయకుడిగా అన్ని విధాలుగా వారికి సహకరిస్తామని చెప్పారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఏపీ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి



కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి తదితరులు

బళ్లారిఅర్బన్: నగర ప్రజల ఆరాధ్య దైవం కనకదు ర్గమ్మ వారిని ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ఉరవకొండకు చెందిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి గురువారం సాయంత్రం దర్శించుకున్నారు. అనం తరం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు సం క్షేమ పథకాల అమలులో ముందంజలో ఉంద న్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే గెలుపొందుతారని జోస్యం పలికారు. కార్తీకమాసం సందర్భంగా బళ్లా రిలో ఓ వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణాయాదవ్, తిమ్మా రెడ్డి, మహాలింగ, తిరుపాల్ పాల్గొన్నారు.

రేషన్ కార్డుదారులకు త్వరలో స్మార్ట్ కార్డులు

- మంత్రి కెహెచ్ మునియప్ప

కోలారు: రేషన్ కార్డులు కలిగిన వారికి త్వరలో స్మార్ట్ కార్డులను అందిస్తామని రాష్ట్ర పౌరసర ఫరాల శాఖా మంత్రి కెహెచ్ మునియప్ప తెలిపారు. గురువారం నగరంలో ఆయన విలే కరులతో మాట్లాడారు. ఇది మల్టిపర్పస్ కార్డు అని, బీపీఎల్, ఏపీఎల్ కార్డు దారులందరికీ అందిస్తామన్నారు. అన్నభాగ్య పథకం కింద సుమారు 1.13 కోట్ల మందికి రూ.4 కోట్లను అందించామన్నారు. పోస్టాఫీస్‌లో ఖాతాలు ప్రారంభించిన 2.66 లక్షల మందికి కూడా డబ్బులు జమ చేశామన్నారు. 90 శాతం మం ది కార్డుదారులకు ఇప్పటికే డబ్బులు జమ చేశా మన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కోలారు నుంచి పోటీ చేసే విషయాన్ని పార్టీ హైకమాం డ్ నిర్ణయిస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని తాను ఎక్కడా ప్రకటించక పోయినా పార్టీ హైకమాండ్ టికెట్ ఇవ్వడంతో తాను పోటీ చేశానన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

నకిలీ ఐటీ అధికారుల అరెస్టు

మైసూరు: ఆదాయపు పన్నుల శాఖ అధికారు లమంటూ దంత వైద్యుని ఇంటి పైన దాడి చేసిన నలుగురిని కొడగు జిల్లా కుశాలనగర పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు.. కుశా లనగర దగ్గర గుమ్మనకొల్లికి చెందిన దంత వైద్యుడు దేవరగుండ ప్రవీణ్ ఇంటిపైన నవంబర్ 9న ఉదయం 7.30 సమయంలో నలుగురు ఐటీ అధికారులమని చెప్పి దాడి చేశారు. కుటుంబసభ్యులు నిజమేననుకుని సోదాలకు అడ్డుచెప్పలేదు. దాంతో వారు ఇంట్లో కొంతసుపు గాలించి వెళ్లిపోయారు. తరువాత వారు నకిలీ అని తెలిసి డీఎస్పీ ఆర్.వి. గంగాధరప్పకు ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టారు. టీనా నంజప్ప (47), కార్యప్ప (42), నీతా మిళింద్ (45), హరీష్ (33) అనే నలుగురిని అరెస్టు చేశారు. వీరం దరూ పరిసర గ్రామాలకు చెందినవారే. వైద్యుని ఇంట్లో భారీగా డబ్బు ఉంటుందనే అనుమానంతో సోదాలు చేశారు.

జీపీ సభ్యుడి దారుణ హత్య

హుబ్లీ: ఆస్తి వివాదంలో జీపీ సభ్యుడిని దారు ణంగా పట్టపగలే హత్య చేసిన ఘటన ధార్వాడ జిల్లా కలఘటిగిలో చోటు చేసుకుంది. వివరా లు.. జనసందడి కలిగిన ప్రాంతంలో హత్యకు గురైన కలఘటిగి తాలూకా హొగేనాగరకొప్ప గ్రామ పంచాయతీ సభ్యుడు నింగప్ప బసవప్ప దాసప్పనవర(35)కు, అతడి బంధువుల మధ్య వివాదాలున్నాయి. ఈ నేపథ్యంలో పథకం ప్రకారం గ్రామ బస్టాండ్ దగ్గర నింగప్పపై దుం డగులు ఉన్నఫళంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి తల్లి, భార్య, కుమా రుడు, కుమార్తె ఉన్నారు. ఘటనా స్థలాన్ని సీఐ శ్రీశైల కౌజలిగి తమ బృందం తో పరిశీలించారు. ఈ ఘటనపై కలఘటిగి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



నింగప్ప(ఫైల్)

కోలారు వార్తలు...

బాధితులకు అండగా ఉంటాం



మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రు

కోలారు: సమాజంలో దౌర్జన్యానికి గురైన అణగా రిన వర్గాల వారికి ఆమ్ ఆద్మీ పార్టీ అండగా నిలుస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్యమం త్రి చంద్రు తెలిపారు. గురువారం తాలూకాలోని లక్కూరు గ్రామంలో దళిత సంఘర్ష సమితి పదాధి కారుల నుంచి సన్మానం స్వీకరించి ఆయన మాట్లా డారు. తమ పార్టీ దళితుల సర్వతోముఖ అభివృ ద్ధికి ప్రాధాన్యతనిస్తుందన్నారు. దళిత సము దాయం అన్ని రంగాల్లో ముందడుగు వేయడానికి పార్టీ కృషి చేస్తుందన్నారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం సదా శ్రమిస్తామన్నారు. డీఎ స్ఎస్ జిల్లా సంచాలకుడు ఆర్ వెంకటేష్, బర గూరు శంకరప్ప, తిమ్మరాజ్, రమ్య, వెంకటరాజ్, చంద్రప్ప, అజయ్, ఏఎస్ఎస్‌కె తాలూకా సంచాల కుడు కాంతరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనతను కట్టడి చేయాలి



విద్యార్థినులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కోలారు: బాలికల్లో రుతుస్రావం తదితర కారణా లతో కలిగే రక్తహీనతను నివారించి అనీమియా రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరిం చాలని జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖాధికారి డాక్టర్ జగదీష్ పిలుపు నిచ్చారు. గురువారం నగ రంలోని ప్రభుత్వ బాలికల పీయూ కళాశాలలో అనీ మియా రహిత పౌష్టిక కర్ణాటక కార్యక్రమంలో భాగంగా అనీమియాపై అవగాహన, పరీక్షలు, చికిత్స శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రక్తహీ నతను నివారించడం ద్వారా అనీమియాను దూరం చేసే ప్రయత్నాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తు న్నాయన్నారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీల నుం చి కళాశాలలకు వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా సర్వేక్షణాధికారి డాక్టర్ చారిణి, తాలూకా ఆరోగ్య అధికారి డాక్టర్ ఏపీ నారాయణస్వామి పాల్గొన్నారు.

నేటి నుంచి అతిథి అధ్యాపకుల ఆందోళన

కోలారు: అతిథి అధ్యాపకులను పర్మినెంట్ చేయడంతో పాటు వివిధ డిమాండ్ల సాధన కోసం ఈనెల 24వ తేదీ నుంచి తరగతులను బహిష్కరించి నగరంలోని శాశ్వత నీటిపారుదల వేదికపై నిరవధిక ధర్నా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల సమా ఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నాగనాళ మునియప్ప తెలి పారు. గురువారం నగరంలోని పాత్రికేయుల భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా యూజీసీ నిబంధనలకు అనుగు ణంగా సుమారు 10,030 మంది, జిల్లాలో 530 మంది పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే వీరందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. వేతన సౌలభ్యంలో ఉన్న తారతమ్యాలను సరి చేయడంతో పాటు వారి డిమాండ్లపై వెంటనే స్పందించి సేవా భద్రత కల్పించాలన్నారు. సమాఖ్య గౌరవ అధ్యక్షుడు చంచిమలై శ్రీనివాస్, మహిళా రాష్ట్ర సంచాలకురాలు సీఎం నాగమణి, జిల్లా అధ్యక్షుడు ఏబీ రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగనాళ మునియప్ప

అవధి ముగిసినా అధికారంపై ధర్నా

కేజీఎఫ్ : డబ్ల్యూయూఎఫ్ నేతృత్వంలోని బెమెల్ ఉద్యోగులు జేఏసీ ఎస్సీ, ఎస్టీ ప్రతినిధులు మే నెల 2022కే అవధి ముగిసినా అశాస్త్రీయంగా ఇం కా అధికారంలో యథాతథంగా కొనసాగుతుండ డాన్ని ఖండిస్తూ ఫ్యాక్టరీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం సభ్యులు గురువారం ఫ్యాక్టరీ ముందు ధర్నా నిర్వహించారు. ఆందోళనకారులు మాట్లా డుతూ బెమెల్ పాలక మండలికి, జిల్లా సహకార సంఘాల రిజిస్ట్రార్‌కు అనేక సార్లు మనవి పత్రాలు సమర్పించినా ఎన్నికలు నిర్వహిం చలేదని ఆరోపించారు. పాలక మండలి ఎన్నిక లను ప్రకటించాలని, లేని పక్షంలో ఆందోళన తీవ్రం చేస్తామని జేఏసీ ప్రతినిధులు హెచ్చరిం చారు. ధర్నాలో గోపి, సుకుమారన్, మహంతేశ్, కె మురళీకుమార్, జి ఆనందన్, ఈశ్వర్, నవకు మార్, గోపినాథన్ తదితరులు పాల్గొన్నారు.



బెమెల్ ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

కులగణన సమీక్షకు డిమాండ్

కోలారు: అవకాశ వంచిత సముదాయాలకు సామాజిక న్యాయం కల్పించడానికి గాను ప్రభుత్వం 2015లో రూ.178 కోట్ల ప్రజా ధనం ఖర్చు చేసి సిద్ధం చేసిన కులగణన సమీక్ష నివేది కను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర వెనుకబడిన వర్గాల వేదిక కోశాధికారి ఎల్ఏ మంజునాథ్ ప్రభు త్వానికి మనవి చేశారు. దీనిపై ఇప్పటికే ముఖ్య మంత్రికి విన్నవించినట్లు తెలిపారు. ఇప్పటికే బిహార్‌లో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కులగణన సమీక్ష నివేదికను అమలు చేశారన్నారు. రాష్ట్రంలో కులగణన సమీక్ష నివేదిక అమలుకు వ్యతిరేకత వ్యక్తం కావడం సరికాదన్నారు. రాజ్యాంగం ప్రకారం కుల సమీక్ష ప్రతి పదేళ్లకోసారి నిర్వహిం చాలన్నారు. అయితే 1995లో నిర్వహించిన కుల సమీక్ష 25 ఏళ్లు గడిచినా ఇంతవరకు అమలులోకి రాకపోవడం విచారకరమన్నారు. కేటగిరి 2ఏలోకి వచ్చే వెనుకబడిన వర్గాల్లో అతి వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించి న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ఎల్ ఎ మంజునాథ్

ఓటరు నమోదుకు సూచన

శ్రీనివాసపురం: 18 ఏళ్లు పైబడిన యువత అం దరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తహసీల్దార్ జీఎన్ సుధీంద్ర తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటరు జాగృతి కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. అర్హులు ఎవరూ ఓటరు జాబితాలో చేరకుం డా ఉండరాదన్నారు. ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకుని ఓటు హక్కును పొందాల న్నారు. సాక్షరత క్లబ్ సభ్యులు ఓటు ప్రాముఖ్యత గురించి ప్రజల్లో జాగృతి కల్గించాలన్నారు. టీపీ ఈఓ శివకుమారి మాట్లాడుతూ విద్యార్థులు ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత గురించి తెలుసుకోవాల న్నారు. ప్రజాప్రభుత్వ వ్యవస్థలో ఓటు హక్కుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సమర్థులను ఎన్నుకో వడం ద్వారా ఉత్తమ సమాజ నిర్మాణానికి బాటలు వేయాలన్నారు. బీఈఓ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ సీఆర్ ప్రాణేష్, జీకే నారాయణస్వామి, ఉపన్యాస కులు వాసు, ఎన్ గోపీనాథ్ పాల్గొన్నారు.



కొత్త ఓటర్లకు ఓటరు దరఖాస్తును అందిస్తున్న దృశ్యం

క్లుప్తంగా

సెంట్రల్ జైలు సమీపంలో గంజాయి విక్రయాలు


స్వాధీనం చేసుకున్న గంజాయి

మైసూరు: మైసూరు నగరంలోని సెంట్రల్ జైలు వెనుక భాగంలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న అబ్కారి పోలీసులు దాడి చేయడంతో గంజాయి విక్రేతలు బైక్‌ను వదిలి పరారయ్యారు. అధికారులు బైక్‌తో పాటు వంద గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రైల్వే ఉద్యోగి ఆత్మహత్య

మైసూరు సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో రైలు కిందపడి రైల్వే ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. మృతుడిని మెకానికల్ విభాగంలో పనిచేసే సీనియర్ ఇంజినీర్ ప్రభు (45)గా గుర్తించారు. గురువారం మధ్యాహ్నం బసవ ఎక్స్‌ప్రెస్ ప్లాట్ ఫారం 6 నుంచి బయలుదేరుతున్న సమయంలో ట్రాక్‌పై పడుకుని ఇతను ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

అశోక్ ఆఫీసు ప్రారంభం

శివాజీనగర: విధానసభలో బీజేపీ పక్ష నేతగా ఎంపికైన ఆర్.అశోక్ గురువారం విధానసౌధలో తన కార్యాలయాన్ని ప్రారంభించారు. బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు బీ.వై.విజయేంద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. మేలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తరువాత సుమారు 6 నెలల పాటు ఈ స్థానం ఖాళీగా ఉండేది. ఇటీవల అశోక్‌ను, అలాగే రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షునిగా విజయేంద్రను నియమించింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో అధిక సీట్లను గెలవడమే తమ లక్ష్యమని ఇరువురు అన్నారు.

తిమ్మరాయ స్వామి విగ్రహ పునఃప్రతిష్టాపన


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

బొమ్మనహళ్లి: బెంగళూరు నగర జిల్లా పరిధి ఆనేకల్ పట్టణానికి అతి సమీపంలో ఉన్న సహదేవపురలో వెలసిన ప్రసిద్ధి చెందిన శ్రీ తిమ్మరాయ స్వామి దేవాలయంలో స్వామి వారి మూల విరాట్ పునఃప్రతిష్టాపన, కుంభాభిషేకం నిర్వహించారు. ఈ వేడుకల్లో బెంగళూరుతో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని ఆలయ అభివృద్ధి సమితి అధ్యక్షుడు డాక్టర్. వై.వి.ఎస్. రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు రామచంద్ర భట్టర్ తెలిపారు.

డిసెంబర్ నుంచి రాగుల కొనుగోలు


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

దొడ్డబళ్లాపురం: కనిష్ట మద్దతు ధర కింద రైతుల నుండి డిసెంబర్ 1 నుండి రాగులు కొనుగోలు చేస్తామని అందుకు అవసరమైన ఏర్పాట్లు అధికారులు చేసుకోవాలని బెంగళూరు గ్రామీణ జిల్లా కలెక్టర్ డా.శివశంకర్ సూచించారు. బీరసంద్రలోని కలెక్టరేట్‌లో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ... ప్రతి క్వింటాల్ రాగికి రూ.3,846లు మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సంగ్రహణా ఏజెన్సీలు ప్రతి తాలూకాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి రైతులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలన్నారు. ఎటువంటి ఆటంకాలు రాకుండా అవసరమైన సిబ్బంది, కంప్యూటర్‌లు, ఇంటర్నెట్ కనెక్షన్ లాంటివి ముందుగానే చూసుకోవాలన్నారు. రైతులకు ఎటువంటి సమస్యలూ రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని నిల్వ చేయడానికి గోడౌన్ల నాణ్యత పరీక్షించాలన్నారు.

26న మహిళా సమ్మేళనం


మాట్లాడుతున్న సమితి సభ్యులు

తుమకూరు: జన కళ్యాణ ట్రస్టు తుమకూరు ఆధ్వర్యంలో ఈనెల 26న ఆదివారం ఉదయం 10 గంటలకు తుమకూరు నగరంలోని సిద్ధి వినాయక సముదాయ భవనంలో నారీశక్తి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సమ్మేళనం స్వాగత సమితి అధ్యక్షురాలు డాక్టర్ వీణ పరమేశ్ తెలిపారు. గురువారం తుమకూరు నగరంలోని శ్రీరామ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ...నారీశక్తి సంగమ పేరుతో మహిళలను ఒక్కచోటకు చేర్చి వారిలో జాతీయ ఆలోచనలు, మహిళల సమస్యలపై చర్చిస్తామన్నారు. ప్రముఖంగా పారిశ్రామిక, వైద్య విద్య, న్యాయం తదితర వాటిపై చర్చిస్తామన్నారు.

ఆదాయానికి నాటు కోడి భరోసా


తాను పెంచుతున్న నాటుకోళ్లతో మోహన్




నాటు కోళ్ల పెంపకం ద్వారా మంచి రాబడి

- పెంపకంతో రాణిస్తున్న గ్రామీణవాసులు

తుమకూరు: నాటు కోడి అనగానే మాంసప్రియులకు నోరూరుతుంది. ఎక్కడ చూసినా ఫారంకోళ్ల చికెన్ మాత్రమే దొరికే ఈ రోజుల్లో నాటుకోడి కూర, గుడ్లు జిహ్వా చాపల్యాన్ని తీరుస్తాయనడంలో సందేహం లేదు. వీటిని ఆరగిస్తే రుచి, బలమే కాదు.. పోషిస్తే ఆదాయం కూడా. ఖర్చు తక్కువ, రాబడి ఎక్కువని చెబుతున్నారు పెంపకందారులు. అలాంటి వారి జాబితాలో చిక్కనాయకనహళ్లి తాలూకా తొరేసురగొండనహళ్లికి చెందిన మోహన్ ఉన్నాడు.

నాటు కోడి భేష్

రుచిలోనూ, ఔషధ గుణాల్లోనూ సహజంగా పెంచిన నాటు కోడి మాంసం, గుడ్లను మించినది లేదని చెబుతారు. అలాగే మొక్కుబడికి, జాతరల్లో బలి ఇవ్వడానికి కూడా నాటు కోడి శ్రేష్టమైనది. గతంలో గ్రామాల్లో, పట్టణాల్లో ఇంటింటా కోళ్లను పెంచేవారు. ఫారం కోళ్ల పరిశ్రమ వచ్చాక ఈ అలవాటు తగ్గిపోయింది. నాటు కోళ్ల ప్రాముఖ్యత తెలిసిన వారు ఇప్పటికీ పెంచుతూ ఉన్నారు.

50 కోళ్లతో ఆరంభం

మొదట్లో 50 కోళ్లతో ప్రారంభించి నేడు వెయ్యికి పైగా వివిధ రకాల నాటు కోళ్లను పెంచి, వాటి నుంచి ఆర్థికాదాయం పొందుతున్నట్లు మోహన్ తెలిపారు. ఆ కోళ్ల ఎరువును రైతులు పంటలకు ఎరువుగా కొనుక్కుంటారు. గుడ్ల నుంచి కూడా పెద్ద మొత్తంలో ఆదాయం లభిస్తున్నట్లు తెలిపారు. కోడిపెట్టలు పుట్టిన ఆరు నెలల వయస్సు తర్వాత గుడ్లు పెట్టడం ప్రారంభిస్తాయి. ఒక్కో కోడి 60 వరకూ గుడ్లను పెడుతుంది. వీటిలో ఒక గుడ్డు అమ్మకానికి, మరొక గుడ్డు పొదగడానికి వేరు చేస్తామని చెప్పారు.

పెంపకం చాలా సులభం

నాటుకోళ్ల పోషణకు పెద్దగా డబ్బు అవసరం లేదు. వాటికి జబ్బులు కూడా చాలా తక్కువ. అన్ని వాతావరణాలకు అలవాటు పడతాయి. దాణా పెడితే ఆరగిస్తాయి. లేదంటే ఇంటి చుట్టూ తిరుగుతూ గింజలను, పురుగులను ఏరుకుని కడుపు నింపుకుంటాయి. ఎంతదూరం వెళ్లినా సాయంత్రానికి ఇంటికి తిరిగి వస్తాయి. రాత్రిపూట గూడులో, ఇంట్లో, చెట్లపై ఆశ్రయం పొందుతాయి. కాబట్టి వాటి గురించి పెద్దగా జాగ్రత్తలు తీసుకోనవసరం లేదని మోహన్ చెప్పారు. ఎక్కడో దూరంగా వెళ్లి అరకొర జీతాలకు పనిచేయకుండా నాటు కోళ్ల ఫారమ్ యజమానిగా హాయిగా జీవించవచ్చని అన్నారు.

చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీయాలి


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

చింతామణి: ప్రభుత్వం చేపట్టిన ప్రతిభా కారంజీ కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి సాధ్యమవుతుందని ఈఓ ఆనంద తెలిపారు. గురువారం తాలూకాలోని బూరగమాకలహళ్లి సూర్య పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో తాలూకా స్థాయి ప్రతిభా కారంజీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, వేషధారణ ఆకట్టుకుంది. ఊలవాడి గ్రామపంచాయతీ అధ్యక్షురాలు రత్నమ్మ, లక్ష్మీ మహేష్ రాజణ్ణ, మురళీకృష్ణ పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజాన్ని నిర్మిస్తాం


సమావేశంలో కేంద్ర మంత్రి, స్వామీజీ తదితరులు

మైసూరు: పౌష్టికాహార లోపం, నిర్లక్ష్యం కారణంగా పేదలు అనేక మంది క్షయ రోగానికి గురవుతున్నారని కేంద్ర మంత్రి భగవంత ఖుబా అన్నారు. గురువారం మైసూరు నగరంలోని జేఎస్ఎస్ విద్యా సంస్థ, పరిశోధన అకాడమి, జేఎస్ఎస్ వైద్య కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్షయరోగ సమావేశం-2023 కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. క్షయ రహిత సమాజ నిర్మాణానికి కేంద్రం కట్టుబడి ఉందని, ఉచిత మందులు, చికిత్స ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు.

రూ. 50 వేల నగదు చోరీ

చింతామణి: ఇంటిలో ఎవరూ లేని సమయంలో దుండగులు ఇంటి తలుపులు బద్దలు కొట్టి బీరువాలో ఉన్న నగదు, నగలు దోచుకుని పారిపోయిన ఘటన గురువారం పట్టణంలో చోటుచేసుకుంది. ఇక్కడి న్యూ పబ్లిక్ పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్న సూర్య నారాయణ ఉదయం దుకాణానికి వెళ్లగా భార్య ఊరికి వెళ్లింది. ఇది గమనించిన దొంగలు ఇంటి తాళాలు తొలగించి బీరువాలో ఉన్న రూ. 50 వేల నగదు, నగలు ఎత్తుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేశారు.


ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

విద్యార్థినికి గాయాలు

పావగడ: స్థానిక కురుబరహళ్లి గేటు వద్ద ఉన్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని రాజేశ్వరి తీవ్రంగా గాయపడిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఆమెను హుటాహుటిన తుమకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కళాశాల ముగించుకుని వస్తుండగా వెనుక నుంచి వచ్చిన కారు డిక్కీ తగిలి ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న తోటి విద్యార్థినులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీగా వచ్చి పోలీస్‌స్టేషన్, తాలూకా కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. కురుబరహళ్లి గేటు వద్ద విద్యార్థుల కోసం బస్సులు నిలపాలని డిమాండ్ చేశారు. బస్సులు నిలబడక పోవడంతోనే విద్యార్థిని కారు ప్రమాదానికి గురైందని విద్యార్థినులు ఆరోపించారు.

విమాన సేవలను ప్రారంభించరూ!

శివమొగ్గ: శివమొగ్గ నగరం నుంచి సింగపూర్, ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్, డయ్యూ డామన్ నగరాలకు విమాన సేవలను నడపాలని జిల్లా వాణిజ్య, పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడి ఆ సంస్థ కార్యాలయంలో ప్రతినిధులను కలిసి విమానసేవలను ప్రారంభించాలని, టికెట్లపై పన్నులను తగ్గించాలని కోరారు. ఆ సంస్థ ప్రతినిధి మనోజ్ ప్రభు మాట్లాడుతూ 2024 మార్చి తరువాత శివమొగ్గ విమానాశ్రయం నుంచి వివిధ రాష్ట్రాలకు, ప్రపంచ స్థాయిలోనూ విమాన సేవలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

అలరించిన గోకుల నిర్గమన


నాటక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

బొమ్మనహళ్లి: సాంకేతికత లేని రోజుల్లో చరిత్రను గురించి మనకు తెలియ జేసిన నాటకాలు, జానపద కళలు ప్రస్తుతం కనుమరుగు అవుతున్నాయని, వాటిని ముందుతరాల వారికి అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బెంగళూరు విశ్వవిద్యాలయం వీసీ ఎస్.ఎం. జయకర్ అన్నారు. గురువారం వర్సిటీలో నరసింహాచార్ రచించిన గోకుల నిర్గమన అనే పౌరాణిక నాటకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. రాధాకృష్ణుల ప్రణయ సన్నివేశాలను విద్యార్థులు చక్కగా అభినయించారు.

పాల ధర తగ్గింపుపై రైతుల ధర్నా


ధర్నా చేస్తున్న రైతులు

దొడ్డబళ్లాపురం: బమూల్ లీటర్ పాల మీద రూ.2లు తగ్గించడం పట్ల ఆగ్రహించిన రైతులు చెన్నపట్టణలో ధర్నా చేపట్టారు. పచ్చసేన, రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు చెన్నపట్టణ తాలూకా భైరాపట్టణ వద్ద ఉన్న బమూల్ పాల శీతల కేంద్రం ముందు మా పాలు-మా హక్కు పేరుతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన రైతులు బమూల్ సంస్థ స్వతంత్రంగా పనిచేయకుండా ప్రభుత్వ రంగ సంస్థగా మారిపోయి రైతుల శ్రేయస్సును మరిచిందన్నారు. రైతులకు ఒక వైపు రూ 3.లు ఇచ్చి, మరోవైపు రూ.2లు లాక్కోవడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఒక వైపు కరువు ఏర్పడి పశువులకు గ్రాసం కొరత ఏర్పడిందన్నారు. పశువుల గ్రాసం ధర కూడా పెరిగిన ఈ తరుణంలో బమూల్ రూ.2లు తగ్గించడం పుండు మీద కారం చల్లినట్టే అన్నారు. వెంటనే పాల ధరను పెంచాలని డిమాండు చేసారు.

నష్టాల వల్లే పాల ధర తగ్గింపు

ప్రస్తుతం బమూల్‌కు రూ.67 కోట్ల నష్టం కలిగిందని ఆ నష్టాన్ని పూడ్చడానికే లీటర్ పాల ధర్పై రూ.2లు తగ్గించడం జరిగిందని బమూల్ ఎండీ డా.శ్రీధర్ తెలిపారు.చెన్నపట్టణ తాలూకా భైరాపట్టణ సమీపంలోని బమూల్ కార్యాలయంలో రైతులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ... బమూల్‌కు లాభాలు వచ్చినప్పుడు పాల ధర పెంచడం జరుగుతోందని, అలాగే నష్టం వాటిల్లినప్పుడు పాల ధర తగ్గించడం జరుగుతుందన్నారు. బమూల్ ఆధ్వర్యంలో రైతులకు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని ముఖ్యంగా పశువులకు భీమాబమూల్ కల్యాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో చాఫ్ కట్టర్ లాంటి పరికరాలు తక్కువ ధరలో పంపిణీ చేయడం, ప్రతిభా పురస్కార్ లాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇలా లాభాలు రైతులకు పలు విధాలుగా పంచుతున్నామన్నారు.

ఓటరు జాబితా విడుదల

యశవంతపుర: ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఓటరు జాబితాను గురువారం బీబీఎంపీ పాలికె కార్యాలయంలో బెంగళూరు ఎన్నికల అధికారులు ప్రకటించారు. బెంగళూరు పరిధిలోని 28 నియోజకవర్గాల్లో పట్టభద్రులు 39,858, ఉపాధ్యాయులు 6,343 మంది రిజిస్టర్ చేసుకున్నట్లు ఎన్నికల విభాగం ప్రత్యేక కమిషనర్ రామచంద్రన్ తెలిపారు. ఎక్కువ మంది యువత ఎమ్మెల్సీ నియోజవర్గాలకు పేర్లను నమోదు చేసుకున్నారు.

మంగళూరులో సజీవ దహనం

మంగళూరులో ఓ లాడ్జిలో నిద్రిస్తున్న ఓ వ్యక్తి సజీవ దహనమైన ఘటన జరిగింది. హతుడిని యశ్రాజ్ (43)గా గుర్తించారు. మంగళూరు నగరంలోని బెందూరులోని ఓ లాడ్జిలో గదిని తీసుకుని అందులో నిద్రిస్తుండగా సజీవ దహనమయ్యాడు. ఘటనకు కారణాలు తెలియడం లేదు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వీడియో చేసి ఆటో డ్రైవర్ ఆత్మహత్య

మైసూరు: డబ్బుల విషయంలో ఐదుగురు వ్యక్తులు దూషించడంతో తీవ్ర ఆవేదనకు గురైన ఆటో డ్రైవర్ వీడియో చేసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మైసూరు వసంత నగరలో చోటు చేసుకుంది. ఆటో డ్రైవర్ జీవిత్ (25)ను నగదు లావాదేవీల విషయంలో మహేష్, స్నేహ, శిల్ప, మోహన్, చందులు ఇష్టానుసారం దుర్భాషలాడు. దీంతో తీవ్ర ఆవేదనకు గురైన జీవిత్ వీడియో చేసి దాన్ని ఇన్‌స్టాలో అప్‌లోడ్ చేసి ఉరి వేసుకున్నాడు. జీవిత్ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆస్పత్రిలో యువతి మృతి

- మృతదేహం కోసం ఆందోళన

శివాజీనగర: హాసన్-బేలూరు రోడ్డులోని సాల దేవరహళ్ళి వద్ద బుధవారం సాయంత్రం బైక్‌ను కారు ఢీకొనగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన దివ్య (18), ప్రజ్వల్ (24) ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స ఫలించక యువతి మృతి చెందారు. వైద్య బిల్లు చెల్లించలేదనే నెపంతో మృతదేహాన్ని ఇవ్వకపోవడంతో ఆస్పత్రి ఎదుట మృతురాలి బంధువులు ఆందోళనకు దిగారు. మరో వైపు ప్రజ్వల్‌ను మెరుగైన చికిత్స కోసం బెంగళూరు తరలించారు.

అధికారి వేధింపులు.. ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

సాక్షి బెంగళూరు: కర్ణాటక విజ్ఞాన మహావిద్యాలయ ఉద్యోగి ఒకరు విషం తాగి ఆత్మహత్యకు యత్నించారు. ఎన్నికల అధికారి సవణూర నుంచి ఎదురైన వేధింపుల కారణంగా ఆత్మహత్యకు యత్నించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎన్నికల్లో బీఎల్‌వోగా నియమించి మానసికంగా ఆత్మనంద బడిగేర్ అనే ఉద్యోగిని వేధించినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో పని చేయకుంటే సస్పెండ్ చేస్తానని హెచ్చరించినట్లు సమాచారం. ఐదు రోజులుగా ఆస్పత్రిలో చావు బతుకుల మధ్య అతను పోరాడుతున్నాడు. ఎన్నికల విధులకు తనను తీసుకోవద్దని విజ్ఞప్తి చేసినా అధికారి సవణూరు వినకుండా ఆత్మహత్యయత్నానికి కారకుడయ్యాడని విశ్వవిద్యాలయ ట్రస్టు ఆరోపించింది.

హోసూరు వార్తలు..

రోడ్డు ప్రమాదంలో కార్మికుడు మృతి

క్రిష్ణగిరి: బైక్ ఢీకొని కార్మికుడు మృతి చెందిన ఘటన బారూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకొంది. వివరాలు... క్రిష్ణగిరి సమీపంలోని అరసంబట్టి గ్రామానికి చెందిన వేల్‌మురుగన్ (66) భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తున్నాడు. బుధవారం సాయంత్రం అరసంబట్టి వద్ద నడచి వెళ్తుండగా బైక్ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన వేల్‌మురుగన్‌ను స్థానికులు ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

నమో సత్యసాయి


పూజలో పాల్గొన్న భక్తులు

కెలమంగలం: డెంకణీకోట తాలూకా కెలమంగలం పట్టణ పంచాయతీలో ప్రసిద్ధ శ్రీ సత్యసాయిబాబా ఆలయంలో గురువారం సత్యసాయి జయంతోత్సవాలను ఘనంగా జరిపారు. తెల్లవారుజాము నుంచి ఓంకారం, సుప్రభాతం, వేద పారాయణం, సత్యసాయి ధర్మపతాకావిష్కరణ, శ్రీ గణపతి, గాయత్రి, శ్రీ షిర్డీ సాయి అభిషేకాలు తదితరాలను నిర్వహించారు. కెలమంగలం, చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. వివిధ దేవతామూర్తులకు విశేష పూజలు జరిపారు.

రైల్వే రోడ్డు పనుల పరిశీలన

హోసూరు: హోసూరులో రైల్వే శాఖ ద్వారా నిర్వహిస్తున్న రైల్వే రోడ్డు విస్తరణ పనులను గురువారం ఎంపీ సెల్లకుమార్ పరిశీలించారు. పట్టణంలో రాబోయే 20 సంవత్సరాల్లో నాలుగు రైల్వే రోడ్లు ఏర్పాటు అవుతాయని, ఆధునిక పరిజ్ఞానంతో నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రైల్వే రోడ్డు పక్కనే రింగ్‌రోడ్డుపై ఇప్పటికే ట్రాఫిక్ సమస్య విపరీతంగా మారిందని, త్వరలో రింగ్‌రోడ్డు విస్తరణ కూడా జరిగి ట్రాఫిక్ మరింత పెరుగుతుందన్నారు. రైల్వే శాఖాధికార్లు ఇప్పుడే నాలుగు రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మురళీధరన్, నీలకంఠన్, కుమార్ అన్వర్ పాల్గొన్నారు.

పథకాలపై ఫొటో ప్రదర్శన

హోసూరు: క్రిష్ణగిరి సమీపంలోని గంగలేరి పంచాయతీ వేడుకంబట్టి గ్రామంలో గురువారం ఉదయం ప్రజా సంబంధ శాఖ ద్వారా ప్రభుత్వ సాధనలపై ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ఫొటోలను ప్రదర్శించారు. వేలంపట్టి, గంగలేరి తదితర చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 500 మందికిపైగా తిలకించారు.

ఏనుగుల దాడిలో పంట ధ్వంసం


ఏనుగుల దాడిలో నాశనమైన పంటను చూపిస్తున్న రైతులు


నగనూరు అటవీ ప్రాంతంలో ఏనుగులు

కెలమంగలం: కర్ణాటక రాష్ట్రం బన్నేరుఘట్ట అటవీ ప్రాంతం నుంచి డెంకణీకోట అటవీ ప్రాంతానికి చేరుకొన్న ఏనుగుల మంద రైతుల పంటపొలాలను నాశనం చేస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం కర్ణాటక ప్రాంతం నుంచి 70 ఏనుగులు చొరబడి మూడు గుంపులుగా విడిపోయి జవుళగిరి, డెంకణీకోట, ఉడేదుర్గం అటవీ ప్రాంతాల్లో సంచరిస్తూ పంటలను తొక్కివేస్తున్నాయి. తాజాగా బుధవారం రాత్రి నగనూరు అటవీ ప్రాంతంలో మకాం వేసిన 40 ఏనుగుల మంద మరగట్ట, కొత్తూరు, ఉచ్చనపల్లి, తావరకెరె, వసట్టి, కండగానపల్లి, గెండిగానపల్లి తదితర గ్రామీణ ప్రాంతాల్లో రాగి, కంది పంటలతో పాటు వాణిజ్య పంటలను నాశనం చేశాయి. అటవీ అధికారులు ఏనుగులను దట్టమైన అటవీ ప్రాంతాలకు మళ్లించి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు. నష్టపరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

గంజాయి పట్టివేత


పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

హోసూరు: హోసూరు కార్పొరేషన్ పరిధి అందివాడి చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో నాలుగు కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేశారు. హోసూరు డీఎస్పీ బాబు ప్రశాంత్ ఆదేశాల మేరకు పోలీసులు బుధవారం రాత్రి అందివాడి చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఆ మార్గంలో వచ్చిన ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా నాలుగు కిలోల గంజాయి పట్టుబడింది. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిని సంతోశ్, మురళీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమం

మండ్య: మండ్య తాలూకా హోనగానహళ్లి పభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖ, సాతనూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రాచీన స్మారక సంరక్షణ అభియాన్, స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాన్ని తాలూకా పంచాయతీ ఈఓ వీణ ప్రారంభించి మాట్లాడారు. సాతనూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాచీన స్మారకాల సంరక్షణ చేపడుతామని చెప్పారు.

హనీట్రాప్ కేసులో దర్శకుడి అరెస్ట్

యశవంతపుర: హనీట్రాప్‌నకు పాల్పడిన దర్శకుడిని బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. నిర్మాత చింగారి మహదేవ అన్నపూర్ణేశ్వరినగర పోలీసులకు దర్శకుడు రవీంద్రపై ఫిర్యాదు చేశారు. అనంతరం కేసును విచారణ చేసి దర్శకుడు రవీంద్రను అరెస్ట్ చేశారు. చింగారి, శ్రీకంఠ, శిశిర సినిమాలను మహదేవ నిర్మించారు. ఖారాబాత్ దర్శకుడు రవీంద్ర యువతులను ఉపయోగించుకుని హనీట్రాప్‌నకు పాల్పడి వారిని బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది.

రూ.25 లక్షల పరిహారం

చిక్కమగళూరులో అటవీ ఏనుగుల దాడిలో మృతి చెందిన ఏటీఎఫ్ ఉద్యోగి కుటుంబానికి ప్రభుత్వం రూ. 25 లక్షల పరిహారం ప్రకటించింది. చిక్కమగళూరు జిల్లా మూడిగెరె తాలూకా బైరాపుర గ్రామంలో ఏనుగులు అటవీ ఉద్యోగి అయిన కార్తీక్‌పై దాడి చేయడంతో అతను మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షలను పరిహారంగా ప్రకటించింది.

ముద్దేనహళ్లిలో సత్యసాయి జయంతి వేడుకలు


పుస్తకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చిక్కబళ్లాపురం: మానవసేవే మాధవ సేవగా చెబుతూ తోటి మానవులను సేవించడమే భగవంతున్ని సేవించడం అని చాటి చెప్పిన మహనీయుడు భగవాన్ సత్యసాయిబాబా అని సద్గురు శ్రీ మధుసూదన్ సాయి అన్నారు. ముద్దేనహళ్లి సత్యసాయి గ్రామం శ్రీ సత్యసాయి ప్రేమామృతం సభా భవనంలో భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి ఉత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. నిస్వార్థంగా సేవలు చేయాలని, కుల, మతాలను చూడరాదని సత్యసాయి ప్రపంచానికి బోధించారని అన్నారు. మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ...భగవాన్ సత్యసాయి ప్రేమ తత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని, విశ్వమంతా శాంతి, సంతోషంగా ఉండాలని కోరుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ భాషల్లో అనువాదం చేసిన 30 సాహిత్య కృతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ, విదేశాల నుంచి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మైసూరులో హీరో రామ్‌చరణ్

మైసూరు: గేమ్ చేంజర్ చిత్రం షూటింగ్‌లో భాగంగా తెలుగు చలన చిత్ర హీరో, మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ మైసూరు వచ్చారు. మైసూరు నగర సమీపంలోని మండకళ్ల విమానాశ్రయానికి వచ్చిన రామ్‌చరణ్‌కు అక్కడి చిత్ర యూనిట్ సభ్యులు స్వాగతం పలికారు. డిసెంబర్ 2 వరకు ఇక్కడ షూటింగ్ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

చైన్‌స్నాచర్ల కోసం గాలింపు

హోసూరు: క్రిష్ణగిరి, హోసూరు ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్‌లు చేస్తున్న కేటుగాళ్ల కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. క్రిష్ణగిరి జిల్లా పోచ్చంపల్లి సమీపంలోని బారూర్ ప్రాంతానికి చెందిన రాఘవి (31) బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఆ మార్గంలో మరో ద్విచక్ర వాహనంలో వచ్చిన దొంగలు ఆమె మెడలో ఉన్న ఐదు పౌన్ల బంగారు గొలుసు లాక్కెళ్లారు. ఈ ఘటనపై బాధితురాలు బారూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే విధంగా హోసూరు సమీపంలోని నెల్లూరు ప్రాంతానికి చెందిన రాణి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ముగ్గురు గుర్తు తెలియని దుండగులు మాస్కులు ధరించి ఇంట్లోకి చొరబడి ఆమె మెడలోని బంగారు గొలుసును లాకెళ్లారు. బాధితురాలుపోలీసులకు ఫిర్యాదు చేశారు.

యువకుడిపై మారణాయుధాలతో దాడి


దాడిలో గాయపడ్డ పృథ్వీరాజ్

దొడ్డబళ్లాపురం: నడి రోడ్డులో పట్టపగలు యువకుడిపై మారణాయుధాలతో దాడి చేసిన సంఘటన దొడ్డ పట్టణ పరిధిలోని రైల్వేస్టేషన్ వద్ద చోటుచేసుకుంది. అరెహళ్లి గుడ్డదహళ్లికి చెందిన పృథ్వీరాజ్ (26) దాడిలో గాయపడ్డ యువకుడు. గత ఆదివారం అరెహళ్లి గుడ్డదహళ్లిలో రెండు గ్రూపుల మధ్య గ్యాంగ్‌వార్ జరిగింది. పృథ్వీరాజ్ ఒక గ్రూపునకు చెందినవాడు. ఈ క్రమంలో గురువారం పృథ్వీరాజ్ దొడ్డ రైల్వేస్టేషన్ వద్ద ఒంటరిగా కనిపించడంతో అతనిపై ప్రత్యర్థులు కత్తులతో విచక్షణారహితంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డ పృథ్వీరాజ్‌ను బెంగళూరు ఆస్పత్రికి తరలించారు. దొడ్డ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

క్లుప్తంగా...

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం

పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్‌కుమార్

సాక్షి, అమరావతి: సీబీఎస్‌ఈ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కంటెంట్, పాఠ్యాంశాల వారీగా ప్రణాళిక, బోధనాభ్యసన సామగ్రి (టీఎల్‌ఎం) సిద్ధం చేయాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేశ్‌కుమార్ ఆదేశించారు. గురువారం విజయవాడలో 'రాష్ట్ర సీబీఎస్‌ఈ అనుబంధ పాఠశాలలో 9–10 తరగతులకు నిర్మాణాత్మక బోధనాశాస్త్రంలో పాఠ్య ప్రణాళికల తయారీ' అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. సీబీఎస్‌ఈ జాయింట్ డైరెక్టర్ ఎం.వి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో జనసేనకు బిగ్ షాక్

పార్టీకి సీనియర్ నేత ఆర్కే రాజీనామా



రాజీనామా పత్రాన్ని చూపుతున్న రామకృష్ణ

గుడివాడటౌన్: కృష్ణాజిల్లా గుడివాడ పట్టణానికి చెందిన జనసేన సీనియర్ నాయకుడు మాచర్ల రామకృష్ణ (ఆర్కే) ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన తన వ్యక్తిగత కార్యాలయంలో రాజీనామా పత్రాన్ని గురువారం మీడియా ముందుంచారు. ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు గుర్తింపు ఉండదన్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ ఆవిష్కరణ నాటినుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీ ఏర్పాటు చేసిన నాటినుంచి పార్టీ జెండా భుజాన వేసుకుని తిరిగామన్నారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలు, గ్రూపుల కారణంగా ఆ పార్టీపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లేలా ఉందని తెలిపారు. 15 రోజులుగా తాను పార్టీని వీడుతున్నానని అధినాయకులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని, మనస్తాపానికి గురై తాను పార్టీని వీడుతున్నట్లు చెప్పారు.

12 బార్ల లైసెన్స్‌ల కోసం నోటిఫికేషన్ జారీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 12 బార్లకు వేలం ద్వారా లైసెన్సులు కేటాయించేందుకు ఎక్సైజ్ శాఖ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. గతంలో నిర్వహించిన వేలంలో లైసెన్సులు దక్కించుకుని, బిడ్డర్ల లైసెన్స్ ఫీజు, నాన్ రిఫండబుల్ చార్జీలు, బిడ్ మొత్తం చెల్లించడంలో విఫలమైన బార్లకు ప్రస్తుతం మరోసారి వేలం నిర్వహించాలని నిర్ణయించారు. అందుకోసం ఈ నెల 23 నుంచి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ నెల 30న ఆన్‌లైన్ ద్వారా వేలం ప్రక్రియ నిర్వహిస్తారు. వివరాల కోసం http://apcpe.aptonline.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

శాస్త్రీయంగా మార్కెట్ విలువల నిర్ధారణ

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ రామకృష్ణ

సాక్షి, అమరావతి: ప్రస్తుతం మార్కెట్ విలువల నిర్ధారణలో ఉన్న లోటుపాట్లను సరి చేసి.. శాస్త్రీయంగా అత్యంత కచ్చితత్వంతో నిర్ధారించేందుకు కసరత్తు చేస్తున్నామని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ వి.రామకృష్ణ స్పష్టం చేశారు. గుంటూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు, డీఐజీలు, జిల్లా రిజిస్ట్రార్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాస్తవ మార్కెట్ విలువలు ప్రతిబింబించకుండా అండర్ వ్యాల్యూయేషన్స్ (తక్కువ విలువలు) ఎక్కడ ఉన్నాయో గుర్తించాలని సూచించారు. నగరాలు, పట్టణాల్లో స్థలాల విలువలు ఎక్కువగా ఉన్నచోట తగ్గించి చూపించేందుకు.. ఆ దగ్గర్లో తక్కువగా ఉన్న స్థలాల డోర్ నంబర్లు చూపించి వేయడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతున్నదని చెప్పారు. కొన్నిచోట్ల సబ్–రిజిస్ట్రార్లు వాస్తవ విలువలతో సంబంధం లేకుండా మార్కెట్ విలువలను నిర్ధారిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చినప్పుడు విలువను ఎలా నిర్ధారిస్తున్నారనే దానిపైన అధికారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ప్రభుత్వం అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తున్న నేపథ్యంలో ఆ భూములకు మార్కెట్ విలువను ఎలా నిర్ధారించాలనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. పలు లోటుపాట్లను సరిచేసి కొత్త విధానాన్ని రూపొందించేందుకు రాష్ట్రంలోని నాలుగు జోన్లలో ఉన్నతాధికారులతో నాలుగు కమిటీలు వేశామని, ఆ కమిటీలు నివేదికలు సమర్పించాయని, వాటిని క్రోడీకరించి ఒక తుది నివేదిక తయారు చేస్తామని తెలిపారు. దాన్ని ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ల శాఖ అదనపు ఐజీ ఉదయ భాస్కర్, గుంటూరు డీఐజీలు శ్రీనివాస్, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు మరో 18 ప్రత్యేక రైళ్లు

తెలంగాణ

సాక్షి, హైదరాబాద్: శబరికి వెళ్లే అయ్యప్ప భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మరో 18 ప్రత్యేక రైళ్లను నడిపేందుకు ఏర్పాట్లు చేసినట్టు దక్షిణమధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్.రాకేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సికింద్రాబాద్–కొల్లాం, హైదరాబాద్–కొట్టాయం, మచిలీపట్నం–కొట్టాయంల మధ్య డిసెంబర్ 15వ తేదీ నుంచి జనవరి 16 వరకు ఈ ప్రత్యేక రైళ్లు భక్తుల రద్దీకనుగుణంగా రాకపోకలు సాగించనున్నాయి.

ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. వివరించే కార్యక్రమంలో భాగంగా..



విశాఖలో వడ్లపూడి సచివాలయం-1 పరిధిలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి



తిరుపతి 3వ డివిజన్‌లో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో డాష్ బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్



శ్రీసత్యసాయి జిల్లా వెలిచలమల సచివాలయ పరిధిలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



ఏలూరు జిల్లా లింగపాలెం మండలం కె గోకవరంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



ఎన్టీఆర్ జిల్లా రోలుపడి గ్రామంలో సంక్షేమ పథకాల వివరాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కె.రక్షణనిధి



శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దామేగుంట గ్రామంలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



శ్రీకాకుళం జిల్లా మెట్టక్కివలసలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పల్నాడు జిల్లా మిరియాల గ్రామంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



కాకినాడ జిల్లా కుమ్మరిలోవలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

విశాఖ నుంచి పాలనకు కీలక అడుగు

విశాఖ మిలీనియం టవర్లలో మంత్రులు, సీనియర్ అధికారుల క్యాంపు కార్యాలయాలు



మిలీనియం టవర్

సాక్షి, అమరావతి: విశాఖపట్నం నుంచి పరిపాలనకు కీలక అడుగు పడింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో సమతుల అభివృద్ధిలో భాగంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో సమీక్షలు, పర్యవేక్షణ చేయాల్సి ఉన్నందున ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ అధికారులు ఆ జిల్లాల్లో పర్యటించడంతో పాటు విశాఖపట్నంలో రాత్రి పూట బస చేయాల్సి ఉందని, ఈ నేపథ్యంలో మంత్రులు, సచివాలయాల శాఖలు, సీనియర్ అధికారులకు కార్యాలయాల వసతిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖలో మంత్రులు, సచివాలయ, వివిధ శాఖాధిపతుల కార్యాలయాలు, క్యాంపు కార్యాలయాలకు భవనాలను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో కమిటీని నియమించింది. ఈ కమిటీ సిఫార్సుల మేరకు మంత్రులు, సచివాలయ శాఖల కార్యాలయాల వసతికి ప్రభుత్వ భవనాలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కేఎస్ జవహర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రులు, సీనియర్ అధికారుల సమీక్ష సమావేశాలకు రుషికొండలోని మిలీనియం టవర్స్ ఎ, బిని క్యాంపు కార్యాలయాలుగా గుర్తించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సొంత భవనాల్లేని ప్రధాన శాఖలకు కూడా ఈ టవర్లలో వసతి కేటాయించనున్నట్లు తెలిపారు. ఇక్కడ 1.75 లక్షల చదరపు అడుగుల స్థలంలో వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మిగతా శాఖలకు నగరంలోని వివిధ ప్రభుత్వ భవనాల్లో మొత్తం 2.27 లక్షల చదరపు అడుగులు కేటాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మొత్తం 35 శాఖల్లో 16 శాఖలకు మాత్రమే ప్రస్తుతానికి విశాఖలో వసతి కేటాయించారు. వీటికి ఎండాడ, హనుమంతవాక, దయాళ్ నగర్, మహారాణి పేట, కంచరపాలెం, దుర్గానగర్, రాంనగర్, ఎంవీపీ కాలనీ, పెందుర్తి, మద్దిలపాలెం, సిరిపురం సర్కిల్, భీమునిపట్నం, మర్రిపాలెం, ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంతాల్లో భవనాలు కేటాయించారు. మిగతా 19 శాఖలకు భవనాలను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఆర్టీజీఎస్, సాంఘిక సంక్షేమం, ఆర్థిక, సాధారణ పరిపాలన, గ్రామ, వార్డు సచివాయాలు, ఉన్నత విద్య, గృహ నిర్మాణం, మౌలిక సదుపాయాలు ఐటీ, కార్మిక, న్యాయ, మైనారిటీ సంక్షేమం తదితర శాఖలకు వసతి గుర్తించాల్సి ఉందన్నారు. ఏ శాఖకైనా విశాఖలో సొంత భవనాలు ఉంటే వాటిలో కార్యాలయాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. సీనియర్ అధికారుల గృహ వసతి కోసం ముందుగా సొంత భవనాలను వినియోగించుకోవాలని సూచించారు. మిలీనియం టవర్లలో వసతి కేటాయింపులపై ఐటీ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్తర్వులకు అనుగుణంగా సచివాలయానికి సంబంధించిన అన్ని శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రుణానికి పూర్తి బాధ్యత మేఘాదే

- రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడి
- మేఘాకు ప్రభుత్వ గ్యారెంటీ ఆరోపణ ముమ్మాటికీ అబద్ధం
- ఆరోగ్యశ్రీపై టీడీపీ ప్రభుత్వం కంటే మా ప్రభుత్వం భారీగా ఖర్చు చేసింది



సాక్షి, అమరావతి: తెలుగుదేశం పార్టీ దోపిడీ గురించి మాట్లాడటం అంటే గజదొంగే దొంగా.. దొంగా అని అరిచినట్లుందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మండిపడ్డారు. మేఘా సంస్థకు ప్రభుత్వ గ్యారెంటీ ఆరోపణను ఆయన ఖండించారు. రుణానికి సంబంధించిన పూర్తి బాధ్యత మేఘా సంస్థదేనని, ప్రభుత్వానికి సంబంధం లేదని బుగ్గన గురువారం ఒక ప్రకటనలో స్పష్టంచేశారు. చంద్రబాబు కళ్లల్లో పడటం కోసం కొత్తగా వచ్చిన ఓ నాయకుడు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మేఘా కంపెనీ ప్రభుత్వ గ్యారెంటీతో రూ.2,000 కోట్లు అప్పు తెచ్చుకుందని అర్థం లేకుండా ఆరోపించారని, అసలు గ్యారెంటీ లెటర్ అంటే ఏంటో కనీస అవగాహన లేదన్నారు. ప్రైవేటు సంస్థకు ప్రభుత్వ గ్యారెంటీ అనేది ముమ్మాటికీ అబద్ధమన్నారు. ఇది ప్రభుత్వమిచ్చిన గ్యారెంటీ కాదని, ప్రభుత్వం కేవలం ప్రైవేట్ సంస్థకు బకాయిలెన్ని ఉన్నాయి అని వివరాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదికూడా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న పెద్ద పెద్ద నీటి పారుదల ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఇచ్చినదని, పోలవరం నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడమే దీని ప్రధాన ఉద్దేశమని తెలిపారు. బ్యాంకుకు కట్టవలసిన వడ్డీ ఆ ప్రైవేట్ సంస్థకు సంబంధించిన వ్యవహారం మాత్రమేనని తెలిపారు. వడ్డీ, అసలు కట్టే విషయంలో ఎలాంటి అలస్యమైనా ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. బ్యాంకులు ఆ ప్రైవేట్ సంస్థ విశ్వసనీయత ఆధారంగానే లోన్లు ఇస్తున్నాయని బుగ్గన పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు పోలవరం విషయంలో చేసిన తప్పులే ప్రస్తుత పరిస్థితులకు కారణమని బుగ్గన విమర్శించారు.

మీరు పెట్టిన బకాయిలను మేం చెల్లించాం

ఆరోగ్యశ్రీ బిల్లులకు గ్యారెంటీ ఇవ్వరా అని అడుగుతున్నారని, టీడీపీ పాలనలో రూ. 800 కోట్లు పైచిలుకు చివరి 8 నెలల కాలంలో పెండింగ్‌లో పెట్టినప్పుడు చంద్రబాబు గ్యారెంటీ ఇచ్చారా? అని బుగ్గన ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఆ బకాయిలు చెల్లించి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సామర్థ్యం పెంచి పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీకి టీడీపీ ఐదేళ్ల కాలంలో రూ. 5,177 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా ఈ నాలుగున్నరేళ్లలోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ. 9,514.84 కోట్లు వెచ్చించిందని, ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత టీడీపీకి ఎక్కడదని బుగ్గన అన్నారు. టీడీపీ ప్రభుత్వం 2019లో దిగిపోయే నాటికి ఉన్న రూ. 40,000 కోట్లు పెండింగ్ బిల్లులకు గ్యారెంటీ అడిగారా అని నిలదీశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ఆ బిల్లులు చెల్లించిందని తెలిపారు. ఇక ట్యాంకర్లతో అందించిన నీటికి బిల్లుల విషయంలోనూ టీడీపీ ప్రభుత్వం పెట్టిన రూ. 80 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం రాగానే చెల్లించిందని చెప్పారు.

ప్రివిలేజ్ ఫీజు తొలగింపుతో టీడీపీ నేతలు లబ్ధి పొందారు

- చంద్రబాబు ఆదేశాల మేరకే ఫీజు తొలగింపు ఫైల్ సిద్ధమైంది
- ఫీజు తొలగింపు వల్ల ఖజానాకు రూ.1,299 కోట్ల మేర నష్టం వాటిల్లింది
- ఇది పూర్తిగా రాజకీయ నిర్ణయం
- దర్యాప్తు అధికారులను టీడీపీ నేతలు బెదిరిస్తున్నారు
- చంద్రబాబు, రవీంద్రకు బెయిల్ ఇస్తే దర్యాప్తు ముందుకెళ్లదు
- వారి ముందస్తు బెయిల్ పిటిషన్లు కొట్టేయండి
- హైకోర్టుకు నివేదించిన అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్
- విచారణ సోమవారానికి వాయిదా

సాక్షి, అమరావతి: మద్యం ప్రివిలేజ్ ఫీజు రద్దు వల్ల టీడీపీ నేతలు పైనుంచి కింది వరకు లబ్ధి పొందారని సీఐడీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్ హైకోర్టుకు వివరించారు. అప్పటి సీఎం చంద్రబాబు, అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వారి పార్టీ నేతలకు, కావాల్సిన వారికి ఆయాచిత లబ్ధి చేకూర్చారనేందుకు ఆధారాలున్నాయని తెలిపారు. డబ్బు లావాదేవీల వ్యవహారాలు తదుపరి దర్యాప్తులో బయటకు వస్తాయన్నారు. ఎస్పీవై రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరినందుకు ఆయన డిస్టిలరీకి లబ్ధి చేకూర్చారని తెలిపారు. మద్యం కుంభకోణం కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు కొల్లు రవీంద్ర దాఖలు చేసిన వ్యాజ్యాలపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు గురువారం మరోసారి విచారణ జరిపారు. ఏజీ ఎస్ శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. చంద్రబాబు ఆదేశాల మేరకు అప్పటి ఎక్సైజ్ కమిషనర్ ప్రివిలేజ్ ఫీజు తొలగింపు నోట్ ఫైల్‌ను సిద్ధం చేశారని, దీనికి అప్పటి ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ఆమోదముద్ర వేశారని తెలిపారు. దీనివల్ల ఖజానాకు రూ.1,299 కోట్ల మేర నష్టం కలిగిందన్నారు. ఈ నష్టాన్ని కాగ్ సైతం ధ్రువీకరించిందని చెప్పారు. ఫైల్‌ను ఆర్థిక శాఖకు పంపలేదని, మంత్రి మండలిలో, అసెంబ్లీలో చర్చించలేదని తెలిపారు. ప్రివిలేజ్ ఫీజు తొలగింపు పూర్తిగా రాజకీయ నిర్ణయమని చెప్పారు. ఈ కేసులో చంద్రబాబు తదితరులకు పీసీ యాక్ట్‌లోని సెక్షన్ 17ఏ వర్తించదన్నారు. 2018 జూలైకి ముందు నేరం జరిగినందున గవర్నర్ అనుమతి అవసరం లేదన్నారు. ఈ కేసులో సీఐడీ దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని తెలిపారు. దర్యాప్తు అధికారులను టీడీపీ నాయకులు బెదిరిస్తున్నారని, దర్యాప్తును అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ దశలో పిటిషనర్లకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తు ముందుకెళ్లదన్నారు. అంతేకాక 31–10–23న పిటిషనర్లపై సీఐడీ కేసు నమోదు చేసిందని, ఆ వెంటనే వారిద్దరూ ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారన్నారు. దర్యాప్తును కొనసాగనివ్వాలని ఆయన కోర్టును అభ్యర్థించారు.

అనంతరం చంద్రబాబు, రవీంద్రల తరఫున సీనియర్ న్యాయవాదులు నాగముత్తు, దమ్మాలపాటి శ్రీనివాస్, పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. ప్రివిలేజ్ ఫీజు తొలగింపు ఫైల్ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు చేరనేలేదన్నారు. అప్పటి ఎక్సైజ్ మంత్రి, కమిషనర్ స్థాయిలోనే నిర్ణయం జరిగిందని తెలిపారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకునే క్రమంలో జరిగిన పొరపాట్లను క్రిమినల్ చర్యలుగా చిత్రీకరించడం సరికాదన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. లిఖితపూర్వక వాదనలను సమర్పించాలని ఆదేశించారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు. రాతపూర్వక వాదనలను సమర్పించిన తరువాత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేయనుంది.

జనసేన సర్పంచ్‌నే అయినా.. ప్రభుత్వం పక్షపాతం చూపలేదు

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఏనుగువానిలంక సర్పంచ్



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జనసేన సర్పంచ్ ఈద ప్రమీల

యలమంచిలి: తాను జనసేన పార్టీకి చెందిన సర్పంచ్‌ని అయినప్పటికీ పక్షపాతం చూపకుండా తమ గ్రామాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.33.45 కోట్లు ఖర్చు చేశారని ఏనుగువానిలంక సర్పంచ్ ఈద ప్రమీల సభాపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం ఏనుగువానిలంక గ్రామంలోని సచివాలయం వద్ద గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. తాను జనసేన పార్టీ తరఫున నెగ్గినా పక్షపాతం చూపకుండా తమ గ్రామాభివృద్ధి కోసం వైఎస్సార్ సీపీ నాయకులు ఎప్పుడూ కృషి చేశారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. కనుకనే తమ గ్రామంలో ఇంత అభివృద్ధి జరిగిందని చెప్పారు. వారికి తమ పాలకవర్గం కూడా బాసటగా నిలబడిందని తెలిపారు. గ్రామంలో ప్రత్యక్ష నగదు బదిలీలో 25 పథకాల ద్వారా రూ.21.24 కోట్లు, పరోక్ష నగదు బదిలీలో మరో 8 పథకాల ద్వారా రూ.7.80 కోట్లు, గ్రామాభివృద్ధికి రూ.4.41 కోట్లు వెరసి మొత్తం రూ.33.45 కోట్లు ఖర్చు చేసినట్లు వివరిస్తూ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన బోర్డులను ఆమె ఆవిష్కరించారు. ఏనుగువానిలంక సెంటర్లోని చెరువు గట్టున వైఎస్సార్‌సీపీ జెండాను పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉల్లంపర్తి జాన్ ఎగురవేశారు.

వ్యక్తిగత కక్షతోనే వ్యాజ్యం

ప్రభుత్వ పెద్దలపై విషం చిమ్మడమే రఘురామ ధ్యేయం

- ముఖ్యమంత్రిని వదిలేది లేదంటూ ప్రకటనలు చేశారు
- ఆ దురుద్దేశాలు, ఆయనకెంత విశ్వసనీయత ఉందో పరిశీలించండి
- రుణ సంస్థలకు రూ.వందల కోట్లను ఎగ్గొట్టారు.. సీబీఐ కేసూ నమోదైంది
- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి అనర్హత ఎదుర్కొంటున్నారు
- ఈ విషయాలను దాచి రాజకీయ కక్షలకు కోర్టులను వేదికగా చేసుకుంటున్నారు
- పిల్ విచారణార్హతపై తేల్చాకే కేసు పూర్వాపరాల్లోకి వెళ్లాలి
- హైకోర్టుకు నివేదించిన అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్
- అంగీకరించిన ధర్మాసనం.. ప్రతివాదులందరికీ నోటీసులు
- విచారణార్హతపై అభ్యంతరాలు తెలపాలని ఆదేశం
- తదుపరి విచారణ డిసెంబర్ 14కి వాయిదా
- మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న పిటిషనర్ వినతి తిరస్కృతి

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ప్రజా సంక్షేమ పథకాలకు దురుద్దేశాలను ఆపాదిస్తూ నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు హైకోర్టును ఆశ్రయించారు. సంక్షేమ పథకాల్లో అక్రమాలు జరిగాయని, పలువురికి లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వ నిర్ణయాలు, విధానాలున్నాయని, వాటిపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై హైకోర్టు గురువారం విచారణ జరిపింది. ఈ వ్యాజ్యంలో ముఖ్యమంత్రి జగన్, ఎంపీ వి.విజయసాయిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి , మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులను వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా చేయడంపై అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. దురుద్దేశాలతోనే వీరందరినీ వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా చేర్చారని నివేదించారు. ప్రభుత్వంపై, రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారిపై రఘురామ విషం చిమ్మడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. వ్యక్తిగత కక్షతోనే ఆయన ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారన్నారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలను తప్పుబడుతూ వ్యాజ్యం దాఖలు చేస్తున్నట్లు పేర్కొన్న రఘురామ అందులో సంబంధం లేని వారిని వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా చేర్చారన్నారు. ఈ పిల్ దాఖలు చేసిన తరువాత సీఎంను వదిలేదిలేదంటూ మీడియా సమావేశాలు నిర్వహించి ప్రకటనలు చేశారని నివేదించారు.

అందుకు అనుమతించొద్దు

ప్రజా ప్రయోజనం పేరుతో వ్యాజ్యం దాఖలు చేసిన రఘురామ వాస్తవాలను కోర్టు ముందు ఉంచలేదని అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ తెలిపారు. తనకు సంబంధించిన అన్ని విషయాలను పిల్‌లో పేర్కొన్నట్లు డిక్లరేషన్ ఇచ్చిన రఘురామ వాస్తవానికి పలు కీలక విషయాలను తొక్కిపెట్టారన్నారు. ఆయన చైర్మన్, ఎండీగా వ్యవహరించిన కంపెనీ పలు రుణ సంస్థలకు రూ.700 కోట్లకు పైగా రుణాలను ఎగవేసిందన్నారు. పిటిషనర్ సీబీఐ కేసు కూడా ఎదుర్కొంటున్నారని శ్రీరామ్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ వివరాలను ఆయన వ్యాజ్యంలో పేర్కొనలేదన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో రఘురామపై నిబంధనల ప్రకారం అనర్హత వేటు వేయాలంటూ లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు అందిన విషయాన్ని కూడా దాచి పెట్టారని తెలిపారు.

వ్యక్తిగత, రాజకీయ అజెండాతో..

వ్యక్తిగత, రాజకీయ అజెండాతో రఘురామ ముందుకెళుతున్నారని, అందుకు ఈ వ్యాజ్యమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారిపై విషం చిమ్మేందుకు కోర్టులను వేదికగా చేసుకుంటున్నారని తెలిపారు. ఇందుకు ఎంత మాత్రం అనుమతించొద్దని కోర్టును ఏజీ అభ్యర్థించారు. ఈ వ్యాజ్యం విచారణార్హతపై తమకు అభ్యంతరం ఉందన్నారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపే ముందు రఘురామకృష్ణరాజు దురుద్దేశాలను, ఆయనకెంత విశ్వసనీయత ఉందో పరిశీలించాలని కోరారు. ముందు దీన్ని తేల్చిన తరువాతే ఈ వ్యాజ్యంలో తదుపరి విచారణను చేపట్టాలన్నారు. పిల్ నిబంధనల ప్రకారం ప్రతివాదుల జాబితా నుంచి ఎవరినైనా తొలగించే అధికారం ధర్మాసనానికి ఉందన్నారు. ఆ విచక్షణాధికారాన్ని ఇప్పుడు వినియోగించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా ఉన్న వారిని ప్రతివాదుల జాబితా నుంచి తొలగించవచ్చన్నారు. అంతేకాక వారికి నోటీసులు కూడా అవసరం లేదన్నారు.

ముందు విచారణార్హతపై తేలుస్తాం..

వాదనలు విన్న హైకోర్టు తొలుత రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన ఈ వ్యాజ్యం విచారణార్హతపై తేలుస్తామని స్పష్టం చేసింది. ఆ తరువాతే తదుపరి ప్రక్రియ చేపడతామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రతివాదులందరూ విచారణార్హతపై అభ్యంతరాలు తెలియచేయాలని, అందువల్ల వారందరికీ నోటీసులు జారీ చేస్తామని తెలిపింది. రేపు ఎవరూ తమకు వాదనలు వినిపించే అవకాశం రాలేదని అనకూడదని పేర్కొంది. న్యాయ ప్రయోజనాల నిమిత్తం అందరికీ నోటీసులు జారీ చేస్తున్నామంది. నోటీసులు జారీ చేయడం అందరికీ మంచిదని హైకోర్టు స్పష్టం చేసింది.

పలువురికి నోటీసులు జారీ...

ఈమేరకు వ్యక్తిగత ప్రతివాదులుగా ఉన్న ముఖ్యమంత్రి జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డిలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పలు కంపెనీలకు, డైరెక్టర్లకు కూడా నోటీసులు ఇచ్చింది. సీబీఐ డైరెక్టర్, కేంద్ర హోం శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక, రెవెన్యూ, గనులు, పరిశ్రమలు, సమాచార పౌర సంబంధాలు, వైద్య, ఆరోగ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులకు సైతం నోటీసులు జారీ చేసింది. మొత్తం 41 మందికి నోటీసులు ఇచ్చిన హైకోర్టు వారందరినీ రఘురామకృష్ణరాజు వ్యాజ్యం విచారణార్హతపై అభ్యంతరాలను తెలియచేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 14కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు, జస్టిస్ మండవ కిరణ్మయి ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

మధ్యంతర ఉత్తర్వులు సాధ్యం కాదు..

మధ్యంతర ఉత్తర్వుల కోసం తాము అనుబంధ పిటిషన్ దాఖలు చేశామని, దాన్ని అనుమతించాలని రఘురామకృష్ణరాజు తరఫు సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధరరావు కోరారు. ఇసుక, మద్యం పాలసీలకు సంబంధించిన రికార్డులను జాగ్రత్త చేసేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు. ఆ పాలసీలకు సంబంధించిన రికార్డులను ధ్వంసం చేస్తున్నారని, వాటిని సీజ్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ ప్రభుత్వ హయాంలో కోర్టులో రికార్డులను మాయం చేసిన ఘటన కూడా చోటు చేసుకుందని వ్యాఖ్యలు చేయడంపై అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. కోర్టులో రికార్డులు మాయం అయిన ఘటనను ప్రభుత్వానికి ఆపాదించడం తగదన్నారు. ఇలా ఏదిపడితే అది మాట్లాడితే తాము కూడా అదే విధంగా మాట్లాడాల్సి వస్తుందన్నారు. ఈ సమయంలో ధర్మాసనం జోక్యం చేసుకుంటూ ఈ దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం సాధ్యం కాదని తేల్చి చెప్పింది. ప్రతివాదులకు తాము వ్యక్తిగతంగా నోటీసులు అందచేసేందుకు అనుమతినివ్వాలని మురళీధరరావు కోరగా అందుకు ధర్మాసనం నిరాకరించింది. హైకోర్టు రిజిస్ట్రీనే నోటీసులు పంపుతుందని తేల్చి చెప్పింది.

సాక్షి ఫ్యామిలీ
బెంగళూరు
శుక్రవారం ॥ 24-11-2023

ఫ్యాషన్

పెళ్లికి ప్రత్యేకం

వివాహ వేడుకలకు ఎప్పుడూ ఒకే విధంగా ముస్తాబు అవడం బోర్ అనిపించినవారు ప్రయోగాత్మకంగా కొన్ని మార్పులు చేసుకోవచ్చు. రిసెప్షన్ మొదలుకొని సంగీత్, హల్దీ, బ్రైడల్‌షవర్ .. అంటూ పెళ్లి వరకు ఈ వింటర్ సీజన్‌లో జరిగే ఒక్కో వేడుకకు ఒక్కో స్పెషల్ డ్రెస్‌తో స్టయిలిష్‌గానూ, అందంగానూ కనిపించేలా వస్తున్న డిజైన్స్‌ని ఇలా ఫాలో అయిపోవచ్చు.



లాంగ్ కోట్
శీతాకాలం వెల్వెట్ లేదా బ్రొకేడ్ ఎంబ్రాయిడరీ లాంగ్ కోట్స్ అన్ని వేడుకల్లో డ్రెస్సుల మీదకు ధరించవచ్చు. చలి నుంచి రక్షణతో పాటు ఇండోవెస్ట్రన్ లుక్‌తో మెరిసిపోతారు.

శారీ స్టైల్
ఒకేతరహాలో చీరకట్టు ప్రత్యేకత ఏముంది అను కునేవారు లాంగ్ జాకెట్స్ లేదా సైడ్ కుచ్చుల అలంకరణతో స్టైలిష్ లుక్ తీసుకురావచ్చు.

కట్టులో ప్రత్యేకత
ఫ్లోరల్ డిజైన్స్ ఏ సీజన్‌కైనా బాగా నప్పుతాయి. సిల్క్ ఫ్లోరల్ శారీని ప్లెయిన్ వడ్డాణంతో కలిపి, అందంగా రాప్ చేస్తే.. వేడుకలో హైలైట్‌గా నిలవచ్చు.

కుర్తా పైజామా
క్యాజువల్ వేర్‌గా ఉండే ఈ డ్రెస్‌ను ఎంబ్రాయిడరీ, కలర్ కాంబినేషన్‌తో వెడ్డింగ్ ఔట్‌ఫిట్‌గా మార్చేయవచ్చు.

ధోతీ టాప్
ఎంబ్రాయిడరీ లాంగ్ స్లీవ్స్ టాప్, బాటమ్‌గా ధోతీ ప్యాంట్ వేడుకలో స్పెషల్ లుక్‌తో ఆకట్టుకునేలా చేస్తుంది. ధోతీ, టాప్‌లకు చిన్న జరీ అంచు వచ్చేలా డిజైన్ చేయించుకోవచ్చు.

పట్టు కుర్తా లెహంగా
లాంగ్ స్లీవ్స్ కుర్తా, లెహంగా, దుపట్టా పట్టు కాంబినేషన్‌తో డిజైన్ చేయించుకుంటే వేడుకలో ప్రత్యేకంగా కనిపిస్తారు. ఐదురోజులు జరిగే పెళ్లి వేడుకకు ఏదో ఒకరోజు మీదైన ప్రత్యేకతను చూపించవచ్చు.

ఎంబ్రాయిడరీ ఫ్రాక్ స్టైల్
డ్రెస్సింగ్ గ్రాండ్‌గా ఉండాలనుకునేవారు ప్లెయిన్ పట్టు క్లాత్‌కి ఎంబ్రాయిడరీతో తీర్చిదిద్దుకోవచ్చు. లెహంగా, ఫ్రాక్, దుపట్టా పూర్తి ఎంబ్రాయిడరీ వేడుకలో రిచ్ లుక్‌ను సొంతం చేస్తుంది.

కరువుతీరా ఏడ్చెయ్యండి!
వీపింగ్ బాయ్ తుడిచేస్తాడు!

కోపం, బాధ, సంతోషం వంటి భావోద్వేగాలను వ్యక్తం చేయడంలో ఇతర దేశాల వారికంటే జపాన్ వాసులు వెనుకబడి ఉన్నారు. దీంతో వారు చేసే ఉద్యోగ, వ్యాపారాల్లో సరిగా దృష్టి పెట్టలేకపోతున్నారు. దీని వల్ల ఆయా కంపెనీల రెవెన్యూలపై ప్రభావం పడుతోంది. ఇది గమనించిన అక్కడి కంపెనీలు 'హ్యాండ్‌సమ్ వీపింగ్ బాయిస్' పేరిట పరిష్కార మార్గం వెతికాయి. ఉద్యోగులు పెట్టే కన్నీరు తుడిచి వారిని ఓదార్చడమే ఈ హ్యాండ్‌సమ్ వీపింగ్ బాయిస్ పని. ఉద్యోగి మనసులోని భారం మొత్తం దిగిపోతే మరింత చురుగ్గా పనిచేస్తారు. దీని కోసం అందంగా ఉండే అబ్బాయిలను వీపింగ్ బాయిస్‌గా నియమించుకుంటున్నాయి.



ఏడ్పించి...

కంపెనీలోని కొంతమంది ఉద్యోగులను ఒక రూమ్‌లో కూర్చోబెడతారు. వీరందరికి ఏడుపు వచ్చే సినిమాలు చూపిస్తారు. వీటిలో పెంపుడు కుక్కలను బాధించేవీ,తండ్రీ కూతుళ్ల మధ్య ప్రేమానుబంధాలు వంటి సన్నివేశాలు ఉంటాయి. అవి చూస్తూ బాధ కలిగిన వెంటనే ఉద్యోగులు గొంతు విప్పి మనసారా ఏడవచ్చు. ఇలా ఏడుస్తోన్న వ్యక్తి కన్నీళ్లను హ్యాండ్‌సమ్ వీపింగ్ బాయ్ కాటన్ కర్చీఫ్‌తో ప్రేమగా తుడుస్తాడు. ఇలా అక్కడ ఉన్న వారందరి బాధను వీపింగ్ బాయ్ తన ప్రేమతో, ఓదార్పు మాటలతో పూర్తిగా ఓదార్చుతాడు. ఇలా కంపెనీ ఉద్యోగుల కన్నీరు తుడిచేసి మరీ చక్కగా పనిచేయించుకుంటున్నాయి జపాన్ కంపెనీలు. ఒకసారి నలుగురిలో కన్నీరు పెట్టడం అలవాటైతే వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే సమస్యలను చక్కగా పరిష్కరించుకోగలుగుతారు అని వారు చెబుతున్నారు.

టోక్యోకు చెందిన 'క్రైయింగ్ వర్క్‌షాపు' వ్యవస్థాపకుడు హిరోకి టెకాయ్‌కు వచ్చిన ఐడియానే వీపింగ్ బాయ్. ఆలోచన వచ్చిన తరవాత అనేక వర్క్ షాపులు నిర్వహించి ఈ వీపింగ్ బాయ్‌ను అమలులోకి తెచ్చి పరీక్షించాడు. మంచి ఫలితాలు రావడంతో తన ఆఫీసులోనే వీపింగ్ బాయిస్‌ను నియమించడం మొదలు పెట్టాడు. వర్క్‌షాపులను అందమైన అబ్బాయిలు చక్కగా నిర్వహించడంతో హ్యాండ్‌సమ్ బాయిస్‌ను వీపింగ్ బాయిస్‌గా ఎంచుకున్నాడు. అందమైన అబ్బాయిలు ఓదార్పునిస్తే కొత్త ఉత్సాహం కలుగుతుంది. అందుకే అందమైన అబ్బాయిలను ఈ పనికి ఎన్నుకున్నట్లు టెకాయ్ చెబుతున్నాడు.

ఆ మధ్య నవ్వడం నేర్చుకోవడం మొదలు పెట్టి జపాన్ ఉద్యోగులు నేడు నలుగురిలో సిగ్గుపడకుండా ఏడవడం నేర్చుకోవడం కాస్త విచిత్రంగా ఉన్నప్పటికీ... గుండెల్లో ఉన్న భారం దిగిపోతే ఆ ఆనందం వేరుగా ఉంటుంది. సిగ్గు, బిడియం, బాధ పోయినప్పుడు అందరితో కలిసి మెలిసి తిరగగలుగుతారు.

ఆట గెలిచింది

ఆటలు, సాంకేతిక పరిజ్ఞానం వేరు వేరు విషయాలు కాదు.

సాంకేతికత సహాయంతో ఆటల్లో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు... అనే లక్ష్యంతో హరియాణాలోని గురుగ్రామ్ కేంద్రంగా 'స్తూప స్పోర్ట్స్ ఎనలటిక్స్' అనే స్టార్టప్‌కు శ్రీకారం చుట్టి విజయపథంలో దూసుకుపోతోంది మేఘా గంభీర్.

ఎలాంటి ప్లాన్ లేకుండానే పెద్ద కార్పొరేట్ కంపెనీలో తాను చేస్తున్న ఉద్యోగానికి గుడ్‌బై చెప్పింది మేఘా గంభీర్. అదే సమయంలో ఆమె భర్త, టేబుల్ టెన్నిస్ కోచ్ దీపక్ మాలిక్ 'టెక్నాలజీ సహాయంతో ట్రైనీల పెర్‌ఫార్మెన్స్‌ను ఎలా మెరుగుపరచవచ్చు...' అనే అంశంపై ఆలోచిస్తున్నాడు. మేఘకు వెంటనే స్టార్టప్ ఐడియా తట్టింది.


మేఘా గంభీర్

డేటా, ఎనలటిక్స్ సహాయంతో ప్లేయర్స్ తమ ఆటతీరును మెరుగు పరుచుకోవడానికి రెండు సంవత్సరాల క్రితం 'స్తూప స్పోర్ట్స్ ఎనలటిక్స్' అనే స్టార్టప్‌కు శ్రీకారం చుట్టింది. దీనికిముందు అమెరికన్ ఎక్స్‌ప్రెస్, పెప్సికో... మొదలైన కంపెనీలలో పదిహేను సంవత్సరాల పాటు టెక్ కన్సల్టెంట్, ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేసింది. మేఘకు ఆటలు అంటే చాలా ఇష్టం. బ్యాడ్మింటన్ ప్లేయర్ కూడా.

ఆటలలో నిపుణులైన ఎంతోమందితో మాట్లాడిన తరువాత తన స్టార్టప్ ఐడియాను పట్టాలకెక్కించింది.

డేటాను కాప్చర్ చేసే ఆటోమేటిడ్ ఇంజిన్‌ను తయారు చేయడానికి సంవత్సరానికి పైగా టైమ్ పట్టింది. ఆటలో ప్రతి కోణాన్ని విశ్లేషించుకునేలా కోర్టులో 8–10 కెమెరా సెటప్‌కు రూపకల్పన చేశారు. కంపెనీకి సంబంధించి ప్రత్యేక టెక్నాలజీకి పేటెంట్ కూడా తీసుకున్నారు.

ప్రస్తుతం ఈ కంపెనీకి పదిహేనుకు పైగా గ్లోబల్ క్లయింట్స్ ఉన్నారు.

'టెక్నాలజీ వైపు నుంచి స్పోర్ట్స్ ఎనలటిక్స్ వైపు మేఘ రావడానికి కారణం ఏమిటి?' జవాబు ఆమె మాటల్లోనే...

'ఒక పెద్ద కంపెనీలో పెద్ద జీతంతో పనిచేస్తున్నప్పటికీ నేను చేస్తున్న ఉద్యోగంతో సంతోషంతో లేను. ఉద్యోగం కాకుండా నెక్స్ట్ ఏమిటి... అని ఆలోచించడానికి గ్యాప్ తీసుకోవాలనుకున్నాను. ఆ సమయంలో నా భర్త వల్ల స్టార్టప్ ఆలోచన వచ్చింది. స్పోర్ట్స్ సైన్స్ కాంగ్రెస్‌లో నా కాన్సెప్ట్‌ను ప్రెజెంట్ చేస్తే మంచి స్పందన వచ్చింది. జూనియర్స్, యూత్, సీనియర్స్... ఇలా రకరకాల విభాగాలు ఆటలో ఉంటాయి. ప్రతి మ్యాచ్‌కు, ప్రతి ప్లేయర్‌కు సంబంధించిన సమాచారాన్ని కాప్చర్ చేయడం కోచ్‌లకు కష్టం అవుతుంది. ట్రెనింగ్ సెషన్స్ ప్రారంభించడానికి వారి దగ్గర తగిన సమాచారం ఉండాలి. ఒక ప్లేయర్ టోర్నమెంట్‌కు సంబంధించి అయిదు లేదా పది మ్యాచ్‌లు చూడాల్సి వస్తే డేటా రాయడానికి రెండు మూడు వారాల సమయం పడుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్లేయర్స్ పెర్‌ఫార్మెన్స్ ఎనలటిక్స్‌కు ఉపయోగపడే ఏఐ ప్రాడక్ట్‌ను తీసుకువచ్చాం. దీనిద్వారా ప్లేయర్స్ తమ మ్యాచ్ వీడియోలను అప్‌లోడ్ చేసి విశ్లేషణ రిపోర్ట్‌ను తీసుకోవచ్చు. ఇదే సమయంలో కామెంటర్స్‌కు ఉపయోగపడే ఏఐ ప్రాడక్ట్స్ రూపొందించాం. టేబుల్ టెన్నిస్‌తో మొదలుపెట్టాం. బ్యాడ్మింటన్ లాంటి ఇతర ఆటల్లోకి కూడా విస్తరించే ప్రణాళికలతో ఉన్నాం' అంటుంది మేఘా గంభీర్.

నాణ్యతతో కూడిన వర్చువల్ కోచింగ్, ప్లేయర్స్‌కు ఉపయోగపడే సెన్సర్–బేస్డ్ టెక్నాలజీపై ప్రత్యేక కృషి పెట్టింది కంపెనీ. యూరప్ మార్కెట్‌లో పట్టు సంపాదించిన 'స్తూప' ఆసియా, యూఎస్ మార్కెట్‌లోకి కూడా విస్తరించడానికి తగిన ప్రణాళికలు రూపొందించుకుంది.

'మహిళా స్పోర్ట్స్ ఎంటర్‌ప్రెన్యూర్‌లు తక్కువగా కనిపిస్తారు. చాలామంది లైఫ్‌స్టైల్, ఫ్యాషన్, ఫుడ్‌లాంటి రంగాలను ఎంపిక చేసుకుంటారు. స్పోర్ట్స్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా నేను విజయం సాధించడానికి కారణం చక్కని సలహాలు ఇచ్చిన అనుభవజ్ఞులు, విషయ నిపుణులు, ప్లేయర్స్, కోచ్‌ల నుంచి తీసుకున్న ఫీడ్‌బ్యాక్' అంటుంది మేఘా గంభీర్.

వంటిల్లు

కమ్మని కార్తీకం

కార్తీక మాసం కావడంతో... కోవెళ్లు, లోగిళ్లు దీపాలతో కళకళ లాడిపోతున్నాయి. మరో రెండు రోజుల్లో కార్తీక పౌర్ణమి. పగలంతా ఉపవాసం ఉన్నవారికి సాయంత్రం చంద్రోదయం కాగానే రుచిగా... శుచిగా కమ్మని వంటలతో ఉపవాస విరమణ చేయమని చెబుతోంది ఈ వారం వంటిల్లు.


కొబ్బరి పోలీ



కావలసినవి: **మైదా** – మూడు కప్పులు; **పసుపు** – పావు టీస్పూను; **నువ్వుల నూనె** – నాలుగు టేబుల్ స్పూన్లు; **బెల్లం తరుగు** – రెండు కప్పులు; **పచ్చికొబ్బరి తురుము** – నాలుగు కప్పులు; **యాలకుల పొడి** – అరటీస్పూను; **నెయ్యి** – నాలుగు టేబుల్ స్పూన్లు.

తయారీ: పెద్దగిన్నెలో మైదా, పసుపు వేసి కలపాలి. ● దీనిలో కొద్ది కొద్దిగా నీళ్లపోసుకుంటూ ముద్దలా కలపాలి. ● చివరగా నువ్వుల నూనె వేసి కలిపి మూతపెట్టి నలభై నిమిషాలపాటు పక్కన పెట్టుకోవాలి. ● మందపాటి బాణలిలో బెల్లం, అరకప్పు నీళ్లపోసి సన్నని మంట మీద కరగనివ్వాలి. ● ఐదు నిమిషాలకు బెల్లం కరుగుతుంది. బెల్లం నీటిని పలుచని వస్త్రం లేదా సన్నని చిల్లులున్న స్ట్రెయినర్‌తో వడగట్టాలి. ● వడగట్టిన బెల్లం నీటిని మళ్లీ స్టవ్ మీద పెట్టి మరిగించాలి. ఇందులో కొబ్బరి తురుము వేసి అడుగంటకుండా కలుపుతూ దగ్గరయ్యే వరకు ఉడికించాలి. ● మిశ్రమం దగ్గరపడి ఉండలా మారుతున్నప్పుడు యాలకుల పొడి వేసి మరోమారు కలిపి దించేయాలి. ● అరటి ఆకు లేదా బ్లాటింగ్ పేపర్‌కు కొద్దిగా నెయ్యి రాయాలి. కలిపి సిద్ధంగా ఉంచిన మైదాపిండిని చిన్న చిన్న ఉండల్లా చేయాలి. ● ఇప్పుడు ఒక్కో ఉండను పూరీలా వత్తాలి. కొబ్బరి మిశ్రమాన్ని పూరీ మధ్యలో పెట్టి, మిశ్రమం బయటకు రాకుండా చుట్టాలి. ● కొబ్బరి మిశ్రమం బయటకు కనబడకుండా మైదా పిండితో కప్పేయాలి. చేతికి నెయ్యి రాసుకుని వీటిని బొబ్బట్లలా వత్తుకోవాలి. ● ఇలా పిండినంతటనీ బొబ్బట్లలా వత్తుకున్న తర్వాత పెనం వేడి చేసి కొద్దిగా నెయ్యి వేసి మీడియం మంటమీద రెండు వైపులా కాల్చుకుంటే కొబ్బరి పోలీ రెడీ.

తినాయ్(కొర్ర) లడ్డు



కావలసినవి: **కొర్రలు** – కప్పు; **పల్లీలు** – కప్పు; **బెల్లం తరుగు** – కప్పు; **యాలకులు** – మూడు.

తయారీ: కొర్రలను శుభ్రంగా కడిగి అరగంట నానబెట్టాలి. ● అరగంట తరువాత నీటిని వంపేసి ఎండలో ఆరబోయాలి. ● తడిలేకుండా ఎండిన కొర్రలను బాణలిలో వేసి బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు దోరగా వేయించాలి. ● కొర్రలు వేగిన బాణలిలోనే పల్లీలను వేసి వేయించాలి. ● పల్లీలు చక్కగా వేగిన తరువాత పొట్టుతీసేసి పక్కన పెట్టుకోవాలి. ● ఇదే బాణలిలో బెల్లం, రెండు టేబుల్ స్పూన్ల నీళ్లపోసి సన్నని మంట మీద పెట్టాలి. ● బెల్లం కరిగిన తరువాత వడగట్టి పక్కన పెట్టుకోవాలి. ● ఇప్పుడు వేయించి పెట్టుకున్న కొర్రలు, పల్లీలు, యాలకులను మిక్సీజార్‌లో వేసి పొడి చేయాలి. ● కొర్రలు, పల్లీల పొడిని ప్లేటులో వేసుకుని, ఆ పొడిలో బెల్లం నీళ్లు వేస్తూ లడ్డులా చుట్టుకుంటే తినాయ్ లడ్డు రెడీ. ● బెల్లం ఇష్టపడని వారు తేనెతో లడ్డులూ చుట్టుకోవచ్చు. ● ఈ లడ్డు మూడు నాలుగురోజులపాటు తాజాగా ఉంటుంది.

హబీసా దాల్మా



కావలసినవి: **పెసర పప్పు** – కప్పు; **అరటికాయ** – పెద్దది ఒకటి; **చేమదుంపలు** – నాలుగు; **టొమాటో** – ఒకటి; **పచ్చిబొప్పాయి** – చిన్నది ఒకటి; **అల్లం** – అంగుళం ముక్క; **నెయ్యి** – మూడు టేబుల్ స్పూన్లు; **బిర్యానీ ఆకులు** – నాలుగు; **ఎండు మిర్చి** – ఏడు; **జీలకర్ర** – మూడు టేబుల్ స్పూన్లు; **ఆవాలు** – టీస్పూను; **పచ్చికొబ్బరి తురుము** – రెండు టేబుల్ స్పూన్లు; **కొత్తిమీర తరుగు** – రెండు టేబుల్ స్పూన్లు; **ఉప్పు** – రుచికి సరిపడా.

తయారీ: ముందుగా నాలుగు ఎండు మిర్చి, రెండు టేబుల్ స్పూన్ల జీలకర్రను దోరగా వేయించి పొడిచేసి పెట్టుకోవాలి. ● అరటికాయ, చేమ దుంపలు, బొప్పాయి తొక్కతీసి ముక్కలుగా తరగాలి. అల్లం, టొమాటోను కూడా సన్నగా తరిగి పెట్టుకోవాలి. ● పెసరపప్పు కడిగి కుక్కర్‌లో వేయాలి. అందులో మూడు కప్పుల నీళ్లు, అరటి, చేమ, బొప్పాయి, అల్లం ముక్కలు, బిర్యానీ ఆకులు వేయాలి. రుచికి సరిపడా ఉప్పు వేసి మూతపెట్టాలి. ● పెద్ద మంటమీద ఒక విజిల్ రానిచ్చి దించేయాలి. ● ఇప్పుడు స్టవ్ మీద బాణలి పెట్టి నెయ్యి వేయాలి. ● వేడెక్కిన నెయ్యిలో మిగిలిన ఎండు మిర్చి, జీలకర్ర, ఆవాలు వేసి వేయించాలి. ● ఇవి వేగాక కుక్కర్‌లో ఉడికిన పప్పు మిశ్రమాన్ని వేసి కలపాలి. ● ఇప్పుడు కొత్తిమీర తరుగు, పచ్చికొబ్బరి తురుము, మిర్చి, జీలకర్ర పొడి వేసి ఐదు నిమిషాలు మగ్గనిస్తే హబీసా దాల్మా రెడీ. ●వేడివేడి అన్నంతో సర్వ్ చేసుకోవాలి.

స్వీట్‌పొటాటో బిస్కెట్స్



కావలసినవి: **చిలగడ దుంపలు** – పావు కేజీ; **పాలు** – ముప్పావు కప్పు; **మైదా** – ఒకటిన్నర కప్పులు; **కార్న్ స్టార్చ్** – రెండు టేబుల్ స్పూన్లు; **పంచదార** – రెండున్నర టేబుల్ స్పూన్లు; **వంటసోడా** – టేబుల్ స్పూను; **ఉప్పు** – ఒకటింబావు టీస్పూన్లు; **బటర్** – అర కప్పు.

తయారీ: చిలగడ దుంపలను ఉడికించి తొక్క తీసి చిదిమి, అందులో పాలుపోసి కలిపి పక్కన పెట్టుకోవాలి. ● మిక్సీజార్‌లో కార్న్ స్టార్చ్, పంచదార, మైదా, వంట సోడా వేసి రెండు నిమిషాలు గ్రైండ్ చేయాలి. ● ఇప్పుడు బటర్, ఉప్పు కూడా వేసి గ్రైండ్ చేసి గిన్నెలోకి తీసుకోవాలి. ● దీనిలో చిలగడ దుంప చిదుము వేసి పిండి ముద్దలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒక ప్లేటులో పెట్టి ముప్పావు అంగుళం మందంలో ఉండేలాగా, సమంగా ఒకటే మందంలో ఉండేటట్లు సర్దాలి. ● ఇప్పుడు చాకుతో ఇష్టమైన ఆకారంలో ముక్కలుగా కట్ చేయాలి. పిండి చేతులకు అతుక్కుంటూ ఉంటే పొడి పిండి (మైదా) చల్లుకోవాలి. ● ఈ ముక్కలను బేకింగ్ ట్రేలో పెట్టి 360 డిగ్రీల ఉష్ణోగ్రతలో పదిహేను నిమిషాలు బేక్ చేయాలి. ముక్కలు గోల్డెన్ కలర్‌లోకి మారితే స్వీట్ పొటాటో బిస్కెట్స్ రెడీ ● గాలి చొరబడని డబ్బాలో నిల్వచేస్తే మూడు నెలలు పాడవకుండా ఉంటాయి.

● సక్సెస్ స్టోరీ

ఆర్ట్ ఆఫ్ జోష్



సౌరవ్ జోషి

'ఈ పనికి నేను తగను' అనుకునే వాళ్లు కొందరు. 'తగ్గేదే ల్యా' అని ముందుకు వెళ్లే వాళ్లు కొందరు. రెండో వర్గం వారికి తమ దారిలో అవరోధాలు ఎదురు కావచ్చు. అయితే వారిలోని ఉత్సాహ శక్తి ఆ అవరోధాలను అధిగమించేలా చేసి విజేతను చేస్తుంది. సౌరవ్ జోషి ఈ కోవకు చెందిన కుర్రాడు. 24 సంవత్సరాల జోషి ఫోర్బ్స్ 'టాప్ డిజిటల్ స్టార్స్-2023'లో చోటు సంపాదించాడు...

జోషి స్వస్థలం ఉత్తరాఖండ్‌లోని ఆల్మోర. హరియాణాలోని హన్సిలో ఫైన్ ఆర్ట్స్‌లో డిగ్రీ చేశాడు. తండ్రి కార్పెంటర్. తల్లి గృహిణి. ఇంటర్మీడియెట్‌లో 'సౌరవ్ జోషి ఆర్ట్స్' పేరుతో యూట్యూబ్ చానల్ ప్రారంభించాడు. ఈ చానల్‌లో తన స్కెచ్-మేకింగ్ వీడియోలను పోస్ట్ చేసేవాడు.

తొలి రోజుల్లో 'హౌ ఐ డ్రా యంఎస్ ధోనీ' టైటిల్‌తో ఒక వీడియోను అప్‌లోడ్ చేశాడు. మొదట్లో పెద్దగా స్పందన కనిపించలేదు. అయితే లాక్‌డౌన్ టైమ్‌లో ఈ వీడియో పాపులారిటీ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ ఉత్సాహంతో '365 వీడియోస్ ఇన్ 365 డేస్' ఛాలెంజ్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు జోషి. ఈ చాలెంజ్ అతడి జీవితానికి టర్నింగ్ పాయింట్‌గా మారింది. సౌరవ్ జోషిని డిజిటల్ స్టార్‌ను చేసింది. ఏ వీడియో చేసినా లక్షల సంఖ్యలో వ్యూస్ రావడం మొదలైంది. పన్నెండు మిలియన్‌ల సబ్‌స్క్రైబర్‌లతో జోషి చానల్ 'ఫాస్టెస్ట్-గ్రోయింగ్ యూట్యూబ్ చానల్' జాబితాలో చేరింది. ఇక వెనక్కి తిరిగి చూసుకోలేదు జోషి.

జోషి కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండేది. 'సౌరవ్ జోషి ఆర్ట్స్'తో దేశ వ్యాప్తంగా పేరు తెచ్చుకోవడమే కాదు కుటుంబ ఆర్థిక పరిస్థితినీ మెరుగుపరిచాడు జోషి.

'ఇప్పటికీ ఇది నిజమా? కలా? అని అనుకుంటాను. మొదట్లో వీడియోలు అప్‌లోడ్ చేసినప్పుడు ఎవరూ పట్టించుకునేవారు కాదు. చాలా నిరాశగా అనిపించేది. 365 డేస్ ఐడియా నా జీవితాన్నే మార్చేసింది' అంటాడు జోషి. షేడింగ్ టిప్స్ ఫర్ బిగినర్స్, హౌ టూ డ్రా ఏ పర్‌ఫెక్ట్ ఐ, హౌ టూ యూజ్ చార్‌కోల్ పెన్సిల్, డ్రాయింగ్ టూల్స్ ఫర్ బిగినర్స్... ఒకటా రెండా జోషి చానల్‌కు సంబంధించి ఎన్నో వీడియోలు పాపులర్ అయ్యాయి. ఎంతోమందిని ఆర్టిస్ట్‌లను చేశాయి.

'మీరు వయసులో నా కంటే చాలా చిన్నవాళ్లు. నేను అప్పుడెప్పుడో బొమ్మలు వేసేవాడిని. ఆ తరువాత ఉద్యోగ జీవితంలో పడి డ్రాయింగ్ పెన్సిల్‌కు దూరమయ్యాను. మీ వీడియోలు చూసిన తరువాత మళ్లీ పెన్సిల్, పేపర్ పట్టాను. నేను మళ్లీ ఆర్టిస్ట్‌గా మారడానికి మీరే కారణం' .....ఇలాంటి కామెంట్స్‌తో పాటు 'ఇది ఎందుకూ పనికి రాని వీడియో'లాంటి ఘాటైన కామెంట్స్ కూడా ప్రేక్షకుల నుంచి వస్తుంటాయి.

అయితే ప్రశంసలకు అతిగా పొంగిపోవడం, విమర్శలకు కృంగిపోవడం అంటూ జోషి విషయంలో జరగదు.

రెండిటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నాడు. ఆర్ట్‌లోనే కాదు ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్లోనూ దూసుకుపోతున్నాడు సౌరవ్ జోషి.



ఒక్క ఐడియా చాలు

మనం వెళ్లగానే 'సక్సెస్' వచ్చి షేక్‌హ్యాండ్ ఇవ్వాలనుకుంటాం. అది జరగకపోయేసరికి నిరాశ పడతాం. 'ఇది మనకు వర్కవుట్ అయ్యేట్లు లేదు' అని వెనక్కి వెళ్తాం. సక్సెస్ కావడానికి, కాకపోవడానికి అదృష్టం ప్రమేయం ఎంత మాత్రం ఉండదు. మన టాలెంట్ మీద మనకు ఎంత నమ్మకం ఉంది. విజయం కోసం ఎదురుచూడడంలో ఎంత ఓపిక ఉంది అనే దానిపైనే మన విజయం ఆధారపడి ఉంటుంది. అందరిలాగే నేను కూడా మొదట్లో బాగా నిరాశపడిపోయాను. అయితే వెనక్కి మాత్రం పోలేదు. మరో సారి ట్రై చేసి చూద్దాం...అని ఒకటికి రెండు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో ఒక ఐడియాతో నా జీవితమే మారిపోయింది.

- సౌరవ్ జోషి

● అవును... ఇది నిజమే!

ఈ ఊరోళ్లు భూగర్భంలో ఉంటారు!



ఆస్ట్రేలియాలోని కూబర్ పెడీ టౌన్ భూగర్భ నివాసాలకు ప్రసిద్ధి చెందింది. వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్ల ఈ ఓపల్ మైనింగ్ టౌన్‌లో 2,500 మంది భూగర్భ గృహాల్లో నివసిస్తున్నారు. ఈ నివాసాలను 'డగౌట్స్' అంటారు. ఈ చిన్న పట్టణం పర్యాటక ప్రాంతంగా మారింది. ఈ టౌన్ అందాలు పైర్ ఇన్ ఇది స్టోన్, గ్రౌండ్ జీరో, ది బ్లడ్ ఆఫ్ హీరోస్, స్టార్స్ ఆన్ మార్స్...మొదలైన హాలివుడ్ సినిమాల్లో కనిపిస్తాయి.

● టెక్.. టాక్

మోటోరోలా మోటో జీ54



డిస్‌ప్లే: 6.50 అంగుళాలు ఓఎస్: ఆండ్రాయిడ్ 13
రిజల్యూషన్: 1080×2400 పిక్సెల్స్ బ్యాటరీ: 6000 ఎంఏహెచ్
మెమొరీ: 128జీబి 8జీబి ర్యామ్/256జీబి 8జీబి ర్యామ్/ 256 జీబి 12జీబి ర్యామ్

ల్యాప్‌టాప్ మానిటర్ స్క్రీన్‌లైట్ బార్



బ్రాండ్: టెక్‌జీర్
కలర్: బ్లాక్
డైమెన్షన్స్: 8.5డీ×33 డబ్ల్యూ×3. 3 హెచ్ సెంటీమీటర్స్
స్పెషల్ ఫీచర్: స్మార్ట్ టచ్ సెన్సర్
● అడ్జస్టబుల్ ● యాంటీగ్లేర్

వన్‌ప్లస్ ఏఐ మ్యూజిక్ స్టూడియో



టెక్ దిగ్గజం వన్‌ప్లస్ 'వన్‌ప్లస్ ఏఐ మ్యూజిక్ స్టూడియో'ను లాంచ్ చేసింది. ఈ ఏఐ టూల్‌తో యూజర్‌లు తమ సొంత మ్యూజిక్‌ను క్రియేట్ చేసుకోవచ్చు. ఇమెయిల్ అడ్రస్‌ను ఉపయోగించి యూజర్‌లు సైనప్ కావచ్చు. ఇందులో హిప్-హప్, ర్యాప్... మొదలైన జానర్స్ ఉంటాయి. ఈ ఏఐ టూల్‌తో తమదైన స్టైల్‌తో కంపోజర్‌లుగా మారవచ్చునని చెబుతుంది వన్‌ప్లస్. యూజర్‌లు తమ కంపోజిషన్‌లను సోషల్ మీడియాలో షేర్ చేసుకోవచ్చు.

మ్యూజిక్ వీడియో క్రియేట్ చేయడానికి...

● క్రియేట్ మ్యూజిక్-క్లిక్ చేసి మీకు కావాల్సిన జానర్‌ను ఎంచుకోవాలి ● లిరిక్స్ క్రియేట్ చేయడానికి ....ప్రొసీడ్ ప్రొవైడ్-క్లిక్ చేయాలి ● 2-3 నిమిషాల్లో లిరిక్స్ అందుబాటులోకి వస్తాయి.
● ఇప్పుడు మ్యూజిక్‌తో కూడిన వీడియోను క్రియేట్ చేయవచ్చు
● క్రియేట్ చేసిన వీడియోను డౌన్‌లోడ్ చేసుకొని సోషల్ మీడియాలో షేర్ చేయవచ్చు.

యూట్యూబ్ న్యూ జెన్ ఏఐ టూల్



టెక్స్ట్, ప్రాంప్ట్స్ హమ్మింగ్‌తో మ్యూజిక్ ట్రాక్స్ క్రియేట్ చేసే సరికొత్త జెన్ ఏఐ టూల్‌ను యూట్యూబ్ పరీక్షిస్తోంది. ఈ టూల్ ద్వారా మన ఆలోచనలు, ఐడియాలను మ్యూజిక్‌లోకి తీసుకెళ్లవచ్చు. చార్లీ పుత్, డెమీ లోవటో, జాన్ లెజెండ్‌లాంటి తొమ్మిది మంది ఆర్టిస్ట్‌లు ఈ ప్రాజెక్ట్‌లో భాగం అవుతున్నారు. 'ఆర్టిస్ట్‌లు, సాంగ్ రైటర్‌లు, ప్రొడ్యూసర్‌ల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌తో యూజర్‌లకు నచ్చే ఏఐ టూల్‌కు రూపకల్పన చేసే ప్రయత్నంలో ఉన్నాం' అంటుంది కంపెనీ.

యువర్స్

English Idioms

ఎల్బో గ్రీజ్

ఒక పనికి సంబంధించి ఎక్కువ కష్టపడాలి, మరింత శ్రద్ధ పెట్టాలి...అని చెప్పే సందర్భంలో వాడే మాట...ఎల్బో గ్రీజ్.

ఉదా: నథింగ్ వుడ్ షిఫ్ట్ ఇట్ హౌవెవర్ మచ్ ఎల్బో గ్రీజ్ వుయ్ యూజ్డ్

ఏ బ్యాడ్ హెయిర్ డే

'ఇవ్వాళ నా గ్రహచారం బాగలేదు. ఏది చేసినా కలిసి రావడం లేదు, అన్నీ నష్టాలే, ఇబ్బందులే'...అనుకునే సందర్భాలు ఉంటాయి. ఇలాంటి సమయంలో ఉపయోగించే మాట ఏ బ్యాడ్ హెయిర్ డే.

ఉదా: యెస్టర్‌డే, మై మామ్ వాజ్ హ్యావింగ్ ఏ బ్యాడ్ హెయిర్ డే. సో ఐ డిసైడెడ్ టు షో హర్ మై రిపోర్ట్ కార్డ్ దిస్ ఈవెనింగ్.

● మ్యూజిక్ వరల్డ్

స్వర సందడి

చిన్న వయసులోనే తల్లి నుంచి సంగీతం నేర్చుకుంది షల్మాలీ ఖోల్గాడే. ఆమె తల్లి ఉమా ఖోల్గాడే శాస్త్రీయ గాయని. ప్రసిద్ధ రంగస్థల కళాకారిణి. యూఎస్‌లో వోకల్ మ్యూజిక్ కోర్సు చేసిన షల్మాలీ బాలీవుడ్ సినిమా 'ఇష్క్‌జాదే'లో పరేషాన్ పాటతో బాగా పాపులర్ అయింది.



షల్మాలీ ఖోల్గాడే

బెస్ట్ ఫిమేల్ ప్లేబ్యాక్ సింగర్‌గా ఫిల్మ్‌ఫేర్ అవార్డ్ అందుకుంది.

'గతంలో పోల్చితే చాలామంది గాయకులు తమ స్వరాలకు తామే పాట రాసుకుంటున్నారు. గొంతు ఇస్తున్నారు. ఆ పాటల్లో ఒక్క పాట హిట్ అయినా అవకాశాలు మన అడ్రస్ వెదుక్కుంటూ వస్తాయి. కోవిడ్‌కు ముందు కోవిడ్ తరువాత సంగీతాన్ని గురించి చెప్పుకోవాలంటే కోవిడ్ విరామంలో చాలామంది తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకున్నారు. ఆడియో ఓటీటీకి ఆదరణ పెరగడం శుభపరిణామం. మ్యూజిక్ అంటే ఫిల్మ్ మ్యూజికే కాదు అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఇండిపెండెంట్ మ్యూజిక్‌కు కూడా మంచి ఆదరణ ఉంది' అంటుంది షల్మాలీ ఖోల్గాడే.

సినిమా

మెగా 156 షురూ



● చిరంజీవి

చిరంజీవి హీరోగా 'బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తున్న 'మెగా 156'(వర్కింగ్ టైటిల్) సినిమా రెగ్యులర్ షూటింగ్ షురూ అయింది. యువీ క్రియేషన్స్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మారేడుమిల్లిలో మొదలైంది. ముందుగా చిరంజీవి పాల్గొనని సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట మేకర్స్. అతి త్వరలోనే ఈ సెట్స్‌లో చిరంజీవి పాల్గొంటారని సమాచారం. ఫాంటసీ అడ్వెంచరస్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'విశ్వంభర' టైటిల్ అనుకుంటున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాకు సంగీతం: ఎమ్‌ఎమ్ కీరవాణి, కెమెరా: ఛోటా కె.నాయుడు.

తప్పు చేస్తే ఎవరు ప్రశ్నిస్తారు?



● నాగచైతన్య

''నూట ముప్పై ఎనిమిది కోట్ల జనాన్ని కాపాడుతున్న ఈ జ్యుడీషియల్ సిస్టమ్, పొలిటీషియన్స్ అండ్ పోలీస్... తప్పు చేస్తే వీళ్లను ఎవరు ప్రశ్నిస్తారు? అది మేము.. జర్నలిస్ట్స్'' అనే డైలాగ్‌తో మొదలవుతుంది 'ధూత' వెబ్‌సిరీస్ ట్రైలర్. నాగచైతన్య నటించిన ఈ తొలి వెబ్‌సిరీస్‌కు విక్రమ్ కె.కుమార్ దర్శకత్వం వహించారు. ఇందులో జర్నలిస్ట్ సాగర్ పాత్రలో నటించారు నాగచైతన్య. పోలీసాఫీసర్ క్రాంతిగా నటి పార్వతి, జర్నలిస్ట్ అమృతగా ప్రాచీ దేశాయ్, మరో కీలక పాత్రలో ప్రియాభవానీ శంకర్ నటించారు. శరత్ మరార్ నిర్మించిన ఈ వెబ్‌సిరీస్ డిసెంబరు 1 నుంచి అమెజాన్‌లో స్ట్రీమింగ్ కానుంది. గురువారం (నవంబరు 23) నాగచైతన్య బర్త్ డే సందర్భంగా 'ధూత' ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ''భిన్న కోణాలున్న సాగర్‌లాంటి పాత్రలో నటించడం సవాల్‌గా అనిపించింది'' అన్నారు నాగచైతన్య. ''ధూత' అంటే 'ది మెసెంజర్'. సాగర్‌కి తెలిసిన, ప్రేమించిన అందర్నీ అతని గతం వెంటాడుతుంటుంది. ఎలా అనేది 'ధూత'లో చూడండి'' అన్నారు విక్రమ్ కె.కుమార్.

ఎన్నాళ్లకెన్నాళ్లకు!



● కమల్ హాసన్, రజినీకాంత్

భారతీయ చిత్ర పరిశ్రమలో తమదైన క్రేజ్, ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు హీరోలు రజినీకాంత్, కమల్ హాసన్. కెరీర్ ప్రారంభంలో వీరిద్దరూ కలిసి నటించి అభిమానులను అలరించిన సంగతి తెలిసిందే. దాదాపు 21 సంవత్సరాల తర్వాత వీరిద్దరూ ఒకే స్టూడియోలో కలిసిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే రజినీ-కమల్ కలిసి ఒకే సినిమాలో నటించడం లేదు. కానీ, వారి వారి చిత్రాల షూటింగ్స్ ఒకే స్టూడియోలో జరుగుతుండటంతో ఇలా కలిశారు. శంకర్ దర్శకత్వంలో కమల్‌హాసన్ హీరోగా నటిస్తున్న 'ఇండియన్ 2' మూవీ చిత్రీకరణ చెన్నైలోని ప్రసాద్ స్టూడియో ఎరీనాలో జరుగుతోంది. ఈ స్టూడియో ఆవరణలోనే రజినీకాంత్ హీరోగా జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్న 'తలైవర్ 170' షూటింగ్ జరుగుతోంది. 'తలైవర్ 170' షూటింగ్ స్పాట్‌కి వెళ్లి రజినీకాంత్‌కి సర్‌ప్రైజ్ ఇచ్చారు కమల్‌హాసన్. 21 సంవత్సరాల తర్వాత ఒకే స్టూడియోలో వీరిద్దరి మూవీస్ షూటింగ్స్ జరుపుకోవటం, అక్కడ వీరు కలుసుకోవడంతో గత స్మృతులను నెమరువేసుకున్నారు. 2002లో రజినీకాంత్ 'బాబా', కమల్‌హాసన్ 'పంచ తంత్రం' చిత్రాల షూటింగ్స్ ఒకే చోట జరిగినప్పుడు వారిద్దరూ కలుసుకున్నారు.

యుద్ధవీరుడు.. పరమ భక్తుడు



● 'కన్నప్ప'లో మంచు విష్ణు

మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'కన్నప్ప'. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మోహన్‌బాబు, మోహన్‌లాల్, శరత్ కుమార్, శివ రాజ్‌కుమార్, ప్రభాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ 80 శాతం చిత్రీకరణ న్యూజిలాండ్‌లోనే జరగనుంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ అక్కడే జరుగుతోంది. గురువారం (నవంబరు 23) మంచు విష్ణు బర్త్ డే. ఈ సందర్భంగా ఈ సినిమాలోని విష్ణు ప్రీ లుక్ తరహా పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. 'ది బ్రేవెస్ట్ వారియర్.. ది అల్టిమేట్ డివోటీ' (గొప్ప యుద్ధవీరుడు.. పరమ భక్తుడు) అనే క్యాప్షన్ పోస్టర్‌పై ఉంది. ''మహాశివుడి ప్రియ భక్తుడైన కన్నప్పను తెరపైకి తీసుకొచ్చేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం'' అని మంచు విష్ణు పేర్కొన్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు కెమెరా: షెల్డన్ చౌ.

నాకు డ్యాన్స్ చేయాలనిపించింది

- చిరంజీవి



● చిరంజీవి, రోషన్

''బబుల్‌గమ్' సినిమాలోని 'ఇజ్జత్..'పాట చాలా హుషారుగా అనిపించింది. శ్రీచరణ్ పాకాల చక్కని సంగీతం అందించారు. 'ఇజ్జత్..' అనే ర్యాప్ సాంగ్‌లో రోషన్‌తో కలసి డ్యాన్స్ చేయాలనిపించింది. ప్రతి క్లబ్, పబ్, యూత్ వేడుకల్లో ఈ పాట మార్మోగుతుంది'' అని హీరో చిరంజీవి అన్నారు. రోషన్ కనకాల, మానస చౌదరి జంటగా రవికాంత్ పేరేపు దర్శకత్వం వహించిన చిత్రం 'బబుల్‌గమ్'. మహేశ్వరి మూవీస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మించిన ఈ సినిమా డిసెంబర్ 29న రిలీజ్ కానుంది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'ఇజ్జత్..' పాటను చిరంజీవి రిలీజ్ చేసి, సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ పాటకి ఎం.ఎస్. హరి సాహిత్యం అందించగా, రోషన్ కనకాల, ఎం.ఎస్. హరి పాడారు.

క్లైమాక్స్ కొత్తగా ఉంటుంది

- శ్రీకాంత్ ఎన్.రెడ్డి

వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఆదికేశవ'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రం నేడు విడుదలవుతోంది. శ్రీకాంత్ ఎన్. రెడ్డి మాట్లాడుతూ-''హైదరాబాద్‌కి చెందిన ఓ కుర్రాడు అనంతపురం సమీపంలోని కళ్యాణదుర్గం బ్రహ్మసముద్రం అనే గ్రామంలో జరుగుతున్న దారుణాలను ఎలా అడ్డుకున్నాడు? అన్నదే ఈ సినిమా కథాంశం. మూవీ ప్రారంభమైన 10 నిమిషాలకే వైష్ణవ్‌తేజ్ పాత్రతో ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు. సినిమాలోని చివరి 45నిమిషాల సన్నివేశాలు మరింత ఆసక్తికరంగా, క్లైమాక్స్ కొత్తగా ఉంటుంది. బడ్జెట్, పారితోషికం.. ఇలాంటి అంశాలను పట్టించుకోకుండా నా దృష్టంతా సినిమాపై కేంద్రీకృతమయ్యేలా చేసిన నాగవంశీగారికి థ్యాంక్స్. జీవీ ప్రకాష్ కుమార్ మంచి సంగీతం ఇచ్చారు'' అన్నారు.





● తరుణ్ భాస్కర్, చైతన్యారావు

వినోదాల పారిజాతం

సునీల్, చైతన్యా రావు, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో సంతోష్ కంభంపాటి దర్శకత్వం వహించిన చిత్రం 'పారిజాత పర్వం'. మహీధర్ రెడ్డి, దేవేష్ నిర్మించిన ఈ సినిమా కానెప్ట్ టీజర్‌ను దర్శకుడు-నటుడు తరుణ్ భాస్కర్ విడుదల చేసి, ''టీజర్ ఆసక్తిగా ఉంది.. సినిమా విజయం సాధించాలి. చైతన్యా రావు, హర్ష ప్రయాణం స్ఫూర్తిగా ఉంటుంది'' అన్నారు. ''క్రైమ్ కామెడీ చిత్రమిది. సూపర్‌హిట్ అవుతుందన్న నమ్మకం ఉంది'' అన్నారు చైతన్యా రావు. ''కిడ్నాప్ అనేది నేరం. కానీ, మా మూవీలో అది ఓ కళ. ఎలా అనేది మూవీలో చూడాలి'' అన్నారు సంతోష్ కంభంపాటి. ఈ కార్యక్రమంలో మాళవిక సతీశన్, పాటల రచయిత రామజోగయ్య శాస్త్రి మాట్లాడారు. ఈ సినిమాకు సహ నిర్మాత: అనంత సాయి.

రాజకీయాలతో సంబంధం లేదు

- తేజా మార్ని



''ప్రస్తుత రాజకీయాలకు, 'కోట బొమ్మాళి పీఎస్' సినిమా కథకు ఎటువంటి సంబంధం లేదు. కాకపోతే ఈ మూవీలో ఎన్నికల గురించి, ఓటు విలువ గురించి చర్చించాం. వ్యవస్థ, మనం ఎలా అవినీతిమయమై ఉన్నాం అనేది ఈ చిత్రంలో చెబుతున్నాం. ఈ మూవీకి ఏ పొలిటికల్ ఎజెండా లేదు'' అని డైరెక్టర్ తేజా మార్ని అన్నారు. రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ జంటగా శ్రీకాంత్, వరలక్ష్మీ శరత్ కుమార్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం 'కోటబొమ్మాళి పీఎస్'. 'బన్నీ' వాస్, విద్యా కొప్పినీడి నిర్మించిన ఈ సినిమా నేడు రిలీజవుతోంది. ఈ సందర్భంగా తేజా మార్ని మాట్లాడుతూ-''వ్యవస్థలో ఉన్న వాళ్లు అదే వ్యవస్థకు బలైతే ఎలా ఉంటుంది? అనే కథని జనాలకు చెప్పాలనిపించింది. కోటబొమ్మాళి అనే ఊరిలో ఉప ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో ఏం జరిగింది? అది ముగ్గురు పోలీస్ అధికారుల జీవితాలను ఎలా మార్చింది? అనేది ఈ చిత్ర కథ. మలయాళ హిట్ 'నాయట్టు' కి ఇది తెలుగు రీమేక్ అయినా తెలుగుకి తగ్గట్టు మార్పులు చేశాం. శ్రీకాంత్, వరలక్ష్మిగార్ల పాత్రలు పోటాపోటీగా ఉంటాయి. రాహుల్, శివాని చక్కగా నటించారు. నిర్మాతలు వాసు, విద్యగార్లు ఎక్కడా రాజీపడలేదు. 'లింగిడి లింగిడి..' పాట వల్లే మా సినిమా గురించి అందరికీ తెలిసింది'' అన్నారు.

రెండుగంటలు నవ్వుతూనే ఉంటారు

- సంజయ్ శేరి



''అమాయకులైన తండ్రీ కొడుకుల బంధం నేపథ్యంలో జరిగే కథే 'సౌండ్ పార్టీ'. ఈ పాత్రలకి శివన్నారాయణ, సన్నీ కరెక్ట్‌గా సరిపోయారు. నా నిజ జీవితంలోని అనుభవాల నుంచి వినోదాత్మకంగా ఈ చిత్ర కథను రాశాను. ఈ సినిమాతో రెండు గంటలపాటు ప్రేక్షకులు నవ్వుతూనే ఉంటారు'' అని డైరెక్టర్ సంజయ్ శేరి అన్నారు. వీజే సన్నీ, హృతికా శ్రీనివాస్ జంటగా శివన్నారాయణ కీలక పాత్రలో నటించిన చిత్రం 'సౌండ్ పార్టీ'. జయ శంకర్ సమర్పణలో ఫుల్ మూన్ మీడియాపై రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మించిన ఈ సినిమా నేడు రిలీజవుతోంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు సంజయ్ శేరి మాట్లాడుతూ-''మాది కామారెడ్డి. పూరి జగన్నాథ్‌గారిని స్ఫూర్తిగా తీసుకొని డైరెక్టర్ కావాలనుకున్నా. దర్శకులు మారుతి, సంపత్ నందిగార్ల వద్ద రచనా విభాగంలో పనిచేశా. జయశంకర్ ద్వారా నిర్మాతలకు 'సౌండ్ పార్టీ' కథ వినిపించాను.. వారికి నచ్చడంతో వెంటనే ఈ ప్రాజెక్ట్ ఆరంభించాం. శివ కార్తికేయన్‌గారితో ఓ సినిమా చేయాలని ఉంది'' అన్నారు.

సాక్షి బిజినెస్
శుక్రవారం
24-11-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
5	10
66,018	19,802

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (రాత్రి రెండు రాత్రి 11.30 గంటలకు)

నాస్‌డాక్	14,266	△	66
డోజోన్స్	35,273	▽	185
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,484	△	14
డాక్స్	15,995	△	37
షాంఘై	3,062	△	18
నికాయ్	33,452	△	98

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై


బంగారం (99.9 స్వచ్ఛత)		
61,394	▽	222
బంగారం (99.5 స్వచ్ఛత)		
61,148	▽	221
వెండి (కిలో)		
73,065	▽	400

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఒకటి	82.53	84.20
£	బ్రిటన్ పౌండ్	ఒకటి	102.55	105.90
€	యూరో	ఒకటి	89.35	92.43
¥	జపాన్ ఎన్ (100)	ఒకటి	62.71	64.78
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఒకటి	53.43	55.78
S$	సింగపూర్ డాలర్	ఒకటి	61.81	63.86
SAR	సౌదీ రియాల్	ఖాయపడింది	21.27	22.89
UAE D	యూఏఈ దిర్హామ్	ఖాయపడింది	21.79	23.59
¥	చైనా యువాన్	ఖాయపడింది	10.55	12.62

ఏటా 10 శాతం చొప్పున జీవితాంతం

- డిసెంబర్‌లో ఎల్‌ఐసీ కొత్త ప్లాన్
- మూడు–నాలుగు కొత్త పాలసీలకు ప్రణాళికలు



న్యూఢిల్లీ: జీవిత బీమా రంగ దిగ్గజం ఎల్‌ఐసీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూడు నుంచి నాలుగు వరకు నూతన పాలసీలను ఆవిష్కరించనుంది. నూతన వ్యాపార ప్రీమియంలో రెండంకెల వృద్ధిని సాధించాలనే లక్ష్యంతో ఉంది. ''గతేడాదితో పోలిస్తే రెండంకెల వృద్ధిని సాధిస్తాం. ఎందుకంటే ఇండివిడ్యువల్ రిటైల్ వ్యాపారం పుంజుకుంటున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఆకర్షణీయమైన కొత్త పాలసీలను ఆవిష్కరించనున్నాం''అని ఎల్‌ఐసీ చైర్మన్ సిద్ధార్థ మహంతి తెలిపారు. డిసెంబర్ మొదటి వారంలో ఎల్‌ఐసీ ఒక ఉత్పత్తిని తీసుకువస్తుందని వెల్లడించారు. దీనితో మార్కెట్లో మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. డిసెంబర్‌లో తెచ్చే నూతన పాలసీ గురించి వివరిస్తూ.. పాలసీ మెచ్యూరిటీ తర్వాత (గడువు ముగిసిన అనంతరం) జీవితాంతం ఏటా సమ్ అష్యూర్డ్‌లో (బీమా కవరేజీలో) 10 శాతం చొప్పున లభిస్తుందని తెలిపారు. ఇది మార్కెట్లో సంచలనాన్ని సృష్టిస్తుందన్నారు. 20–25 ఏళ్ల తర్వాత ఎంత చొప్పున వస్తుంది, ఎంత ప్రీమియం చెల్లించాలన్నది తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపిస్తారని పేర్కొన్నారు. ఈ ప్లాన్‌పై రుణ సదుపాయం, ముందస్తు ఉపసంహరణకూ అవకాశం ఉంటుందన్నారు. హామీతో కూడిన రాబడులు ఇచ్చే పాలసీలకు పాలసీదారులు, వాటాదారులు ఆసక్తి చూపిస్తున్నారని చెబుతూ.. తమ కంపెనీ వాటాదారుల్లో చాలా మంది పాలసీదారులుగా ఉన్నట్టు మహంతి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో (ఏప్రిల్–సెప్టెంబర్) నూతన వ్యాపార ప్రీమియం (ఇండివిడ్యువల్) 2.65 శాతమే వృద్ధి చెంది రూ.25,184 కోట్లకు చేరుకోవడం గమనార్హం.

అమెజాన్‌తో వాణిజ్య శాఖ ఒప్పందం

చిన్న సంస్థలకు ఎగుమతులపై శిక్షణ



న్యూఢిల్లీ: దేశీయంగా 20 జిల్లాల్లోని చిన్న, మధ్య తరహా సంస్థలకు (ఎంఎస్‌ఎంఈ) శిక్షణ కల్పించే దిశగా ఈ–కామర్స్ దిగ్గజం అమెజాన్‌తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. దీని ప్రకారం ఈ–కామర్స్ మాధ్యమం ద్వారా ఎగుమతులను ప్రోత్సహించే దిశగా ఇమేజింగ్, డిజిటల్ క్యాటలాగ్‌లను రూపొందించడం, పన్నుల సంబంధమైన అంశాలను తెలుసుకోవడం మొదలైన వాటికి ఈ శిక్షణ ఉపయోగపడగలదని పేర్కొంది. ఎగుమతుల హబ్‌లుగా గుర్తించిన జిల్లాల్లో అమెజాన్, డీజీఎఫ్‌టీ కలిసి శిక్షణ, వర్క్‌షాప్‌లను నిర్వహిస్తాయి. ఇతర జిల్లాల్లోనూ ఇదే తరహా కార్యక్రమాల కోసం ఫ్లిప్‌కార్ట్, ఈబే, రివెక్సా, షిప్‌రాకెట్, షాప్‌క్లూస్ వంటి వివిధ ఈ–కామర్స్ సంస్థలతో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) చర్చలు జరుపుతున్నట్లు వాణిజ్య శాఖ ఒక ప్రకటనలో వివరించింది. ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా దేశీ సంస్థలు అంతర్జాతీయంగా మరిన్ని ఎగుమతి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ ఒప్పందాలు ఉపయోగపడతాయి. 2030 నాటికి ఈ–కామర్స్ ద్వారా 350 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులను ఎగుమతి చేయాలని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకోవాలని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్‌ఐ) ఇటీవల ఒక నివేదికలో పేర్కొంది. ప్రస్తుతం ఇవి 2 బిలియన్ డాలర్లుగా మాత్రమే ఉన్నాయి. ఎగుమతులను సరళతరం చేయడం, 2025 నాటికి ఈ–కామర్స్ ఎగుమతులను 20 బిలియన్ డాలర్లకు చేర్చడంపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు అమెజాన్ ఇండియా డైరెక్టర్ భూపేన్ వాకంకర్ తెలిపారు.

ఇరెడా ఐపీవో సక్సెస్



చివరి రోజుకల్లా 39 రెట్లు అధిక బిడ్స్

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ మినీరత్న సంస్థ ఇండియన్ రెనెవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ(ఐఆర్‌ఈడీఏ–ఇరెడా) పబ్లిక్ ఇష్యూ విజయవంతమైంది. చివరి రోజు గురువారానికల్లా 39 రెట్లు అధిక స్పందన నమోదైంది. కంపెనీ 47 కోట్లకుపైగా షేర్లను ఆఫర్ చేయగా.. 1,827 కోట్లకుపైగా షేర్ల కోసం దరఖాస్తులు దాఖలయ్యాయి. సంస్థాగతేతర ఇన్వెస్టర్ల నుంచి 24 రెట్లు, రిటైలర్ల నుంచి దాదాపు 8 రెట్లు అధికంగా బిడ్స్ లభించాయి. అర్హతగల కొనుగోలుదారుల(క్విబ్) విభాగంలో అయితే దాదాపు 105 రెట్లు అధికంగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. రూ. 30–32 ధరల శ్రేణిలో చేపట్టిన ఇష్యూలో భాగంగా సోమవారం(20న) యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ. 643 కోట్లు సమీకరించిన సంగతి తెలిసిందే.

ఈక్విటీ వివరాలిలా

ఐపీవోలో భాగంగా 40.31 కోట్ల ఈక్విటీ షేర్లను ఇరెడా తాజాగా జారీ చేయనుంది. అంతేకాకుండా కంపెనీ ప్రమోటర్ కేంద్ర ప్రభుత్వం 26.88 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచింది. ఈక్విటీ జారీతో రూ. 1,290 కోట్లు, ప్రభుత్వ వాటాకు రూ. 860 కోట్ల చొప్పున లభించనున్నాయి. వెరసి ఇష్యూ ద్వారా కంపెనీ మొత్తం రూ. 2,150 కోట్లు సమకూర్చుకోనుంది. గతేడాది మే నెలలో బీమా రంగ దిగ్గజం ఎల్‌ఐసీ లిస్టింగ్ తదుపరి మళ్లీ ప్రభుత్వ రంగ సంస్థ పబ్లిక్ ఇష్యూకి రావడం విశేషం! కాగా.. ఈక్విటీ జారీ నిధులను కంపెనీ భవిష్యత్ పెట్టుబడి అవసరాలరీత్యా మూలధన పటిష్టతకు వినియోగించనుంది.

ప్యూర్ ఈవీ నుంచి ఎకోడ్రిఫ్ట్ బైక్

ధర రూ. 1,29,999



హైదరాబాద్: ఎలక్ట్రిక్ వాహనాల సంస్థ ప్యూర్ ఈవీ తమ కొత్త మోటార్ సైకిల్ వేరియంట్ ఎకోడ్రిఫ్ట్ 350ని ఆవిష్కరించింది. దీన్ని ఒక్కసారి చార్జి చేస్తే 171 కి.మీ. వరకు ప్రయాణించగలదు. ప్రతి రోజూ ఎక్కువ దూరాలు ప్రయాణించే వినియోగదారులకు ఇది ఎంతో అనువుగా ఉంటుందని సంస్థ తెలిపింది. దీనితో నెలవారీగా రూ. 7,000 పైచిలుకు ఆదా కాగలదని వివరించింది. దీని ధర రూ. 1,29,999గా ఉంటుందని ప్యూర్ సహ వ్యవస్థాపకుడు రోహిత్ వదేరా తెలిపారు. సులభతరమైన ఈఎంఐ సదుపాయం రూ. 4,000 నుంచి ఉంటుందని పేర్కొన్నారు. 110 సీసీ సెగ్మెంట్‌లో హీరో స్ప్లెండర్, హోండా షైన్, బజాజ్ ప్లాటినా వంటి మోటార్‌సైకిల్స్‌తో దీటుగా పోటీపడగలిగేలా దీన్ని తీర్చిదిద్దినట్లు వివరించారు. ఇందులో రివర్స్ మోడ్, హిల్ స్టార్ట్ అసిస్ట్, డౌన్ హిల్ అసిస్ట్ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. 75 కి.మీ. గరిష్ఠ వేగంతో ప్రయాణించగలదు.

ఫేమ్ ఉల్లంఘనలపై విచారణ

నెల రోజుల్లో నివేదిక; తర్వాత చర్యలు



న్యూఢిల్లీ: ఫేమ్–2 స్కీము నిబంధనల ఉల్లంఘనలో అధికారులపరంగా తప్పిదాలు జరిగాయన్న ఆరోపణలపైనా కేంద్రం దృష్టి పెట్టింది. వాటితో పాటు వేలిడేషన్, టెస్టింగ్ ఏజెన్సీలైన ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఆర్‌ఏఐ), ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ (ఐసీఏటీ) అధికారుల పాత్రపైనా కేంద్ర భారీ పరిశ్రమల శాఖ విచారణ ప్రారంభించింది. దీనికి సంబంధించి నెల రోజుల వ్యవధిలో నివేదిక రావచ్చని శాఖ కార్యదర్శి కమ్రాన్ రిజ్వి తెలిపారు. ఆ తర్వాత ఉల్లంఘనలకు బాధ్యులైన వారితో పాటు సిస్టమ్స్‌ను కూడా సరిదిద్దే చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. స్థానికంగా తయారీని, విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు.. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థలకు సబ్సిడీలు ఇచ్చేలా కేంద్రం రూ. 10,000 కోట్లతో ఫేమ్–2 స్కీమును ప్రవేశపెట్టింది. అయితే, నిబంధనలకు విరుద్ధంగా పలు కంపెనీలు పెద్ద స్థాయిలో దిగుమతి చేసుకుంటున్నాయని, ఏడు సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ప్రోత్సాహకాలు పొందాయని ఆరోపణలొచ్చాయి.

ఆచితూచి రుణాలివ్వండి..!

- ఎన్‌బీఎఫ్‌సీలకు కేంద్ర ఆర్థిక మంత్రి సూచన
- అత్యుత్సాహం ప్రదర్శించొద్దని హితవు



డేటా సురక్షితం

అకౌంట్ అగ్రిగేటర్లతో (ఏఏ) పంచుకునే కస్టమర్ల డేటా దేశంలో పూర్తి సురక్షితంగా ఉంటుందని మంత్రి సీతారామన్ హామీనిచ్చారు. డేటా భద్రత విషయంలో వ్యక్తమవుతున్న ఆందోళనను తొలగించే ప్రయత్నం చేశారు. ''అకౌంట్ అగ్రిగేటర్లు డేటా బ్యాంక్ కలిగి ఉంటారనే అభిప్రాయాలు ఉండేవి. నిజానికి వారు డేటా కలిగి ఉండరు. వారి ద్వారా డేటా బదిలీ అవుతుంది. ఏఏ ద్వారా బ్యాంక్ కానీ, కస్టమర్ కానీ డేటా కలిగి ఉండరు. కేవలం రుణాల మంజూరీకే దీన్ని వినియోగించుకుంటారు''అని మంత్రి చెప్పారు.

న్యూఢిల్లీ: ఆర్‌బీఐ సూచించిన విధంగా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లు రుణ వితరణలో అప్రమత్తంగా వ్యవహరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. ఎర్రటి గీతను (హద్దులను/పరిమితులను) గౌరవించాలని, అత్యుత్సాహంతో దూకుడుగా వ్యవహరించరాదని కోరారు. వ్యక్తిగత రుణాలు, క్రెడిట్‌కార్డ్ రుణ విభాగంలో (అన్‌సెక్యూర్డ్) బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు గడిచిన కొన్నేళ్లలో భారీ వృద్ధిని చూపిస్తుండడం తెలిసిందే. ఫలితంగా ఈ విభాగంలో ఎన్‌పీఏలు క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో రిస్క్ నియంత్రణకు గాను ఆర్‌బీఐ ఇటీవలే నిబంధనలు కఠినతరం చేయడం తెలిసే ఉంటుంది. వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డ్‌ల రుణాలకు గాను రిస్క్ వెయిటేజీని 0.25 శాతం మేర పెంచింది. దీనివల్ల బ్యాంకుల వరకే రూ.84,000 కోట్లను అదనంగా పక్కన పెట్టాల్సి రావచ్చని అంచనా. 'డేట్ విత్ టెక్' కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి సీతారామన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. ''ఉత్సాహం మంచిదే. కానీ, కొన్ని సందర్భాల్లో ఇదీ మరీ ఎక్కువైతే జీర్ణించుకోవడం కష్టం. దీంతో జాగ్రత్తగా ఉండాలని, దూకుడుగా వ్యవహరించడం ద్వారా తర్వాత రిస్క్‌లు చవిచూడొద్దన్న ఉద్దేశంతోనే ఆర్‌బీఐ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలను అప్రమత్తం చేసింది'' అని మంత్రి సీతారామన్ వివరించారు.

ఆరంభ లాభాలు ఆవిరి..



ముంబై: ట్రేడింగ్‌లో తీవ్ర ఒడిదుడుకులకు లోనైన స్టాక్ సూచీలు గురువారం చివరికి స్వల్ప నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ 5 పాయింట్లు నష్టపోయి 66,018 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 10 పాయింట్లు పతనమై 19,802 వద్ద నిలిచింది. ఫార్మా, ఐటీ, కన్జూమర్ డ్యూరబుల్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఉదయం సానుకూలంగా మొదలైన సూచీలు ఆరంభ లాభాలను నిలుపుకోవడంలో విఫలమయ్యాయి. ట్రేడింగ్ ఆద్యంతం పరిమిత శ్రేణిలో తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యాయి. ఇంధన, రియల్టీ, టెలికం, మెటల్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడంతో బీఎస్‌ఈ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు అరశాతం చొప్పున రాణించాయి. అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. ''నిఫ్టీ 19,800 స్థాయిని దాటి ముందుకెళ్లేందుకు ప్రోత్సాహానిచ్చే కీలక పరిణామాలేవీ లేకపోవడంతో పరిమిత శ్రేణి ట్రేడింగ్ రెండోరోజూ కొనసాగింది. క్రూడాయిల్ ధరలు, బాండ్లపై రాబడులు దిగిరావడం వంటి అంశాలు దేశీయ మార్కె ట్ పతనాన్ని అడ్డుకుంటున్నాయి'' అని జియోజిత్ ఫైనాన్సియల్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

సాక్షి స్పోర్ట్స్



క్వార్టర్ ఫైనల్లో రష్మిక

మహిళల ప్రపంచ టెన్నిస్ టూర్ టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక సింగిల్స్‌లో క్వార్టర్ ఫైనల్లోకి... డబుల్స్‌లో సెమీఫైనల్లోకి ప్రవేశించింది. బెంగళూరులో జరుగుతున్న ఈ టోర్నీలో గురువారం జరిగిన సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో 21 ఏళ్ల రష్మిక 4–6, 7–5, 7–5తో నాలుగో సీడ్ వైదేహి (గుజరాత్)ను ఓడించింది. 2 గంటల 53 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక నాలుగు ఏస్‌లు సంధించింది. ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసిన రష్మిక తన సర్వీస్‌ను నాలుగుసార్లు కోల్పోయింది. డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో రష్మిక–వైదేహి (భారత్) జోడీ 6–0, 6–3తో కశిష్ భాటియా–వన్షిత (భారత్) జంటపై నెగ్గింది. హైదరాబాద్‌కే చెందిన యడ్లపల్లి ప్రాంజల పోరాటం ఈ టోర్నీలో ముగిసింది. సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రాంజల 4–6, 3–6తో రుతుజా భోస్లే (భారత్) చేతిలో ఓడిపోయింది.

ప్రణయ్ ముందంజ



షెన్‌జెన్: చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్–750 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో భారత నంబర్‌వన్ హెచ్‌ఎస్ ప్రణయ్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రణయ్ 21–12, 21–18తో మాగ్నస్ జొనాసెన్ (డెన్మార్క్)పై గెలుపొందాడు. మరోవైపు పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి (భారత్) ద్వయం కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో సాత్విక్–చిరాగ్ జోడీ 21–15, 21–16తో అకీరా కొగా–తైచి సైటో (జపాన్) జంటపై గెలిచింది.

రన్నరప్ హారిక



సాక్షి, హైదరాబాద్: జూలియస్ బేర్ అంతర్జాతీయ మహిళల ఆన్‌లైన్ స్పీడ్ చెస్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక రన్నరప్‌గా నిలిచింది. చైనా గ్రాండ్‌మాస్టర్ హు ఇఫాన్‌తో జరిగిన ఫైనల్లో హారిక 11–15 పాయింట్ల తేడాతో ఓడిపోయింది. విజేతగా నిలిచిన హు ఇఫాన్‌కు 15,769 డాలర్లు (రూ. 13 లక్షల 13 వేలు), రన్నరప్ హారికకు 4,230 డాలర్లు (రూ. 3 లక్షల 52 వేలు) ప్రైజ్‌మనీగా లభించాయి.

ఐపీఎల్‌కు స్టోక్స్ దూరం



చెన్నై: ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు సభ్యుడు బెన్ స్టోక్స్ వచ్చే ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) నుంచి వైదొలిగాడు. పనిభారాన్ని తగ్గించుకోవడానికి స్టోక్స్ ఈ నిర్ణయం తీసుకున్నాడు. వచ్చే ఏడాది ఐపీఎల్ కంటే ముందు భారత జట్టుతో ఇంగ్లండ్ ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత జూన్‌లో టి20 వరల్డ్‌కప్ ఉంది. ఈ నేపథ్యంలో పూర్తి ఫిట్‌గా ఉండాలనే ఉద్దేశంతో స్టోక్స్ ఐపీఎల్ నుంచి తప్పుకున్నాడు. స్టోక్స్‌ను చెన్నై ఫ్రాంచైజీ రూ. 16 కోట్ల 25 లక్షలకు తీసుకోగా అతను ఈ ఐపీఎల్ సీజన్‌లో కేవలం రెండు మ్యాచ్‌లు ఆడి మోకాలి గాయంతో మిగతా టోర్నీకి దూరమయ్యాడు.

ఆఖరి బంతికి గట్టెక్కాం

- ఉత్కంఠపోరులో భారత్ విజయం
- కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన సూర్యకుమార్
- రాణించిన ఇషాన్, రింకూ సింగ్
- తొలి టి20 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓటమి
- ఇన్‌గ్లిస్ సెంచరీ వృథా
- 26న రెండో టి20 మ్యాచ్


సూర్య

సాక్షి, విశాఖపట్నం: పరుగుల వరద పారిన మ్యాచ్‌లో చివరికి భారత జట్టుదే పైచేయిగా నిలిచింది. ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. గురువారం ఇక్కడి డాక్టర్ వైఎస్‌ఆర్–ఏసీఏ–వీడీసీఏ స్టేడియంలో జరిగిన తొలి టి20 మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత జట్టు రెండు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా జట్టును ఓడించింది. తొలిసారి జాతీయ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన మ్యాచ్‌లో సూర్యకుమార్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా... మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 208 పరుగులు సాధించింది. జోష్ ఇంగ్లిస్ (50 బంతుల్లో 110; 11 ఫోర్లు, 8 సిక్స్‌లు) అంతర్జాతీయ కెరీర్‌లో తొలి సెంచరీ సాధించగా... ఓపెనర్‌గా వచ్చిన స్టీవ్ స్మిత్ (41 బంతుల్లో 52; 8 ఫోర్లు) అర్ధ సెంచరీ చేశాడు. వీరిద్దరు మూడో వికెట్‌కు 130 పరుగులు జోడించారు. ఇన్‌గ్లిస్ 47 బంతుల్లో సెంచరీ చేశాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా తరఫున టి20ల్లో వేగవంతమైన సెంచరీ చేసిన ప్లేయర్‌గా ఆరోన్ ఫించ్ (47 బంతుల్లో) పేరిట ఉన్న రికార్డును సమం చేశాడు. అనంతరం భారత జట్టు 19.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (42 బంతుల్లో 80; 9 ఫోర్లు, 4 సిక్స్‌లు), ఇషాన్ కిషన్ (39 బంతుల్లో 58; 2 ఫోర్లు, 5 సిక్స్‌లు)– అర్ధ సెంచరీలతో అదరగొట్టగా... రింకూ సింగ్ (14 బంతుల్లో 22 నాటౌట్; 4 ఫోర్లు) ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు. భారత్ విజయానికి ఆఖరి బంతికి ఒక పరుగు అవసరంకాగా... సీన్ అబాట్ వేసిన బంతిని రింకూ సింగ్ సిక్సర్‌గా మలిచి భారత విజయాన్ని ఖరారు చేశాడు. అయితే టీవీ రీప్లేలో అబాట్ వేసిన బంతి నోబాల్ అని తేలడంతో అక్కడే భారత విజయం ఖాయమైంది. దాంతో రింకూ సింగ్ సిక్స్‌ను లెక్కలోకి తీసుకోలేదు. టి20ల్లో భారత జట్టుకిదే అత్యధిక ఛేజింగ్ కావడం విశేషం. సిరీస్‌లోని రెండో టి20 మ్యాచ్ ఈనెల 26న తిరువనంతపురంలో జరుగుతుంది.


జోష్ ఇన్‌గ్లిస్

సూర్య, ఇషాన్ ధనాధన్

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు శుభారంభం లభించలేదు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (8 బంతుల్లో 21; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు)తో సమన్వయలోపం కారణంగా మరో ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ (0) ఒక్క బంతి ఆడకుండానే తొలి ఓవర్లోనే రనౌటయ్యాడు. అనంతరం మూడో ఓవర్లో యశస్వి భారీ షాట్‌కు యత్నించి నిష్క్రమించాడు. ఈ దశలో ఇషాన్, సూర్యకుమార్ జత కలిశారు. వీరిద్దరు ఎక్కడా తగ్గకుండా ఆసీస్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. దాంతో భారత్ స్కోరు 4.5 ఓవర్లలో 50 దాటింది. పవర్‌ప్లే ముగిసేసరికి భారత్ 2 వికెట్లకు 63 పరుగులు సాధించింది. ఆ తర్వాత కూడా ఇషాన్, సూర్య జోరు కొనసాగించడంతో భారత్ 9.1 ఓవర్లలో 100 పరుగులు చేసింది. ఇషాన్ 37 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇన్నింగ్స్ 13వ ఓవర్లో భారీ షాట్‌కు యత్నించి డీప్ ఎక్స్‌ట్రా కవర్‌లో షార్ట్ చేతికి చిక్కడంతో ఇషాన్ ఇన్నింగ్స్ ముగిసింది. తిలక్ వర్మ (10 బంతుల్లో 12; 2 ఫోర్లు) ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. ఈ దశలో సూర్య, రింకూ జతకలిసి ఐదో వికెట్‌కు 40 పరుగులు జోడించడంతో భారత్ 194/4తో విజయానికి చేరువైంది. అయితే ఇదే స్కోరు వద్ద సూర్య అవుటయ్యాడు. అప్పటికి భారత్ విజయానికి చేరువైంది.

చివరి ఓవర్ డ్రామా...

12 బంతుల్లో 14 పరుగులు చేయాల్సిన దశలో 19వ ఓవర్లో భారత్ 7 పరుగులు చేసింది. దాంతో చివరి ఓవర్లో భారత్ గెలుపునకు 6 బంతుల్లో 7 పరుగులు అవసరమయ్యాయి. తొలి బంతికే రింకూ ఫోర్ కొట్టాడు. రెండో బంతికి 'బై' రూపంలో పరుగు వచ్చింది. 4 బంతుల్లో 2 పరుగులు చేయాల్సిన దశలో భారత్ వరుసగా మూడు బంతుల్లో అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ వికెట్లను కోల్పోయింది. రెండో పరుగు పూర్తి చేసే క్రమంలో అర్ష్‌దీప్ అవుటయ్యాడు. దాంతో చివరి బంతికి భారత్ విజయానికి ఒక పరుగు అవసరమైంది. 'సూపర్ ఓవర్' అవసరం పడుతుందా అనే అనుమానం కలిగిన దశలో అబాట్ వేసిన ఆఖరి బంతిని రింకూ సిక్స్‌గా మలచడంతో భారత విజయం ఖరారైంది. అయితే అబాట్ బంతి నోబాల్ అని తేలడంతో రింకూ సిక్స్ షాట్‌ను పరిగణనలోకి తీసుకోలేదు.


ఇషాన్

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: స్టీవ్ స్మిత్ (రనౌట్) 52; మాథ్యూ షార్ట్ (బి) రవి బిష్ణోయ్ 13; జోష్ ఇన్‌గ్లిస్ (సి) యశస్వి జైస్వాల్ (బి) ప్రసిధ్ కృష్ణ 110; స్టొయినిస్ (నాటౌట్) 7; టిమ్ డేవిడ్ (నాటౌట్) 19; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (20 ఓవర్లలో 3 వికెట్లకు) 208. వికెట్ల పతనం: 1–31, 2–161, 3–180. బౌలింగ్:** అర్ష్‌దీప్ సింగ్ 4–0–41–0, ప్రసిధ్ కృష్ణ 4–0–50–1, అక్షర్ పటేల్ 4–0–32–0, రవి బిష్ణోయ్ 4–0–54–1, ముకేశ్ కుమార్ 4–0–29–0.

భారత్ ఇన్నింగ్స్: యశస్వి జైస్వాల్ (సి) స్మిత్ (బి) షార్ట్ 21; రుతురాజ్ గైక్వాడ్ (రనౌట్) 0; ఇషాన్ కిషన్ (సి) షార్ట్ (బి) తన్వీర్ 58; సూర్యకుమార్ యాదవ్ (సి) ఆరన్ హార్డీ (బి) బెహ్రన్‌డార్ఫ్ 80; తిలక్ వర్మ (సి) స్టొయినిస్ (బి) తన్వీర్ సంఘా 12; రింకూ సింగ్ (నాటౌట్) 22; అక్షర్ పటేల్ (సి అండ్ బి) సీన్ అబాట్ 2; రవి బిష్ణోయ్ (రనౌట్) 0; అర్ష్‌దీప్ సింగ్ (రనౌట్) 0; ముకేశ్ కుమార్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 14; **మొత్తం (19.5 ఓవర్లలో 8 వికెట్లకు) 209. వికెట్ల పతనం:** 1–11, 2–22, 3–134, 4–154, 5–194, 6–207, 7–207, 8–208. **బౌలింగ్:** స్టొయినిస్ 3–0–36–0, బెహ్రన్‌డార్ఫ్ 4–1–25–1, షార్ట్ 1–0–13–1, సీన్ అబాట్ 3.5–0–43–1, నాథన్ ఎలిస్ 4–0–44–0, తన్వీర్ సంఘా 4–0–47–2.

సామ్యూల్స్‌పై ఆరేళ్ల నిషేధం



దుబాయ్: అవినీతి నిరోధక నియమావళిని ఉల్లంఘించినందుకు వెస్టిండీస్ మాజీ క్రికెటర్ మార్లోన్ సామ్యూల్స్‌పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఆరేళ్ల నిషేధం విధించింది. 2019లో అబుదాబిలో జరిగిన టి10 లీగ్ సందర్భంగా సామ్యూల్స్ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి లబ్ధి పొందాడని... ఎన్నిసార్లు అతడిని విచారించినా వాటికి సంబంధించిన వివరాలు ఇవ్వకపోవడంతో నిషేధం విధిస్తున్నట్లు ఐసీసీ తెలిపింది. 42 ఏళ్ల సామ్యూల్స్ 2012, 2016లలో టి20 ప్రపంచకప్ సాధించిన వెస్టిండీస్ జట్టులో కీలక సభ్యుడిగా వ్యవహరించాడు. 2008లో మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడటంతో రెండేళ్ల నిషేధానికి గురైన సామ్యూల్స్ వెస్టిండీస్ తరఫున 71 టెస్టులు (3917 పరుగులు; 41 వికెట్లు), 207 వన్డేలు (5606 పరుగులు; 89 వికెట్లు), 67 టి20 మ్యాచ్‌లు (1611 పరుగులు; 22 వికెట్లు) ఆడాడు.

హైదరాబాద్ బోణీ


రాహుల్

జైపూర్: విజయ్ హజారే ట్రోఫీ దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు శుభారంభం చేసింది. మణిపూర్ జట్టుతో జరిగిన గ్రూప్ 'బి' లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన మణిపూర్ సరిగ్గా 50 ఓవర్లలో 208 పరుగులకు ఆలౌటైంది. హైదరాబాద్ బౌలర్లలో రవితేజ (3/71), రక్షణ్ రెడ్డి (2/28), తనయ్ త్యాగరాజన్ (2/24) రాణించారు. అనంతరం హైదరాబాద్ కేవలం 29.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 208 పరుగులు చేసి నెగ్గింది. హైదరాబాద్ కెప్టెన్ గొహ్లత్ రాహుల్ సింగ్ (47 బంతుల్లో 70; 13 ఫోర్లు), చందన్ సహని (32 బంతుల్లో 41; 4 ఫోర్లు, 1 సిక్స్), రవితేజ (11 బంతుల్లో 23 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడారు.

ఆంధ్ర పరాజయం

మరోవైపు చండీగఢ్‌లో ఆంధ్ర జట్టు పరాజయంతో ఈ టోర్నీని ప్రారంభించింది. గ్రూప్ 'డి'లో భాగంగా హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు ఏడు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ముందుగా ఆంధ్ర జట్టు 47.3 ఓవర్లలో 206 పరుగులకు ఆలౌటైంది. నితీశ్ రెడ్డి (59 బంతుల్లో 47; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), మనీశ్ గోలమారు (60 బంతుల్లో 46; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. అనంతరం హిమాచల్ ప్రదేశ్ 43.3 ఓవర్లలో 3 వికెట్లకు 212 పరుగులు చేసి విజయం సాధించింది. అమిత్ (78 నాటౌట్; 11 ఫోర్లు), ఆకాశ్ వశిష్ట్ (53; 2 ఫోర్లు) అర్ధ సెంచరీలు సాధించారు.

క్లుప్తంగా...

28 నుంచి నేవీ డే రిహార్సల్స్

4న నేవీడేకు ఏర్పాట్లు సిద్ధం

సాక్షి, విశాఖపట్నం : పాక్‌పై విజయానికి ప్రతీకగా విశాఖ వేదికగా ఏటా నిర్వహించే భారత నౌకాదళ దినోత్సవ సంరంభం మొదలుకాబోతోంది. తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్మాత్మకంగా డిసెంబర్ 4న ఆర్‌కే బీచ్‌లో భారత నౌకాదళ పరాక్రమాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా విన్యాసాలు నిర్వహిస్తారు. ఈ సంబరాలకు ముందుగా సన్నాహక విన్యాసాలకు రిహార్సల్స్ జరుగుతాయి. ఈ నెల 28న మొదటి, 30న రెండు, డిసెంబర్ 2న మూడో రిహార్సల్స్ జరుగుతుంది. ఈ రిహార్సల్స్‌ని ప్రజలు చూసేందుకు అవకాశం ఉంటుంది. తొలి రెండు రిహార్సల్స్‌లో ప్రాథమిక విన్యాసాలు ప్రదర్శించనున్నారు. చివరిదైన డిసెంబర్ 4న నేవీ డే రోజు చేసే ప్రతి ఆపరేషన్ డిమాన్‌స్ట్రేషన్ చేస్తామని తూర్పు నౌకాదళ ప్రతినిధులు వెల్లడించారు.

బీఎస్సీ అగ్రికల్చర్‌లో ప్రవేశాలకు వెబ్ ఆప్షన్స్

గుంటూరు రూరల్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో డిప్లమో విద్యార్థులకు బీఎస్సీ(హ్యానర్స్) అగ్రికల్చర్‌లో ప్రవేశాలకు ఈ నెల 27, 28 తేదీలలో వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ జరుగుతుందని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన సీట్ల భర్తీకి రెండవ దశ వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ ఆన్‌లైన్ ద్వారా ఉంటుందని పేర్కొన్నారు. అగ్రిసెట్–2023 ర్యాంకుల ద్వారా ఇదివరకే రిజిస్టర్ చేసుకున్న, రిజిస్టర్ చేసుకోని అర్హత పొందిన డిప్లమో విద్యార్థులు వెబ్ ఆప్షన్స్‌ను వినియోగించుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఏఎన్‌జీ ఆర్‌ఏయూ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

ఏఎంఆర్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సాక్షి, అమరావతి: యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్)పై ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఏఎంఆర్ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొంది. దీన్లో భాగంగా దేశంలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్న నాలుగో రాష్ట్రంగా ఏపీ నిలిచిందని వివరించింది. ఏఎంఆర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ఏటా నవంబర్ 18 నుంచి 24 మధ్య ఏఎంఆర్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపింది. ఈ వారోత్సవాల్లో భాగంగా ఆరోగ్య సిబ్బంది నీలం రంగు దుస్తులు ధరించి, ర్యాలీలు నిర్వహించనున్నట్టు వివరించింది. యాంటీ బయాటిక్స్ మితిమీరిన వినియోగం, నిపుణుల సలహా లేకుండా ఇష్టారీతిన వినియోగిస్తే...వ్యాధి కారకాలు రోగనిరోధక శక్తి పెంచుకుని... ఏ మందులకు లొంగకుండా తయారవుతాయని, ఇలా లొంగకుండా తయారు కావడాన్ని ఏఎంఆర్ అంటారని దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ సూచించింది.

నేడు సీజేఐ ముందు చంద్రబాబు బెయిలు రద్దు పిటిషన్ ప్రస్తావన

సాక్షి, న్యూఢిల్లీ : స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో టీడీపీ అధినేత చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిలు రద్దు చేయాలన్న పిటిషన్ త్వరగా విచారించాలని ఏపీ సీఐడీ సుప్రీంకోర్టును కోరనుంది. ఇటీవల దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం సీజేఐ ధర్మాసనం ముందు ప్రస్తావించనుంది. ఈ మేరకు మెన్షనింగ్ జాబితాలో చేర్చాలని గురువారం రిజిస్ట్రీకి సీఐడీ తరఫు న్యాయవాది విజ్ఞప్తి చేశారు.



రైతు ఇంట 'ధాన్యం' సిరులు..

- 2021–22 సీజన్‌లో కోటి 51 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, 237.16 లక్షల టన్నుల దిగుబడులు వచ్చాయి. ఆ తర్వాత 2022–23 సీజన్‌లో వివిధ కారణాల వల్ల కోటి 39 లక్షల ఎకరాల్లోనే పంటలు సాగైనప్పటికీ దిగుబడులు మాత్రం రికార్డు స్థాయిలో 259.28 లక్షల టన్నులు నమోదయ్యాయని ఆ విభాగం వెల్లడించింది.
- వీటిలో ప్రధానంగా 2021–22లో 60.30 లక్షల ఎకరాల్లో వరి సాగవగా, హెక్టార్‌కు సగటున 5,048 కిలోల చొప్పున 121.76 లక్షల టన్నుల ధాన్యం దిగుబడులొచ్చాయి.
- అదే.. 2022–23లో 53.22 లక్షల ఎకరాల్లోనే వరి సాగవగా, హెక్టార్‌కు సగటున 5,932 కిలోల చొప్పున 126.30 లక్షల ధాన్యం దిగుబడులు నమోదయ్యాయి.
- మొత్తం మీద చూస్తే 2021–22లో కోటి 03 లక్షల ఎకరాల్లో ఆహార పంటలు సాగవగా.. దిగుబడులు కోటి 55 లక్షల టన్నులు వచ్చాయి. 2022–23లో 92లక్షల ఎకరాలకుగాను కోటి 68 లక్షల టన్నుల దిగుబడులొచ్చాయి.

దిగుబడులు దుమ్మురేపాయి

2022-23లో రికార్డు స్థాయిలో 259.28 లక్షల టన్నుల దిగుబడి

- ఆహార ధాన్యాలు 168.49 లక్షల టన్నులు.. • ఆయిల్ సీడ్స్ 28.96 లక్షల టన్నులు..
- పత్తి 15.40 లక్షల టన్నులు, మిరప 14.63 లక్షల టన్నులు..
- 2021–22 సీజన్‌లో 237.16 లక్షల టన్నుల దిగుబడులు
- ఆ ఏడాది ఆహార ధాన్యాల దిగుబడులు 154.85 లక్షల టన్నులు..
- ఆయిల్ సీడ్స్ 27.68 లక్షల టన్నులు, పత్తి 12.74 లక్షల టన్నులు, మిరప 4.18 లక్షల టన్నులు
- 2022–23 సీజన్ తుది వ్యవసాయ దిగుబడులను ప్రకటించిన అర్థగణాంక విభాగం

సాక్షి, అమరావతి : రాష్ట్రంలో 2022–23 వ్యవసాయ సీజన్‌కు సంబంధించి దిగుబడులు దుమ్మురేపాయి. గతేడాది కంటే మిన్నగా నమోదయ్యాయి. ఆహార ధాన్యాల దిగుబడులే కాదు.. అపరాలు, నూనె గింజలు, వాణిజ్య పంటల దిగుబడులు కూడా ఈసారి రికార్డు స్థాయిలోనే వచ్చాయి. 2022–23 వ్యవసాయ సీజన్‌కు సంబంధించి తుది దిగుబడి అంచనాల నివేదికను అర్థగణాంక విభాగం (డైరెక్టర్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్) విడుదల చేసింది. దీని ప్రకారం 2022–23 వ్యవసాయ సీజన్‌లో 259.28 లక్షల టన్నుల దిగుబడులు రాగా.. ఇవి 2021–22తో పోలిస్తే 22.10 లక్షల టన్నులు అధికంగా నమోదయ్యాయి.

రికార్డు స్థాయిలో పత్తి, మిరప దిగుబడులు..

ఇక వాణిజ్య పంటల విషయానికొస్తే.. పత్తి 2021–22లో 13.85 లక్షల ఎకరాల్లో సాగయితే 12.74 లక్షల టన్నుల దిగుబడులు వచ్చాయి. అలాగే, 2022–23లో 17.60 లక్షల ఎకరాల్లో పత్తి సాగవగా, 15.40 లక్షల టన్నుల దిగుబడులొచ్చాయి. మరోవైపు.. మిరప 2021–22లో 5.62 లక్షల ఎకరాల్లో సాగవగా, నల్లతామర ప్రభావంతో 4.18 లక్షల టన్నులకు పరిమితమైంది. అదే 2022–23లో 6.47 లక్షల ఎకరాల్లో సాగవగా, నల్లతామర నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా 14.63 లక్షల టన్నుల దిగుబడులొచ్చాయి.


సగటు దిగుబడులు పెరిగాయి..



ఆర్థిక, గణాంకాల శాఖ విడుదల చేసిన నివేదిక ప్రకారం 2021–22 సీజన్‌తో పోలిస్తే సాగు విస్తీర్ణం తగ్గినప్పటికీ 2022–23లో రికార్డు స్థాయిలో దిగుబడులు నమోదయ్యాయి. తెగుళ్ల ప్రభావం తక్కువగా ఉండడంతో దాదాపు ప్రతీ పంటలోనూ హెక్టార్‌కు సగటు దిగుబడులు 2021–22తో పోలిస్తే పెరిగాయి.

– చేవూరు హరికిరణ్, స్పెషల్ కమిషనర్, వ్యవసాయ శాఖ

అపరాలు, నూనె గింజలు కూడా..



- అపరాల పంటలు 2021–22లో 30.67 లక్షల ఎకరాల్లో సాగవగా, 10.55 లక్షల టన్నుల దిగుబడులు వచ్చాయి.
- 2022–23లో 25.80 లక్షల ఎకరాల్లో సాగవగా, 10.87 లక్షల టన్నుల దిగుబడులు నమోదయ్యాయి.
- వీటిలో ప్రధానంగా కందులు 2021–22లో 6.27 లక్షల ఎకరాల్లో సాగయితే.. 68 లక్షల టన్నుల దిగుబడులొచ్చాయి. అలాగే, 2022–23లో 6 లక్షల ఎకరాల్లో సాగవగా, 78 లక్షల టన్నుల దిగుబడులు వచ్చాయి.
- ఇక నూనెగింజల పంటలు 2021–22లో 25.05 లక్షల ఎకరాల్లో సాగవగా, 27.68 లక్షల టన్నులు.. 2022–23లో 20.30 లక్షల ఎకరాల్లో సాగవగా, 28.96 లక్షల టన్నుల దిగుబడులొచ్చాయి.
- వేరుశనగ అయితే 2021–22లో 20.62 లక్షల ఎకరాల్లో సాగవగా, 5.15 లక్షల టన్నుల దిగుబడులు వచ్చాయి. 2022–23లో 14.85 లక్షల ఎకరాల్లోనే సాగవగా, 6 లక్షల టన్నుల దిగుబడులు నమోదయ్యాయి.

ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు

సాక్షి, హైదరాబాద్: ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడు రోజులపాటు మోదీ పర్యటించనున్నారు. ఈ షెడ్యూల్ ప్రకారం... శనివారం మధ్యాహ్నం బెంగళూరు నుంచి కామారెడ్డికి చేరుకొని మధ్యాహ్నం 2:15 గంటలకు అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత సాయంత్రం 4:15 గంటలకు రంగారెడ్డి జిల్లా పరిధిలో మరో బహిరంగ సభకు హాజరవుతారు. రాత్రికి రాజ్‌భవన్‌లో బస చేయనున్నారు. ఆదివారం ఉదయం 11:30 గంటలకు హైదరాబాద్ శివార్లలోని కన్హా శాంతివనాన్ని సందర్శిస్తారు. అక్కడ ఏర్పాటు చేసే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2:15 గంటలకు దుబ్బాకలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3:45 గంటలకు నిర్మల్‌లో పార్టీ ఎన్నికల ప్రచార బహిరంగ సభలో ప్రసంగిస్తారు. రాత్రికి తిరుమలకు చేరుకొని అక్కడి శ్రీరచన రెస్ట్‌హౌస్‌లో బస చేస్తారు. సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీ వేంకటేశ్వర్వస్వామిని దర్శించుకుంటారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 12:45 గంటలకు మహబూబాబాద్ చేరుకొని బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:45 గంటలకు కరీంనగర్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొన్నాక హైదరాబాద్ చేరుకుంటారు. సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రోడ్ షో చేపట్టి రాత్రి ఢిల్లీకి తిరిగివెళ్తారు.

నేటి నుంచి తెలంగాణలో అమిత్ షా పర్యటన

సాక్షి, హైదరాబాద్: బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ రాష్ట్రంలో మరోసారి సుడిగాలి పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయడంలో భాగంగా శుక్ర, శని, ఆదివారాల్లో ఆయన రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆర్మూర్‌లో సకల జనుల విజయ సంకల్ప బహిరంగ సభలో షా ప్రసంగిస్తారు. తర్వాత రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, అంబర్‌పేట నియోజకవర్గాల పరిధిలో ఆయన రోడ్‌షో నిర్వహిస్తారు. 25న కొల్లాపూర్, మునుగోడు, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో నిర్వహించే బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో రోడ్ షోలో పాల్గొంటారు.

శ్రీసిటీలో డైకిన్ ఏసీల తయారీ పరిశ్రమ ప్రారంభం

- దేశంలో మూడోదిగా ఏర్పాటు
- ఆగ్నేయ ఆసియా ఖండంలో అతిపెద్ద ప్లాంట్‌గా విస్తరణ



శ్రీసిటీలో డైకిన్ ఏసీల తయారీ పరిశ్రమను ప్రారంభిస్తున్న ఆ కంపెనీ ప్రతినిధులు

వరదయ్యపాళెం(తిరుపతి జిల్లా): శ్రీసిటీలో ఏర్పాటైన జపనీస్ బహుళజాతి ఎయిర్ కండిషన్ తయారీ కంపెనీ డైకిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (డీఐఎల్) అనుబంధ సంస్థ డైకిన్ ఎయిర్ కండీషనింగ్ లిమిటెడ్ పరిశ్రమను ఆ సంస్థ ప్రతినిధులు గురువారం ప్రారంభించారు. ఈ పరిశ్రమ దేశంలో మూడో యూనిట్‌గా, ఆగ్నేయ ఆసియా ఖండంలో అతిపెద్దదిగా శ్రీసిటీలో ఏర్పాటైంది. జపాన్ కాన్సుల్ జనరల్ మసయూకి టాగా, ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ నివృతిరాయ్, జపాన్‌లోని మాజీ భారత రాయబారి సుజన్ చినోయ్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సమక్షంలో డైకిన్ ఇండియా లిమిటెడ్ సీఈఓ, ప్రెసిడెంట్ మసనోరి తోగావా, డైకిన్ ఇండియా చైర్మన్, ఎండీ కన్వల్‌జిత్ జావా పరిశ్రమ ఉత్పత్తులను ప్రారంభించారు. శ్రీసిటీ డొమెస్టిక్ టారీఫ్ జోన్ (డీటీజెడ్) పరిధిలో 75.5 ఎకరాల స్థలంలో రూ.1000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన ఈ ప్లాంట్‌లో ఏడాదికి 1.5 మిలియన్ ఏసీ యూనిట్లతో పాటు కంప్రెషర్లు, కంట్రోలర్ బోర్డులు, ఇతర విడిభాగాలను ఉత్పత్తి చేస్తారు. ఎయిర్ కండిషనర్ల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అమలు చేసిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ)లో భాగంగా డైకిన్ భారీ పెట్టుబడితో ఈ ప్లాంటు ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా డైకిన్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జావా మాట్లాడుతూ.. శ్రీసిటీ పరిశ్రమలో వాణిజ్య ఉత్పత్తులు ప్రారంభించడం డైకిన్ ప్రయాణంలో ఓ ముఖ్య ఘట్టంగా అభివర్ణించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ.. ఆత్మనిర్భర్ భారత్ మేక్ ఇన్ ఇండియా ఆశయాలకు అనుగుణంగా డైకిన్ సాధించిన విజయాలు, నిబద్ధత అభినందనీయమన్నారు. ప్రధాన ఏసీ బ్రాండ్ల ఉనికితో ప్రస్తుతం దేశానికి కూల్ క్యాపిటల్‌గా శ్రీసిటీ మారుతోందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా మూడు వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. డైకిన్ ఇండస్ట్రీస్ ప్రెసిడెంట్ మసనోరి తోగావా మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 100 ఉత్పత్తి కేంద్రాలు, 170కి పైగా దేశాల్లో ఖాతాదారులు ఉన్నారని తెలిపారు. కేంద్ర, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ బాలమురుగన్, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏజెన్సీ గ్రూప్ సీఈఓ కిరణ్ సలికిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరువు ప్రభావిత రైతులను ఆదుకుంటాం

కరువు, వర్షాభావంపై సమీక్షలో వ్యవసాయ మంత్రి కాకాణి



సాక్షి, అమరావతి: కరువు, వర్షాభావం వల్ల దెబ్బతిన్న ప్రతి రైతునూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి చెప్పారు. సీఎం వైఎస్ జగన్ రైతు పక్షపాతి అని, రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని అన్నారు. ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన పనిలేదని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా పంట నష్ట పరిహారం అందిస్తామన్నారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను దీటుగా ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వర్షాభావం, కరువుపై వ్యవసాయ అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో గురువారం సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు మొదలైనప్పటి నుంచి సీఎం జగన్ ఎప్పటికప్పుడు ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహిస్తూ అధికారులకు తగిన సలహాలు ఇస్తున్నారన్నారు. సీఎం ఆదేశాల మేరకే రైతులకు అండగా నిలిచేందుకు విత్తన సబ్సిడీని 40 శాతానికి పెంచామన్నారు. గతంలో సీజన్ ముగిసిన తర్వాత ఎప్పుడో కరువు మండలాలను ప్రకటించే వారని, కానీ ఇప్పుడు సీజన్ ముగియకుండానే ప్రకటిస్తున్నామని చెప్పారు.

త్వరలోనే ఇన్‌పుట్ సబ్సిడీ

7 జిల్లాల్లోని 80 తీవ్ర, 23 మోస్తరు కరువు మండలాలను గుర్తించామని మంత్రి చెప్పారు. ప్రస్తుత విధివిధానాలకు అనుగుణంగా ఏవైనా కొన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించక పోయినప్పటికీ, రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ఆ ప్రాంతాల్లో రైతులను ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా ఆదుకుంటామని చెప్పారు. ఖరీఫ్ పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సాయం కోసం కేంద్రానికి త్వరలో నివేదిక పంపుతామన్నారు. కరువు తీవ్రత అంచనా వేసేందుకు త్వరలో కేంద్ర బృందం పర్యటిస్తుందని, ఆ తర్వాత ఇన్‌పుట్ సబ్సిడీ, రుణాల రీషెడ్యూలింగ్, ఉపాధి హామీ పనిదినాల పెంపు వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. కరువు మండలాల్లో ఖరీఫ్ పంట నష్టం అంచనా శుక్రవారంతో పూర్తవుతుందని, సోషల్ ఆడిట్ కోసం ఈనెల 29 నుంచి సచివాలయాలు, ఆర్బీకేల్లో పంట నష్టపోయిన విస్తీర్ణం, రైతుల వివరాలను ప్రదర్శిస్తారన్నారు. అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం అనంతరం డిసెంబర్ 1న తుది జాబితాలను సిద్ధ చేయాలని మంత్రి ఆదేశించారు. రబీలో కూడా వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్వల్ప కాలంలో చేతికొచ్చే పంటలపై ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల బృందం ఇచ్చిన సలహాలు, సూచనలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ చేవూరు హరికిరణ్, ఉద్యాన శాఖ కమిషనర్ ఎస్ఎస్ శ్రీధర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతలో భాగస్వాములు అవుదాం

- వచ్చేనెల 25 వరకు క్లీన్ టాయిలెట్ చాలెంజ్
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు

సాక్షి, అమరావతి: పట్టణాల్లో మెరుగైన పారిశుద్ధ్యం లక్ష్యంగా 'స్వచ్ఛ భారత్ సార్వజనిక్ సౌచాలయ్' కార్యక్రమాన్ని చేపట్టామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐదు వారాలపాటు అన్ని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల పరిధిలో 'క్లీన్ టాయిలెట్ చాలెంజ్' నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇందులో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించడంతో పాటు మరుగుదొడ్ల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, బహిరంగ మల విసర్జన చేయకుండా ఈ చాలెంజ్ దోహదపడుతుందన్నారు. పారిశుద్ధ్య సేవల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు 'క్లీన్ టాయిలెట్ చాలెంజ్'లో పట్టణ ప్రజలు పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరింత మెరుగైన పారిశుద్ధ్య సేవల నిమిత్తం వివిధ రంగాల నిపుణులను ఈ చాలెంజ్‌లో భాగస్వాములను చేస్తున్నట్టు చంద్రుడు వెల్లడించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ చాలెంజ్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రామోజీకే తక్షణం చికిత్స కావాలి!

- కొత్త వైద్య కళాశాలల ఏర్పాటును జీర్ణించుకోలేక వక్రరాతలు
- కొత్తగా 53 వేల పోస్టుల భర్తీ, 17 మెడికల్ కాలేజీలు
- విలేజ్ క్లినిక్స్ సురక్ష శిబిరాలతో ప్రజల చెంతకే వైద్యం
- ఆరోగ్యశ్రీలో ప్రొసీజర్ల పెంపు, ఆరోగ్య ఆసరాతో ఆర్థిక సాయం

రామోజీకి పచ్చ పైత్యం మరీ ఎక్కువై పోయింది. నిత్యం ఏదో రకంగా వైఎస్ జగన్ ప్రభుత్వంపై బురద చల్లనిదే నిద్ర పట్టని స్థితికి చేరుకున్నారు. ప్రజలకు అందుబాటులో అత్యుత్తమ వైద్యం అందించేలా చర్యలు తీసుకోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. తమ బాబు పాలనలో కుదేలైన వైద్య ఆరోగ్య రంగం ఇప్పుడు పూర్తిగా రూపురేఖలు మార్చుకోవడాన్ని చూసి కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు. ఎక్కడైనా కొత్త వైద్య కళాశాల ప్రారంభమైతే అదనంగా సేవలు అందుతాయనే కనీస విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా పచ్చి అబద్ధాలతో ప్రజల మెదళ్లలో విషం నింపుతున్నారు. వైద్య సేవలు అందడం లేదని చెబుతున్న రామోజీ ఈ ఆస్పత్రులకు వస్తే.. ఆయన రోగాలన్నింటికీ, ప్రత్యేకించి పచ్చ పైత్యానికి మంచి మందు ఇస్తారు.





సాక్షి, అమరావతి : చంద్రబాబు హయాంలో నిర్వీర్యమైన ప్రభుత్వ వైద్య రంగానికి విప్లవాత్మక సంస్కరణలతో ఈ ప్రభుత్వం ఊపిరి ఊదడం రామోజీరావుకు ఏమాత్రం నచ్చలేదు. ప్రభుత్వాస్పత్రుల ద్వారా జరిగే మంచి నుంచి ప్రజల దృష్టి మరల్చేలా డొల్ల కథనాలు ప్రచురిస్తున్నారు. కొత్తగా వైద్య సేవలు ప్రారంభమైతే సంతోషించాల్సింది పోయి 'ఇవేం బోధనాస్పత్రులు?' అంటూ బుధవారం ఓ కథనంలో అక్కసు వెళ్లగక్కారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన బోధనాస్పత్రుల్లో రోగులకు సేవలు అందడం లేదంటూ ఆరోపణలు చేశారు. వైద్య విద్యను బలోపేతం చేయడం ద్వారా మన విద్యార్థులకు వైద్య విద్యా అవకాశాలు పెంచడంతో పాటు, ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను చేరువ చేయాలని సీఎం వైఎస్ జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా 17 కొత్త వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారు. నంద్యాల, మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి, విజయనగరం వైద్య కళాశాలలు ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించారు. ఇందులో భాగంగా ఐదు చోట్ల జిల్లా ఆస్పత్రులను బోధనాస్పత్రులుగా అభివృద్ధి చేశారు. అయితే ఈ ఆస్పత్రుల్లో రోగులకు సేవలు సక్రమంగా అందడం లేదంటూ రామోజీ పనిగట్టుకుని అసత్యాలు అచ్చేశారు. ఇందులో నిజానిజాలు ఇలా ఉన్నాయి.

ఆరోపణ : విజయనగరం జీజీహెచ్‌లో ఓపీ మధ్యాహ్నం 12.30 వరకు చూస్తున్నారు. ప్రస్తుతం రోజుకు 700 వరకూ ఓపీలు నమోదు అవుతున్నాయి. గతంలో 200 పడకలకు ఉన్న సిబ్బందినే 400 పడకలకు వాడుతున్నారు.

వాస్తవం: ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకూ ఓపీ చూస్తున్నారు. ఉదయం ఓపీలో చూపించుకున్న వారికి ఫాలోఅప్ సేవల కోసం తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఓపీలు చూస్తున్నారు. బోధనాస్పత్రిగా అభివృద్ధి చేసిన అనంతరం అందుకు తగ్గట్టుగా పోస్టులను ప్రభుత్వం కొత్తగా సృష్టించి వాటి భర్తీ చేపట్టింది. ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా బోధనాస్పత్రికి అవసరమైన అన్ని స్పెషాలిటీల్లో వైద్యులు అందుబాటులో ఉంటున్నారు. ఈ ఆస్పత్రిలో రోజుకు వెయ్యి వరకు ఓపీలు నమోదు అవుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబర్ నెలాఖరుకు 2.40 లక్షల ఓపీలు నమోదు అయ్యాయి. అదే జిల్లా ఆస్పత్రిగా ఉన్నప్పుడు 2020–21లో 2.11 లక్షల ఓపీలు నమోదు అయ్యాయి. ఈ లెక్కన పరిశీలిస్తే ఆస్పత్రిలో ఓపీ సేవల్లో వృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది. దీన్ని బట్టి ఈనాడు రాసింది తప్పుడు రాతలని స్పష్టంగా తెలుస్తోంది.

ఆరోపణ : ఏలూరు జీజీహెచ్‌లో 24 వైద్య పోస్టులకుగాను 10 మంది మాత్రమే ఉన్నారు.

వాస్తవం : ఇక్కడ 73 వైద్య పోస్టులు శాంక్షన్‌లో ఉండగా 64 మంది వైద్యులు అందుబాటులో ఉన్నారు. ఏలూరుతో పాటు, మిగిలిన నాలుగు వైద్య కళాశాలలు, బోధనాస్పత్రుల కోసం ప్రభుత్వం 3,530 పోస్టులను కొత్తగా సృష్టించింది. వీటిలో మెజారిటీ శాతం పోస్టులను ప్రారంభంలోనే భర్తీ చేశారు. అనంతరం వివిధ కారణాలతో ఎక్కడైనా పోస్టులు ఖాళీ ఏర్పడితే వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ ప్రక్రియ చేపడుతున్నారు. కొరత అన్న మాటకు ఆస్కారం లేకుండా చర్యలు ఉంటున్నాయి.

ఆరోపణ : రాజమండ్రి జీజీహెచ్‌లో సేవలు అధ్వాన్నం..

వాస్తవం : ఈనాడు ఆరోపించినట్టు ఇక్కడ అలాంటి పరిస్థితి లేనే లేదు. గతంతో పోలిస్తే వైద్య సేవల్లో వృద్ధి ఉంది. 2020–21లో జిల్లా ఆస్పత్రిగా ఉన్నప్పుడు 1.61 లక్షల ఓపీ (అవుట్ పేషెంట్)లు, 24 వేల ఐపీ (ఇన్ పేషెంట్)ల చొప్పున ఇక్కడ నమోదు అయ్యాయి. బోధనాస్పత్రిగా అభివృద్ధి చేశాక ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబర్ నెలాఖరు మధ్య 2 లక్షల ఓపీలు, 18,351 ఐపీలు నమోదయ్యాయి.

ఆరోపణ : మచిలీపట్నంలో సగానికి పైగా తగ్గిన ఓపీలు

వాస్తవం : జిల్లా ఆస్పత్రిగా ఉన్న సమయంతో పోలిస్తే ప్రస్తుతం ఓపీలు తగ్గాయన్నది పచ్చి అబద్ధం. 2020–21లో 1.70 లక్షల ఓపీలు నమోదు అయ్యాయి. అంటే రోజుకు 466 చొప్పున అన్న మాట. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్య లక్షకుపైనే ఓపీలు నమోదు అయ్యాయి. ఈ లెక్కన గతంతో పోలిస్తే ఓపీలు తగ్గినట్లా.. పెరిగినట్లా?

ప్రజారోగ్యానికి పెద్దపీట

- 2019లో అధికారం చేపట్టిన నాటి నుంచి సీఎం జగన్ ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. చంద్రబాబు పాలనలో నిర్వీర్యమైన ప్రభుత్వ వైద్య రంగానికి ఊపిరిలూదారు. ఇందులో భాగంగా నాడు–నేడు కింద రూ.16 వేల కోట్లకు పైగా నిధులతో 17 కొత్త వైద్య కళాశాలలతో పాటు పలు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం.. అప్పటికే ఉన్న ఆస్పత్రుల బలోపేతం చేపట్టారు.
- గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న 1,146కు అదనంగా 88 కొత్త పీహెచ్‌సీలను మంజూరు చేసింది. ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు, ముగ్గురు స్టాఫ్ నర్సులతో పాటు 14 మంది సిబ్బందిని సమకూర్చారు. మరోవైపు పల్లెల్లోనే ప్రజలకు వైద్య సేవలు అందించేలా 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ ఏర్పాటు చేశారు.
- ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి ప్రతి విలేజ్ క్లినిక్ పరిధిలో పీహెచ్‌సీ వైద్యులు నెలలో రెండుసార్లు పర్యటించి వైద్య సేవలు అందిస్తున్నారు. మంచానికే పరిమితం అయిన వారికి ఇళ్ల వద్దే వైద్యం చేస్తున్నారు. ఈ విధానంలో ఇప్పటి వరకు 1.16 కోట్ల మంది స్వగ్రామాల్లోనే వైద్య సేవలు పొందారు.
- దేశంలో ఎక్కడా లేనట్టుగా రాష్ట్రంలో ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీయడం, సమస్యలు గుర్తించడం, వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజలకు వైద్య పరంగా చేయిపట్టి నడిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు 12,419 సురక్ష శిబిరాలు నిర్వహించగా, 60,25,614 మంది రోగులు సేవలు పొందారు. మెరుగైన వైద్యం అవసరం ఉన్న 86,603 మందిని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేసి ఉచితంగా చికిత్స చేయిస్తున్నారు.
- ఆరోగ్యశ్రీలో ప్రొసీజర్‌లను 1,059 నుంచి 3,257కు పెంచారు. అంతేకాకుండా చికిత్స అనంతరం వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కింద విశ్రాంత సమయానికి భృతిని ప్రభుత్వం అందిస్తోంది. ప్రభుత్వాస్పత్రులకు ప్రధాన సమస్య అయిన మానవ వనరుల కొరతకు ఈ ప్రభుత్వం చెక్ పెట్టింది. ఏకంగా 53 వేలకు పైగా పోస్టులను ఇప్పటి వరకు భర్తీ చేసింది. వైద్య శాఖలో నియామకాల కోసం ప్రత్యేకంగా బోర్డ్‌ను ఏర్పాటు చేయడంతోపాటు, ఎప్పటి ఖాళీలను అప్పుడే భర్తీ చేసేలా అత్యవసర అనుమతులు ఇచ్చింది.

Published and printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published from Vishnu Motor Plaza, 2nd Floor, 31-A, Jawaharlal Nehru Road, Ekkattuthangal, Chennai -600 032 and Printed Jagati Publications Limited, Survey No.172, Vegata Village, Jadigenahalli, Hoskote Taluk,Bangaluru Rural Dist, MNS Printers Private Limited, Survey no. 76/1, Noombal Village, Velappanchavadi, Poonamallee High Road, Chennai - 600 077. Impression Printing & Packaging Limited, C-18-19-20, Sector -59, Noida, Uttar Pradesh-201 301, Dangat Media Pvt Ltd.,22 Dighe MIDC, Navi Mumbai, Maharashtra- 400708. Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act)

సాక్షి 24|7
కర్ణాటక
KARNATAKA
శుక్రవారం । 24 । నవంబర్ । 2023



రోదసీ జ్ఞానం

గురువారం బాగల్‌కోటెలోని ముధోల్‌లో అంతరిక్ష విజ్ఞాన ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

న్యూస్‌రీల్

హైకోర్టు జడ్జిగా ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న జస్టిస్ సుమలత

సాక్షి, బెంగళూరు: హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సి.సుమలత ప్రమాణస్వీకారం చేశారు. గురువారం హైకోర్టు హాల్ -1లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రసన్న బి.వరాళే ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. పదేళ్లు న్యాయవాదిగా పని చేసిన సుమలత 2007లో జిల్లా న్యాయమూర్తిగా ఎంపికై వివిధ ప్రాంతాల్లో సేవలందించారు. కర్నూల్, గుంటూరు జిల్లాల్లో, ఆపై హైదరాబాద్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్‌గా ఉన్నారు. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. న్యాయ విద్యలో డాక్టరేట్ పొందారు. 2021, అక్టోబర్ 15న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు శాశ్వత జడ్జిగా పదోన్నతి పొందారు. తెలంగాణ హైకోర్టు నుంచి కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు, కలబురిగి, ధారవాడ విభాగాల న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

లోకాయుక్త వలలో మహిళా ఏఎస్ఐ

మైసూరు: అప్పును చెల్లించకుండా సతాయిస్తున్న వ్యక్తిపై కేసు పెట్టేందుకు లంచం అడిగిన మహిళా ఏఎస్ఐని లోకాయుక్త అరెస్టు చేసింది. జిల్లాలోని హెచ్‌డి కోటె పట్టణంలో ఈ ఘటన జరిగింది. వివరాలు.. కెండగణ్ణనాయక్ అనే వ్యక్తి నాగేంద్రకు రూ. 1.25 లక్షలను అప్పు ఇచ్చాడు, నాగేంద్ర రూ. 25 వేలు మాత్రమే ఇచ్చి మిగతా అప్పు కట్టలేదు. నాయక్ ఎన్నిసార్లు అడిగినా ఫలితం లేకపోవడంతో న్యాయం చేయాలని హెచ్‌డి కోటె పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏఎస్ఐ షకీలావతి నీ డబ్బులు ఇప్పిస్తానని, దానికి రూ. 3 వేలు లంచం ఇవ్వాలని అడిగింది. గురువారం లంచం డబ్బు ఇస్తుండగా లోకాయుక్త సిబ్బంది దాడి చేసి షకీలావతిని అరెస్టు చేశారు.

ఆగని పులి దాడులు

మైసూరు: పులి దాడి చేసి ఎద్దును చంపిన సంఘటన మైసూరు జిల్లా నంజనగూడు తాలూకాలోని జేనుకట్టి గ్రామంలో జరిగింది. 22 రోజుల క్రితం ఇదే స్థలంలో పులి దాడి చేసి ఆవును చంపడంతో పాటు వెంకటేష్ అనే వ్యక్తిని గాయపరిచింది. తరచూ పులి దాడులతో ప్రజలు హైరానా పడుతున్నారు. రైతులు, కూలీలు నిత్యం పొలాలకు వెళ్తూ ఉంటారు. ఎప్పుడు పులి వచ్చి ప్రాణాలు తీస్తుందోనని భయపడుతున్నారు. బండీపుర అరణ్యం దగ్గరే ఉండడంతో అక్కడి నుంచి పులులు వస్తూ ఉన్నట్లు అటవీ సిబ్బంది అనుమానిస్తున్నారు. మృగాల కోసం గాలింపు చేపట్టారు.

బోనులో చిక్కిన చిరుత

మైసూరు: మైసూరు జిల్లాలోని హెచ్‌డి కోటె తాలూకా దేవరాజునగర గ్రామ ప్రజలకు నిద్ర లేకుండా చేసిన చిరుత ఎట్టకేలకు పట్టుబడింది. కొన్నిరోజుల నుంచి చిరుత గ్రామం వద్ద తిరుగుతోంది. దీంతో ప్రజలు రాత్రి వేళ బయటకు రావాలంటే భయపడేవారు. వారంరోజుల పాటు చిరుత కోసం గాలింపు జరిపిన అటవీ సిబ్బంది కొన్నిచోట్ల బోనులు పెట్టారు. ప్రశాంత్ అనే రైతు పొలంలో ఉంచిన బోనులో బుధవారం రాత్రి చిక్కింది.

వివాహిత అనుమానాస్పద మృతి



రాధ పెళ్లి ఫొటో

దొడ్డబళ్లాపురం: ఉరివేసుకున్న స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన తలఘట్టపుర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రామనగరకు చెందిన రాధ (24) మృతురాలు. తలఘట్టపురానికి చెందిన రవి అనే వ్యక్తితో రాధకు రెండేళ్ల క్రితం పెళ్లయింది. ఇంకా సంతానం లేదు. కొత్తలో అన్యోన్యంగా ఉన్న దంపతుల మధ్య తరువాత విభేదాలు వచ్చాయి. బుధవారం రాత్రి ఇంట్లోని ఒక గదిలో రాధ ఫ్యాన్‌కి ఉరివేసుకున్న స్థితిలో శవమై తేలింది. తమ కుమార్తెను రవి కుటుంబ సభ్యులు అధిక కట్నం కోసం వేధించేవారని, వారే హత్య చేసి ఉంటారని రాధ తల్లిదండ్రులు ఆరోపించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.

డీకే దుబాయ్ టూర్‌కి అనుమతి

యశవంతపుర: ఈ నెల 29 నుంచి డిసెంబర్ 3 వరకు దుబాయ్ పర్యటనకు వెళ్లడానికి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు బెంగళూరు ప్రజాప్రతినిధుల కోర్టు అనుమతినిచ్చింది. డీకేపై గతంలో ఐటీ, ఈడీ కేసులు ఉన్నందున పాస్‌పోర్టును సీబీఐ సీజ్ చేసింది. దుబాయ్‌లో జరిగే పరిసర సమ్మేళనంలో పాల్గొనడానికి అనుమతించాలని డీకే తరఫు న్యాయవాది అర్జీ పెట్టుకోగా కోర్టు అనుమతి తెలిపింది.

ఐటీ సిటీ కూల్ కూల్

- రబీ వర్షాలతో వాతావరణం హాయి
- ఎండ, ఉక్కబోత మాయం
- మరో ఐదురోజులు వర్షసూచన



బుధవారం రాత్రి నగరంలో పలు ప్రాంతాల్లో కురిసిన జోరువాన



యశవంతపురలో వర్షంలో జీవన పోరాటం

శివాజీనగర: ఈ ఏడాది సుదీర్ఘకాలం ఎండలు, వేడితో సతమతమైన బెంగళూరు ఈశాన్య రుతుపవనాల ప్రభావం వల్ల సేదదీరింది. బుధవారం నుంచి కురుస్తున్న జల్లు వర్షాలతో పాటు చలి వాతావరణం అలముకోవడంతో నగరవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈశాన్య పవనాల వర్షాలు ఇప్పుడిప్పుడే ఆగిపోయే అవకాశాలు లేవు. శుక్రవారం వరకు విస్తారంగా కురిసే రబీ సీజన్ వర్షం.. ఈ నెల 28 వరకు కొనసాగవచ్చని వాతావరణ శాఖ ప్రకటించింది.

తిరిగివచ్చిన చల్లదనం

బెంగళూరులో గత 24 గంటల్లో అత్యధిక వర్షం కురిసింది, వానధాటికి కొన్నిచోట్ల ట్రాఫిక్ అస్తవ్యస్తమైంది. జోరు వర్షం కారణంతో సిలికాన్ సిటీ మళ్లీ పాత కాలపు చల్లదనం సమకూరిందని నగరవాసులు సోషల్ మీడియాలో సంతోషం వ్యక్తంచేశారు. మరి కొన్ని రోజులు ఇదేమాదిరి కూల్ వాతావరణం ఉండవచ్చు. శుక్రవారం కూడా మేఘావృతమై గాలీవాన సమేతంగా వర్షం కురిసే అవకాశముంది. ఒకటి రెండు చోట్ల సాధారణ వర్షం కురిస్తే, మరి కొన్ని చోట్లలో చెదురుముదురు వర్షం కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. గరిష్ట వాతావరణం 28 లేదా 29 డిగ్రీల సెల్సియస్‌ల మధ్య, కనిష్ట ఉష్ణోగ్రత 18- 19 డిగ్రీల డిగ్రీల మధ్య ఉంటుంది.

ట్రాఫిక్ జామ్‌లు

యథా ప్రకారం వర్షంతో ప్రధాన రోడ్లు, కూడళ్లలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడి జనం అవస్థలు పడ్డారు. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లేవారు తడుస్తూనే సాగారు. కొన్నిచోట్ల తగ్గు ప్రదేశాల్లో ఇళ్లల్లోకి నీరు చొరబడింది. చెట్ల కొమ్మలు నేలరాలాయి. అయితే ఎవరికీ అపాయం కలిగినట్లు వార్తలు రాలేదు. అటకెక్కించిన రెయిన్‌కోట్లు, ఉన్ని దుస్తులను వర్షం చలి నేపథ్యంలో నగరవాసులు మళ్లీ దులిపి బయటకు తీయాల్సి వచ్చింది.

నగరంలో 2.5 సెంటీమీటర్ల వర్షం

బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఐటీ సిటీలో అనేక ప్రాంతాల్లో కలిపి 2.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సింగసంద్ర ఒక్కచోటనే 23.5 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. అరకెర 20 మి.మీ, బొమ్మనహళ్లి 17.5 మి.మీ, కెంగేరి 17మి.మీ, బెళెక్కళ్లి 16 మి.మీ, హొరమావు 15.5 మి.మీ, రాజరాజేశ్వరినగర 13 మి.మీ, హొరమావు 13 మి.మీ, బీటీఎం లేఔట్ 12 మి.మీ, కోణనకుంట 12 మి.మీ, అంజనాపుర 11 మి.మీ చొప్పున వర్షం పడింది.



వానలతో చల్లబడిన వాతావరణం

కాలేజీకి వస్తుండగా యాక్సిడెంట్



ప్రమాదస్థలిలో గాయపడిన విద్యార్థులు



ఆటోను ఢీకొన్న కంటైనర్ ఇదే

- గౌరిబిదనూరు వద్ద ఆటోను ఢీకొన్న కంటైనర్ లారీ
- 10 మంది విద్యార్థులు సహా 13 మందికి గాయాలు
- ఒక అమ్మాయి మృతి

గౌరిబిదనూరు: గౌరిబిదనూరు దగ్గర రోడ్డు ప్రమాదంలో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గురువారం ఉదయం 9:30 సమయంలో ఇంటర్ విద్యార్థులతో వెళ్తున్న ఆటోను నాగప్ప బ్లాక్ సమీపంలో బైపాస్ నుంచి వచ్చిన కంటైనర్ లారీ ఢీకొట్టింది. ఆటోలోని 13 మంది గాయాల పాలయ్యారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా వారిని బెంగళూరు నిమ్హాన్స్ ఆస్పత్రికి తరలించారు. ఇందులో చికిత్స పొందుతూ వనజ (18) అనే విద్యార్థిని మరణించింది.

భీతావహంగా స్థలం

రోజూ మాదిరిగా నగరంలోని కాలేజీకి రావడానికని విదురాశ్వత్థం దగ్గర దొడ్డ కురుగోడు నుంచి 11 మంది విద్యార్థులు ఎక్కారు. 7 మంది ప్రయాణించాల్సిన ఆటోలో డ్రైవర్‌తో కలిపి 13 మంది ఉన్నారు. ఘటనాస్థలి వద్దకు రాగానే రెండు వాహనాలు అదుపు చేయలేక ఢీకొన్నాయి. విద్యార్థులందరూ విసిరేసినట్లు బయట పడిపోయారు. అందరికీ గాయాలు తగిలాయి. క్షతగాత్రుల్లో ఆటో డ్రైవర్ లోకేశ్, విద్యార్థులు వనజ, వెన్నెల, సహన, రోషిణి, త్రివేణి, మేఘన, దీపికా, నళిని, శ్రీనివాస్, పవిత్ర తదితరులు ఉన్నారు. బాధితుల్లో 8 మంది యువతులే ఉన్నారు. వీరందరూ తమ ద్వితీయ పీయూసీ విద్యార్థులని ప్రభుత్వ ఫస్ట్ గ్రేడ్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రమాదం గురించి తెలిసి విద్యార్థులు, అధ్యాపకులు అక్కడికి చేరుకున్నారు. సీఐ సత్యనారాయణ, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. బెంగళూరు ఆస్పత్రిలో వనజ మరణించింది. కుటుంబసభ్యులు, మిత్రుల హాహాకారాలతో ఆస్పత్రులు మారుమోగాయి.



పూర్తిగా నుజ్జయిన ఆటో

సమగ్రంగా కుల గణన నివేదిక

- చూడకుండా ఆరోపణలు వద్దు
- చైర్మన్ కాంతరాజ్



కుల గణనపై ఆరని రగడ

యశవంతపుర: తాను ఇచ్చిన నివేదిక సక్రమంగా ఉందని కుల గణన కమిషన్ అధ్యక్షుడు కాంతరాజు చెప్పారు. ఆయన గురువారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు. వాస్తవంగా, శాస్త్రీయంగా తను ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. నివేదికను చూడకుండానే సరిగా లేదని చెప్పడం ఎంతవరకు న్యాయమన్నారు. కులగణన నివేదిక అంతా డొల్ల అని జేడీఎస్ మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామి ఆరోపించిన నేపథ్యంలో ఆయనీ వ్యాఖ్యలు చేశారు.

55 అంశాలపై సమాచారం

రాష్ట్రంలో 40 రోజుల పాటు ఇంటింటికీ వెళ్లి సమీక్ష నిర్వహించాం. ప్రతి వ్యక్తి జాతి, లింగం, మతం, ఆస్తి, ఇతర వివరాలను సేకరించాం, జాతి లెక్కింపులో ప్రతి ఒక్కరి నుంచి 55 అంశాలు తీసుకున్నాం అని చెప్పారు. నివేదిక ప్రభుత్వ ఆస్తి, పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు. నా నివేదికను చూసిన తరువాతనే ఒక్కలిగ, లింగాయత సమయదాయం స్పందించాలి, నివేదికలో తప్పులు చేసి ఉంటే ఒప్పుకుంటాను అన్నారు. నివేదికలో కార్యదర్శి సంతకం లేదనే ఆరోపణలకు జవాబిస్తూ, చాలా పుస్తకాలు ఉన్నాయి, ఒకదానిపై సంతకం లేకపోతే ప్రశ్నిస్తే ఎలా అన్నారు.

బీజేపీలో అసమ్మతి ఉంది : సీఎం

సాక్షి బళ్లారి, రాయచూరు: రాష్ట్ర బీజేపీలో అసమ్మతి అగ్గి రాజుకుందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య పేర్కొన్నారు. ఆయన గురువారం బాగల్‌కోటెలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీ పక్ష నేత కే.అశోక్, బీజేపీ అధ్యక్షునిగా విజయేంద్రను ఎన్నుకొన్న తర్వాత ఆ పార్టీలో అసమ్మతి రేగిందని, కొందరు నాయకులు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. అరవింద్ లింబావళి, సోమణ్ణ కూడా అసంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరే వారు తమ సిద్ధాంతాలను అంగీకరించి చేరితే స్వాగతిస్తామన్నారు. అనంతరం ఆయన మంత్రి ఎంబీ పాటిల్ కొడుకు పెళ్లికి హాజరయ్యారు.

కులగణనపై వ్యతిరేకత వద్దు

కులగణనపై కొందరు ఎందుకు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని కుమారస్వామి తదితరులపై సీఎం సిద్దు మండిపడ్డారు. రాష్ట్రంలో కులగణన సర్వేపై వ్యతిరేకత ఎందుకు? సర్వే వద్దనడానికి అందులో లోపం ఏముంది? అని, అపోహలకు తావు ఇవ్వరాదని తెలిపారు. ఆ నివేదిక మూల ప్రతులు దొరకడం లేదని బీసీ కమిషన్ అధ్యక్షుడు జయప్రకాష్ చెప్పడంపై పిలిచి చర్చించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

సమైక్యంగా పనిచేస్తాం: యడ్డి



శివాజీనగర: ఎవరూ కూడా పార్టీని విడిచి వెళ్లరని, అందరూ కలసికట్టుగా పనిచేస్తామని బీజేపీ నేత, మాజీ సీఎం యడియూరప్ప అన్నారు. విధానసౌధలో ఆయన బీజేపీ ఎల్పీ నేత అశోక్ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. బొమ్మైతో కలిసి అందరూ కలసి పార్టీని ముందుకు తీసుకెళతాం. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కుల గణనపై ప్రభుత్వం ఏ తీర్మానం చేస్తుందో చూసి స్పందిస్తామన్నారు. మాజీ సీఎం బసవరాజ బొమ్మై మాట్లాడుతూ ఎన్నికలు వస్తుండడంతో రాజకీయ లాభం కోసం సీఎం సిద్ధరామయ్య కుల గణనను ప్రస్తావిస్తున్నారని ఆరోపించారు. గతంలో కుల గణన కమిషన్‌లో సఖ్యత ఉండేది కాదని, ఆ నివేదిక తప్పుల తడక అని అన్నారు.

బెంగళూరు ఆర్మీ కెప్టెన్ వీరమరణం



- జమ్ముకశ్మీర్‌లో సంఘటన
- శోకసంద్రంలో కుటుంబం



అమరవీరుడు.. ఎంవీ ప్రాంజల్ (ఫైల్)

యశవంతపుర: జమ్ము కశ్మీర్‌లో రాజౌరి జిల్లాలో జరిగిన ఉగ్రవాదుల కాల్పుల్లో బెంగళూరు జిగణికి చెందిన ఆర్మీ కెప్టెన్ ఎంవీ ప్రాంజల్ (29) అమరులయ్యారు. గులాబ్‌గడ్ అనేచోట అడవిలో ఉగ్రవాదులు మకాం వేశారని తెలిసి వారిని ఏరివేయడానికి సైనికులు ఆపరేషన్ ప్రారంభించారు. ఈ సమయంలో బుధవారం ఎదురుకాల్పుల్లో 66వ ఆర్ఆర్ బెటాలియన్‌కు చెందిన ఎంవీ ప్రాంజల్ నేలకొరిగారు. జిగణి నందనవనంలో నివాసం ఉండే తల్లిదండ్రులు వెంకటేశ్, అనురాధలకు కశ్మీర్ నుంచి ఆర్మీ అధికారులు సమాచారం ఇవ్వడంతో శోకసంద్రంలోమునిగిపోయారు. వీరిని ఓదార్చడం బంధువులకు కూడా సాధ్యం కాలేదు. ఆరు నెలల క్రితం ప్రాంజల్ సెలవుపెట్టి వచ్చారు. వారం రోజుల పాటు కుటుంబంతో గడిపి తిరిగి డ్యూటీకి వెళ్లారు.

కుటుంబ నేపథ్యం

ప్రాంజల్ తండ్రి వెంకటేశ్ మంగళూరు రిఫైనరీస్‌లో ఉన్నతాధికారిగా పనిచేసి రిటైరయ్యారు. వీరి స్వస్థలం మైసూరు కాగా, ఉద్యోగరీత్యా మంగళూరు దగ్గర నివాసం ఉండేవారు. గతంలో మంగళూరు నుంచి వెంకటేశ్‌ను బెంగళూరుకు బదిలీ చేయటంతో జిగణి సమీపంలో ఉంటున్నారు. ఏకైక కుమారుడు ప్రాంజల్ ఎల్‌కేజీ నుంచి 10 వరకు మంగళూరులోనే చదివారు. తరువాత బెంగళూరులో ఉన్నత విద్యను అభ్యసించారు. ఎన్‌డీఏకు ఎంపికై కోర్సు పూర్తిచేసి సుమారు నాలుగేళ్ల నుంచి ఆర్మీలో కెప్టెన్‌గా పనిచేస్తున్నారు. ప్రాంజల్‌కి భార్య అదితి ఉన్నారు. ఆమె చెన్నై ఐఐటీలో పీహెచ్‌డీ చేస్తున్నట్లు తెలిసింది.

నాన్నా ఫోన్ చేస్తా అన్నారు

కొన్ని గంటల ముందే.. ఒక ఆపరేషన్‌లో ఉన్నాము, అయిపోగానే కాల్ చేస్తాను అని చెప్పాడు, అంతలోనే మరణవార్త వచ్చింది అని తండ్రి విలపించారు. మృతదేహం వచ్చాక ఆనేకల్ సమీపంలో అంత్యక్రియలు జరుపుతామని తండ్రి తెలిపారు. ఆయన మృతికి పలువురు రాజకీయ నేతలు సంతాపం తెలిపారు.

స్పెషల్ సెల్‌లో ఉడుపి కిల్లర్

- 8 నెలల నుంచి హతురాలితో పరిచయం : ఎస్పీ



నిందితుడు చౌగలే, అఫ్నాన్ (ఫైల్)

యశవంతపుర: ఉడుపిలోని నెజారులో ఈ నెల 12న తల్లీ, ఇద్దరు కూతుళ్లు, కొడుకును హత్య చేసిన కేసులో నిందితుడు ప్రవీణ్ చౌగలేను ఉడుపి జిల్లా జైల్లో ప్రత్యేక సెల్‌లో ఉంచారు. విచారణలో అతని నుంచి పోలీసులు అనేక విషయాలను సేకరించారు. జిల్లా ఎస్పీ అరుణ్ గురువారం మీడియాతో మాట్లాడారు. అఫ్నాన్‌తో చౌగలే ఒకే సంస్థలో పని చేయటం వల్ల 8 నెలల నుంచి పరిచయం ఉంది. ఆమెకు అనేకసార్లు ఆర్థిక సాయం చేశాడు. ఆమె నెల రోజుల నుంచి మాట్లాడటం మానేసింది. దీంతో పగబట్టి ఆమెను హత్య చేయాలని ప్లాన్ వేసుకున్నాడు.

ఇలా వచ్చి.. అలా వెళ్లాడు

హత్య జరిగిన రోజు తన కారును టోల్‌గేట్ వద్ద పెట్టి వేరే వాహనాలలో ఉడుపిలోని అఫ్నాన్ ఇంటికి వెళ్లాడు. నలుగురినీ హత్య చేసి వేర్వేరు వాహనాల ద్వారా మంగళూరులో ఇంటికి చేరుకున్నాడు. చాకును ఇంటిలోని వంటగదిలో పడేసి భార్యను తీసుకుని బెళగావిలోని కుడచిలో బంధువుల ఇంటికి వెళ్లాడు. అతని చేతికి గాయమైన విషయాన్ని భార్య అడగ్గా ఏదో అబద్ధం చెప్పి అనుమానం రాకుండా చూశాడు. కుడచిలో వారికి ఆశ్రయం ఇచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఉడుపిలో సీసీ కెమెరాల సంఖ్యను పెంచుతామని చెప్పారు. ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించాలని బాధిత కుటుంబం కోరిందన్నారు. జైల్లో నిందితున్ని ప్రత్యేక సెల్‌లో భద్రత మధ్య ఉంచినట్లు తెలిపారు.

భగ్గుమన్న కావేరి నిరసన



గురువారం మండ్యలో బెంగళూరు రహదారిపై నిరసనకారుల ఆగ్రహం

- నీటి విడుదల నెల పొడిగింపు

మండ్య: తమిళనాడుకు మరో నెల రోజుల పాటు కావేరి నీటిని వదలాలని కావేరి నీటి నియంత్రణ సమితి తాజా ఆదేశాలను జారీ చేయగా, దానిని వ్యతిరేకిస్తూ కావేరి పోరాట సమితి సభ్యులు నిరసన తెలిపారు. మండ్యలోని సర్ ఎం.వి విగ్రహం వద్ద దీక్షాస్థలి వద్ద ధర్నా జరిపి, ఆపై బెంగళూరు - మైసూరు జాతీయ రహదారిలో ధర్నా చేసి వాహనాలను అడ్డుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డిసెంబర్ 23వ తేదీ వరకు కావేరి నీటిని తమిళనాడుకు వదలాలని ఆదేశించడం సరికాదన్నారు. రోడ్డు పైన పొర్లుదండాలను పెడుతూ ఆక్రోశం వ్యక్తం చేశారు.

క్లుప్తంగా

ఘనంగా ఇనుప గొలుసు తెంపే ప్రక్రియ



ఇనుప గొలుసును తెంపుతున్న స్వామీజీ

రాయచూరు రూరల్ : నగరంలో గుడ్డద మల్లయ్య 14వ ఏడాది ఇనుప గొలుసు తెంపే కార్యక్రమం చేపట్టారు. గురువారం నగరంలోని మైలార నగరలో మల్లికార్జున తాత(హొన్న య్య), దేవరగుండ్ల గొర్తి నిజలింగ స్వామీజీల ఆధ్వర్యంలో వందలాది మంది భక్తుల సమక్షం లో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు.

బీరలింగేశ్వర దేవస్థానంలో విగ్రహాల ప్రాణప్రతిష్ట



ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ప్రముఖ భక్తుడు

కంప్లి: హరపనహళ్లి తాలూకా ఉచ్చంగిదుర్గ గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరలింగేశ్వర దేవస్థానంలో విగ్రహాలకు ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరిగాయి. పూజలు నిర్వహించిన రాజగురు కట్టిమనె రేవణ సిద్ధస్వామి మాట్లా డుతూ అందరి ఆచార విచారాలు వేరే కావచ్చు అయితే మనిషిలో ఆత్మాశ ఉండరాదన్నారు. అత్మాశ దుఃఖానికి మూలం అన్నారు. అధిక సం ఖ్యలో భక్తులు ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పచ్చదనంతో పర్యావరణ రక్షణ



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీఈఓ సుఖదేవ్

రాయచూరు రూరల్: జిల్లాలో పచ్చదనానికి ప్రాధాన్యతనిచ్చి పర్యావరణాన్ని కాపా డాలని దేవదుర్గ తాలూకా బీఈఓ సుఖదేవ్ అన్నారు. గురువారం విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జ్ఞాన విజ్ఞాన సమితి, సీఆ ర్‌పీసీ, విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పర్యావరణ దినోత్సవంలో మొక్కలు నాటి మాట్లాడారు. భవిష్యత్తులో ఉష్ణతాపం నుంచి రక్షణకు ప్రతి ఒక్కరూ ఇం టి ముందు చెట్లు పెంచి పర్యావరణాన్ని సం రక్షించాలన్నారు. అధికారులు శివరాజ్, బం దేవలి, హఫీజుల్లా, రమేష్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వంతెనను పునర్నిర్మించాలి



మాట్లాడుతున్న జ్ఞానేష్‌కుమార్ పాలమారి

కంప్లి: కంప్లి–అళవండి నడుమ కూలిపోయిన వంతెన తిరిగి నిర్మించాలని అళవండికి చెం దిన జ్ఞానేష్‌కుమార్ పాలమారి ఒత్తిడి చేశారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ కంప్లి– అళవండి నడుమ దూరం కేవలం వంద మీటర్లు మాత్రమే ఉం దన్నారు. వంతెన లేని కారణంగా ప్రజలు సుమారు 4 కిలోమీటర్లు చుట్టు తిరిగి వెళ్లక తప్పడం లేదన్నారు. వంతెన లేనందున కం ప్లికి రాకపోకలు సాగించే విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెం టనే ప్రజాప్రతినిధులు స్పందించి నూతన వంతెన నిర్మించేందుకు కృషి చేయాలని గ్రామస్తుల తరఫున కోరుతున్నానన్నారు.

భూ బాధితులకు పరిహారం ఇవ్వండి



వినతిపత్రం సమర్పిస్తున్న కార్యకర్తలు

రాయచూరు రూరల్: రాయచూరు విశ్వ విద్యాలయం కోసం యరగేర వద్ద భూములు కోల్పోయిన భూ బాధితులకు పరిహారం అందించాలని జేడీఎస్ డిమాం డ్ చేసింది. గురువారం విశ్వవిద్యాలయం వద్ద చేపట్టిన ఆందోళనలో అధ్యక్షుడు నిజాముద్దీన్ మాట్లాడారు. విశ్వవిద్యా లయం నిర్మాణానికి 250 ఎకరాల భూము లను కోల్పోయిన 20 మంది రైతులకు ఇం తవరకు నష్ట పరిహారం అందించలేద న్నారు. ఇంటికొక ఉద్యోగం హామీని కూడా పక్కన పెట్టారని ఆరోపించారు. సత్వరం భూములు కోల్పోయిన భూ బాధితులకు పరిహారం, కుటుంబానికో ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ హరీష్ రామస్వామికి వినతి పత్రం సమర్పించారు.

చెరువులను కమ్మేస్తున్న పిచ్చిమొక్కలు

- వాటితో నీటి నిల్వకు ముప్పు
- సవాలుగా మారిన తొలగింపు



కోలారమ్మ చెరువులో పెరిగిన పిచ్చి మొక్కలు

కోలారు: జిల్లాలో 120కి పైగా చెరువులకు కేసీ వ్యాలీ నీరు అందుతున్నా చాలా చెరువులు పిచ్చి మొక్కలతో నిండిపోయి వాటి ఉనికికి సవాలు విసురుతున్నాయి. నగర సమీపంలోని కోలా రమ్మ చెరువులో పిచ్చి మొక్కలు పెరిగి నీరు కని పించని పరిస్థితి నెలకొంది. కొంతమంది పర్యా వరణవేత్తలు తామే స్వచ్ఛందంగా పిచ్చి మొక్క లను తొలగించి చెరువులను శుభ్రం చేయాలని యోచిస్తున్నట్లు జిల్లా యంత్రాంగం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. ఎంపీ ఎస్.మునిస్వామి కొద్ది రోజులు జేసీబీ, టిప్పర్లతో పిచ్చి మొక్కలను తొలగించే ప్రయత్నం చేశారు. అయితే తొలగించి నంత వేగంగానే తిరిగి చెరువులో పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి. వాటిని సంపూర్ణంగా నిర్మూ లించడం సవాలుగా మారింది. కోలారమ్మ చెరు వులో ఇంకా యథేచ్ఛగా పిచ్చి మొక్కలు పెరుగు తూనే ఉన్నాయి. చెరువుల్లో పెరిగిన ఈ పిచ్చి మొక్కలు చెరువులోని నీటిని పీల్చుకుని నీరు త్వరగా ఖాళీ అయ్యేలా చేస్తున్నాయనేది పర్యా వరణవేత్తలు వాదిస్తున్నారు. చెరువుల్లో నీరు నిలవాలంటే ఈ పిచ్చి మొక్కలను వెంటనే తొల గించి అవి తిరిగి మొలవకుండా శాశ్వత పరి ష్కారం కనుగొనాలని జిల్లా వాసులు కోరుతు న్నారు. కేసీ వ్యాలీ నీరు ఒక చెరువు నుంచి మరో చెరువుకు ప్రవహిస్తుండడం వల్ల ఈ పిచ్చి మొక్కలు కూడా ఆ నీటితో కలిసి ఇతర చెరువు లకు వేగంగా వ్యాపిస్తున్నాయి.

దృష్టి సారించని అధికారులు

జెడ్పీ కార్యాలయానికి ఎదురుగానే ఉన్నా కోడిక ణ్ణూరు చెరువులో పిచ్చి మొక్కలు పెరిగినా అధికా రులు ఇదే చెరువు గట్టుపై నుంచి వాహనాల్లో నిత్యం సంచరిస్తున్నా వాటిపై దృష్టి సారించకపో వడం శోచనీయం. పిచ్చి మొక్కలతో చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం తగ్గితే చెరువులకు కేసీ వ్యాలీ, ఎత్తినహొళె, మేకెదాటు వంటి పథకాల ద్వారా నీటిని అందిస్తే ప్రయోజనం ఏముంటుందని పర్యావరణవేత్తలు ప్రశ్నిస్తున్నారు. చెరువుల్లో పెరి గిన పిచ్చి మొక్కల వల్ల మత్స్యకారులకు చేపలు పట్టడానికి కూడా కష్టమవుతోంది. దీని వల్ల మత్స్య కారుల ఆదాయానికి కూడా గండి పడుతోంది. జిల్లాలో 2,328 చెరువులు ఉండగా ఇందులో 120కి పైగా పెద్ద చెరువులు చిన్న నీటిపారుదల శాఖ పరిధిలో, మిగిలిన చెరువులు జెడ్పీ పరిధిలో ఉన్నాయి. ఈ శాఖలు తమ పరిధిలోని చెరువుల నిర్వహణ బాధ్యతలను తీసుకోవాల్సి ఉండగా ఆయా శాఖలు వీటిపై శీతకన్ను వేశాయి. ప్రభుత్వం నుంచి లభించే నిధులతో చెరువు కట్టలకు మరమ్మ తులు చేయడం, కాలువలను జేసీబీలతో శుభ్రం చేయడం చేస్తున్నారు కానీ పిచ్చి మొక్కలు తొలగిం చే ప్రక్రియకు నడుం బిగించడం లేదు. చెరువులను శుభ్రం చేయడానికి, పిచ్చిమొక్కలను తొలగించడా నికి అవసరమయ్యే కోట్లాది రూపాయల నిధుల కొరత ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ బ్యాంక్ ఖాతాకే కన్నం

- రూ.7.70 లక్షల సొమ్ము బదలాయించుకున్న వైనం

హుబ్లీ: నగరంలో సైబర్ కేటుగాళ్లు రెచ్చిపో యారు. ఓ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బ్యాంక్ ఖాతాలోని రూ.7.70 లక్షలకు పైగా నగదును ఆన్‌లైన్‌లో దుం డగులు తమ ఖాతాలోకి బదలాయించుకున్న ఘటన గురువారం వెలుగు చూసింది. ధార్వాడ ఉపనగర స్టేషన్ సీఐ దయానంద బ్యాంక్ ఖాతా నుంచి సొమ్మును గుర్తు తెలియని వ్యక్తులు బద లాయించుకున్నారు. ఈమేరకు ఆయన హుబ్లీ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఆయన ఎవరితోనూ బ్యాంక్ వ్యవహారాలు జర పలేదు. అయినా డబ్బులు మాయమయ్యాయి. సదరు బ్యాంక్ ఖాతాకు లింక్ ఉన్న మొబైల్ స్విచ్ ఆఫ్ ఉన్నా ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ ద్వారా రూ.50 వేల నగదును 12 సార్లు, రూ.40 వేల చొప్పున 3 సార్లు, రూ.25 వేలు చొప్పున రెండు సార్లు బద లాయించుకున్నట్లు కేసు నమోదైంది.

రూ.44 లక్షల మేర వంచన

అలాగే మరో ఘటనలో స్థానిక గోకుల్ రోడ్డు రవినగరలోని కర్ణాటక వైన్స్ అంగడి మేనేజర్ మంజునాథ పూజారపై గోకుల్ రోడ్డు పోలీసులు రూ.44 లక్షల వంచన కేసు దాఖలు చేసుకున్నారు. ఈ మొత్తాన్ని మంజునాథ మద్యం అమ్మకాల్లో అవకతవకలకు పాల్పడ్డారని సదరు షాపు యజమాని నీలకంఠ ఫిర్యాదు చేశారు. 2017 సెప్టెంబర్ 5 నుంచి 2023 ఏప్రిల్ 25 వరకు అం గడి లెక్కలపై నివేదిక ఇవ్వకుండా మంజునాథ పరారయ్యారు. దీంతో లెక్కలు పరిశీలించగా ఈ అవకతవకలు వెలుగు చూశాయని సదరు యజమాని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

రైతులను ఆదుకోవాలి

- ఎమ్మెల్యే నేమిరాజ్ నాయక్

సాక్షి బళ్లారి: ఉమ్మడి బళ్లారి జిల్లాతో పాటు రాష్ట్రంలో రైతులు పంటలను పూర్తిగా నష్టపోయి తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, ఉచిత పథకాలకు బదులు తక్షణం రైతులను ఆదుకోవాలని హగరిబొమ్మ నహళ్లి ఎమ్మెల్యే నేమిరాజ్ నాయక్ పేర్కొన్నారు. ఆయన గురువారం తాలూకాలో కరువు పరిస్థితులను అధ్యయనం చేసేందుకు మఠాధీశులతో కలిసి శిడిగిన మొళ, మీనళ్లి, బైలూరు తదితర గ్రామాల్లో ఎండిన మిర్చి, మొక్కజొన్న, పత్తి, తదితర పంటలను పరిశీలిం చారు. ఆయా గ్రామాల్లో రైతులు కమ్మరచేడు కళ్యాణ స్వామి, ఎమ్మెల్యేతో తమ గోడును వినిపించారు. పం టలు పూర్తిగా ఎండిపోయాయని, తమను ప్రభుత్వాలు ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని కంటతడిపె ట్టారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లా డుతూ కష్టాల్లో ఉన్న రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకునే విషయంపై దృష్టి సారించాలన్నారు. కళ్యాణ స్వామి మాట్లాడుతూ రైతులు ఆత్మహత్యలు చేసు కోకమునుపే ప్రభుత్వాలు వారి కన్నీళ్లు తుడవాల న్నారు. ఈసందర్భంగా తుంగభద్రరైతు సంఘం అధ్య క్షుడు పురుషోత్తమగౌడ, జేడీఎస్ నాయకుడు మీనహళ్లి తాయణ్ణ, రైతు సంఘం నాయకులు చాగనూరు నాగరా జు, కిరణ్‌కుమార్, బసప్ప తదితరులు పాల్గొన్నారు.



కూడ్లిగిలో పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

పంట నష్టపరిహారం అందించాలి

హొసపేటె: కరువు కారణంగా జిల్లాలో నష్టపో యిన పంటలకు ప్రభుత్వం వెంటనే తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ గురు వారం కూడ్లిగి తాలూకా బైలూరు గ్రామంలో నష్టపోయిన పంటలను కూడ్లిగి జెడిఎస్ ఎమ్మెల్యే నేమిరాజ్ నాయక్ సందర్శించి పరిశీలించారు. ఈసారి వర్షాల ప్రభావం లేకుండా పోవడంతో చేతికి వచ్చిన పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారన్నారు. కానీ రైతులకు అందించాల్సిన పరిహారం ఇంతవరకు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే తగిన పరిహారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా బైలూరు గ్రామ మఠాధీశులు ధర్మపరిషత్ స్వామీ జీ, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించరూ..

రాయచూరు రూరల్: జిల్లాలో విద్యార్థులకు అద నపు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం ఎల్) రెడ్‌స్టార్ డిమాండ్ చేసింది. గురువారం నగ రంలోని ఆర్టీసీ డీసీ కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళనను ఉద్దేశించి అధ్యక్షుడు అమరేష్ మా ట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన శక్తి పథ కంతో మహిళలు అధికంగా బస్సుల్లో ప్రయా ణిస్తుండడంతో విద్యార్థులకు బస్సులు దొరకక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందువల్ల అదనంగా బస్సులను కేటాయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.



వినతిపత్రం సమర్పిస్తున్న కార్యకర్తలు

రేషన్ కార్డుదారులకు త్వరలో స్మార్ట్ కార్డులు

- మంత్రి కెహెచ్ మునియప్ప

కోలారు: రాష్ట్రంలో రేషన్ కార్డులు కలిగిన వారికి త్వరలో స్మార్ట్ కార్డులను అందిస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి కెహెచ్ మునియప్ప తెలిపారు. గురువారం నగరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇది మల్టి పర్పస్ కార్డు అని, బీపీఎల్, ఏపీఎల్ కార్డు దారులందరికీ అందిస్తామన్నారు. అన్నభాగ్య పథకం కింద సుమారు 1.13 కోట్ల మందికి రూ.4 కోట్లను అందించామన్నారు. పోస్టాఫీస్‌లో ఖాతాలు ప్రారంభించిన 2.66 లక్షల మందికి కూడా డబ్బులు జమ చేశామ న్నారు. 90 శాతం మంది కార్డుదారులకు ఇప్పటికే డబ్బులు జమ చేశామన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కోలారు నుంచి పోటీ చేసే విషయాన్ని పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుంద న్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని తాను ఎక్కడా ప్రకటించక పోయినా పార్టీ హైకమాండ్ టికెట్ ఇవ్వడంతో తాను పోటీ చేశానన్నారు. తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రైతు కేంద్రానికి భూమిపూజ

కంప్లి: కురుగోడు పట్టణంలో కోటి రూపాయల రాష్ట్రీయ వ్యవసాయ వికాస్ యోజన నిధులతో నిర్మించనున్న రైతు కేం ద్రానికి ఎమ్మెల్యే గణేష్ భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుంగ భద్ర డ్యాంలో నిర్ణీత ప్రమాణంలో నీటి నిల్వ ఉన్నంత వరకు రైతులకు ప్రత్యేకించి పంట చేతికందేంత వరకు కాలువల ద్వారా నీటిని పారించే ప్రయత్నం చేస్తామన్నారు.

అధ్యాపకులపై సీఈఓ పెత్తనం తగదు



ధర్నా చేపట్టిన అధ్యాపకులు

రాయచూరు రూరల్: ప్రభుత్వం ఉన్నత విద్యా శాఖను జెడ్పీ పరిధిలోకి చేర్చుతూ ప్రభుత్వ డిగ్రీ, జూని యర్ కళాశాలల అధ్యాపకులపై జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణాధికారి(సీఈఓ) అజ మాయిషీ(పెత్తనం) తగదని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం జిల్లాధ్యక్షుడు నరసప్ప పేర్కొన్నారు. ఆయన గురువారం టిప్పుసుల్తాన్ ఉద్యా నవనంలో నల్ల బ్యాడ్జీలు ధరించి చేపట్టిన ధర్నా నుద్దే శించి మాట్లాడారు. విద్యాశాఖలో అత్యున్నత హోదాలో ఉండే అధికారులకు బాధ్యతలు అప్పగించకుండా జెడ్పీ సీఈఓకు ఇచ్చిన అధికారాన్ని వెనక్కు తీసుకుని ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ స్థానికాధికారికి వినతిపత్రం సమర్పించారు.

రక్తహీనతను అరికట్టాలి

కోలారు: బాలికల్లో రుతుస్రావం తదితర కారణాలతో కలిగే రక్తహీనతను నివారణకు అందరూ సహకరిం చాలని జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖాధికారి డాక్టర్ జగదీష్ పిలుపు నిచ్చారు. గురువారం నగరం లోని ప్రభుత్వ బాలికల పీయూ కళాశాలలో అనీ మియా రహిత పౌష్టిక కర్ణాటక కార్యక్రమంలో భాగం గా అనీమియాపై అవగాహన, పరీక్షలు, చికిత్స శిబి రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రక్తహీనతను నివా రణకు అంగన్‌వాడీల నుంచి కళాశాలలకు వరకు అవ గాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా సర్వేక్షణాధికారి డాక్టర్ చారిణి, తాలూకా ఆరోగ్య అధికారి డాక్టర్ ఏవీ నారాయణస్వామి పాల్గొన్నారు.

వార్తల సేకరణకు ఆటంకంపై ఫిర్యాదు

రాయచూరు రూరల్: జిల్లాలో వార్తల సేకరణకు వెళ్లిన మీడియా ప్రతినిధులకు అడ్డు తగిలిన వారిపై చర్యలు చేపట్టాలని పాత్రికేయుల సం ఘం జిల్లాధ్యక్షుడు గురునాథ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లాధికారి కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి మాట్లాడారు. బుధవారం ఆర్టీపీఎస్, వైటీ పీఎస్‌ల్లో అక్రమంగా నాణ్యతతో కూడిన బొ గ్గును దొంగిలించిన అంశంపై వార్తల సేకరణకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు వెళ్లగా, వారిని పోలీస్ అధికారులు అడ్డుకోవడాన్ని తప్పు బడుతూ అడ్డు తగిలిన వారిపై చర్యలు చేప ట్టాలని కోరుతూ జిల్లాధికారి చంద్రశేఖర్ నాయ క్‌కు వినతిపత్రం సమర్పించారు.



వినతిపత్రం సమర్పిస్తున్న విలేకరులు

రజిని లక్కకు రాష్ట్ర స్థాయి అవార్డు

బళ్లారిఅర్బన్: బెంగళూరులోని కబ్బన్ పార్క్ జవ హర్‌లాల్ భవనంలో గురువారం మహిళా శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవంలో గాంధీనగర్‌కు చెందిన స్విమింగ్ కోచ్ రజిని లక్కను శిశు సంక్షేమ రంగంలో అందిం చిన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి అవార్డుతో సత్కరించారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లా డారు. బళ్లారికి చెందిన రజిని లక్క 2008 నుంచి ఉచితంగా 3000 మంది పిల్లలకు, పెద్దలకు స్విమ్మింగ్ శిక్షణ అందించడంతో పాటు దివ్యాంగు లకు సైతం స్విమింగ్‌లో రాణించేలా శిక్షణను అం దించడంతో పాటు తన శిక్షణతో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా చేశారని ప్రశంసిం చారు. కాగా ఆమెను యువజన సంక్షేమ క్రీడల శాఖామంత్రి మంత్రి నాగేంద్ర, ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా, ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు, జెడ్పీ సీఈఓ రాహుల్ శరణప్ప, అసిస్టెంట్ కమిషనర్ హేమంత్ కుమార్, అదనపు జిల్లాధికారి మహమ్మద్ జుబేర తదితరులు అభినందించారు.



అవార్డును అందుకున్న రజిని లక్క తదితరులు

కులగణన సమీక్షకు వినతి

కోలారు: అవకాశ వంచిత సముదాయాలకు సామాజిక న్యాయం కల్పించడానికి గాను ప్రభుత్వం 2015లో రూ.178 కోట్ల ప్రజా ధనం ఖర్చు చేసి సిద్ధం చేసిన కులగణన సమీక్ష నివేదికను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర వెనుకబడిన వర్గాల వేదిక కోశాధికారి ఎల్ఏ మంజునాథ్ ప్రభుత్వానికి మనవి చేశారు. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రికి విన్నవించినట్లు తెలిపారు. ఇప్పటికే బిహా ర్‌లో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కులగణన సమీక్ష నివేదికను అమలు చేశారన్నారు. రాష్ట్రంలో కులగణన సమీక్ష నివేదిక అమ లుకు వ్యతిరేకత వ్యక్తం కావడం సరికాద న్నారు. రాజ్యాంగం ప్రకారం కుల సమీక్ష ప్రతి పదేళ్లకోసారి నిర్వహించాలన్నారు. అయితే 1995లో నిర్వహించిన కుల సమీక్ష 25 ఏళ్లు గడిచినా ఇంతవరకు అమలులోకి రాకపోవడం విచారకరమన్నారు. కేటగిరి 2ఏలోకి వచ్చే వెనుకబడిన వర్గాల్లో అతి వెను కబడిన వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించి న్యాయం చేయాలన్నారు.

జీపీ సభ్యుడి దారుణ హత్య



నింగప్ప(ఫైల్)

హుబ్లీ: ఆస్తి వివాదం లో జీపీ సభ్యుడిని దారుణంగా పట్టప గలే హత్య చేసిన ఘటన ధార్వాడ జిల్లా కలఘటిగిలో చోటు చేసుకుంది. వివరాలు.. జనసం దడి కలిగిన ప్రాం తంలో హత్యకు గురైన కలఘటిగి తాలూకా హొగేనాగరకొప్ప గ్రామ పంచాయతీ సభ్యుడు నింగప్ప బసవప్ప దాసప్పనవ ర(35)కు, అతడి బంధువుల మధ్య వివాదాలు న్నాయి. ఈ నేపథ్యంలో పథకం ప్రకారం గ్రామ బస్టాండ్ దగ్గర నింగప్పపై దుండగులు ఉన్నఫళం గా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి తల్లి, భార్య, కుమారుడు, కుమార్తెలున్నారు. ఘటనా స్థలాన్ని సీఐ శ్రీశైల కౌజలిగి తమ బృందంతో పరిశీలించారు. కలఘటిగి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

అతిథి అధ్యాపకుల ధర్నా



ధర్నాలో పాల్గొన్న అతిథి అధ్యాపకులు



హొసపేటెలో నిరసన వ్యక్తం చేస్తున్న లెక్చరర్లు

రాయచూరు రూరల్: ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న అతిథి అధ్యాప కులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం జిల్లాధ్యక్షుడు శ్రీని వాస్ డిమాండ్ చేశారు. గురువారం టిప్పుసుల్తాన్ ఉద్యావనంలో చేపట్టిన ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడారు. గత తొమ్మిదేళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నా అధ్యాపకులను పర్మినెంట్ చేయ లేదన్నారు. మూడు నెలల వేతన బకాయిలను చెల్లించాలన్నారు. పీఎఫ్, జీపీఎఫ్, సేవా భద్రత కల్పించాలని కోరుతూ స్థానికాధికారికి వినతి పత్రం సమర్పించారు. ధర్నాలో శరణ బసవ, వినోద్, ఈరణ్ణ, విజయలక్ష్మి, సురేష్‌లున్నారు.

గెస్ట్ లెక్చరర్ల నిరసన

హొసపేటె: బెంగళూరులోని రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కళా శాలల గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు హొసపేటెలోని శంకర్ ఆనంద్‌సింగ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద వివిధ డిమాండ్ల సాధన కోసం అతిథి అధ్యాపకులు తరగతులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. గెస్ట్ లెక్చరర్లకు సర్వీస్ సెక్యూరిటీ, వేత నంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ అధ్యాపకులతో సమానంగా పని చేస్తున్నా కనీస వేతనాల కోసం డిగ్రీ కళాశాలల్లో దశా రుల మాదిరిగా పని చేస్తున్నా ప్రభుత్వం ఇచ్చే జీతం సరిపోవడం లేదన్నారు. ఈ సందర్భంగా అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు.

లార్వా చేపల పెంపకం ట్యాంకు ప్రారంభం

హొసపేటె: జాతీయ వాహక వ్యాధుల నియం త్రణ కార్యక్రమం కింద తాలూకాలోని నాగేనహ ళ్లి గ్రామంలో నిర్మించిన లార్వా ఫిష్ బ్రీడింగ్ ట్యాంక్‌ను గురువారం జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ అధికారి డాక్టర్ ఎల్ఆర్ శంకర్ నాయక్ ప్రారంభించారు. దోమల వల్ల అంటువ్యాధులు వ్యాపిస్తాయని డీహెచ్ఓ తెలిపారు. డెంగీ, మలే రియా వంటి వ్యాధులకు కారణమయ్యే ఏడీఎస్ ఈజిప్ట్ దోమలు స్వచ్ఛమైన నీటిలో వృద్ధి చెందు తాయన్నారు. ఈ దోమలు నిలిచి పోయిన, నిల్వ చేసిన నీటిలో చిన్న లార్వాలను తినే గం బూసియా చేపలను వదిలి జీవ పద్ధతి ద్వారా లార్వాలను నాశనం చేయడానికి ఉపయోగిస్తార న్నారు. ఈ చేపలను లార్వా చేపల పెంపకం ట్యాంకుల్లో పెంచుతారు. తరువాత దోమల సం తానోత్పత్తి ప్రదేశాలకు విడుదల చేస్తారు. గుప్పి, గంబూసియా చేపలు లార్వాను తినడం ద్వారా డెంగీ వ్యాధిని నియంత్రించవచ్చన్నారు. ఈ సందర్భంగా జిల్లా వీబీడీసీ అధికారి డాక్టర్ భాస్కర్, వైద్యాధికారి డాక్టర్ నాగేనహళ్లి, పం చాయతీ అభివృద్ధి అధికారి బసవరాజ్, జిల్లా ఆరోగ్య విద్యాశాఖాధికారి ఎంపీ దొడ్డమని, జీపీ సభ్యులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



లార్వా చేపల పెంపకం ట్యాంకును ప్రారంభించిన అధికారులు

గణేష్ విగ్రహ ప్రతిష్టాపన



విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్న దృశ్యం

రాయచూరు రూరల్: నగరంలోని కాకతీయ కాల నీలో గురువారం బలమూరి గణేష్ విగ్రహ ప్రతిష్టా పన చేపట్టారు. నూతనంగా నిర్మించిన ఆలయం లో వివిధ రకాల పూజలను కిల్లే బృహన్మఠాధిపతి శాంతమల్ల శివాచార్య చేశారు. మూల విరాట్‌కు అభిషేకం, పుష్పార్చన, కుంకుమార్చన, మంగళ హారతిని నెరవేర్చారు. భక్తులకు అన్నప్రసాదం పం చారు. ఈ సందర్భంగా శిలా బలమూరి ప్రతిష్టాన జిల్లాధ్యక్షుడు రాజశేఖర్ గౌడ, జడేగౌడలున్నారు.

అకాల వర్షం.. రైతన్నకు నష్టం

కంప్లి: గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతాంగానికి తీవ్ర నష్టం కల్గించాయి. కోత దశలో ఉన్న వరి పంట నేలకొరిగి గింజ నేలరాలిపోయాయి. అప్పులు చేసి వరి పంట సాగు చేయగా చివరికి నష్టాలే ఎదురయ్యే పరిస్థితి తప్పటం లేదని రైతులు వాపోతున్నారు. వరి పం ట విషయం ఇలా ఉండగా మరో వైపు మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు భూమిలో తేమాంశం పెరిగి జొన్న, మొక్కజొన్న, సజ్జ, కంది పంటకు ఎంతో మేలు జరిగిందనే చెప్పాలి. ఏదే మైనా ఈ సారి వర్షాలు లేక జలాశయంలో నీటి కొరత వల్ల కాలువలకు సక్రమంగా సమయానికి నీరు లేక నష్టాలే చవిచూడాల్సి ఉంది.

దుర్గమ్మను దర్శించుకున్న ఏపీ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి



కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి తదితరులు

బళ్లారిఅర్బన్: నగర ప్రజల ఆరాధ దైవం కనకదు ర్గమ్మ వారిని ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ఉరవకొండకు చెందిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి గురువారం సాయంత్రం దర్శించుకున్నారు. అనం తరం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు సం క్షేమ పథకాల అమలులో ముందంజలో ఉంద న్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే గెలుపొందుతారని జోస్యం పలికారు. కార్తీకమాసం సందర్భంగా బళ్లా రిలో ఓ వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణాయాదవ్, తిమ్మా రెడ్డి, మహాలింగ, తిరుపాల్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు



కుబేరుని రూపంలో దీపాలను వెలిగిస్తున్న మహిళలు

బళ్లారిఅర్బన్: కార్తీకమాసం సందర్భంగా స్థానిక 20వ వార్డులోని గొల్లనరసప్ప కాలనీలో వెలసిన వరసిద్ధి వినాయక దేవస్థానంలో ప్రతి రోజు సాయంత్రం భక్తులతో కార్తీకమాస పూజలను నిర్వహిస్తున్నట్లు దేవస్థాన అర్చకులు శ్రీనివాస్ ఆచారి తెలిపారు. ఆకాశ దీపం వెలిగించడంతో పాటు భక్తులతో కుబేరుడి రూపంలో అందరినీ ఆక ట్టుకొనేలా దీపాలను వెలిగించారు.

అతిసార వ్యాధికి అడ్డుకట్ట వేయండి

రాయచూరు రూరల్: జిల్లాలో అతిసార వ్యాధికి అడ్డుకట్ట వేయాలని జిల్లా పంచాయతీ సీఈఓ రాహుల్ తుకారాం పాండే పిలుపు ఇచ్చారు. గురువారం జిల్లా పంచాయతీ సభాభవనంలో ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అతిసార వ్యాధి, న్యుమోనియాపై కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఐదేళ్లలోపు వయ స్సుగల పిల్లల మరణాల నియంత్రణకు ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజల్లో ముమ్మర ప్రచారం చేయాలన్నారు. ఇంటింటికీ వెళ్లి జింక్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఆరోగ్య శాఖ అధికారి సురేంద్రబాబు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చేతన్ కుమార్, నందిత, విజయలక్ష్మి తదితరులున్నారు.